# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూలై 27, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- VI నంబరు --2

శక సంవత్సరము - 1926, శ్రావణం - 5

**TUESDAY, THE 27th JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- VI No. - 2**

5 - Sravan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఇరువై ఆరవ రోజు )

మంగళవారము, జూలై **27, 2004**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**27-7-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

6. జీరో అవర్

7. ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

8. సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి టి.ఎన్.సదాలక్ష్మి మృతి పట్ల

9. సభా సమక్షములో ఉంచిన పత్రములు

10. 2004 – 2005 సం.నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం. | II | (2) | - | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. | III | (3) | - | న్యాయ పరిపాలన |
| అభ్యర్థన నెం. | IV | (4) | - | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. | XIX | (19) | - | సమాచార, పౌర సంబంధాల |
| అభ్యర్థన నెం. | I | (1) | - | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. | IX | (9) | - | విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |

(ప్రతిపాదించబడినవి)

11. ప్రకటన

12. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

కోనసీమ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు చేసిన రు.3 కోట్ల చెల్లింపును గూర్చి.

----------

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Adjournment Motion given notice of by Sri T.Devender Goud and others regarding refusal by the Government of Karnataka for release of water from Krishna thereby people of our State are agitated for want of water for drinking and irrigation purpose is disallowed.

Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding agitation among meritorious and students belonging to S.C., S.T. and B.C. due to reduction of 270 seats in P.G.Medical Colleges and admission of students according to the will by the Management without considering merit and rule of reservation is disallowed.

Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding reduction of about 270 seats in P.G.Medical Colleges and admission of students by Management without taking into consideration of merit or rule of reservation causing unrest among students is also disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy and others regarding agitation among the people of Krishna delta over Karnataka Government's refusal to release of water from Almatti dam is also disallowed and

I have received one more Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu regarding modernisation and repairs of Ganganal Project in Mogilipet village, Mellapur Mandal, Karimnagar District is also disallowed. I request the Members to explore various options under different Rules and come under different form. I will examine it.

........

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): సార్, ఇది చాలా అన్యాయం.

శ్రీ ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట): అధ్యక్షా, ఆల్మట్టి డ్యామ్ నుండి చుక్క నీళ్లు కూడా వదలమని కర్నాటక ప్రభుత్వం క్లియర్‌గా చెప్పారు. దానిగురించి మంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మెడికల్ కాలీజీలకు సంబంధించి ఒక సబ్మిషన్ సార్. రోశయ్య గారు కూడా మీటింగ్ పెట్టి ప్రిన్సిపాల్ సెక్రటరీ గారిని పిలిపించారు. సుమారుగా 280 సీట్లు పోతున్నాయి. బి.సి, ఎస్.సి, ఎస్.టి వర్గాల వారు అన్యాయానికి గురవుతున్నారు. పోయిన సంవత్సరం ఇటువంటి పరిస్థితి ఉంటే, సరిచేసినప్పుడు కొంత ప్రయోజనం జరిగింది. ఈ సంవత్సరం మళ్లీ ఇదే పరిస్థితి.

మిస్టర్ స్పీకర్: నోముల నర్సింహయ్య గారు, మీకు రెండు ఆప్షన్స్ ఉన్నాయి. You come under a different rule, I will examine it. మనకు డిమాండ్స్ ఉన్నాయి కదా, డిమాండ్స్‌లో టేకప్ చేద్దాం.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇది చాలా అన్యాయం సార్. మేము డిఫరెంట్ రూల్ క్రిందే వచ్చాము. మంత్రి గారు అధికారులను పిలిపించి మీటింగ్ పెట్టారు. అయినా ఇంప్లిమెంట్ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్: మనకు డిమాండ్స్ ఉన్నాయి కదా! You can take it up under demands.

శ్రీ ఇ. దయాకర్ రావు: కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు?

శ్రీ చాడ వెంకట రెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, మెడికల్ సీట్లకు సంబంధించి ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకొచ్చాము. సెక్రటరీ గారిని పిలిపించి కూడా చెప్పారు. సెక్రటరీ గారికి చెప్పినా కూడా అమలు చేయడం లేదు. ఇది విద్యార్థులకు సంబంధించిన సమస్య. విద్యార్థుల జీవితాలు వృథా అయిపోతున్నాయి.

మిస్టర్ స్పీకర్: మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలవ్ అయ్యింది. కాబట్టి, మీరు డిఫరెంట్ రూల్‌లో రండి. ఈరోజు మనకు మెడికల్ అండ్ హెల్త్ డిమాండ్స్ ఉన్నాయి. మీరు ఆ డిమాండ్స్‌లో రెయిజ్ చేయండి.

శ్రీ చాడ వెంకట్ రెడ్డి : ఇప్పుడు మనకు సబ్జెక్ట్ ఉంది. ఆ విషయం ముఖ్యమంత్రి గారికి, మంత్రిగారికి కూడా తెలుసు.

శ్రీ నోముల నర్సింహయ్య : అన్యాయం సార్ ఇది.

శ్రీ చాడ వెంకట్ రెడ్డి : ఎం.బి.బి.ఎస్‌లో 285 సీట్లు, బి.డి.ఎస్ లో 45 సీట్లు సార్.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్ నగర్): ఒక్క బొట్టు కూడా వదలమని పేపర్‌లో వచ్చింది.

శ్రీ ఎం.ఎ.గఫూర్(కర్నూల్) : అక్కడ బి.జె.పి వాళ్లు అడ్డుకుంటున్నారు సార్.

మిస్టర్ స్పీకర్ : మనకి ఈరోజు చాలా డిమాండ్స్ ఉన్నాయి. We have to finish them.

శ్రీ చాడ వెంకట రెడ్డి : చాలా అన్యాయంగా ఉంది సార్.

MR. SPEAKER: Now, I am going on to the Question Hour.

శ్రీ ఇ. దయాకర్ రావు : ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్శింహయ్య : ఎస్.సి, ఎస్.టి, బి.సి వర్గాలను అన్ని రకాలుగా నాశనం చేస్తున్నారు. ఈరోజు we forced to come in this form. తమరి ఆదేశాలను ఖాతరు చేస్తాం.

మిస్టర్ స్పీకర్ : మనకి ఈరోజు మెడికల్ అండ్ హెల్త్ పైన డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు డెఫినెట్‌గా టేకప్ చేయవచ్చు. రిప్లైలో మినిస్టరు గారు చెబుతారు.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అడ్మిషన్స్ అయిపోతున్నాయి సార్.

శ్రీ నోముల నర్శింహయ్య : 270 సీట్లు పోతున్నాయి సార్. పి.జి కోర్సుల్లో ఎం.ఎస్, ఎం.డికి సంబంధించి ప్రిన్సిపాల్ సెక్రటరీ గారితో చర్చ జరిపారు. మంత్రుల కంటే ఆయనే ఎక్కువగా ఉన్నాడు. చాలా అన్యాయం జరుగుతుంది. మంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుంది. మంత్రి గారు వెంటనే మీటింగ్ పెట్టారు అయినా he is not listening. ఇంకెవరు చెబితే వింటారో మరి ! వెనుకటికి అమెరికా వాళ్లు చెబితే వినేవారు. ఇప్పుడు ఎవరూ లేరు కదా !

మిస్టర్ స్పీకర్ : మీరు డిమాండ్స్‌లో రెయిజ్ చెయ్యండి. క్వశ్చన్ అవర్‌కి వెళ్తాము.

శ్రీ ఇ. దయాకర్ రావు : కర్నాటక ప్రభుత్వం ఒక్క చుక్క నీళ్లు కూడా ఇవ్వమని చెప్పారు. మరి సోనియా గాంధి గారితో మీరు ఏమి మట్లాడారు?

మిస్టర్ స్పీకర్ : మనకు డిఫరెంట్ ఫార్మ్స్ ఉన్నాయి. మీరు వేరే ఫార్మ్‌లో రండి. Now, let us get into the question hour.

శ్రీ చాడ వెంకట రెడ్డి : విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): రైతులు ఆందోళన పరిస్థితులలో ఉన్నారు.

MR. SPEAKER: I am going on to the question hour.

ఉ.8.40

శ్రీ ఇ.దయాకర్ రావుః దేశం అంతా మీదే. ఇక్కడా మీదే, అక్కడా మీదే. కర్నాటక ముఖ్యమంత్రిగారు ఒక్క చుక్క ఇచ్చేది లేదన్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోండి. You come under a different rule. I will permit.

శ్రీ ఎన్.నర్సింహయ్యః విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. ఒక స్టేట్మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్ః అడ్జర్న్మెంట్ మోషన్ డిజెలా అయింది. డిఫరెంట్ రూల్లో వస్తే I will permit. Now, let us take up the question hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

Question No.241 (252) is postponed at the request of the Member.

### గోదావరి వరద కట్టలు

ప్రశ్న నెం. .242(743)

Given notice of by Sri Pilli Bosu(Ramachandrapuram), Chirla Jaggireddy(Kothapete) and Routhu Suryaprakasa Rao(Rajahmundry) - Will the Minister for Major Irrigation be pleased to state

a) Whether the Government is aware of the fact that Godavari flood embankments have been strengthened in accordance with the 1986 flood standards in order to protect Konaseema in East Godavari District and

b) If so, the estimated cost of strengthen the rightbank of Gowthami, the left bank of Vasista and the left and right banks of Vainatheya and the amount sanctioned?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) Yes Sir, the flood banks are strengthened upto 1953 standards. The proposals for strengthening to 1986 flood standards are being examined.

b) The proposals are under examination. Suitable measures will be taken.

శ్రీ ఎన్.నర్సింహయ్యః విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. ఒక స్టేట్మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్ః మీరు వేరే రూపంలో వస్తే ఎగ్జామిన్ చేస్తాను. ఐయామ్ నాట్ అలవింగ్ ఎనీవన్.

శ్రీ డి. రాజశేఖర్ (కంకిపాడు)ః వాళ్లు డబల్ స్టాండర్డ్ మాటలు మాట్లాడుతున్నారు..............

/అంతరాయం/

## సభా కార్య క్రమము

MR.SPEAKER: I have made myself clear. Adjournment Motion has been disallowed. You come under a different rule. I will examine it. Now, I am not allowing anyone. మీరు కూర్చోండి. You have registered your protest. క్వ.నెం .743లో ఉన్నాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజెలౌ అయింది. అది ఏ ఫార్మ్‌లో అడ్మిట్ చేయాలో గవర్నమెంట్ ఏ ఫార్మ్‌లో ఎగ్జామిన్ చేయాలో I will examine the options. ఏమేమి ఆప్షన్సు ఉన్నాయో ఎగ్జామిన్ చేస్తాను. ఐదు నిమిషాలు కాదు, సుధీర్ఘంగా మాట్లాడండి. I will explore the options. ఏరూల్ క్రింద మాట్లాడాలో చూసి మీకు పంపుతాను. I will examine the options. Now, I am sorry. We are in the Question hour.

శ్రీ ఇ.దయాకర్ రావుః అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MR.SPEAKER: Kindly cooperate with the Chair. మీరు ఆవేదన ఎక్స్‌ప్రెస్ చేస్తున్నారు. కాబట్టి I will explore the options. Then, I will come back to you. You come and meet me. ఏఫార్మ్‌లో సభ దృష్టికి తేవాలో what are the options available, I will let you know.

శ్రీ ఇ.దయాకర్ రావుః ఆ పరిస్థితి తెలుసు. మెడికల్ కాలేజీల విషయంలో కృష్ణా జలాల విషయం రెండూ ఇంపార్టెంట్. కర్నాటక ముఖ్యమంత్రిగారు చుక్క నీరు ఇచ్చేది లేదన్నారు. రైతులు ఆందోళనతో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః మీరు కూర్చోండి. I will call. నేను అందరితో కూర్చుని మాట్లాడి డిసైడ్ చేస్తాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, పాపం తెలుగుదేశం సభ్యులు ఇక్కడ బాగానే మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఒక పక్క కృష్ణా డెల్టాకు నీరు కావాలంటారు. మరోపక్క శ్రీశైలం డామ్‌లో 854 టిఎమ్‌సి నీరు వచ్చే వరకు పంపించకూడదంటారు. వీరి మొసలి కన్నీరు వల్ల నీరు రాకపోయినా, కర్నాటక వాళ్లు నీళ్లు ఇవ్వకపోయినా, ఆ గవర్నమెంట్‌లో కూడా చాలా ఇబ్బందులున్నాయి. వారికి తెలుసు. వారికి అవసరం కంటే నీరు ఎక్కువే ఉంది. ప్రస్తుతం ఉన్న నీరు వాడుకోవడానికి ఇరిగేషన్ సిస్టమ్స్ డెవలప్ కాలేదు. వాడుకోలేము అనే విషయం తెలిసినా, ఒత్తిళ్ల మేరకు ప్రతిపక్షంలో, రైతు సంఘాలు అసెంబ్లీలో ధర్నాలు చేస్తున్నారు. మనం చూస్తున్నాము. ఒకవేళ వీరి మొసలి కన్నీరు వల్ల నీరు రాకపోయినా లేక వారికి సంబంధించిన వారి వత్తిళ్ల వల్ల నీరు ఇవ్వకపోయినా ప్రస్తుతం భగవంతుడు నీళ్లు ఇస్తున్నాడు. కావలసిన నీరు కృష్ణా డెల్టా నుండి రెండు కాలువల ద్వారా పోతున్నాయి. ఈ ఒక్క రోజు రెస్పైట్ ఉంటుంది. మరల రేపటి నుండి వర్షాలున్నాయి. ఆ వాటర్ నాట్ల వరకు సరిపోతుంది. ఇంకొకటి కర్నాటకకు సంబంధించిన నారాయణపూర్, అల్‌మట్టి ప్రాజెక్టులు రెండు, మూడు రోజులలో పూర్తిగా నిండే పరిస్థితి ఉంది. ఎక్సెస్ వాటర్ స్టోర్ చేసుకోవడానికి లేదు. తప్పకుండా వాటర్ వస్తాయి. భగవంతుడు మనతో ఉన్నాడు. తప్పకుండా మేలు జరుగుతుంది.

MR.SPEAKER: You wanted the Government to react. ముఖ్యమంత్రిగారున్నారని ఒక మాట చెప్పమని అన్నారు. Now, the issue has been clarified. ఫర్దర్ చర్చలంటే ఎలాగండీ? The Government has expressed its view.

/అంతరాయం/

శ్రీ టి.దేవేందర్ గౌడ్(మేడ్చల్): స్పీకర్ సర్, అఖిల పక్షం మీటింగ్ జరిగింది. ఢిల్లీకి వెళ్లడం ప్రైమినిస్టరుగారిని కలిసి రెక్వెస్ట్ చేశాము. వారు కర్నాటక గవర్నమెంట్‌తో మాట్లాడుతామన్నారు. ఈ రోజు కూడా ఒక్క చుక్క నీరు వదలడానికి లేదని కర్నాటక ముఖ్యమంత్రిగారు చెప్పారు. మాఆందోళన ఏమిటంటే అక్కడున్న పరిస్థితులలో అసలు క్రింది వరకు నీరు రావడానికి వచ్చే పరిస్థితి లేదు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. దీనిపై సమగ్రంగా చర్చ జరపాలని మా ఆందోళన. మొసలి కన్నీరు అంటున్నారు. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఊరూరికి తిరిగి, కర్నూలు నుండి కృష్ణా బ్యారేజి వరకు ఏ విధంగా రాజకీయం చేశారో, ఏ విధంగా నీళ్ల రాజకీయం చేశారో , ఎవరు మొసలి కన్నీరు కార్చారో, కృష్ణా జలాలను మొదటిసారిగా ఈ రాష్ట్రంలో పూర్తిగా ప్రాంతాల వారీగా రాజకీయం చేసిన చరిత్ర మొన్నటి ఎన్నికలలో ఉంది.
ఉ.8.50

మొన్నటి ఎన్నికలలో కూడా అధ్యక్షా, అటువంటి వాళ్లు ఈ రోజున మా గురించి మాట్లాడే నైతిక హక్కు ఈ ముఖ్యమంత్రి గారికి లేదు. ఇంకెవరైనా మాట్లాడవచ్చు కాని వారికి ఏ మాత్రం లేదు. కృష్ణా జలాల తోటి రాజకీయం చేస్తున్నారని అన్నారు. అటువంటి మాటలు మాట్లాడే హక్కు వారికి లేదు.

( అంతరాయం )

MR. SPEAKER: Please take your seats. మీరు ముఖ్యమంత్రి గారు రియాక్ట్ కావాలని అన్నారు కాబట్టి వారు రియాక్ట్ అయ్యి వారి వ్యూ చెప్పారు. మీ వ్యూ పాయింట్ మీరు చెప్పారు. మీరు డిస్కషన్ కావాలని అన్నారు. I am not allowing a discussion. This is not a discussion. You wanted a discussion. I am sorry. We cannot go like this every day. గవర్నమెంట్ జవాబు చెప్పడం, You have given an adjournment motion and it has been disallowed. You made your point. You wanted a discussion.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే ఇంతకు ముందు యస్.సి.,యస్.టి., బి.సి.,లకు మరియు ఇతరులకు సంబంధించిన మెడికల్ సీట్లకు సంబందించి పెద్దలు రోశయ్య గారు అధికారులను పిలిచారు. మమ్ములను కూడా పిలిచి సమావేశం చేశారు. మేము ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఇప్పటివరకూ అదే వుంది. పోయినసారి 270 సీట్లకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయకపోవడం వలన 270 సీట్లు పోయాయి. దానిలో యస్.సి,యస్.టి,బి.సిలకు, మెరిటోరియస్‌లకు సంబంధించిన వారివి కూడా పోయాయి. ఎం.ఎస్., యం.డికి సంబంధించి దీనిలో యస్.సి,యస్.టి,బి.సిలకు ఎక్కువ మార్కులు వచ్చినా తక్కువ మార్కులు వచ్చిన ఇతరులకు అడ్మిషన్ ఇచ్చారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించడం లేదు. రోస్టర్ సిస్టం పేరుతో అడ్మిషన్స్ చేశారు. ఎకడమిక్ ఇయర్ అయిపోతుందనే మా ఆందోళన అంతా. అడ్మిషన్స్ కూడా అయిపోతున్నాయి. దాని తరువాత అనేక రకాల తిరకాసులు పెడుతున్నారు. ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు. ఆ రోజున మంత్రిగారు చెప్పినా కూడా పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు. దానిని ఏ రూపేణా అయినా పరిష్కారం చేసి, వారికి న్యాయం జరిగేటట్లు చూడవలసిన పరిస్థితి వుంది. పోయినసారి 200 అడ్మిషన్స్‌కు సంబంధించి తగిన విధంగా తిరిగి ఇవ్వడం జరిగింది. దయచేసి దీనిపై వెంటనే రియాక్ట్ కావాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ భలేరావు గారు పిలిచారు. ఫ్లోర్ లీడర్స్‌ని పిలిచారు. మేము అందరమూ వెళ్లి మాట్లాడడం జరిగింది. మెరిటోరియస్ విద్యార్థులకు సంబంధించి అన్యాయం జరగకుండా వారికి తప్పనిసరిగా సీట్లు భర్తీ చేస్తామని చెప్పారు కాని చెయ్యలేదు. ఇప్పుడు సుప్రీం కోర్టు తీర్పు వచ్చింది. జీవో నెంబరు 184, 185 ప్రకారంగా వెంటనే ఆ జీవోలను రద్దు చెయ్యాలి. అవి సుప్రీం కోర్టు తీర్పుకు భిన్నంగా వున్నాయి. జీవో నెంబరు 16, తేది 25.7.2004ని అమలుచెయ్యడానికి తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరముంది. మెరిటోరియస్ కోటాకు సంబంధించి ఇప్పుడు 285 మెడికల్ సీట్లు వున్నాయి. ఖాళీలు చాలా వున్నాయి.

MR. SPEAKER: You made a point. This is not discussion. Please resume your seat.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి :ఎంసెట్ లేకుండా మార్కులు ఎక్కువగా వచ్చినవని, డబ్బులు వున్నాయని చెప్పి 20,25 లక్షల రూపాయలు తీసుకొని మెడికల్ సీట్లు ఇస్తున్నారు. బి.సిలకు, యస్.సి, యస్.టిలకు అన్యాయం జరుగుతుంది. ఇంటర్ మార్కుల పేరు మీద సీట్లు ఇచ్చే పరిస్థితి వస్తే అంతకంటె అన్యాయం ఏముంది? ప్రభుత్వం ఈ విషయాలపై తక్షణమే స్పందించి విద్యార్థులకు సీట్లు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER: Please resume your seat. The whole issue cannot be discussed. I cannot permit. Yes, complete.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారి మాటలతో గాని, సిహెచ్. వెంకట రెడ్డి గారు చెప్పిన వాటితో గాని నూటికి నూరుపాళ్లు నేను ఏకీభవిస్తున్నాను. విద్యార్థులకు కొంత అన్యాయం జరుగుతున్న మాట వాస్తవం. కారణాలలోకి వెళ్లడం లేదు. ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి 270 సీట్లు ప్రొవైడ్ చేసి వుంటే ఏ ఇబ్బంది లేకుండా వుండేది. డిపార్టుమెంట్‌ల వైఫల్యం వుందనే మాట వుంటే వారందరినీ కూర్చోబెట్టి అక్బరుద్దీన్ ఒవైసీ, వెంకట రెడ్డి గారినందరినీ పిలిచాము. మిత్రులందరు వచ్చారు. ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడడం జరిగింది. నేను ఇప్పుడు ఈ సమయంలో చెప్పగలిగిన లేటెస్ట్ పొజిషన్ గురించి చెప్పలేను. ఈ రోజు మరలా పదకొండు గంటల ప్రాంతంలో భలేరావు గారిని పిలిపిస్తాను. ఎందుకంటే అధ్యక్షా, అడ్మిషన్స్‌కు సంబంధించినంత వరకు నాకు థరో నాలెడ్జ్ వుండి గాని, నాకు తెలిసి గాని మాట్లాడడం లేదు. అందువల్ల నేను ఏమంటున్నానంటే I have to get the feed-back. అందువల్ల అరమరికలు ఏమైనా వుంటే చాటుగా పోయి మాట్లాడుకోవాలి. అబ్బాయ్, మీరు బయట వుండండి, తలుపు గడి వేసుకొని మాట్లాడాలి. అదేమీ అక్కరలేదు, మీ ఎదుటే పిలిపిస్తాను. We will all discuss. పిల్లలకు న్యాయం జరగాలనే ఆలోచనతో వున్నాము కాబట్టి వారిని పిలుస్తాను, మిమ్ములను కూడా పిలుస్తాను.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి : ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య : మనం మాట్లాడి, సి.యం గారు కూడా అవసరమనుకుంటే We will go to C.M.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను చెప్పదలచుకున్నది ఏమంటే ఆంధ్రప్రదేశ్‌కు అసలు అల్మట్టి పైన అధికారం వున్నదా, లేదా? న్యాయపరమైన హక్కు వున్నదా, లేదా? లీగల్ రైట్స్ వున్నాయా, లేవా? అనే విషయం తెలియాలి. లేకపోతే చర్చించవలసిన అవసరం లేదు.

( అధికారంపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: You want a discussion. Please take your seat. This is Question-Hour. You want a discussion and they want discussion. Take your seat. You made out your point. I will examine. You wanted a discussion. I will finalise. I will examine.

(Interruptions)

It cannot be. The adjournment motion has been disallowed. You have to understand the procedure. ఒక మాట చెప్పమని మీరు అడిగితే వారు చెప్పారు. మీరు చర్చ కావాలని అన్నారు. I will examine that request. No more on that. You cannot speak on the subject. I will not permit.

(Interruptions)

I am sorry. You wanted a discussion. I know what is your demand. దీనిపైన చర్చ కావాలని అంటున్నారు. How to examine it, you leave it to me and I will get it examined. ఇప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్ఎలౌ చేసిన తరువాత మీరు గవర్నమెంట్ నుండి ఒక మాట చెప్పమని అడిగితే వారితో చెప్పించాము. అది సరిపోదు, డిస్కషన్ కావాలని మీరు అంటున్నారు. I will examine it. You wanted a discussion. Your point of view is well taken. You cannot discuss on an adjournment motion which has, already, been disallowed. You have to leave it to the Chair.

SRI N. KIRAN KUMAR REDDY(Vayalpadu): Sir, please see page 505 of Kaul & Shakdhar. "A matter which has, already, been discussed by the House during the same Session cannot be raised through an adjournment motion. Similarly, the notice of the adjournment motion cannot be amended from day-to-day of a new situation inspite of the fact that some other matter arises." సర్, ఆల్‌రెడీ డిస్కషన్ చేశారు. ఇరిగేషన్ డిమాండ్స్ పైన డిస్కస్ చేశారు. అఖిలపక్షం ఢిల్లీకి వెళ్లి, ప్రధాన మంత్రిగారితో మాట్లాడి వచ్చారు. రోజూ ఇదే టాపిక్ తీసుకువస్తే ఎట్లా? What is this? The Government is aware of the situation. The Government is aware of the facts of the case. The Government is aware of the farmers' plight. గవర్నమెంట్ తగిన చర్యలు తీసుకుంటుంది. అఖిలపక్షం ఢిల్లీకి వెళ్లి వచ్చింది, ఇంకా ఏమిటి? దేవుని దయ వలన నీళ్లు వస్తున్నాయని ముఖ్యమంత్రి గారు చెప్పారు. Please let them not waste the time of the House further and let us go to the Question-Hour.

SRI T. DEVENDER GOUD: Sir, one point. రూల్స్ గురించి మాకు తెలియక కాదు. దీనిలో ఒక సబ్జెక్ట్ మీద ఎడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత అదే సెషన్‌లో అదే సబ్జెక్ట్ పైన ఎలౌ చెయ్యడానికి వీలు లేదు. దీని మీద మీరు ఎప్పుడూ ఎలౌ చెయ్యలేదు. It is totally a different situation. మన డెలిగేషన్ consisting of the Hon'ble Chief Minister and the Hon'ble Leader of the Opposition ఇంతమంది ఢిల్లీకి వెళ్లారు. We expect. తప్పనిసరిగా ఏదో పరిణామం జరుగుతుందని చెప్పి అటువంటి హోప్స్ కూడా ఇచ్చారు.

ఉ.9.00

ఫైనల్‌గా మేము అదే రోజు చెప్పాం . మీరు ప్రధానమంత్రితోబాటు సోనియా గాంధీ గారిని కూడా కలవండి, వారి interference అవసరం, ఎందుకంటే ఎలాగూ మీరు ప్రతి విషయంలో ఆమె బొమ్మలే వేసుకుంటున్నారు, బస్సులపైనా, వాటిపైనా అడ్వర్టయిజ్ చేసుకుంటున్నారు కనుక, స్టేట్ ఇంట్రస్ట్‌కు సంబంధించిన విషయం కాబట్టి దయచేసి వారిని కలిసి ఆమె interference కోరండని చెప్పాం . స్పీకర్‌గారు, ఈనాటి పరిస్థితిని చూస్తే, కర్ణాటక వాళ్లు ఏమంటున్నారంటే మేము ఒక్క చుక్క

కూడా వదలమని చెబుతున్నారు. ఇప్పుడు దేవుని మీద భారం వదలేసి వర్షం వస్తే సమస్యలు పోతాయి, మనకు అక్కర్లేదకుంటే అది మంచి పద్ధతి కాదు. మేము రిక్వెస్ట్ చేసేదేమంటే, we want a short discussion on that, so that we will give some suggestions to the Government. ఫైనల్‌గా మనం కృష్ణా వాటర్‌కు సంబంధించి మనం ఒక పర్మనెంట్ సొల్యూషన్ కనుక్కోవాలి, అడ్‌హాకిజమ్ పనికి రాదు. దానికోసం షార్ట్ డిస్కషన్ పెట్టాలని కోరుతున్నాం . ఈరోజైనా, రేపైనా సరే డిస్కషన్ ఎలౌ చేయమని కోరుతున్నాం .

MR. SPEAKER : O.K., I will examine it. Please take your seat. I am going into Question Hour now. Q.No.743 has been replied by the Hon'ble Minister. Now, supplementaries from Sri Pilli Bose garu and others.

శ్రీ పిల్లి బోసు : స్పీకర్ సార్, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ, గోదావరి ఎడమ గట్లను 1953 ఫ్లడ్ స్టాండర్డ్స్‌కు డిజైన్ చేశాం, 1986 ఫ్లడ్ స్టాండర్డ్స్ విషయం ఆలోచనలో వుందని అంటున్నారు. 1986లో గోదావరి జిల్లాలో వరదలు ఎంత తీవ్రంగా వచ్చాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు . 1986 వరదలలో సుమారు రూ. 1300 కోట్ల నష్టం జరిగితే గవర్నమెంటు రూ. 500 కోట్లు for restoration and rehabilitation కు ఖర్చు చేయడం జరిగింది. అటువంటి విషయంపై మళ్లీ ఈరోజు కూడా ఇంకా ఆలోచనలో వుందని చెప్పడం చాలా అన్యాయం . 1986 ఫ్లడ్స్ స్టాండర్డ్స్‌కు డిజైన్ చేయకపోతే మళ్లీ వరదలు వస్తే ఆ నష్టాలను తట్టుకోవడం చాలా కష్టం కాబట్టి గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా కోనసీమ ప్రజలందరూ కూడా గోదావరి మధ్యలో నివశిస్తున్నారు. వారందరినీ రక్షించాలంటే బ్యాంక్స్‌ను చాలా పటిష్టపరచవలసిన అవసరం వుంది, ఆలోచనలో వుందని చెప్పడం కాదు, ఇది వరదలకు సంబంధించిన విషయం . గోదావరికి ఎప్పుడూ కూడా ప్రతి సంవత్సరం జూలై నుంచి నవంబర్ వరకు వరదలు వస్తుంటాయి. ఈ సీజనులో ఇంకా ఆలోచనలో వుందంటే, గోదావరి ఏటి గట్టున నివశించే ప్రజలందరినీ పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది. వరద వస్తే ఆ నష్టాన్ని భర్తీ చేయడం మనవల్ల కాదు. అందువల్ల దయచేసి ఈ సంవత్సరం కనీసం బిలో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ గట్లను పటిష్టం చేయడానికి తక్షణమే రూ. 25 కోట్లు మంజూరు చేయకపోతే చాలా తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం వుంది . కాబట్టి దయచేసి ఆ దిశలో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా ను. అదే విధంగా river margins are badly eroded and some of the vulnerable points like గంగరాజు పాలెం, కోనపల్లి, మసకపల్లి, కోటిపల్లి, కోరెమిల్లి ప్రాంతాలలో వున్నటువంటి మార్జిన్స్ కూడా ఎరోడ్ అవుతున్నాయి. అంతేగాకుండా ఈ వరదల వల్ల చాలా లంక భూములు కూడా ఎరోడ్ అవుతున్నాయి. ఒక్క బడగవానిలంకనే చాలా వరకు సెగ్మెంటులో వుంది. 600 ఎకరాల వరకు నదీ గర్భంలో కలిసి పోయింది. అదే విధంగా చాలా లంక భూములు కలిసిపోయాయి. ముమ్ముడివరం సెగ్మెంటులో కూడా 600 ఎకరాలు గోదావరి నదీ ప్రాంతంలో కలిసిపోయింది. దాన్ని కర్బ్ చేయడానికి ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు? సెంట్రల్ వాటర్ కమిషన్ కు గ్రాంట్స్ రిలీజ్ చేయడానికి ఏమైనా ప్రతిపాదనలు పంపారా? ఈ సంవత్సరం ముఖ్యంగా తమరు ఎనౌన్స్ చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఇది ఫ్లడ్స్ సీజన్ . ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా తీవ్ర ప్రమాదం పొంచి వుంది కాబట్టి దయచేసి బ్యారేజీ క్రింద వున్న ఏటి గట్లను పటిష్టం చేయడానికి రూ. 25 కోట్లు తక్షణమే ఎలాట్‌మెంట్ చేసి మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. జగ్గిరెడ్డి : అధ్యక్షా, రాజమండ్రి పట్టణాన్ని ఆనుకుని గోదావరి నది సుమారు పది కిలోమీటర్ల వరకు ప్రయాణం చేస్తుంది. ముఖ్యమంత్రిగారు మొన్న ఎనౌన్స్ చేశారు. 300 టిఎంసి రాజమండ్రి పదకొండు మీద వరదలు వచ్చినపుడు రాజమండ్రి పట్టణం గుండా ప్రయాణం చేస్తూ సముద్రంలో కలుస్తుంది. గతంలో గోదావరి గట్టుకు కొంతవరకు రివీట్‌మెంట్ చేయడం జరిగింది. ప్రస్తుతం గోదావరి పరివాహక ప్రాంతం ఆనుకుని 50 కిలోమీటర్ల వరకు వివిధ ప్రాంతాలలో దేవాలయాలు కట్టడం జరిగింది. ఈప్రాంతాలలో తక్షణమే రివిట్‌మెంట్ చేయకపోతే ప్రమాదం వస్తుంది. పుష్కరాల సమ

యంలో గోదావరి పరివాహక ప్రాంతంలో గత ప్రభుత్వం ముందు చూపు లేకుండా రివిట్‌మెంట్ చేయకపోవడం వల్ల రోడ్లు వేయక పోవడం వల్ల కనీసం 20 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రివిట్‌మెంట్ లేకుంటే ఎప్పుడైనా వరదలు వస్తే పట్టణా లకు తీవ్ర ప్రమాదం కలిగే అవకాశం వుంది. వీటిని దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు తగు జాగ్రత్తలు తీసుకుని రివిట్‌మెంటు చేయడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. రాజేశ్వరి ( నగరం ): అధ్యక్షా, అడిగిన వెంటనే మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవా దాలు తెలియజేసుకుంటున్నాను. మాది తూర్పుగోదావరి జిల్లాలోని నగరం నియోజకవర్గం . మా నియోజకవర్గంలో లంక గ్రామాలు ఎక్కువగా వున్నాయి, నదీ ప్రాంతం అధికంగా వుంది. అనేక గ్రామాలు నది గర్భంలో కలిసిపోతున్నాయి. గ్రామాల ను వదలిపెట్టి ప్రజలు వలస కూడా పోతున్నారు. ఎంతో విలువైన భూములు నది గర్భంలో కలిసిపోతున్నాయి . కావున గోదావరి గట్లకు రివిట్‌మెంట్ చేసి ఆ ప్రాంతంలో వుండే గ్రామాల ప్రజలను ఆదుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు(నరసాపూర్) : అధ్యక్షా, ముఖ్యంగా ఏటి గట్టును బలోపేతం చేయవలసిన ఆవశ్యకత మా వెస్ట్ గోదావరి జిల్లాలో కూడా ఎక్కువగా వుంది. గంగరేవుపాడు, ఊడిగపల్లి, గర్భరేవు ఇతరత్రా ప్రాంతాలలో ఏటి గట్టును బలోపేతం చేయాలి. నిధులుంటే పూర్తి స్థాయిలో గట్లను బలోపేతం చేస్తే బాగుంటుంది. ఎక్కడైతే వీక్ పాయింట్స్ వుంటాయో అక్కడ మనం ప్రతి సంవత్సరం ఎంత మెయిన్‌టెయిన్ చేసినా నీటి ప్రవాహం వల్ల కోసుకపోతుంటాయి. నేను పైన చెప్పిన కొన్ని వీక్ పాయింట్స్ దగ్గర తక్షణమే రివిట్‌మెంట్ చేసి ఉన్నటువంటి గట్లు కొట్టుకపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతు న్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, 1861 నుంచి ఇప్పటివరకు ఈ ప్రాంతంలో గోదావరి నీటి మట్టాల డేటా మనకు వుంది. 1953లో అప్పటి వరకు హైయస్ట్, ఇప్పటివరకు 1986లో హైయస్ట్ ఫ్లడ్ 35వేల క్యూసెక్స్ వచ్చినట్లు నమోదైంది. 1986లో వచ్చిన నీటి ప్రవాహాన్ని దృష్టిలో పెట్టుకుని గతంలో ఇరిగేషన్ కాంపోనెంట్ క్రింద, ఎ.పి. హజార్డ్స్ మిటిగేషన్ క్రింద, ఎమ ర్జన్సీ సైక్లోన్ రిలీఫ్ క్రింద మొత్తం రూ. 151 కోట్లు 1995 నుంచి 2003 వరకు ఖర్చు పెట్టడం జరిగింది. అందులో ఫ్లడ్ బ్యాంక్స్‌కు రూ. 89 కోట్లు, డ్రెయినేజీకి రూ. 62కోట్లు, మైనర్ వాటికి సంబంధించి పోలవరం ఐల్యాండ్ ప్రాజెక్టు ఫ్లడ్ బ్యాంక్స్ ధవ ళేశ్వరం సర్కిల్‌లో 8 ప్యాకేజీస్‌కు రూ. 24కోట్లు, అదే విధంగా గోదావరి ఫ్లడ్ బ్యాంక్ వశిష్ట ఇరిగేషన్ సర్కిల్, ధవళేశ్వరం కు రూ. 8.5 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. దీంట్లో మొత్తం పని పూర్తి అయిందని చెప్పడానికి ఆస్కారం లేదు. చాలా పనులు మిగిలి వున్నాయి. ముఖ్యంగా గోదావరి రైట్ బ్యాంకులో 17 గ్రామాలలో 12 గ్రామాలకు, పోలవరం ఐల్యాండ్ ప్రాజెక్టుకు, అలాగే వశిష్ట వైనతేయ కు సంబంధించి 24 గ్రామాలలో 8 గ్రామాలకు మొత్తం రూ. 8.5 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది.
ఉ.9.10

పోలవరం ఐల్యాండ్ ప్రాజెక్టుకు, వశిష్ట, వైనతేయలో 24 గ్రామాలలో 8 గ్రామాలకు మొత్తం రూ. 8.5 కోట్ల ఖర్చు పెట్టాము. ప్రభుత్వం ఈ విషయమై పరిశీలిస్తున్నది. ఈ నివేదిక పరిశీలనలో ఉంది. కేంద్ర ప్రభుత్వానికి ఫ్లడ్ గ్రూపింగ్ స్కీం ఉంది. దాదాపు రూ. 145 కోట్లతో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తున్నాం. త్వరలో అది శాంక్షన్ అయ్యే అవకాశం ఉంది. ఇది రాగానే దాదాపు 408 కి.మీ. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ కింద స్ట్రెంగ్తెనింగ్ చేయవలసిన అవసరం ఉంది. రైట్‌గాని, లెఫ్ట్ గానీ, లంకలలో చేయవలసిన అవసరం ఉంది. తప్పనిసరిగా దీనిని చేపడతామన్న మాట చెబుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## హైదరాబాదులోని డి.బి.ఆర్.మిల్స్

ప్రశ్న .243(580)

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్), శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం) – గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) హైదరాబాదు లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డి.బి.ఆర్. మిల్స్‌ను బి.ఎఫ్.ఆర్.కు నిర్దేశించిన విషయం వాస్తవమేనా?
బి)అయితే, బి.ఐ.ఎఫ్.ఆర్. సిఫారసులు, దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ బొత్స సత్యనారాయణ ) :**

ఎ) అవునండీ.
బి) పారిశ్రామిక, ఆర్థిక పునర్ నిర్మాణ మండలి ( బి.ఐ.ఎఫ్.ఆర్.) 12-8-1997 తేదీ నాటి తన హియరింగ్‌లో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, భవిష్య నిధి సంస్థలు, ఇ.ఎస్.ఐ, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సహాయాలు, రాయితీలు ఉద్దేశిస్తున్న ముసాయిదా పునరావాస పథకాన్ని ఆమోదించింది.

పారిశ్రామిక ఆర్థిక పునర్ నిర్మాణ మండలి ( బి.ఐ.ఎఫ్.ఆర్.) 6-1-2000 తేదీ నాటి ఉత్తర్వులను పారిశ్రామిక, ఆర్థిక పునర్ నిర్మాణ అప్పిలేటు అధారిటీ (ఎ.ఎ.ఐ.ఎఫ్.ఆర్.) రద్దు చేసింది. ఎ.ఎ.ఐ.ఎఫ్.ఆర్. ఉత్తర్వులకు వ్యతిరేకంగా, అంతేకాకుండా, ఈ విషయాన్ని తాజాగా పరిశీలించవలసిందిగా కూడా యాజమాన్యం/కార్మికుల యూనియను / ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటీషన్లు దాఖలు చేసింది. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు తన తాత్కాలిక ఉత్తర్వులలో బి.ఐ.ఎఫ్.ఆర్. సమక్షంలో తదుపరి ప్రొసీడింగ్సును నిలిపివేసింది.

శ్రీ పి. జనార్థన రెడ్డి : అధ్యక్షా, డి.బి.ఆర్ మిల్ గురించి తమకు తెలుసు. అది చాలా పురాతనమైనది. 1984 సంవత్సరంలో అది మూసి వేయబడింది. అంటే 20 సంవత్సరాలు జరిగింది. కార్మికులు ఎన్నో ఇబ్బందులకు, బాధలకు గురవుతున్నారు. ఆకలి చావులకు, ఆత్మహత్యలకు పాల్పడ్డారు. నా మనవి ఏమంటే బి.ఐ.ఎఫ్.ఆర్ ఒక రిపోర్టు ఇచ్చింది. తర్వాత దాని మీద ఎ.ఎ.ఐ.ఎఫ్. ఆర్ రద్దు చేసిందని చెబుతున్నది మరి బి.ఐ.ఎఫ్.ఆర్, ఎ.ఎ.ఐ.ఎఫ్.ఆర్, హై కోర్టు కు పోవడం ఇవన్నీ ఏమిటి? నేను మనవి చేసేది , వారికి జీతాలు లేవు, ఏమీ లేవు. మరి వారు ఏ విధంగా జీవిస్తారు? అంతేకాదు అదివరకు , అప్పుడు ఉన్న యాజమాన్యం వేరు, ఇప్పుడున్నది వేరు. వేరే యాజమాన్యానికి, బిఐఎఫ్ఆర్ ప్రైయివేట్ వారి చేతిలో ఈ ఫ్యాక్టరీని పెట్టారు. అది 25 ఎకరాల ల్యాండు. బాగా కాస్ట్లీ ల్యాండు. కార్మికులకు పనులు కల్పించాలన్న ఉద్దేశ్యం వారికి లేదు. దానిని వారు అమ్ముకోవాలన్న ఉద్దేశ్యంతో తీసుకోవడం జరిగింది. ఆ కార్మికులకు ఈ రోజు వరకూ పి.ఎఫ్ తిరిగి ఇవ్వలేదు. గ్రాట్యుటీ ఇవ్వలేదు. కాబట్టి కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతులు నష్టాలపాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని, వారిని కాపాడేందుకుగాను డబ్బులు ఇస్తున్నది. చాలా సంతోషం . అదే విధంగా ఈ మూతపడిన ఫ్యాక్టరీల కార్మికులు పనులు లేక, జీతాలు లేక, వారికి రావలసిన గ్రాట్యుటి, పి.ఎఫ్‌లు రాక ఇబ్బందులు పడుతున్నారు. వారి విషయమై కూడా ప్రభుత్వం ఆలోచించి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలి. లేనట్లయితే వారు జీవించే విధంగా ఏదయినా ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ భూమి ఇనాం ల్యాండు. హైకోర్టులో రెండు ప్రయివేట్ పార్టీలు ఉన్నాయి. వారు ఇద్దరూ, మా భూమి, మా భూమి అని కోర్టులో కేసులు వేశారు. షెనాయ్ వారు ల్యాండ్ ఓనర్స్. వారికి ఇనాం ఇచ్చారు. వాళ్లు కూడా కోర్టులో కేసు వేశారు. ఆ ముగ్గురూ అందులో పార్టిసిపేట్ చేస్తున్నారు. ఎవరూ కూడా ప్రభుత్వం తరఫున కోర్టులో పార్టిసిపేట్ చేయడం లేదు. ఆ ముగ్గురిలో ఒకరికి ఆ భూమి చెందినదిగా కోర్టు కేసు ఫేవర్‌గా వస్తే , అప్పుడు ఇక కార్మికుల గతి ఏమిటి? కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో కల్పించుకుని ఆ స్థలాన్ని

అధీనంలోకి తీసుకోవాలి. ఆ భూమిని అమ్మి ఆ ఫ్యాక్టరీలో పని చేసిన కార్మికులకు ప్రతి ఒక్కరికీ రూ. 50 వేలు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నది, ఈ ఫ్యాక్టరీ 1984 వ సంవత్సరం మూతపడింది. అంటే దగ్గర దగ్గర 20 సంవత్సరాలు గడచిపోయింది. అయితే కార్మిక సోదరుల స్థితిగతులు, వారు ఏ విధంగా బ్రతుకుతున్నారన్న విషయాలను మనం ఆలోచించాల్సి ఉంది. ఈ విధంగా ఎన్నో ఫ్యాక్టరీలు మూతపడటం జరుగుతున్నది. మేనేజ్‌మెంట్ వారు ధనం కోసం కార్మికులను అన్యాయం చేస్తున్నారు. ఈ విధంగా మూతపడిన ఫ్యాక్టరీలలో పని చేసిన కార్మికులకు ఏ విధంగా అయినా జీతాలు వచ్చే విధంగా మేనేజ్‌మెంట్ తో మాట్లాడి జీతాలు ఇప్పించాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఫ్యాక్టరీలలో లాభాలు వచ్చినప్పుడు మేనేజ్‌మెంట్ డబ్బులు తీసుకునే సందర్భంలో భవిష్యత్తులో ఫ్యాక్టరీ మూతపడే అవకాశం ఏర్పడుతుందేమో అని అనిపిస్తే, అనుకుంటే తమకు వచ్చిన డబ్బులో 10 శాతాన్ని ప్రక్కన పెట్టి బ్యాంకులో డిపాజిట్ చేసి వర్కర్స్‌ను ఆదుకునే విధంగా ఆలోచింపజేయాలని, ఆ ప్రయత్నాలు చేసినట్లయితే కార్మికులకు ఇబ్బందులు ఉండవని, అలా చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : అధ్యక్షా, ఖాయిలా పడిన పరిశ్రమలకు సంబంధించి డిబిఆర్ మిల్ మూత పడి 20 సంవత్సరాలు అయింది. దురదృష్టం ఏమంటే ఈ ఇండస్ట్రీ నడచినప్పుడు లాభాలు వస్తే మేనేజ్‌మెంట్ బాగుంటుంది. లేదా ఫైనాన్స్‌కు ఎసెట్స్ తాకట్టు ఉంటుంది. కాబట్టి వారు సేఫ్ గా ఉంటారు. కానీ తమ రక్తం, చెమట ఓడ్చి పరిశ్రమలలో పని చేస్తున్న వర్కర్స్ మాత్రం విక్టిమ్స్ అయ్యారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. డి.బి.ఆర్. లో పరిస్థితి ఇదే. ఇలాంటి ఫ్యాక్టరీలు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. రాయలసీమ పేపర్ మిల్ అలాంటిదే. మా కర్నూల్ జిల్లాలో మేజర్ ఇండస్ట్రీస్ మూతపడటం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో ఈ విషయమై సంస్కరణలను ప్రవేశపెట్టినపుడు నేషనల్ రెన్యూవల్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దాని ద్వారా కార్మికులను ఆదుకోవాలని ఆ రోజు ఆర్థిక మంత్రి ఈ సంస్కరణను చేశారు. కంపెనీలు మూత పడిన చోట్ల కార్మికులకు పి.ఎఫ్., గ్రాట్యుటీలు రావడం లేదు. లీగల్‌గా డిపార్ట్‌మెంట్ కూడా పట్టించుకోవడం లేదు. బిఐఎఫ్ నుంచి ఎఐఎఫ్ఆర్‌కు, అక్కడ నుంచి కోర్టులకు కేసులను పంపుతున్నారు. ఈ కంపెనీ మూసి వేసి 20 సంవత్సరాలు జరిగింది. దయచేసి ప్రభుత్వం స్పందించి కార్మికులను ఆదుకోవాలనీ, ఖాయిలా పడ్డ పరిశ్రమలను రెన్యూవల్ చేయడానికి గాను ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మన హైదరాబాదు నగరానికి ఈ డిబిఆర్ మిల్ ప్రాముఖ్యతగలది. అలాగే ఆల్విన్ కంపెనీ కూడా. ఈ రోజు ఈ ఫ్యాక్టరీ కార్మికులు రోడ్డున పడ్డారు. ప్రభుత్వ పరంగా మీరు ఏమీ చేయవలసిన అవసరం లేదు. చట్టంలో డిబిఆర్ మిల్ ఉంది. ఆ మిల్‌కు సంబంధించిన భూమిని తీసుకుని జనార్ధన రెడ్డి గారు చెప్పినట్లు కార్మికులకు ఇచ్చినట్లయితే ఈ రోజు ఆ కార్మికులు బాగుపడతారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించి చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ ల్యాండు చాలా ఖరీదయినది. అల్విన్ కు సంబంధించి కూడా ఇలాగే ఉంది. ఈ రెండు ఫ్యాక్టరీలకు చెందిన కార్మికులను ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అనేక రకాలుగా గతంలో ప్రభుత్వం హామీలు ఇచ్చింది. కార్మికులను ఆదుకుంటామని చెప్పింది. ఆ కార్మికులు ఆకలి చావులకు గురవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయమై జోక్యం చేసుకుని కార్మికులకు న్యాయం చేయవలసిందిగా మీ కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవనీయులైన జనార్ధన రెడ్డి గారు, రాం భూపాల్ రెడ్డి గారు, గఫూర్ గారు , కిష్టా రెడ్డి గారు అందరూ కూడా కార్మికులకు సంబంధించి , వారి శ్రేయస్సు గురించి మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి కార్మికుల శ్రేయస్సే ప్రధానమైన బాధ్యత . ఆ ఆలోచన మా ప్రభుత్వానికి ఉందని తెలియజేస్తున్నాను. అయితే దురదృష్టం, గత కొంత

కాలంగా రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలు చాలా మూతపడుతున్నాయి. దానితో ఈ పరిస్థితి ఏర్పడింది. దీని కోసం పునర్వ్యవస్థీకరణ చేయాలని మేము ఆలోచిస్తున్నాము. ముఖ్యంగా డిబిఆర్ మిల్లు గురించి , దాని ల్యాండు విషయమై సభ్యులు మాట్లాడారు. అది పూర్తిగా ప్రయివేట్ యాజమాన్యానికి చెందింది. ఈ సంస్థ 1920 వ సంవత్సరంలో స్థాపించబడింది. 1978 వ సంవత్సరంలో ఈ కంపెనీ భారీ ఎత్తున మోడ్రనైజ్ చేయబడింది. దురదృష్టం ఆ కంపెనీ లావాదేవీలలోని తేడాల మూలంగా 1984 వ సంవత్సరంలో ఈ కంపెనీలో నష్టాలు రావడం జరిగింది. అప్పుడు ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కంపెనీకి రూ. 111 లక్షలు బ్యాంకు గ్యారంటీ ఇవ్వడం జరిగింది. ఈ మధ్య కాలంలో , ఇందాక నేను సమాధానం చెప్పినపుడు బిఐఎఫ్ఆర్ గొడవలలో హైకోర్టులో రిట్ ఉండటం వల్ల గత 20 సంవత్సరాలుగా ఈ ఫ్యాక్టరీ మూతపడి ఉంది. కంపెనీ మూతపడినపుడు 2,600 మంది కార్మికులు ఉన్నారు. అందులో 1900 మంది పర్మినెంట్ ఉద్యోగులు, 700 మంది తాత్కాలిక ఉద్యోగులు ఉన్నారు. ప్రస్తుతం సుమారు 300 నుంచి 500 వరకూ కార్మికులు ఉన్నారు. ఏది ఏమైనా ప్రయివేట్ సంస్థలలో ఉన్న వారి విషయమై వారు ఇచ్చిన సూచనలలో, ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన విషయంలో కల్పించుకోవాలని అంటున్నారు. ఈక్విటీ ఐడిసి తాలూకు ఉంది. కాబట్టి వారి సూచనలకు అనుగుణంగా చేయడం జరుగుతుంది. ఈ ఫ్యాక్టరీ విషయమై కోర్టులో ల్యాండు కేసు ఉంది. అది ఈ నాం ల్యాండు. దానిని అమ్ముకోవడానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వలేదు. అది ఈనాం ల్యాండు మాది మాకు ఇప్పించాలని ప్రభుత్వానికి చెప్పకపోవడం వల్ల ప్రస్తుతానికి ఈ ల్యాండు అంతా ప్రభుత్వం అధీనంలోనే ఉంది.

ఉ.9.20

కావున ఏదైనా సరే సభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకుని, ఈ పరిశ్రమను ప్రభుత్వ ఆధీనంలో తీసుకొనే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి, తగు చర్యలు తీసుకొంటామని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చి రెండు నెలలే అయింది కాబట్టి, మీరు చేశారని నేను అనడం లేదు. ఇది బాగా కాస్ట్లీ ల్యాండ్. ఈ ఫ్యాక్టరీ కార్మికుల యొక్క గ్రాట్యూటీ, ఫి.ఎఫ్. అమౌంట్స్ ఇంతవరకు తిరిగి ఇవ్వలేదు. గత ప్రభుత్వానికి అనేకసార్లు రిప్రజెంట్ చేసినా, కార్మికులకు ఎటువంటి సహాయం చేయలేకపోయింది. ఇక్కడ ఆల్విన్ వాచ్ ఫ్యాక్టరీ కూడా ఉండేది. అందులో 1200 మంది మహిళలు పనిచేస్తుండే వారు. దానిని మూసేశారు. దాని గురించి ఏమైనా ఆలోచించారా? గతంలో బిఐఎఫ్ఆర్ ఆదేశాల మేరకు ఆల్విన్ ఆటోను అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మర్జ్ చేస్తామని చెప్పింది. అయితే ఆ తరువాత తిరిగి కాంగ్రెస్ గవర్నమెంట్ రాకపోవడంతో ఆర్‌టిసిలో మర్జ్ చేయలేకపోయింది తరువాత వచ్చిన ప్రభుత్వము. దానిని మూసివేయడం జరిగింది. కావున నేను మనవి చేసేదేమిటంటే, ఈనాడు ఈ డిబిఆర్ ఫ్యాక్టరీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఆకలి చావులకు గురవుతున్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీలో మూడు వేల మంది వరకు కార్మికులు ఉంటే, ఇప్పుడు 300 నుండి 500 మంది వరకు మాత్రమే పనిచేస్తున్నారని మంత్రిగారు ఇప్పుడు చెపుతున్నారు. ఎంత మంది కార్మికులు చనిపోయారో అడ్రస్ లేకుండా పోయింది. ఇప్పుడు వాస్తవంగా ఎంత మంది పనిచేస్తున్నారో గవర్నమెంట్ దగ్గర ఖచ్చితమైన లిస్ట్ లేదు. ఆ ఫ్యాక్టరీకి చెందిన ల్యాండ్‌ను గవర్నమెంట్ హ్యాండోవర్ చేసుకోవాలి. ఇప్పుడు కొంత మంది బిల్డర్స్ కన్‌స్ట్రక్షన్ కోసం పర్మిషన్ కొరకు అప్లయ్ చేసుకున్నారు. కావున నేను మనవి చేసేదేమిటంటే, కార్మికులకు అన్యాయం జరుగుతున్నది. కార్మికులను ఏ విధంగా ఆదుకొంటారు? ఈ ఫ్యాక్టరీలోని కార్మికులు కేవలం హైదరాబాద్ సిటీకే చెందిన వారు కాదు, రాష్ట్ర వ్యాప్తంగా కరవుల వల్ల కాని, తమకు ఉన్న భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోవడం వల్ల కాని, అన్నీ అమ్మేసుకుని ఇక్కడకు వచ్చి ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా ఉన్నారు. ఒకపక్క రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే వారికి ఆర్థిక సహాయం చేస్తున్నాము. అదే విధంగా కార్మికులకు కూడా మీరు ఏదైనా సహాయం చేయండి. ఆదుకోండి. కార్మికులను ఆదుకోకపోతే ఎట్లా?

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, ఇందాకే నా సమాధానంలో చెప్పాను. కార్మికుల శ్రేయస్సు కొరకు, వారి యొక్క ప్రయోజనాలను ఏ విధంగా పరిరక్షించాలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదో చెప్పాను. ఆల్విన్ ఆటో గురించి చెప్పారు. 1983వ సంవత్సరంలో దానిని ఆర్.టి.సి.లో విలీనం చేయాలనే ఆలోచన చేశారు. అయితే తదుపరి వచ్చిన పరిస్థితుల్లో ప్రభుత్వాలు చేసిన అస్తవ్యస్థ వ్యవహారాల వల్ల ఆర్.టి.సి. కూడా సుమారు వేయి కోట్ల రూ.ల నష్టాల్లో కూరుకునిపోయింది. కాబట్టి ఆల్విన్ ఆటో కార్మికులకు అందులో ఏ విధంగా పునరావాసం కల్పిస్తామో ఆలోచించవలసిందిగా గౌ.సభ్యులను కోరుతున్నాను. అయినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ కార్మికుల తాలూకు శ్రేయస్సు గురించి ఆలోచన చేస్తున్నది. తరువాత ఫ్యాక్టరీకి చెందిన ల్యాండ్ గురించి మాట్లాడారు. టూకీగా ఆలోచిస్తే, డిబిఆర్ మిల్స్‌ను 22.5 ఎకరాల ఇనామ్ ల్యాండ్‌లో స్థాపించబడింది. ఈ ఇనామ్ ల్యాండ్ షాపూర్ షెనాయ్ పేరు మీద ఉంది. వారు ఇందాక చెప్పినట్లుగా ఈ షెనాయ్ చట్టబద్ధ వారసులు ఎవరూ కూడా అప్రాప్రియేట్ టైమ్‌లో ఆర్‌డిఓ దగ్గరకు వెళ్లి అప్లయ్ అయినా చేసుకోలేదు. కాబట్టి ఈ ల్యాండ్‌ను అమ్మడానికి కాని, ఇతరులతో లావాదేవీలు జరపడం కాని చెల్లదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వారు చెప్పినట్లుగా ఒకవేళ ప్రయివేట్ బిల్డర్స్ ఎవరయినా ఈ ల్యాండ్‌కు సంబంధించి ఇల్లీగల్‌గా అగ్రిమెంట్స్ జరుపుకుంటే, తక్షణమే మా అధికారులతో చర్చించి, ఆ ప్రక్రియను ఆపివేయడం జరుగుతుంది. ఇంకొకసారి గౌ.సభ్యులకు తెలియచేసుకుంటున్నాను--కార్మికుల తాలూకు ప్రయోజనాలను పరిరక్షించడంలో మరొక్కసారి కూడా ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : సార్, సార్ ...నేను అడిగిన దానికి జవాబు రాలేదు.

MR.SPEAKER: Please take your seat. I cannot go on like this. వారు రీ-ఎగ్జామిన్ చేయిస్తామన్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు కార్మికులు ఉన్నారు కదా ! వారు ఆకలి చావులకు గురవుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కనీసం వారికి ఇప్పుడు అయినా ఆర్థిక సహాయం చేస్తారా? ఏ విధంగా ఆర్థిక సహాయం చేస్తారు? దానిని చెప్పమనండి.

శ్రీ బొత్సా సత్యనారాయణ : కార్మికులకు సహాయం అంటే, ఒక ఫ్యాక్టరీలో అయిదు, పది మందికి చేయడం కాదు. ఇది పాలసీ మ్యాటర్. ఎందుకంటే గత పది సంవత్సరాలుగా అనేక ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. వేలాది మంది కార్మికులు ఈ రోజున రోడ్డున పడ్డారు. వారి గురించి కూడా ఆలోచన చేయాలి. ప్రత్యేక ప్యాకేజ్ గురించి ఆలోచించాలి. మూత పడిన పరిశ్రమలను ఏ విధంగా తెరిపించాలి, కార్మికుల యొక్క ఇంటరెస్టును ఏ విధంగా కాపాడాలి అనే విషయంలో విధాన రూపకల్పన చేయాలి. దాని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : వారి యొక్క గ్రాట్యూటీ, పి.ఎఫ్.లు ఉన్నాయి....

మిస్టర్ స్పీకర్ : రీఎగ్జామిన్ చేయిస్తామన్నారు. ప్లీజ్ టేక్ యువర్ సీట్. You cannot go on like this.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : సార్, వారి ఆస్థులు అమ్మి ఇవ్వమని చెప్పడం లేదు. మంత్రిగారు నిర్ణయం తీసుకొంటామంటున్నారు. కాని కార్మికుల జీతంలో నుండి కట్ చేసిన గ్రాట్యూటీ, పి.ఎఫ్. అమౌంట్స్ ఆఫీసులో ఉన్నాయి. వాటినైనా ఇప్పిస్తారా?

శ్రీ బొత్సా సత్యనారాయణ : మీరు ఏదయితే సూచన చేశారో , దాని యొక్క సాధ్యాసాధ్యాలను పరిశీలించి, చట్టపరంగా ఆ విధంగా ఇవ్వడానికి అవకాశం ఉందో లేదో పరిశీలించి, మీకు మూడు నాలుగు రోజుల్లోనే వ్రాతపూర్వకంగా తెలియచేస్తాను.

## ఎ.పి.ఎస్.టి. & ఇ ఉద్యోగులకు పి.ఆర్.సి.

Question No.244 (714)

Sri Akbaruddin Owaisi(Chandrayanagutta), Mumtaz Ahmed Khan(Yakutpura), Md.Muqtada Khan(Karwan) and Syed Ahmed Pasha Quader(Charminar) - Will the Minister for Youth Services be pleased to state

a) Whether it is a fact that the Government is implementing recommendations of the P.R.C. to the employees of A.P.S.T.& E. (Andhra Pradesh Society for Training and Employment) and not extending the same benefit to the employees of SETWIN; and

b) If so, the reasons therefor?

**MINISTER FOR YOUTH ADVANCEMENT (SRI K.HARISHWAR REDDY):**

a) No Sir. But the Managing Committee of APSTEP has taken a decision to implement PRC 1999 to the employees of APSTEP/STEP

b) PRC is implemented as per the decision taken in the Managing Committee of APSTEP in its meeting held ondated 7-01-2000 SETWIN is governed by a separate Managing Committee and headed by Managing Director, SETWIN. The employees of SETWIN have filed Writ Appeal No.220/2002 against W.P.No.23111 of 2000 before the Hon'ble Division Benh of High Court of Andhra Pradesh and the same is pending.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, I am unable to understand the answer. My question was, whether it is a fact that the Government is implementing the recommendations of the P.R.C. to the employees of A.P.S.T.& E. The answer given is 'No sir. The Managing Committee of APSTEP has taken a decision'. Then again, in answer to "B", it is stated that PRC is implemented as per the decision taken in the Managing Committee. Sir, who is implementing the P.R.C.? My question was has the PRC been implemented or not? For one question, they say yes and again they say no. Sir, through you I want to know as to whether PRC is being implemented or not. My second question is whatever benefits are being given to APST & E employees, the same benefits have to be extended to SETWIN employees also. The Hon'ble Minister has stated that the employees of SETWIN has filed W.A.No.220/2002 against W.P.No.23111/2000. Sir, we should know as to why this petition has been filed. Sir, this petition was filed just because of the injustice done to the SETWIN employees. The SETWIN employees are not getting the financial benefits on par with the other Government employees. Apart from the other benefits, the Management is not honouring the direction passed by the Supreme Court of India.

ఉ.9.30

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, సెట్విన్ అనేది 1978లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా ఓల్డ్ సిటీలోని మైనారిటీస్‌కు ఉపాధి కల్పించడం కోసం , వారికి ట్రైనింగ్ యిచ్చే నిమిత్తం ట్రైనింగ్ సెంటర్‌గా ఏర్పాటయింది. మంత్రిగారు జవాబిస్తూ ఎపియస్‌టిఇ ని యూత్ కొరకు పెట్టడం జరిగిందని, ప్రొడక్షన్ కొరకు కాదని చెప్పడం జరిగింది. సెట్విన్‌ను కూడా ప్రొడక్షన్ కొరకు పెట్టలేదు. ఓవైసీ గారు చెప్పినట్లుగా సెట్విన్ కూడా యూత్‌కు, మహిళలకు ట్రైనింగ్ యిస్తుంది. ట్రైనింగ్ పొందిన తరువాత వారి కాళ్లపై వారు నిలబడడం కోసం సహాయపడే సంస్థ యిది. వారు హైకోర్టుకు పోయినారని చెబుతున్నారు. సెట్విన్‌పై ప్రభుత్వం ఎందుకు సవతితల్లి ప్రేమను చూపుతోంది? సెట్విన్ విషయంలో హైకోర్టులో కేసు వున్నట్లుగా మంత్రిగారు చెబుతున్నారు. హైకోర్ట్ జడ్జిమెంట్ కాపీ నా దగ్గర వుంది వారికి కూడా సమానంగా యివ్వాలని చెప్పేది. సెట్విన్‌కు సరియగు

న్యాయం జరగాలి. వారు కూడా ట్రైనింగ్ అయిన వారే. వారు ఉద్యోగాలు చేసుకుంటూ భార్యాబిడ్డలతో వున్నారు. తమ సిస్టర్ కన్‌సెర్న్‌కు యిచ్చిన విధంగా తమకు కూడా యివ్వవలసిందిగా వారు కోరుతున్నారు. ఒకరికి యిస్తూ మరొకరికి యివ్వకపోవడం న్యాయమా? సెట్విన్ వారికి కూడా పిఆర్‌సి అమలుచేయండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, హైకోర్ట్‌లో కేస్ వుంది కనుక ప్రభుత్వం తరఫున నిర్ణయం తీసుకోవడం వీలుకాదు. హైకోర్ట్ జడ్జిమెంట్ తరువాత తప్పకుండా పాజిటివ్‌గా నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నిస్తాము.

## ఎ.పి.భవన్ నిధుల మళ్లింపు

ప్రశ్న నెం. 245(281)

Sri G. Chinna Reddy(Wanaparthy), Malreddy Ranga Reddy(Malakpet), N.Varadarajulu Reddy(Proddatur), S.Udayabhanu(Jaggayyapet), A.Indrakaran Reddy(Nirmal) - Will the Chief Minister be pleased to state :

a) Whether it is a fat that an amount of Rs.4.00 crores allocated in the Budget for the year 2002-03 for maintenance of A.P. Bhavan, New Delhi, has been diverted for the purchase of an Air Craft ;
b) Whether it is also a fact that the funds allocated to some other Departments for developmental works, have also been diverted for the same purpose ; and
c) If so, the alternate arrangement of funds made for those Department ?

SRI D. PRASADA RAO : Answer to

a) No Sir.
b) & c) Does not arise.

శ్రీ జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, కొత్త ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన నిర్వహణకై 2002-03 సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన రు.4 కోట్ల మొత్తాన్ని విమానం కొనుగోలుకు మళ్లించిన విషయం వాస్తవమా అంటే గౌరవమంత్రిగారు ' లేదు' అని సమాధానం చెప్పారు. వాస్తవంగా 2002-03 సంవత్సరంలో ఒక చిన్న సైజు విమానాన్ని కొనాలనే ప్రతిపాదనను ఆనాడు వున్న ప్రభుత్వం చేసిందా? అటువంటి ప్రతిపాదన వుంటే దానికయ్యే ఖర్చు ఎంతనే విషయం తెలియజేయవలసిందిగా తమ ద్వారా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను. న్యూఢిల్లీ లోని ఆంధ్రప్రదేశ్ భవన నిర్వహణకై ప్రతి సంవత్సరం మనం చేస్తున్న ఖర్చు ఎంతో తెలియజెప్పవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా 2002-03 సంవత్సరంలో రు. 4 కోట్లు కేటాయిస్తే అందులో రు. 3 కోట్లు విమానం కొనుగోలుకై మళ్లించడం జరిగిందనే వార్తలు ఆనాడు బయటకు రావడం జరిగింది. 2002-03 సంవత్సరంలో నిర్వహణకు కేటాయించిన మొత్తం ఎంత? ఖర్చయింది ఎంత? 2003-04 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ భవన నిర్వహణకై కేటాయించిన మొత్తం ఎంత? ఖర్చు ఎంత? ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ భవన నిర్వహణకై ఎంత డబ్బు కేటాయించారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

ఉ.9.40

అయితే గత ప్రభుత్వంలో మనం చాలాసార్లు బడ్జెట్ సమావేశాల్లో గాని, పద్దులపైన మాట్లాడేటప్పుడు కాని చర్చించి, డిమాండ్స్ పాస్ చేసుకున్నాము. దానిని కాదని తరువాత అనేక శాఖలకు ఆ డబ్బును బదలాయించడం ఆనవాయితీగా మారింది. అది తప్పుడు పద్ధతి అని చెప్పడం జరిగింది. ఆ విధంగా గతంలో జరిగిన అనేక పొరపాట్లపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, answer to A అని ఎందుకు అన్నాను అంటే ఎ.పి.భవన్‌కు కేటాయించిన నిధులను మళ్లించి విమానం కోనుగోలు చేశారా అన్నారు. నిధులు మళ్లించి చిన్న విమానం అంటే ఒక హెలికాప్టర్ కొనుగోలు చేసే కార్యక్రమం ఆనాడు చేయలేదు. ఒక ఇంజిన్‌ను కొనుగోలు చేసే కార్యక్రమం మాత్రమే చేశారు. మనకు రెండు హెలికాప్టర్లు ఉన్నాయి. ఒకటి చేతక్, రెండవది బెల్-430 మోడల్. ఇందులో చేతక్ హెలికాప్టర్ సి.ఎం .యూజ్ చేయడానికి దాని పర్‌ఫార్మెన్స్ పట్ల కొంత అనుమానం ఉండటంతో దానిని విడిచిపెట్టి, బెల్-430 మోడల్ హెలికాప్టర్‌ను ఉపయోగించే కార్యక్రమం జరుగుతుండేది. దీనికి మూడవ ఇంజిన్‌ను పెట్టాలనే సజేషన్ వచ్చినపుడు, దాని కోసం రీఅప్రాప్రియేషన్ ద్వారా 4 కోట్ల 10 లక్షల రూ.లను తీసుకొని రావడం జరిగింది. దీనికి గాను, ఎ.పి.భవన్ నిర్వహణ కోసం ఇచ్చిన డబ్బుల్లో నుండి రూ. 3 కోట్లు, రాజ్‌భవన్‌కు ఇచ్చిన దాంట్లో నుండి 50 లక్షల రూ.లు, గెస్ట్ హౌజెస్ మేయిన్‌టెనెన్స్ కోసం ఇచ్చిన దాంట్లో నుండి 60 లక్షల రూ.లు, ఈ విధంగా మొత్తం 4 కోట్ల 10 లక్షల రూ.లను డైవర్ట్ చేసి ఒక ఇంజిన్‌ను కొన్నారు. అది కూడా రీఅప్రాప్రియేషన్ ద్వారానూ, ఫైనాన్స్ డిపార్టుమెంట్ యొక్క నిబంధనలకు అనుగుణంగానే చేయడం జరిగింది. తరువాత, ఎ.పి. భవన్‌కు ప్రతీ సంవత్సరం ఎంత కేటాయిస్తున్నారు అని అడిగారు. ఆ వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. తరువాత బి, సి ప్రశ్నలకు Does not arise అని ఎందుకు అన్నాను అంటే డైవర్ట్ చేసిన డబ్బులు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు సంబంధించినవి కావు కాబట్టి ఈ చర్యల వల్ల డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఆగిపోయే ప్రశ్న ఉత్పన్నం కాదు కాబట్టి, Does not arise అన్నాను. ఎ.పి. భవన్‌కు కేటాయించిన నిధుల్లో ఎంత మేరకు మిగిలిపోయాయి అనే దాని గురించి సెపరేట్ క్వశ్చన్ వేస్తే ఆ వివరాలు తరువాత వివరంగా తెప్పించగలను.

డా. జి.చి న్నారెడ్డి : ఎ.పి. భవన్ నిర్వహణకై 2002-03 సంవత్సరానికి గాను 4 కోట్లు కేటాయించి, అందులో మూడు కోట్ల రూ.లను ఈ హెలికాప్టర్ ఇంజిన్ కొనుగోలుకు మళ్లించామని చెప్పారు. అటువంటప్పుడు మిగిలిన కోటి రూపాయలు ఎ.పి. భవన్ నిర్వహణకు సరిపోతుందా? ఒకవేళ ఆ కోటి రూపాయలే ఖర్చు చేయడానికి అవకాశం ఉన్నప్పుడు, ఆ సంవత్సరం ఎందుకు నాలుగు కోట్ల రూ.లు కేటాయించారు? దయచేసి అది చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా 2002-03, 2003-04 సంవత్సరాల్లో బడ్జెట్ కేటాయింపులు ఎంత? ఎ.పి.భవన్‌కు కేటాయించిన నిధులను డైవర్ట్ చేయడం వల్ల, అక్కడ ఏవయితే మరమ్మతులు చేపట్టారో నిర్వహణ కోసం, దానికి సంబంధించిన కంట్రాక్టర్సుకు ఇంతవరకు బిల్లులు చెల్లించని మాట కూడా వాస్తవమేనా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఎ.పి. భవన్‌కు సంబంధించి రిపేర్లు కోసం ఖర్చు పెట్టిన వివరాలు నా దగ్గర లేవు. అవన్నీ తెప్పిస్తాను. ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చింది . ఎ.పి. భవన్ అవసరాలను ఈనాటి ఫైనాన్స్ మినిస్టర్‌గారు జాగ్రత్తగా అబ్జర్వ్ చేస్తూ ఉంటారు. అవసరాన్ని బట్టి నిధులు విడుదల చేయడం జరుగుతుంది. మెంబర్స్ వ్యక్తం చేసిన ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని, తగిన రీతిలో వాటిని క్లియర్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వ్యవహారం చేస్తుంది. ఎందుకంటే ఇప్పుడు అక్కడ ప్రభుత్వం చేయవలసింది అంతగా ఏమి లేదు.

డా.జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, నేను అడిగిన దానికి సమాధానం రాలేదు....

మిస్టర్ స్పీకర్ : వారి దగ్గర ప్రస్తుతం సమాచారం లేదంట. Information will be passed on.

డా. జి.చిన్నారెడ్డి : ఇప్పుడు గౌ.మంత్రిగారు మనవి చేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రెండు హెలికాప్టర్లున్నాయని చెప్పడం జరిగింది. ఈ రెండు హెలికాప్టర్ల నిర్వహణకై ప్రభుత్వం వెచ్చిస్తున్న వ్యయం ఎంత? గత తొమ్మిది సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రమంతటా పర్యటించడానికి ఈ హెలికాప్టర్లపైన ఖర్చు పెట్టిన మొత్తం

ఎంత? అదే విధంగా రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రెండున్నర నెలల్లో వాటిపైన ఖర్చు పెట్టిన మొత్తం ఎంతో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : హెలికాప్టర్ల కోసం జరిగిన ఖర్చు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1999వ సం .లో రూ.2,18,24,509, 2000-01 లో రూ. 2,28,12,301 లు, 2001-02 సం .లో రూ. 4,95,45,943 లు, 2002-03 సం. లో రూ. 4,04,74,114 లు, 2003-04 సంవత్సరంలో రూ. 3,36,85,000 లు. ఇక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ రెండు నెలలకు సంబంధించి ఎక్స్‌పెండేచర్ డిటేల్స్ ఇంకా రాలేదు. అది అవసరమయితే తరువాత వారికి వ్రాతపూర్వకంగా తెలియచేస్తాను.

## రైతుల కోసం పరపతి ప్రణాళిక

ప్రశ్న నెం. 246(424)

సర్వశ్రీ యనమలరామకృష్ణుడు(తుని), ఎర్రబెల్లి దయాకరరావు, పి. కేశవ్ (ఉరవకొండ)- గౌ. సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ప్రభుత్వం 2004-05 ఖరీఫ్ కాలం కోసం రైతుల పరపతి ప్రణాళికను రూపొందించిందా?
(ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

**సహకార శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ):**

(అ) అవునండీ.
(ఆ) 2004-05 సంవత్సరానికి వ్యవసాయ వార్షిక పరపతి కింద ప్రతిపాదించిన ప్రణాళిక ఈ క్రింది విధంగా ఉంది

(రూ.కోట్లలో )

| | |
|---|---|
| 1. పంట రుణాలు (ఖరీఫ్ ) | 7500 |
| 2. వ్యవసాయ కాలిక రుతాలు | 1814 |
| 3. సంబంధిత కార్యకలాపాలు | 1168 |
| మొత్తం రూ. | 10482 |

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, ఈనాడు కోఆపరేటివ్ బ్యాంక్స్ మరియు కమర్షియల్ బ్యాంక్స్ నుండి అగ్రికల్చర్ క్రెడిట్స్ ఇచ్చేది చాలా తక్కువ. ఎంచేతంటే, ఆర్‌బిఐ ఇన్‌స్ట్రక్షన్స్ మేరకు 18 శాతం ఉండాలన్నప్పటికీ, 15 శాతం కంటె ఎక్కువ ఇవ్వడం లేదు అని మన రికార్డులు తెలియపరుస్తున్నాయి. అంచేత 15 శాతం కూడా ఇవ్వలేని సందర్భంలో కమర్షియల్ బ్యాంక్స్ కానివ్వండి, ఆర్‌బిఐ కానివ్వండి మిగతా అంతా ప్రయివేట్ లెండింగే ద్వారానే రైతులకు ఋణం లభిస్తున్నది. అంచేత ఇక్కడ ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ కోఆపరేటివ్, కమర్షియల్ బ్యాంక్స్ ఇచ్చే అగ్రికల్చర్ లోన్స్ గురించి మాత్రమే ఇస్తున్నారు. అయితే ప్రయివేట్ లెండింగ్ 85 శాతం వరకు ఉంది. కాని ఈ రోజు మారటోరియం విధించిన తరువాత ప్రయివేట్ లెండింగ్ ఇస్తున్నట్లుగా ఎక్కడా సమాచారం లేదు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు మనకు ఉన్న సమాచారం మేరకు. అంచేత, గౌ.మంత్రిగారిని నేను అడుగుతున్నాను, కోఆపరేటివ్ లోన్స్ కానివ్వండి, కమర్షియల్ బ్యాంక్స్ లోన్స్ కానివ్వండి, ప్రయివేట్ లోన్స్ కానివ్వండి మొత్తం ఎంత మొత్తంలో అగ్రికల్చరల్ లోన్స్ ఇవ్వాలనుకుంటున్నారు? ఇప్పటి వరకు ఎంత ఇచ్చారు? ప్రయివేట్ లెండింగ్ ద్వారా ఇచ్చినట్లుగా ఏదైనా సమాచారం ఉందా? కోఆపరేటివ్, కమర్షియల్ బ్యాంక్స్ ఇవ్వగా, మిగతా అంతా ఎట్లా మీట్ అవబోతున్నారు? దానికి ఆల్టర్‌నేటివ్ అరెంజ్‌మెంట్స్ ఏమైనా చేశారా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈ మధ్య కాలంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం కనీసం 40 శాతం అయినా కొత్త వారికి అగ్రికల్చరల్ లోన్స్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ మేరకు దగ్గరదగ్గరగా 8 లక్షల 43 వేల మంది కొత్త రైతులను గ్రామాల్లో ఐడెంటిఫై చేయడం జరిగింది. ఇందులో ఇప్పటి దాకా, 2 లక్షల 61 వేల మంది కొత్త వారికి డిస్‌బర్స్‌మెంట్ చేయడమయింది. అంతేకాకుండా ఈ మధ్యన నాబార్డు కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చింది. దాని విషయంలో నాబార్డు వారితో నెగోషియేన్స్ జరుపుతున్నాము. ఒకవేళ ప్రయివేట్ రుణాలు తీసుకొని ఉంటే, వారికి బ్యాంక్‌ల నుండి కొంత ఫైనాన్స్ అందించాలనేది నాబార్డు గైడ్‌లైన్స్‌లో కూడా ఉంది.

ఉ. 9.50

కానీ అది క్లియర్‌గా లేదు. నాబార్డ్ నుంచి వచ్చే దానికి నాబార్డ్‌తో డిస్కషన్స్ చేస్తున్నాము. అవి ఫ్రూట్‌ఫుల్ అయితే, దాని గురించి ఆలోచిస్తాము.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, సెంట్రల్ ఫైనాన్స్ మినిస్టర్ చెప్పింది, 30 శాతం లేదా 40 శాతం ఇప్పుడు ఏది ఇస్తున్న 18 శాతం మీద అదనంగా అని నేను అర్థం చేసుకుంటున్నాను. 18 శాతం ప్లస్ 30 శాతం లేదా 40 శాతమో అయితే ఎంత అయింది? మిగతాది ఎక్కడ నుంచి మీట్ అవుతారు? రైతాంగానికి అప్పులు రాక ఇబ్బందిగా ఉంది. మారిటోరియం వల్ల కావచ్చు, వేరే కావచ్చు . మారిటోరియం విషయం వచ్చినప్పుడు మా పార్టీ తరఫున చెప్పాము. ప్రైవేటు లెండింగ్ అంటూ పొందలేరు. అప్పులు ఎక్కడ నుంచి తెస్తారు? ఆల్టర్నేటివ్ ఎట్లా చేస్తారు? కోఆపరేటివ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకుల గురించి సెంట్రల్ మినిస్టర్ చెప్పారు. 18 శాతం ఇవ్వవలసినదే 15 శాతం కూడా ఇవ్వడం లేదు. ఓవర్ అండ్ ఎబవ్ 30 శాతం లేదా 40 శాతం అన్నారు కానీ అది కూడా ఇంకా ఇంప్లిమెంటేషన్‌లోకి రాలేదు. ఆ పరిస్థితి ఉంటే, ప్రైవేట్ లెండింగ్‌కు ఇబ్బంది ఉంటే, క్రెడిట్ ప్లాన్ ఏ విధంగా అమలు చేసే అవకాశం ఉంది? ప్రైవేట్ లెండింగ్‌కు ఆల్టర్నేటివ్ ఏం చేశారు అనేది క్లియర్‌గా చెప్పాలి. టోటల్ లెండింగ్ ఇంక్లూడింగ్ కమర్షియర్, కోఆపరేటివ్, ప్రైవేట్ లెండింగ్‌తో కలిపి ఎంత అనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః గడచిన నాలుగు సంవత్సరాలలో ఉన్నటువంటి కరవును దృష్టిలో పెట్టుకుని, రైతు అప్పుల బారిన పడి, చాలా ఎక్కువ వడ్డీకి రుణాలు తెచ్చి ఇబ్బందులు పడుతున్నాడు. రుణాలు ఇచ్చిన వారు రైతులను ఎక్కువగా పీడిస్తున్నారనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్యల నుంచి రైతులను తప్పించే పనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం

మారిటోరియం విధించడం. ఈ ప్రశ్న క్రొత్తది కాదు. ప్రతి మూడు, నాలుగు రోజులకు ఒకసారి మనం డిస్కస్ చేస్తున్నాము. ఆ ప్రయత్నాన్ని తప్పు పట్టడానికి తెలుగు దేశం పార్టీ వారు ప్రయత్నిస్తున్నారు. టి.డి.పి మారిటోరియం విధించడం వల్ల నష్టం జరుగుతోందనే విధంగా తప్పు పడుతున్నారు. రైతును ఆదుకోడానికి చేసిన ఒక కార్యక్రమం. ఇప్పటి వరకూ 2004 సంవత్సరానికి గాను రు. 2208 కోట్లకు గాను రు. 2764 కోట్లు డిస్‌బర్స్ చెయ్యడం జరిగింది. లాస్ట్ ఇయర్ రు. 2208 కోట్లు అన్ని బ్యాంకుల నుంచి ఇస్తే, ఈ సంవత్సరం ఈ పాటికే ఖరీఫ్‌లో అన్ని బ్యాంకుల నుంచీ రుణాలు రు. 2764 కోట్లు ఇవ్వడం జరిగింది. రు. 5.56 కోట్లు లాస్ట్ ఇయర్ కంటే ఎక్కువ ఇవ్వడం జరిగింది. లాస్ట్ ఇయర్ 34 శాతం ఉంటే ఇప్పటికే ఈ సంవత్సరం 37 శాతం ఇవ్వడం జరిగింది. ఇందులో ఈ సంవత్సరం సుమారుగా టెనెంట్ ఫార్మర్స్‌కు 9 జిల్లాలలో 90 వేల మందికి కవర్ అయింది. ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ప్రైవేట్ మనీ లెండర్స్ ఎవరయితే ఉన్నారో, వారిని సెటిల్ చెయ్యడానికి కమర్షియల్ బ్యాంకులు ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వం కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ వై. రామకృష్ణుడుః మారిటోరియం తప్పు అనలేదు. ఆ రోజున సపోర్ట్ చేశాము. దానికి ఆల్టర్నేటివ్ మెథడ్స్ ఏం చేశారు అనేది అప్పుడు చెప్పలేదు. ఇప్పుడు చెప్పడం లేదు. మారిటోరియం బిల్లు పాస్ అయిన తరువాత నోటిఫికేషన్ ఇచ్చారా, లేదా? ఆ సమాచారం హౌస్‌కి చెప్పాలి. అదొకటి మంత్రిగారు చెప్పాలి. నేను అడిగిన ప్రశ్న వేరు, మంత్రిగారు చెప్పే సమాధానం వేరు. రు. 100 లెండింగ్‌కు తీసుకుంటే, అగ్రికల్చర్ లోన్ రు. 15 ల కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. అంటే రు. 85 ప్రైవేట్ లెండింగ్ జరుగుతోంది. అది ఇప్పుడు రైతులకు అందడం లేదు. దానికి ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ ఏమిటి? దానికి సమాధానం లేదు. చెప్పవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ కోసం ఈ సంవత్సరం దాని ప్రయత్నంలోనే 8లక్షల ,43 వేల మంది ఫార్మర్స్ క్రొత్త వారిని గుర్తించాము. ఇప్పటి వరకూ ఇచ్చిన లెండింగ్ వల్ల, 2 లక్షల 61 వేల మంది కవర్ అయ్యారు. ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్ చెయ్యలేదు అనే మాట లేదు. ప్రధాన మంత్రిగారితో మాట్లాడాము. ప్రధాన మంత్రిగారు వచ్చి వెళ్లిన తరువాత ఇన్‌స్టిట్యూషన్స్‌లో డబులింగ్ ఆఫ్ లోన్స్ చేశారు. ఆ ఆదేశాల ప్రకారమే ఈ రోజు కమర్షియల్ బ్యాంకులు ఖరీఫ్‌కు ఇంట్రెస్ట్ రేట్స్ తగ్గించుకుంటున్నాయి. అగ్రికల్చర్ లోన్స్‌కి తగ్గించడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రి గారితో, ఫైనాన్స్ మంత్రిగారితో మాట్లాడిన ఫలితంగా దేశంలో మొట్టమొదటిసారిగా రాజశేఖర రెడ్డిగారి ప్రయత్నాలు ఫలించిన కారణంగా, రైతుకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయి. అట్లా అంటే కాదు. 2004-05కి ఎప్పుడూ లేని విధంగా 5 శాతానికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. లేదు, ఏమీ చెయ్యలేదు అనే మాట వాస్తవం కాదు. ఆదేశించిన మేరకు క్రొత్త వారికి రుణాలు ఇవ్వడం జరుగుతోంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ వై. రామకృష్ణుడుః మంత్రిగారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః వేసిన ప్రశ్న చూడండి. దానికి గవర్నమెంట్ ఆన్సర్ చేసింది. సప్లిమెంటరీస్ అడుగుతున్నారు. మారిటోరియం వల్ల రైతులకు రుణాలు రావడం లేదనే మాట చెబుతున్నారు. గవర్నమెంట్ ఇంక్రీజ్ చేసిందని చెబుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడుః ఆన్సర్ చెయ్యలేదు. నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. 30 శాతం, 40 శాతం పెంచుతున్నామనే ఇన్‌స్ట్రక్షన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి రాలేదు. మారిటోరియం నోటిఫికేషన్ ఇవ్వలేదు. అగ్రికల్చర్‌లో ప్రైవేట్ లెండింగ్‌కు సంబంధించి మారిటోరియం విధించినప్పుడు, ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ చెయ్యలేదు. కారణాలేమిటి? క్రొత్త రైతులు ప్రతి సంవత్సరమూ యాడ్ అవుతూనే ఉంటారు. 15 శాతమో, 10 శాతమో ఎంతో కొంత యాడ్ అవుతారు. ఎంత మందికి ఇప్పటి

వరకూ ఇచ్చారు? దాదాపు 85 శాతం ప్రైవేట్ లెండింగ్‌కు గాను ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్ ఏం చేశారు? తక్కువ వడ్డీకి ఇవ్వడం, ఇంట్రస్ట్ రిబేట్‌లు నేను కోఆపరేటివ్ మినిస్టర్‌గా ఉన్నప్పటి నుంచీ ఉంది. 3 శాతానికి ఇస్తామని, ప్రస్తుతం 5 శాతానికి ఇస్తున్నారు. ఆ గ్యాప్ 2 శాతం రైతాంగానికి ప్రామిస్ చేసింది బ్రేక్ చేశారు. దాని జోలికి పోను.ప్రైవేట్ రుణాలకు ఆల్టర్‌నేటివ్ మెథడ్ గురించి స్పెసిఫిక్‌గా అడిగాను. చెప్పాలి. ప్రత్యామ్నాయం చెయ్యకపోవడం వల్ల రైతాంగం సంక్షోభంలో పడింది. కోఆపరేటివ్ బ్యాంకులు 9 పని చేస్తున్నాయి. మిగతావి పడుకున్నాయి. కమర్షియల్ బ్యాంకులు ఇచ్చేదే లిమిటెడ్‌గా. రైతాంగం సంక్షోభంలో ఉంది. దానికి ఏం ఏర్పాట్లు చేశారంటే, అది చేశాం, ఇది చేశాం అంటున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః వారు ఆర్థిక శాఖ మంత్రిగా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వారికి తెలుసు. నిన్నటి వరకూ ప్రభుత్వాన్ని నడిపారు. రాష్ట్రంలో 9 సహకార బ్యాంకులు మాత్రమే క్రొత్త లోన్స్ ఇస్తున్నాయి అన్నారు. అది తప్పు. మొత్తం 22 బ్యాంకుల నుంచి కూడా డిస్‌బర్స్‌మెంట్ జరిగింది. కావాలంటే వివరాలు చెబుతాను. శ్రీకాకుళం రు. 3212.12 లక్షలు, విజయనగరం రు. 801 లక్షలు, విశాఖపట్నం రు. 4356 లక్షలు, కాకినాడ రు. 12468 లక్షలు, ఏలూరు రు. 11,800 లక్షలు, కృష్ణా రు. 5,300 లక్షలు, గుంటూరు రు. 3600.18 లక్షలు, ప్రకాశం రు. 4,682 లక్షలు, నెల్లూరు రు. 120.40 లక్షలు, కడప రు. 1377 లక్షలు, కర్నూలు రు. 1519 లక్షలు, అనంతపూర్ రు. 5250 లక్షలు, చిత్తూరు 3,561 లక్షలు, అదిలాబాదు 7930 లక్షలు, హైదరాబాద్ రు. 948.67 లక్షలు, కరీంనగర్ రు 2877.71 లక్షలు, ఖమ్మం రు. 3049.62 లక్షల..

ఉ 10.00

మహబూబ్ నగర్ రు 1976 లక్షలు, మెదక్ రు 300 లక్షలు, నల్గొండ రు 1467 .67 లక్షలు, నిజామాబాద్ రు 3905 లక్షలు, వరంగల్ రు 829 .86 లక్షలు ఇవ్వడం జరిగింది . 9 బ్యాంకులలో మాత్రమే యాక్టివిటీ జరుగుతుంది అనేది కరక్టు కాదు . రాష్ట్రంలో ఉన్న 22 డిసిసిబి ల నుండి డిస్బర్స్‌మెంట్ ప్రారంభం అయింది . మారిటోరియం ప్రకటించిన దానిపై , ఇప్పటివరకు ఎవరయితే ప్రైవేటు అప్పులు ఇచ్చారో, ఫెర్టిలైజర్స్, ఇన్‌పుట్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ ఇచ్చినవారిని జిల్లా కలక్టర్లు వారి అసోసియేషన్ పరంగా పిలిపించి మాట్లాడుతున్నారు . గత సంవత్సరం ఇచ్చిన దానిపై వత్తిడి చేయకుండా కొత్తగా రుణాలు ఇప్పించేదానికి ప్రయత్నం చేస్తున్నారని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ యనమల రామకృష్ణుడు : మారిటోరియంకు సంబంధించిన బిల్‌పై నోటిఫికేషన్ ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి ? ఇచ్చారా లేదా చెప్పడంలేదు . రెండవది కోపరేటివ్ సెక్టారులో కోపరేటివ్ లోన్స్ రీ షెడ్యూలు చేయడంలేదు అనేది మాకున్న సమాచారం . రిబేట్‌కు ఎంత డబ్బు ఖర్చవుతోంది అనేది బడ్జెట్‌లో లేదు . కారణం ఏమిటి ? ఇవన్నీ చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మారిటోరియంకు సంబంధించిన నోటిఫికేషన్, నా దగ్గర వున్న సమాచారం మేరకు రీ షెడ్యూలు జరుగుతున్నదని రెవిన్యూ మినిస్టరుగారు చెబుతున్నారు . సహకార వ్యవస్థకు సంబంధించి వారిని క్వశ్చన్ వేయమనండి . మారిటోరియం గురించి రెవిన్యూ మినిస్టరుగారు చెబుతారు . ఈ బిల్లు వచ్చింది పూర్తిగా ప్రైవేటు రుణాలకు తప్ప సహకార సంస్థలు, లేక కమర్షియల్ బ్యాంకులకు సంబంధించి ఈ బిల్లులో లేదు . బిల్ మీద చర్చ జరిగింది . ఇది ప్రైవేటు వారికి గానీ కోపరేటివ్‌కు కాదు . రామకృష్ణుడుగారికి తెలుసు .

SRI T. DEVENDER GOUD: We want to give one suggestion to the government. It will be beneficial to the farmers.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఇంటరెస్ట్ సబ్సిడీ బడ్జెట్‌లో పెట్టలేదని అన్నారు . రు 65 కోట్లు పెట్టాము , రు 32 .5 కోట్లు రిలీజ్ చేశాము . Further, amount will be provided as per actual disbursements.

SRI Y. RAMAKRISHNUDU: The Minister is avoiding the answer.

MR. SPEAKER: The question of moratorium does not relate to the Minister for Cooperation. The moratorium was imposed on private lendings but not on cooperative loans.

శ్రీ యనమల రామకృష్ణుడు : ఇది చాలా సీరియస్ మ్యాటర్ . It pertains to the entire farming community in the state. మారిటోరియం నోటిఫికేషన్ ఇచ్చారా లేదా అంటే కోపరేటివ్ మినిస్టరుగారు తెలుసుకోవలసిన అసరం ఉంది . లోనింగ్ ప్యాట్రన్ మేము ప్రైవేటు, కమర్షియల్ కు వర్తింపజేయాలని అన్నాము . బిల్ పాస్ అయి నెల పైన అయింది . నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారు . ఇస్తే సమాచారం ఉందా ? నోటిఫికేషన్ కాపీ ఇక్కడ పెడతారా ? రీ షెడ్యూల్ జరగడంలేదు . మా సభ్యులు ఈ అంశం హౌస్‌లో లేవనెత్తినపుడు చాలా డీటెయిల్‌గా డిస్కస్ చేశాము . స్పష్టంగా చెప్పడంలేదు .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : మారిటోరియంకు సంబంధించిన అన్ని ఫార్మాలిటీస్ కంప్లీట్ చేశాము . It is under process. నాబార్డు ఫ్రెష్‌గా ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం 5 సంవత్సరాలలో రెండు సంవత్సరాలు నేచురల్ కలామిటీస్ వలన ఇబ్బంది ఉంటే రీ సెటిల్‌మెంట్ చేయవచ్చు అని ఉంది . అందులో భాగంగా నాబార్డు ప్రతి సంవత్సరం ఆప్కాబ్ నుండి డబ్బు చెల్లించకపోతే నాబార్డు నుండి ఫ్రెష్‌గా వచ్చే డిస్‌బర్స్‌మెంట్ ఉండదు . దీనికి సంబంధించి నాబార్డుతో చర్చలు జరుపుతున్నాము . రు 14 వందల కోట్లకు డిమాండ్ రైజ్ చేశాము . నేను కూడా ఈ నెలలో నాబార్డు ఛైర్మన్‌కు కలవడానికి వెళుతున్నాను . అన్నీ తెలిసి ఏమీ తెలియనట్లు రామకృష్ణుడుగారు మాట్లాడడం ధర్మం కాదు . వారు కోపరేటివ్ మినిస్టరుగా, ఆర్థిక మంత్రిగా వున్నారు . అన్నీ తెలిసి, ప్రభుత్వం చేయడంలేదని ఏవరన్నా మాట్లాడితే బాగుంటుంది కానీ రామకృష్ణుడుగారు మాట్లాడడం బాగాలేదు . ఒకసారి రీ సెటిల్‌మెంట్ చేసిన తరువాత మారిటోరియం రెండు సంవత్సరాలు ఉంటుంది . ఇక్కడి పరిస్థితులు, వారు పోయిన సారి ఈ సంవత్సరం బడ్జెట్ తయారు చేశారు . ఈ రెండు సంవత్సరాల పరిస్థితి నాబార్డుతో చర్చలు జరుపుతున్నాము . ముఖ్యమంత్రిగారు ఇక్కడినుండి ఫైనాన్స్ మినిస్టరుగారితో మాట్లాడడం జరిగింది . నేను ఈ నెలాఖరులో నాబార్డు ఛైర్మన్‌ను కలవడానికి ముంబాయి వెళుతున్నాను . అన్నీ తెలిసి మాట్లాడడం పద్ధతి కాదు . We are in the process.

శ్రీ యనమల రామకృష్ణుడు : పోస్ట్‌పోన్ చేయండి .

MR. SPEAKER: Why should it be postponed? The government says that they have answered it adequately.

SRI P. KESAV: But we are not satisfied with the answer. We need more information from the government.

.

MR. SPEAKER: Please take your seats. We have discussed it for more than half an hour. క్వశ్చన్ నెం . 247

## కొత్త వైద్య కళాశాలల మంజూరు

ప్రశ్న నెం .247( 534)

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలల మంజూరు కోసం ప్రభుత్వం ఏదైనా విధానాన్ని రూపొందించిందా ?

బి గత 5 సంవత్సరాలలో రాష్ట్రప్రభుత్వం ఎన్ని వైద్య, దంత వైద్య కళాశాలలను మంజూరు చేసింది ?

సి ఆ కళాశాలలను మంజూరు చేయడంలో పాటించిన ప్రమాణాలు ఏమిటి ?

ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి ( ముఖ్యమంత్రిగారి తరఫున)(శ్రీ కె రోశయ్య )

ఎ అవునండీ .

బి గత 5 సంవత్సరాలలో మంజూరైన వైద్య, దంత వైద్య కళాశాలలు :

1 . వైద్య కళాశాలలు 26

2 . దంత వైద్య కళాశాలలు 26

సి కళాశాలలను మంజూరు చేయడానికి పాటించిన ప్రమాణాలు ఈ క్రిందివిధంగా వున్నాయి .

1 . ప్రత్యేక ప్రదేశానికి సంబంధించి సామాజిక, ఆర్థిక అంశాలు .

2 . ప్రత్యేక ప్రదేశంలో లభ్యంగా ఉన్న వైద్య సౌకర్యాలు .

3 . డిమాండు ప్రకారం మరిన్ని కళాశాలలు ఉండవలసిన అవసరం .

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఈ విధంగా కేకలు వేస్తూ, ఏమి హక్కులండీ ? ఎవరినీ మాట్లాడనివ్వరు .

MR. SPEAKER: After 9.30 a.m., there will be only single supplementary.

శ్రీ పి కేశవ్ : ఎప్పటికి ఇలాగే ఉంటుందా ? ఎస్ ఎన్ క్యూలకు ఇది అప్లయి కాదా ? రూలింగ్ ఇవ్వండి . కూర్చుంటాము . మాకు తెలియడంలేదు . ఈ సభలో ఎప్పుడు ఏ చట్టం అమలుచేస్తున్నారో చెప్పండి .

మిస్టర్ స్పీకర్ : ఎస్ ఎన్ క్యూలకు అప్లయి కాదు . In respect of your supplementary, the government has answered it. I have to close it and go to the next question. Still if you are not happy with the reply, you are left with other options.

SRI Y. RAMAKRISHNUDU: I do agree that the government has answered it. But the answer is not advantageous to the farmers. రైతుల తరఫున అడుగుతున్నాము . రీ షెడ్యూల్ క్రింద మంత్రిగారు చెప్పారు . 10 రోజుల క్రితం ఇదే హౌస్‌లో అడిగితే మా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు అన్నారు . ఈ 10 రోజులలో ఏమి జరిగిందో చెప్పడంలేదు . ఇంకా మాట్లాడుతున్నాము అన్నారు . రెండవది మారిటోరియం నోటిఫికేషన్ ఇష్యూ చేయడం ప్రాసెస్‌లో ఉందని అంటున్నారు .

ఉ.10.10

అంటే ఇప్పటివరకూ నోటిఫికేషన్ ఇష్యూ చేయలేదనే అర్థం వస్తుంది. నాబార్డ్ వారు టేకప్ చేస్తారని అన్నారు. ఈ వారం రోజులలో కాని, 10 రోజులలో కాని నాబార్డ్ వారు టేకప్ చేసారా ? అట్లాగే నాబార్డ్ వారు రీ షెడ్యూల్ చేయమని చెప్పారని మంత్రిగారే చెబుతున్నారు. రీ షెడ్యూలింగ్ అనేది కోపరేటివ్ సెక్టార్‌లో చేయకపోతే రైతాంగానికి చాలా ప్రాబ్లమ్స్ వస్తాయి. అందుకని రీ

షెడ్యూలింగ్ చేయమని చెప్పాలి. ఆ నెగోషియేషన్స్ చేస్తామని అన్నారు. వారు ఆ విషయం ఇదే హౌజ్‌లో చెప్పి 10 రోజులైంది. ఈ మధ్య జరిగిన డవలప్‌మెంట్స్ చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, రామకృష్ణుడు గారికి వారు అడిగిన వాటికి అన్నిటికీ సమాధానం తెలుసు. నిద్ర పోతున్న వారిని లేపవచ్చు కాని నిద్ర నటిస్తున్న వారిని లేపలేము. మారటోరియంవల్లనే ఈ రాష్ట్రంలో రైతులు చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తున్నారని రోజూ బయటా, లోపలా చెబుతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆలోచన చేసి, జాగ్రత్తగా నోటిఫికేషన్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని క్లియర్‌గా చెబుతున్నాను. రీ షెడ్యూలింగ్‌కి సంబంధించి, ఒకసారి రీ షెడ్యూలింగ్ చేస్తే మీకు తెలుసు, దగ్గర దగ్గర ఈ రోజు రైతులకు ఇచ్చే రుణాలలో 80 శాతానికి పైగా సహకార వ్యవస్థ నుంచే వున్నాయి.

ఒకసారి కనుక రీ షెడ్యూలింగ్ జరిగితే 2 సంవత్సరాల వరకూ మారటోరియం వుంటుంది. మరి ఈ రెండు సంవత్సరాలలో నాబార్డ్‌కు కట్టవలసిన డబ్బు కట్టకపోతే వారు ఒప్పుకోరు. ఈ 2 సంవత్సరాలలో రైతుకు డబ్బు ఇవ్వడం లేదని గొడవ చేస్తారు. అవన్నీ చూడాలి కదా ? వాటి గురించే మాట్లాడుతున్నాము. ఫైనాన్స్ మినిస్టర్ గారితో ముఖ్యమంత్రిగారు మళ్లీ మాట్లాడారు. మళ్లీ మరొకసారి ఫైనల్ టాక్స్‌కు వెళ్లి వచ్చారు. మళ్లీ నాబార్డ్ చైర్మన్ గారిని కలవడానికి నాకు 30వ తారీఖు నాడు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. I am going to Mumbai to meet the NABARD Chairman. It is under process. రోజూ ఏమి జరిగిందో చెప్పు, ఏమి జరిగిందో చెప్పు అంటే ఎట్లా. అసెంబ్లీ 30వ తారీఖు వరకూ జరుగుతుంది కాబట్టి ప్రతి రోజూ ఏదో గొడవ చేయాలని తప్ప మరొకటి కాదు. వారు కావాలనే గొడవ చేస్తున్నారు.

రామకృష్ణుడు గారు చాలా సీనియర్ మెంబర్. వారు డిఫరెంట్ పొజిషన్స్‌లో పని చేసారు. స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా, సహకార శాఖా మంత్రిగా చేసారు. కాని ఈ రకంగా ఎన్ని సార్లు సమాధానం చెప్పినా మళ్లీ సమాధానం రావడం లేదని మాట్లాడుతున్నారు. నిజానికి ఆయనకు అడగాలని లేదు. ప్రక్కన వుండే వారు కాని, ఆయన వెనకాల వుండే వారు కాని ఆయన్ని ముందుకు నెడుతున్నారు. రామకృష్ణుడు గారికి అన్నీ తెలుసు. తెలిసీ మాట్లాడుతుంటే ఇంత కన్నా చేయగలిగిందేమీ లేదు.

( తెలుగు దేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ గాదె వెంకట రెడ్డి : ప్రతి రోజూ 10 మంది లేవడం, సభలో గందరగోళం చేయడం మంచి పద్ధతి కాదు. కుర్రాళ్లు, అరిచి ప్రయోజనం లేదు బ్రదర్. సభ్యతా, సంస్కారం నేర్చుకో.

అధ్యక్షా, గత 5 సంవత్సరాలలో 26 మెడికల్, 26 డెంటల్ కళాశాలలకు – అంటే మొత్తం 52 కళాశాలలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. మీకు గుర్తుండే వుంటుంది. 1992లో, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 12 కళాశాలలకు అనుమతినిచ్చే ప్రపోజల్ పెడితే ఎంత గందరగోళం చేసారో, ఎంతగా అరిచారో, ' కరప్ట్ ' అని, ' ముడుపులు ముట్టాయి' అని చాలా పెద్ద గొడవ చేసారు. మరి 12 కాలేజీల విషయంలోనే ముడుపులు ముట్టినపుడు, 52 కాలేజీలకు ఎన్ని ముడుపులు ముట్టాయో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది.

ఇంకొక విషయం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పర్మిషన్ లేకుండా మెడికల్ కళాశాలల్లో 1080 సీట్లలో అడ్మిషన్లు చేసి, వారు ప్రొఫెసర్స్ అయి, రిటైర్ అయిపోయిన పరిస్థితి వుంది ఈనాడు. ఇది వాస్తవమా కాదా అనేది మరొకటి. ఇక రెండో విషయం, సుప్రీం కోర్ట్‌లో ఫీజును ఎ,బి,సి అని క్యాటగరైజ్ చేసారు. 'ఎ' క్యాటగిరీకి ఎంత ఫీజు, 'బి' క్యాటగిరీకి ఎంత ఫీజు, 'సి' క్యాటగిరీకి ఎంత ఫీజు అనేది చెప్పాల్సిన అవసరం వుంది. గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా ఒకే జిల్లాలో 2, 3 కాలేజీలను ఇచ్చేసారు. అట్లా

కాకుండా ఒక ఏరియాను ఫిక్స్ చేసి వీటిని సెటిల్‌రైట్ చేయడానికి గవర్నమెంట్ ప్రయత్నిస్తుందా? ముందు పర్మిషన్ ఇచ్చిన కాలేజీల విషయంలో పునఃపరిశీలన చేసే ఆలోచన ఏమైనా వుందా ? అట్లా చేస్తే, ఏరియా డిఫెక్ట్స్‌ను సరి చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఇంకొక ప్రశ్న, అసలు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని అన్నారు. సిద్ధార్థ మెడికల్ కళాశాలలో 275 సీట్లు పోయాయని అంటున్నారు. దీని విషయం కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. జీవన్ రెడ్డి కమిటీ ఒకటి వేసారు, బయ్యపురెడ్డి కమిటీ వేసారు, ఫీజుల విషయంలో. దీని విషయంలో చాలా తీవ్రమైన విషయాలు వున్నాయి. కాలేజ్ ప్రిన్సిపాల్ అయి, డైరక్టర్ అయి, రిటైర్ అయిన వారున్నారు. డా.రమణారావు, గుంటూరు, డా.సుబ్బలక్ష్మి – ఈ విధంగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పర్మిషన్ లేకుండా సీట్లను భర్తీ చేస్తే కాలేజీలు ఎట్లా నడుస్తున్నాయి ? గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరి చేయడానికి ఏ విధమైన చర్యలను తీసుకుంటారో చెప్పాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఒకనాడు ప్రైవేటు మెడికల్ కళాశాలలను కాని, డెంటల్ కళాశాలలను కాని గత ప్రభుత్వంలో వున్న పార్టీ వారు చెప్పిన మాట వాస్తవం. అయితే వారు అధికారంలోకి వచ్చాక, కళాశాలలు మంజూరు చేయడానికి చాలా ఉత్సాహంగా వ్యవహరించి, వారు ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను కూడా వయొలేట్ చేసి, వచ్చిన అప్లికేషన్స్‌ను ఆమోదించడం జరిగింది. ఏమైనా ఈ కళాశాలల మంజూరులో ఆనాటి ప్రభుత్వం అనుసరించిన పద్ధతి, జస్టిస్ మారుతి కమిటి అనే ఒక కమిటీని వేసి, దరఖాస్తులను వారిని స్వీకరించమని, వారి రికమండేషన్స్ ప్రకారం ఎన్.ఒ.సి. ఇవ్వడం జరిగింది. తరువాత జస్టిస్ భాస్కర రావు నేతృత్వంలో ఒక కమిటీని వేసారు. ఈకమిటీ ద్వారా వారు అప్లికేషన్స్‌ను స్క్రూటినీ చేసి ప్రభుత్వానికి ఇవ్వడం ప్రభుత్వం ఎన్.ఒ.సి. ఇవ్వడం జరిగింది.

ఇప్పటి వరకూ మన దగ్గర పనిచేస్తున్న ప్రైవేటు కళాశాలల్లో 1950 సీట్లు వున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో 1450 సీట్లు వున్నాయి. మొత్తం 3400 సీట్లు వున్నాయి. వీటికి సంబంధించినంత వరకూ, ఫీజు గురించి అడిగారు. 'ఎ' క్యాటగిరీ క్రింద 50 శాతం సీట్లు వుంటాయి, వాటికి ఫీజు రు.30,000 గా వుంది. 'బి' క్యాటగిరీ క్రింద 25 శాతం సీట్లను భర్తీ చేస్తారు, వారికి ఫీజు రు.1.60 లక్షలు వుంది. 'సి' క్యాటగిరీ క్రింద 25 శాతం సీట్లను భర్తీ చేస్తారు, దీనికి ఫీజు రు.4.00 లక్షలు వుంది.

ఇన్‌స్పెక్షన్ టీమ్ వారు వచ్చి కొన్ని డెఫీషియన్సీస్‌ను పాయింటవుట్ చేసారు. గవర్నమెంట్ వాటిని రెక్టిఫై చేయమని కోరడం జరుగుతోంది. అంతే కాకుండా, 26 కాలేజీలకు పర్మిషన్ ఇచ్చినా కూడా అందులో పని చేస్తున్నవి 15 మాత్రమే. అంతకు ముందు వున్న 2 ప్రైవేటు కళాశాలలు అందులో వున్నాయి. వాటితో కూడా కలిపి మొత్తం 15 ప్రైవేటు కళాశాలలు పనిచేస్తున్నాయి. ఇంకా 9 కళాశాలలు ప్రాసెస్‌లోనే వున్నాయి తప్ప, ఎన్.ఒ.సి. ఇచ్చినా వారు కార్యక్రమాలను ప్రారంభించ లేదు.

అట్లాగే 26 డెంటల్ కళాశాలలు వుంటే, ఇప్పుడు పని చేస్తున్నవి 14 మాత్రమే. ఇంకా 12 పనిచేయాల్సి వుంది. ఈ కళాశాలల గురించి తరచు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. తమరు కూడా చూచే వుంటారు, సరియైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని, తగిన బోధనా సిబ్బంది లేదని వ్రాస్తున్నారు. ఆ వార్తలపై కూడా ప్రభుత్వం ఆలోచన చేసి సంబంధిత కళాశాలలను, వాటిని సరియైన రీతిలో నిర్వహించవలసిందిగా కోరడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ కొన్ని కాలేజీలు, డెంటల్ కాని, మెడికల్ కాని, ఇంకా స్టార్ట్ చేయలేదని అంటున్నారు. వాటి విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచన చేయబోతోంది ? ఆ కాలేజీల

రికగ్నిషన్‌ను క్యాన్సిల్ చేస్తారా లేకపోతే వారి స్థానంలో కొత్త వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమకూర్చుకుంటే, వారికి ఇస్తారా, లేకపోతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు అయ్యేంత వరకూ అట్లాగే అట్టేపెడతారా అనేది చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.10.20

దారుసలాం ఎడ్యుకేషనల్ ట్రస్ట్, హైదరాబాద్, యం.యన్.ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సంగారెడ్డి, వి.ఏ.ఎఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆదిలాబాద్, జి. పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, కర్నూలు, టెస్లా మెడికల్ ఎడ్యుకేషనల్ రీసర్చ్ అకాడమి, వరంగల్, కామినేని ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎల్.బి. నగర్, రంగారెడ్డి జిల్లా, ఎన్.ఆర్.ఐ. ఎడ్యుకేషనల్ సొసైటీ, అనంతపురం, విజ్ఞాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆగస్టియన్ ఎడ్యుకేషనల్ సొసైటీ,నిజామాబాద్, సిద్ధార్థ అకాడమి ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్, గన్నవరం, పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ,కుప్పం, షేర్ మెడికల్ కేర్, ఘనాపూర్ ఈ12 కి ఎసెంషియాలిటి సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. కాలేజీలు ఇంకా ఫంక్షనింగ్ మొదలుపెట్టలేదు. ఒక్కోకళాశాలకి ఒక్కో కారణం ఉంది. ఈ కళాశాల మంజూరు అయినా ఎన్.ఓ.సి ఇవ్వబడింది. కళాశాలలు త్వరగా ప్రారంభించడానికి కావలసిన చర్యలు తీసుకుంటాము. ఇన్స్‌పెక్షన్ కమిటి ఒక దానిని సెటప్ చేయడం జరిగింది. ఇంకా ప్రారంభం కాని కళాశాలలని త్వరలో ఇన్స్‌పెక్ట్ చేసి తగు చర్య తీసుకోవడానికి ఇన్స్‌పెక్షన్ కమిటి వేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః కమిటీని కాన్స్టిట్యూట్ చేశారని చెప్పారుకదా.

శ్రీ గాదె వెంకటరెడ్డిః నేను అడిగింది అత్యంత ప్రధానమైన ప్రశ్న. అవాయిడ్ చేశారు. 1,085 సీట్లు రద్దు చేశారు. మెడికల్ కౌన్సిలింగ్‌కి అనుమతి లేకుండానే అక్కడ అందరూ ఉన్నారు. ప్రిన్సిపాల్ ఉన్నారు, ప్రొఫెసర్ ఉన్నారు, రిటైర్ అయ్యారు. ఇప్పటికి 1,085 సీట్లు రద్దు చేశారు. వాస్తవం అవునా, కాదా, రద్దు చేసినా కూడా పర్మిషన్ ఇచ్చి, ఎంట్రన్స్ పెట్టి చేస్తే తప్పు అవునా, కాదా? ఆ విషయం చెప్పాలి. 1998లో కొత్తగా ప్రైవేట్ కాలేజీలు ఇవ్వడానికి వీలు లేదని నిర్ణయం చేసినప్పటికి నిబంధనలకు విరుద్ధంగా ఈ కాలేజీలు ఇచ్చారు. ఈ రెండు విషయాలు మనవిచేయాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః 1085 సీట్లు రద్దు అయ్యాయనే మాట చెప్పారు. నా వద్ద సమాచారం లేదు. కలెక్ట్ చేసి పంపుతాను. ఒక్కటి మాత్రం కరెక్ట్. కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయనందున కొన్ని సీట్లు పోగొట్టుకుంటున్నాము. అంతేకాకుండా, ఇప్పుడు ధరఖాస్తు చేసిన సీట్లు చాలా ఉన్నాయి. ఇది చాలవుఅని ప్రభుత్వం ద్వారా ఆల్ ఇండియా ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కి అదనపవు సీట్లు కోరడం జరిగింది. రంగారావు మెడికల్ కళాశాల వారు 100 సీట్ల నుండి 150 సీట్లు అడిగారు. వారికి 50 సీట్లు మంజూరు అయినాయి. కాకతీయ మెడికల్ కాలేజ్, వరంగల్‌వారు 100 సీట్ల నుండి 150 సీట్లు అడిగారు. వారికి 50 సీట్లు మంజూరు కాలేదు. ఎస్.వి. మెడికల్ కాలేజ్, తిరుపతి వారు 100 సీట్ల నుండి 150 సీట్లు అడిగారు. వారికి 50 సీట్లు మంజూరు కాలేదు. కర్నూలు మెడికల్ కాలేజ్, కర్నూలు వారికి 150 సీట్లు ఉన్నాయి. వారు అదనంగా 20 సీట్లు అడిగారు. వారికి ఇంకా మంజూరు కాలేదు. గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, అనంతపూర్‌లో 100 సీట్లు ఉన్నాయి. వారు అదనపు సీట్లు అడిగారు. వారికీ మంజూరు కాలేదు. మొత్తం 270లో 50 సీట్లు మాత్రమే శాంక్షన్ అయినాయి. డెంటల్ కాలేజ్, విజయవాడ వారు 40 సీట్లు అదనంగా అడిగారు. వారికి కూడా మంజూరు కాలేదు. Government is making efforts to see that the Medical Council of India gives permission to get the other 220 medical seats and 40 dental seats sanctioned. The Government has requested the Government of India to sanction these enhanced seats The Government has assured that any deficiency will be rectified within six months as regards staff shortfall. The Chief Minister has also written a letter to the Union Minister for Medical & Health in this regard. We are holpeful of getting it. అంతేకాకుండా, వచ్చేనెల 17వ తేదీ ముఖ్యమంత్రుల, ఆర్థిక శాఖామాత్యులకు

సంబంధించి సమావేశం ఉంది. ఆ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. చర్చించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అదనపు సీట్లు సంపాదించడానకి ప్రయత్నం చేద్దాము.

**కళాకారులకు సహాయం**

ప్రశ్న నెం፡ 248 (487)

శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం)- గౌ.న ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా፡

ఎ) రాష్ట్రంలో వివిధ రంగాలలో కళాకారులకు సహాయాన్ని అందించడం లేదన్న విషయం వాస్తవమేనా?

బి) అయితే, కళాకారులను గుర్తించి, వారికి తక్షణం సహాయం అందించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

సి) వారికి ఏదైనా ఫించనును మంజూరు చేయడమవుతుందా?

**టూరిజం శాఖామాత్యులు ( ముఖ్యమంత్రిగారి తరపున)( డా. జె. గీతారెడ్డి)፡**

ఎ) లేదండి, వివిధ రంగాలో కళాకారులకు ఆర్థిక సహాయాన్ని అందించడం అవుతుంది.

బి) కళాకారులను ఇది వరకే గుర్తించడం అయింది. వారికి వెంటనే సహాయాన్ని అందించడమవుతుంది.

సి) ఫించనుకు బదులుగా నెల ఒక్కింటికి రూ.500 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించడమవుతుంది.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు፡ మన రాష్ట్రం కళలకు, కళాకారులకు పుట్టినిల్లు. ఎంతోమంది కళాకారులు మన రాష్ట్రంలో ఉన్నారు. వారు తమ జీవితాన్నంతా కళలకే అంకితమిచ్చారు. ఈనాడు వారు ఏమీ సంపాదించుకోకుండా, తినడానికి తిండి లేకుండా చాలా మంది కళాకారులు మన రాష్ట్రంలో ఉన్నారు. అటువంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం ఎంత మందిని గుర్తించింది. వారికి ఆర్థిక సహాయం నెలకు రు.500 వరకూ ఇస్తామన్నారు. ఎంతవరకూ ఇస్తున్నారు. ఇంకా ఎంత మందికి ఇవ్వాలి. ఇంకా పెండింగ్‌లో ఎన్ని అప్లికేషన్స్ ఉన్నాయి? వారందరికి ఎప్పటిలోగా శాంక్షన్ చేస్తారు. ఈ విషయాలన్నీ మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి፡ గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తపరచారు. వృద్ధ కళాకారులకు మనం ఏమి చేస్తున్నామని అన్నారు. ఒక్కసారి వారికి తమ ద్వారా గుర్తు చేయవలసిన అవసరం ఉంది. గత 9 సంవత్సరాలు వారు అధికారంలో ఉంటే, 1992లో మేము అధికారంలో ఉన్నప్పుడు దీనిని మేము మొదలు పెట్టాము. 1992 నుండి 1999 వరకూ జరిగింది. అప్పుడు నెలకు రు.200 ఇవ్వడం జరిగింది. 1999 మే నుండి 2000 వరకూ వారు రు.500 లకు పెంచారు. బాగానే ఉంది. ఎన్నెన్నో పెద్ద కార్యక్రమాలు చేసినా, గత ప్రభుత్వం మే, 2002 నుండి ఇంతవరకూ వృద్ధ కళాకారులకు పెన్షన్ ఆపివేశారు. వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఆపారు. దీని మీద వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటనేది నేను ప్రశ్నిస్తున్నాను. వారికి సంవత్సరానికి రు.2 కోట్లు ఆదాయం అవుతుంది. అది కూడా ఇవ్వలేకపోయారు. మా ముఖ్యమంత్రిగారు మాటకు కట్టుబడి ఉన్నారు , మా ప్రభుత్వం వచ్చిన

తరువాత ఆర్థిక శాఖామాత్యులు కూడా ఓ.కె. అన్న తరువాత మళ్లీ దీనిని రీస్టార్ట్ చేయడమే కాకుండా, గత 25 నెలల అరియర్స్‌కూడా వృద్ధ కళాకారులకు ఇచ్చామనే శుభవార్త తమ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. మొత్తం 3,000 మందికి ఇవ్వాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నాము. ప్రస్తుతం 2,356 మందికి ఇస్తున్నాము. అందులో దాదాపు 473 మంది చనిపోయారు. వారి స్థానంలో వేరే వారిని తీసుకుంటాము. ఒక కమిటీని ఫార్మ్ చేస్తాము. ఇక బడ్జెట్ విషయం గురించి చెప్పదలచాను. 2003-04లో ఈ డిపార్ట్‌మెంట్‌కి రు.4,92,00,000 ఉండిందని గమనించాలి. 2004-05 సంవత్సరానికిగాను రు.9,79,00,000 కేటాయించామంటే దాదాపు నూరు శాతం పెంచడం జరిగింది. డిస్ట్రిక్ట్‌వైజ్ అలొకేషన్ ఉంది, వారికి కావాలంటే పంపిస్తాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడుః ఏమేమి చేస్తారంటే, వారేమి చేశారో చెప్పారు. వీరి గురించి ఏమి చేస్తున్నారో చెప్పమనండి. చేయాల్సిన టార్గెట్ గురించి చెప్పకుండా ఇది ఏమిటి? రు.200 నుండి రు.500లకు మా ప్రభుత్వం పెంచింది. ఇప్పుడు మీరు ఎంత మందికి ఇస్తున్నారు. మొత్తం టార్గెట్ 3,000 మంది. అప్లికేషన్స్ ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ఎంతవరకూ ఇస్తారు. ఎన్ని శాంక్షన్ చేస్తారు. రెండు నెలలయ్యింది. పైసా కూడా ఇవ్వలేదు. ఎప్పుడు చేస్తారో వివరంగా చెప్పమంటున్నాను.

డా. జె. గీతా రెడ్డిః నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. 3,000 టార్గెట్ పెట్టుకున్నాము. అందులో ఇంతవరకూ 2,356 అప్లికేషన్స్ ఉంటే, అందులో కొంత మంది అంటే 470 మంది చనిపోయారు. వారి స్థానంలో వేరే వారిని తీసుకుంటాము. బడ్జెట్ కేటాయింపు జరిగింది. మా దగ్గర పెండింగ్ అప్లికేషన్స్ 1000 వరకూ ఉన్నాయి. అందులోనుండి తీసుకుంటాము. మా ప్రభుత్వం ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఉదారంగా నడుస్తుంది కాబట్టి ఇంకా ఎక్కువ కూడా తీసుకునే అవకాశం ఉంది.
ఉ.10.30

## మునిసిపాలిటీలలో త్రాగునీటి సదుపాయాలు

ప్రశ్న నెం .249(159)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్)- గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారుదయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో త్రాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నదా ?
బి) అయితే, ప్రాధాన్యతా ప్రాతిపాదికపై ఏ మునిసిపాల్టీలలో చర్య తీసుకుంటున్నారు ?

**మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు )ః**

ఎ) అవునండి.
బి) వివరాలను సభాసమక్షంలో వుంచడమయింది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధక్షా, ఈరోజు రాష్ట్రం మొత్తం మీద 83 మునిసిపాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి ఉంది. 13 మునిసిపాలిటీల్లో ఎక్కువగా ఇబ్బంది ఉంది. 8 మునిసిపాలిటీల్లో వారానికి రెండు రోజులు మాత్రమే నీరు ఇస్తున్నారు. మూడు మునిసిపాలిటీల్లో నాలుగైదు రోజులకు ఒక పర్యాయం మంచి నీరు ఇస్తున్నారు. మునిసిపాలిటీల్లో మొత్తం 700 ట్రాక్టర్స్‌తో 5,500 ట్రిప్పులు చేస్తున్నా సరైన పరిస్థితి లేదు. నెల్లూరు విషయానికి వస్తే, పెన్నా నది ప్రక్కనే ఉన్నా త్రాగునీరు మాకు రావడం లేదు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం ఒక కోటి, 50 లక్షల గ్యాలన్స్ నీరు కావాల్సా ఉంది. కానీ 75 లక్షల గ్యాలన్ల నీరు మాత్రమే

ఇవ్వగలుగుతున్నారు. ఇవి కూడా మినీ వాటర్ స్కీమ్స్ రిజర్వాయర్ కానీయండి, బోర్ల ద్వారా కానీయండి అన్ని కలిపి 75 లక్షల గ్యాలన్ల నీరు ఇస్తున్నారు. ప్రస్తుతం బురద నీరు వస్తోంది. దీని వల్ల కలరా వ్యాధి వస్తోంది. నెల్లూరు లో రూ.7.50 కోట్లతో 'హడ్కో' స్కీమ్ తీసుకొన్నారు. అది నేటి వరకు అసంపూర్తిగా ఉంది. నెల్లురు మునిసిపాలిటీలో త్వరగా చేస్తామని చెప్పినా, నేటి వరకు ఆలస్యం జరుగుతోంది. ప్రభుత్వం నుండి నిధుల కోసం ధర్నాలు చేస్తున్నారు. ఎవరు నిధులు కట్టాలి, ఎవరి వద్ద జాప్యం జరుగుతోంది? ఎక్కడైతే పొరపాటు జరుగుతోందో దానిని సరిచేయాల్సిన బాధ్యత మీపై ఉందని మనవి చ్తేసున్నాను. ' హడ్కో ' నిధులతో పనులు కానీయండి, మహబూబ్‌ఖాన్ పార్కులో ఉండే వాటర్ ట్యాంకు పనులు ఎప్పటి లోపు పూర్తి చేయగలుగుతారు. ఎందుకు జాప్యం జరుగుతోందో తెలియజేయాలని మరో సారి కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :-అధ్యక్షా, రాష్ట్రంలో మంచినీటి సమస్య నివారించడానికి నాలుగవ దశలో హడ్కో సహాయ సహకారాలు తీసుకొని స్కీమ్స్ అమలు జరుగుతున్నాయి. ఇప్పటికి మూడు స్కీమ్స్ అమలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల నిధుల కొరత ఉన్న మాట వాస్తవమే. వాటిని నివారించడానికి స్కీమ్స్‌ని స్పీడ్‌గా అమలు చేస్తున్నాము. కొన్ని సందర్భాల్లో కొన్ని మునిసిపాలిటీల వారు కట్టాల్సినటువంటి పర్సంటేజీ కట్టకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల స్కీమ్స్ ఆలస్యమౌతున్నాయి. వీటిలో నెల్లూరు మునిసిపాలిటి కూడా ముఖ్యమైంది. వీరికి ఆదేశాలు పంపించడం జరిగింది. ఖచ్చితంగా వీరు కట్టాల్సిన 30శాతం నిధులను వెంటనే కట్టాలని, నిర్లక్ష్యం వహించి కట్టకపోతే, కౌన్సిల్ వారిపై తప్పకుండా చర్య తీసుకొంటాము. ప్రభుత్వ ఆదేశం తప్పకుండా గుర్తించి, నెల్లూరు కౌన్సిల్ వారు ఆ డబ్బుని కట్టాలని తాఖీదు పంపించడం జరిగింది. నెల్లూరు విషయంలో ఒక దశ పూర్తైంది. రెండవ దశ పూర్తి చేయడానికి వారికి కావాల్సిన పర్సంటేజి కట్టాలని కోరడం జరిగింది. వారిచే కట్టిస్తాము. గౌరవ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నెల్లూరులో ఒక చెరువు ఉంది. అది కాలుష్యంతో కూడుకొని ఉండడం వల్ల మురికినీరు వస్తోంది. ఈ చెరువుని రూ.10.8 కోట్ల అంచనాతో జాతీయ చెరువుల కాలుష్య నివారణ పథకం క్రింద అంచనా వేసి నిధులు కోరడం జరిగింది. వారు టెక్నికల్ ఫీజబిలిటీ రిపోర్టు పంపించాలని మాకు వ్రాయడం జరిగింది. కౌన్సిల్ వారిని వెంటనే కన్‌సల్టెంట్‌ని ఏర్పాటు చేసి ఈ ఫీజబిలిటి రిపోర్టుని పంపించమని ఆదేశాలు ఇచ్చాము. తప్పకుండా అవసరమైతే సమ్మర్ స్టోరేజీ ట్యాంకు తయారుచేసి నెల్లూరులో నీటి కొరత లేకుండా నివారిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, చాలా కరక్టు పాయింట్ తీసుకొని మంత్రిగారు సమాధానం చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 5 లక్షల జనాభా నెల్లూరులో ఉంది. పెన్న, సోమశిల, కండలేరు, తెలుగు గంగ, నదులు మావి. మాకు మాత్రం వాటి ద్వారా నీరు రావడం లేదు. మా ముందు నుండే పోతున్నాయి. చెన్నై, తిరుపతి, చిత్తూరు, కాళహస్తి తదితర ప్రాంతాలకు నీరు తరలిస్తున్నారు. మాకు మాత్రం నీరు రావడం లేదు. రావి శాస్త్రి గారు జీవన సమరం నవలలో చెప్పారు. చెప్పులు కుట్టే వారికి చెప్పులు ఉండవు. తాళాలు రిపేర్ చెసే వారి ఇంటికి తాళం ఉండదు. అలాగే మా జిల్లాలో నదుల్లో నీరు ఉన్నా మాకు రాకుండా ప్రక్క రాష్ట్రాలకు వెళుతున్నాయి. అందుకనే మనవి చేస్తున్నాను. ఈ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుని తొందరగా పూర్తి చేస్తే బాగుంటుంది. నెల్లూరు టౌన్ డ్రింకింగ్ వాటర్ నిమిత్తం సోమ శిలలొ మాకు షేర్ ఉంది. ఇంతవరకు సర్వే నిర్వహించలేదు. ఆ సర్వే నిర్వహించే కార్యక్రమం చేపట్టాలి. అది కండలేరు నుండి గానీ సంగం రిజర్వాయర్ నుండి గానీ ఇచ్చే పరిస్థితి ఉంది. Only flood water is enough. నెల్లూరు ప్రజల దాహార్తిని తీర్చే పరిస్థితి కల్పించాలని కోరుతున్నాను.

గూడురులో సురక్షితమైన డ్రింకింగ్ వాటర్ లేకపోవడం వల్ల, గూడూరు మునిసిపాలిటీలో ఇబ్బందిగా ఉంది. ప్రతి సంవత్సరం 20,30 లక్షల త్రాగునీటి సప్లయి కోసం గూడూరులో ఖర్చు చేస్తున్నారు. మునుగోలు వద్ద ఉండే కండలేరు రివర్ బెడ్ నుండైతే, ఆరు మీటర్ల పైప్‌లైన్ వేసుకొంటే వారికి నీరు అందించే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :– అధ్యక్షా, నెల్లూరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొన్నాము గతంలో ఆలస్యమైనా, ఇప్పుడు ఆలస్యం కాదు. చెరువు కాలుష్యం నిధులను చూసి చేస్తాము. గూడూరు పట్టణానికి సంబంధించిన మంచి నీటి సరఫరా 30శాతం లోటుతో జరుగుతోంది. ఈ కొరతను పూర్తి చేయడానికి రూ.1950 లక్షల కోట్ల అంచనాతో హడ్కో వారు నాల్గవ ఫేజ్ క్రింద 2007వ సంవత్సరంలో చేపట్టడానికి తగు చర్యలుతీసుకోవడం జరుగుతోంది. గూడూరు, కావలి, నెల్లూరు పట్టణాలకు ఈ స్కీమ్ అమలు జరుగుతోంది. కౌన్సిల్ కొంచెం ఆలస్యం చేస్తోంది. ఆ కౌన్సిల్ వారిని ఎక్స్‌పిడైట్ చేయించి తప్పకుండా ఆలస్యం జరగకుండా చేయానికి గౌరవ సభ్యులు కోరిన విదాంగా వారి ఆందోళన తగ్గించి మంచినీటి సమస్య పరిష్కారం చేయడడానికి గౌరవ సభ్యులు కోరిన విధంగా వారి ఆందోళన తగ్గించి సమస్యా పరిష్కారం చేస్తామని తెలియజేస్తున్నాను.

ఉ. 10.40

## విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్ల నిర్వహణ

ప్రశ్న నెం. 250 (718)

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి(దొమ్మాట), శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్), శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. అర్హత గల నిరుద్యోగులు ట్రాన్స్‌కో సబ్ స్టేషన్లను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా?

బి. అయితే, అన్ని కేంద్రాలను ఒకే కాంట్రాక్టరుకు అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**ఆర్థిక మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :**

ఎ. అవునండీ . కనీసం ఎ.ఇ. ఎలక్ట్రికల్ స్థాయిలోని శాఖీయ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణ, నియంత్రణ క్రింద పని చేయడానికి వాస్తవ అవసరాల ప్రకారం అర్హత గల సిబ్బందిని సమకూర్చడానికి నూట డబ్బై ఎనిమిది 132/33 కె.వి. సబ్ స్టేషన్లు, యాభై ఆరు 220 కె.వి సబ్ స్టేషన్ల ఆపరేషను, నిర్వహణను కాంట్రాక్టుకు ఇవ్వడం జరిగింది.

నిర్వహణ నిమిత్తం అట్టి ఒక్కొక్క కాంట్రాక్టరుకు మూడు కంటె ఎక్కువ సబ్ స్టేషన్లను ఇవ్వడం లేదు.

బి. ఒక కాంట్రాక్టరుకు అన్ని సబ్ స్టేషన్లను అప్పగించే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ సోలిపేట రామలింగారెడ్డి : అధ్యక్షా, ఇది సుమారు రాష్ట్రంలో లక్షమంది నిరుద్యోగులకు సంబంధించింది. గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేసేది ఏదో ప్రశ్న వేస్తే, దానికి సమాధానం చెప్పినట్లు కాకుండా పెద్ద మనసుతో ఆలోచిస్తే సహృదయంతో పరిశీలిస్తే లక్షమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. ఈ సబ్ స్టేషను నిర్వహణ బాధ్యత మొత్తం ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక టెక్నికల్ నిరుద్యోగులకు, కనీసం ఐటిఐ పాసయిన యువకులకు ఇవ్వకుండా, విద్యుత్ శాఖలో పని చేస్తున్న డి.ఇ.లు, ఇతర పై అధికారులు వారి బావ మరదులకు, షడ్రకులకు, వియ్యంకులకు ధారాదత్తం చేస్తున్నారు. కొంతమంది నాయకులు తమ మిత్రులకు సబ్ స్టేషన్సును ధారాదత్తం చేశారు. 33/11 కె.వి. సబ్ స్టేషన్సు వివరాలు మంత్రి గారు జవాబులో చెప్పలేదు. 33/11 కె.వి. సబ్ స్టేషన్సు రాష్ట్రంలో చాలా ఉన్నాయి. వాటి నిర్వహణ కొరకు నెలకు ప్రభుత్వం రూ.13 వేలు కేటాయిస్తున్నది. సబ్ స్టేషన్సు ఒక జిల్లాలో ఉంటే, కాంట్రాక్టర్లు ఇంకో జిల్లాలో ఉంటున్నారు. కొంతమంది నిరుద్యోగులైన టెక్నికల్ పరిజ్ఞానం లేని వారికి నెలకు వెయ్యి లేక పదిహేను వందల రూపాయ లిచ్చి, రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకూ అన్యాక్రాంతం చేస్తున్నారు. ఈ సబ్ స్టేషన్సును ఆయా ప్రాంతాలలో ఉన్న స్థానిక నిరుద్యోగులకు కేటాయిస్తే, చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుంది. మంత్రి గారు ఒక్కొక్క కాంట్రాక్టరుకు 3 కంటే ఎక్కువ సబ్‌స్టేషన్సును కేటాయించడం లేదని అంటున్నారు గానీ, సిద్ధిపేట డివిజన్‌లో ఒకరికి 18 సబ్ స్టేషన్సును ఇచ్చిన సంఘటన ఉంది. థరోగా ఎంక్వయిరీ చేయించండి. అధికారులిచ్చే

సమాచారం ఇలాగే ఉంటుంది. పెద్ద మనసుతో పరిశీలించండి . ప్రభుత్వానికి నష్టం లేదు. సబ్ స్టేషన్నును ఆయా ప్రాంతాల నిరుద్యోగులకు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు, సిద్ధిపేటలో ఒకరికి ఎక్కువ ఇచ్చామన్నారు. మనకున్న గైడ్‌లైన్సు ప్రకారం ఏ ఒక్కరికీ 3 కంటే ఎక్కువ సబ్ స్టేషన్సు ఇవ్వకూడదు. డిపార్టుమెంటు అందించిన సమాచారం నేను చెప్పాను. స్పెసిఫిక్‌గా ఇన్‌ఫర్మేషను ఉంటే చెప్పండి, తప్పనిసరిగా వెరిఫై చేయించి, తప్పు చేసినది ఎవరు, నిబంధనలకు వ్యతిరేకంగా చేసిన వాళ్లు ఎవరు అనేది పరిశీలించి వారి మీద తగు చర్య తీసుకోవడం జరిగింది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## అర్చకుల జీవన స్థితిగతులు

ప్రశ్న నెం. 250 ఎ.(94-J )

Sri Devineni Rajasekhar - Will the Minister for Endowments be pleased to state:

a) Whether it is a fact that the living conditions of Archakas of various Temples in the State are not upto the mark;

b) Whether it is also a fact that the Supreme court upholding the abolition of hereditary archaka system has suggested adoption of a scheme for the welfare of a archakas by constituting welfare fund; and

c) If so, the details of the benefits extended for the Archakas from the fund and the steps taken to improve the living conditions of the archakas?

**Minister for Endowments(Sri M. Satyanarayana Rao):**

a) No, Sir.

Archakas in 6 (a) and part of 6 (b) categories of temples have been granted corresponding Government scales. their status is on par with the Government servants drawing the corresponding scale. In respect of Archakas, where no scales hae been fixed, they are allowed to enjoy the benefits from the agricultural lands belonging to the temple. In respect of temples where there are no agricultural lands their living conditions may not be up to the mark.

b) Yes, Sir.

Andhra Pradesh Endowments Archakas and other Employees Welfare Fund Trust, the Hon'ble Supreme Court of India upheld Section 34 of A.P. Charitable, Hindu Religious Institutions and Endowments Act 1987 relates to Abolition of Hereditary rights in Mirasidars, archakas and other office holders and servants. The Supreme Court also have directed the State Government to raise a corpus fund of Rs. 75 crores and to formulate a Trust for the welfare activities of Archakas and Employees of Temples.

The State Government have constituted "The Andhra Pradesh Endowments Archakas and other Employees Welfare Fund Trust". The said Trust is headed by the Chief Commissioner of Land Administration and other officials including two representatives from Archaka Associations.

c) The following are the benefits available to Archakas and other religious employees under the Archaka welfare Scheme:

i) Providing quarters to Archakas on rental basis;
ii) Providing loans for either outright purchase or construction of houses;
iii) Providing courses in Agamas in respective regions and to arrange refresher courses for Archakas;
iv) Providing aid and scholarship for general and professional education in India to their children;
v) Providing financial assistance to the old or handicapped persons in deserving cases;
vi) Publication of Agama books.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, మంత్రి గారు వెల్ఫేర్ స్కీము కింద అర్చకులకు దాదాపు 6 పాయింట్సు చెప్పారు. ఎంతమంది అర్చకులకు మీరు వెల్ఫేరు స్కీము అమలు చేశారు? ఇంకో విషయం. దీనిలో అర్చకులు, పాపం, చాలా దీనావస్థలో ఉన్నారు. దాదాపు 2500 దేవాలయాలలో వెయ్యి రూపాయల కంటే తక్కువ జీతంతో అర్చకులు జీవిస్తున్నారు. సంవత్సరానికి రూ.5 వేల కంటే తక్కువగా జీతం ఉన్న 6 వేల మంది దేవాలయాలలో పని చేస్తున్నారు. వాళ్లు బిచ్చం ఎత్తుకుని దీపారాధన చేస్తున్నారు. వారసత్వ హక్కు రద్దు చేసింది ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు. సుప్రీం కోర్టు కూడా సమర్థించి ఒక కండిషన్ పెట్టింది. వాళ్లకు వెల్ఫేర్ స్కీము కింద రూ.75 కోట్లు ప్రోగు చేయమని, దానిలో రూ.45 కోట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వారిని ఇవ్వమని, మిగతా రూ.35 కోట్లు మిగతా దేవాలయాల నుంచి మొబిలైజ్ చేయమని చెప్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు మొదటి ఇన్‌స్టాల్‌మెంటుగా రూ.6 కోట్లు మరియు మిగతా దేవాలయాలు రూ.4 కోట్లు మొత్తం రూ.10 కోట్లు వెల్ఫేర్‌కు మొబిలైజ్ చేయడం జరిగింది. చేశాక మళ్లీ తిరుమల తిరుపతి దేవస్థానం వారు సుప్రీం కోర్టుకు వెళ్లి మా రూ.6 కోట్లు వెనక్కి ఇవ్వాలని, అర్చకులకు కావలసిన వెల్ఫేర్ మా దేవస్థానంలో ఉన్న అర్చకులకు అమలు చేస్తామని అంటే, దానికి మద్దతుగా ఎండోమెంట్సు డిపార్టుమెంటు సుప్రీం కోర్టులో పిటిషను వేయడం జరిగింది. ఆ విధంగా ఆ స్కీము నీరసపడిపోయింది. ఈ రూ.10 కోట్లు వడ్డీతో కలుపుకుని మొన్నటి వరకూ దాదాపు రూ.23 కోట్లు అయింది. రాష్ట్రపతి చేతుల మీదుగా వెల్ఫేర్ స్కీము మొత్తం రూ.10 కోట్లతో లాంచ్ చేయడం జరిగింది. తర్వాత ఆ స్కీము నీరసపడిపోయింది. ఈవేళ అర్చకుల జీవనాధారం కొరకు దాతలు ఇచ్చిన భూములను భూస్వాములు ఆక్రమించుకుని సంవత్సరానికి వారికి 2 బస్తాలు కూడా ధాన్యం ఇవ్వకుండా ఉండే పరిస్థితిలో, అర్చకులు బిచ్చం ఎత్తుకుని జీవిస్తున్నారు. కాబట్టి ఈ చట్టాన్ని సవరించి వెల్ఫేర్ స్కీమును పునరుద్ధరించి, తప్పకుండా వారికి సహాయం చేయాలని కోరుతున్నాను. అర్చకుల జీవితం చాలా బాగా ఉందని మంత్రి గారన్నారు. ఒక కమిటీని ఎంక్వయిరీ వేయించండి. ప్రతి గ్రామంలో ఎ,బి స్కీమ్సు దేవాలయాలు ఉన్నాయి. ముఖ్యమైన దేవాలయాలు కొద్ది తప్పితే, మిగతా దేవాలయాలలో అర్చకుల పరిస్థితి చాలా ఘోరాతిఘోరంగా ఉంది. దయచేసి, మంత్రి గారిని అడిగేది, వాళ్ల జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి? వాళ్లకు సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటు ఏ విధంగా అమలు చేస్తారు? వాళ్ల స్థితిగతులు బాగు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఉ.10.50

శ్రీ ఎం. సత్యనారాయణరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు అర్చకుల పరిస్థితి ఏమి బాగా లేదు. ఈ మధ్యనే దాదాపు వారం 10 రోజుల క్రితం అన్నీ జిల్లాల నుంచి అర్చకులు రావడం జరిగింది. దాదాపు రెండుగంటలు చర్చించడం జరిగింది. వారు అంతా సంతృప్తి చెందినారు. వారితో 2 గంటలు చర్చించిన తరువాత నేను అర్థం చేసుకున్నది వాళ్ల అవస్థ చాలా దీనమైన పరిస్థితి వున్నది. వారితో నేను అంగీకరిస్తున్నాను. వాళ్ల సమస్య పట్ల నాకు సానుభూతి వుంది. ఈ సమస్య పరిష్కారం చేయాలని ప్రయత్నం చేస్తున్నాను. అధికారులకు కూడా చెప్పడం జరిగింది. సుప్రీం కోర్టు అదేశించిన ప్రకారం 75 కోట్ల రూపాయల ఫండు ఇవ్వాలని వారు నిర్ణయిస్తే 28 కోట్ల రూపాయలవరకు సమకూర్చడం జరిగింది. టిటిడి నుంచి 50 కోట్ల రూపాయలు అడిగితే వాళ్లు ఇవ్వలేదు , తప్పకుండా ప్రయత్నం చేస్తాము. వాళ్ల వెల్ఫేర్ యాక్టివిటిస్‌లో ఎంత కృషి చేయాలనో

అంతా చేస్తాము. సభకు కూడా చెబుతున్నాను. మిమ్ములను కూడా పిలుస్తాము, అర్చకులను పిల్చి మనం కూర్చొని ఈసమస్యను ఏవిధంగా పరిష్కారం చేస్తే బాగుంటుంది . వాళ్లు చాలా ఇబ్బందులో ఉన్నారు, దీనమైన పరిస్థితులో ఉన్నారు, తప్పకుండా ఆదుకుంటామని చెప్పి మీకు హామీ ఇస్తున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ(విశాఖపట్నం – 1):అధ్యక్షా, దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల సంక్షేమం గురించి అవగాహనచేసుకున్నాము చాలా దీనావస్తలో ఉన్న మాట వాస్తవం అని మంత్రిగారు అంగీకరించారు. కొన్ని సంక్షేమ కార్యక్రమాలు తలపెట్టామని చెప్పారు. చాలా దేవాలయాలకి భూములు లేవు. కేవలం భక్తుల మీద ఆధారపడి నడుస్తున్నటువంటి దేవాలయాలు ఉన్నాయి. దేవాలయాల్లో పనిచేసే అర్చకుల అందరికి సమానమైనటువంటి వేతనాలు లేవు. దేవాలయాల్లో ఎన్ని క్యాటగిరిలు ఉన్నాయో అర్చకులలో అన్ని కేటగిరిలు ఉన్నాయి. ముఖ్యంగా చిన్న చిన్న దేవాలయాల్లోపనిచేస్తున్న అర్చకులు, అసలు భూములు అయితే లేవు. మంత్రిగారి సమాధానంలో భూములులేని దేవస్థానాలలో పనిచేసే అర్చకుల జీవన పరిస్థితి చాలా హీనంగా ఉన్నాయని అంగీకరించారు. పెద్ద పెద్ద దేవాలయాల్లో ఇల్లు కట్టుకోడానికి లోన్ ఇచ్చినట్లయితే లోన్ రికవరీ చేయడం ఈజీ అవుతుంది. అందులో అర్చకులను కూడా భాగస్వామ్యం చేయవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం తాలుకు బడ్జెటు లేని డిపార్టు ఏదైనా వున్నది అంటే అది ఎండోమెంట్సు డిపార్టుమెంటు. దేవాదాయధర్మాదాయ శాఖ అందులో దర్మాదాయంలో కొంత కేటాయించి డబ్బును ఆఫీసుకు పంపుతున్నారు. ఎండోమెంట్సు డిపార్టుమెంటు తాలుకు వ్యయం దేవాలయల మీద వచ్చిన ఆదాయం తప్ప రెవెన్యూ నుంచి బడ్జెటు ఏమిలేని పరిస్థితి ఉన్నది. ప్రస్తుతం సుప్రీం కోర్టు తీర్పు కారణంగా మిగతా 50 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. అనేక దేవాలయాల్లో పనిచేసే అర్చకులు చాలా హీనమైన స్థితిలో ఉండి , వాళ్లు పనిచేసే రోజుల్లో సన్మానాలు చేస్తే శాలవాలు మాత్రమం కప్పుకుంటున్నారు. లోపల చినిగిపోయిన చొక్కాలు కనపడుతున్నాయి. దీనిపైన పరిస్థితులను మంత్రిగారు చాలా సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి దీనికి క్రియాత్మకంగా నిర్ణయాలు తీసుకొని వాళ్ల జీవన పరిస్థితులు మెరుగుపర్చడానికి ప్రయత్నం చేస్తారా?

డా.కె.నగేష్(ఆలేరు): అధ్యక్షా: మంత్రిగారు దేవాలయాల మీద సానుకూలంగా స్పందించినందుకు చాలా సంతోషం . మన రాష్ట్రంలో 34 వేల నుంచి 50 వేల వరకు ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాలు సుప్రీం కోర్టు నిర్దేశించినట్లుగా 8 ఆల యాలు మాత్రమే ప్రభుత్వ ఆదీనంతోటి ట్రస్టు బోర్డుల ద్వారా నడుస్తున్నాయి. అలాగే 34 వేలు నుంచి 50 వేల ఆలయాల్లో అర్చకులు చాలా దీనాతిదీనమైన పరిస్థితులలో ఉన్నారు. ఉదాహరణకు ఒక ఊరు పేరు చెబుతున్నాను. విశాఖపట్టణం జిల్లాలో వెంకటపరం గ్రామంలో బంగారమ్మగుడి వార్షిక ఆదాయం రు.5,228 కాగా అక్కడ అర్చకుడుకి 15 రూపాయలు మాత్రము చెల్లించబడుతున్నది. అదే విధంగా కరీంమ్‌నగర్ జిల్లాలో మోపే గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అర్చకుడికి రు.800 ఇస్తున్నారు, గుడి ఆదాయం 15 వేల రూపాయలు వస్తున్నది. ఉదాహరణ ఎందుకు చెబుతున్నాను అంటే ఈ ప్రయివేటీకరణ భాగంగా ప్రజలందరు పట్టణాలలోకి రావడం, గ్రామాల్లో పోషించే వాళ్లు లేకపోవడం . అదే విధంగా అర్చకులకి అక్కడ దూపదీప నైవేద్యం పెట్టినప్పుడు ఇచ్చే డబ్బులు కూడా వాటాగా వచ్చే పరిస్థితి లేదు. ఈ 87 సెక్షన్ రావడం వల్ల రద్దు అయిపోయింది. దేవుని ముట్టుకోవడం తప్ప డబ్బులు ముట్టుకొనే పరిస్థితి వాళ్లకి లేదు. డాక్టరుగా చెబుతున్నాను, వాళ్లు వెజిటేరియన్సు కావడంవల్ల వాళ్లకి రోగాలు రావడం కూడా జరుగుతోంది, గుడిలో వున్న పూజారలకు చేతులకు, కాళ్లకు ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వచ్చే పరిస్థితి వున్నది. వాళ్ల ద్వారా మనం ఆశీర్వాదం తీసుకొనే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పుడు అనువంశకపారంపర్యం పద్దతి రద్దు కావడంవల్ల పూజారులుగా వాళ్లకి దాదాపు 80 వేల ఎకరాలు కైంకర్యం చేయబడ్డది. ఆ తరువాత కౌలికి ఇచ్చిన భూములు కూడా వాళ్లే ధారాదత్తం చేసుకొని ఆంధ్రలో ప్రత్యేకంగా చాలామంది కౌలువు భూములను సొంతంగా పట్టాలు తీసుకున్నారు. గవర్నమెంటుకు కాని అర్చకులకు కాని చెందకుండా మధ్యదళారాలు వాడుకున్న పరిస్థితి వుంది, ప్రభుత్వం చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రయివేటీకరణ భాగంగా కూడా పట్టణీకరణ చాలా జరుగుతుంది. మన హైద్రాబాదులో చుట్టుప్రక్కల గ్రామీణ ప్రజలు ఎక్కువ రావడం దానివల్ల రకరకాలుగా గుడులు పెట్టుకోవడం

జరుగుతుంది.  హిందూ కుటుంబంలో  చట్టం ప్రకారంగా 30 కుటుంబాలు  ఏ మతానికి చెందుతాయో  ఆ మతానికి సంబంధించిన  గుడి మాత్రమే కట్టుకోవలసిన అవసరం వున్నది.  అలా కాకుండా చర్చిలు మసీదులు రకరకాలు గుడులు వరుసుగా 4 రోజులుగా పేపర్లో  చూస్తున్నాము.  హిందూ కాలనీలలో  ప్లాటు తీసుకొని  అక్కడ చర్చి కట్టడం  జరిగింది. ఇలాంటి వారికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటారా?  మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ  సిహెచ్.రాజేశ్వేరరావు(సిరిసిల్ల):  అధ్యక్షా,   మంత్రిగారు  సమాధానం  తరువాత  వివరణలో  సానుకూలంగా పరిశీలించినందుకు సంతోషం .  చాలా సంక్లిష్టమైన, జటిలమైన  సమస్య వందలాదిమంది కాదు వేలాదిమంది  ఆర్ధాకలితో బాధలతో జీవిస్తున్నారు.  ఎవరికైతే 6(ఎ) , 6(బి) కేటగిరికి సంబంధించి వాళ్ల  ఉన్నారో  వారికి జీతాలు, స్కేల్సు ఇస్తున్నామని అన్నారు. మిగతా వాళ్ల ఇవ్వకపోవడంవల్ల వ్యవసాయ  భూములుపైన  ఆధారపడి అవకాశం వుందన్నారు.  మంత్రిగారికి తెలియనిది కాదు. వ్యవసాయ భూములు అన్ని  కూడా కౌలుదార్ల చేతుల్లో ఉన్నాయి.  ఇదివరకే పరిష్కారం చేస్తామని వాగ్దానం చేశారు.  వాటిని పూర్తిగా అమ్మివేసి  మళ్లీ ప్రభుత్వం  దేవస్థానం సంపాదించి  అలాగే  జరిగేటప్పుడు  అర్చకులకు మరో మార్గంలేదు.   సుప్రీం కోర్టు ఇచ్చిన నిర్ణయం  దృష్టిలో పెట్టుకొని  75 కోట్ల రూపాయలు కార్పాస్ ఫండ్   పెట్టుకోవడమే కాకుండా  ఈ లక్షలాది ఎకరాలను  ఉన్న దేవస్థానం  భూములను ప్రభుత్వం  ఫైనల్‌గా వాటిని అమ్మివేసి  వాటి ద్వారా వాస్తవంగా వ్యవసాయం సాగుదారులైన కౌలుదార్లు ఇస్తున్న  నిధిని  కామన్‌ఫండ్  దీనిని జమ చేసినట్లయితే  రాష్ట్రంలో ఉన్న  అన్ని దేవాలయాల్లో  ఉన్న అర్చకులకు  అందరికి స్కేల్సు ఏర్పాటు చేసి  న్యాయం చేసి జీతభత్యాలకు  అవకాశం వుంది   ఇంకా అదనంగా డబ్బు వుంటుంది. వడ్డీతో  ఈ కార్యక్రమాలు చేయించవచ్చు.  దీనిని బృహత్తర పథకం క్రింద ప్రణాళిక పెట్టుకొని  కొద్ది పరిమిత కాలంలో చర్య తీసుకొంటే  అది కౌలు రైతులు సమస్య పరిష్కారం అవుతుంది.  అర్చకుల సమస్య  శాశ్వతంగా పరిష్కారం అవుతుంది. దేవాదాయధర్మాదాయ  శాఖ ఒక మంచి సంస్కరణలు ప్రవేశపెట్టినట్లు అవుతుంది. దానిపైన ప్రభుత్వం అవసరం అయితే అఖిలపక్ష సమావేశం పిల్చి ఒక ప్రణాళిక రూపొందించి అమలుపరుస్తారా?

శ్రీ సిహెచ్.వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు జవాబు అయితే  టెక్నికల్‌గా  అధికారులు చెప్పినట్టుగా వుంది. వారు మళ్లీ ఆన్సర్లో  మాట్లాడుతూ  సానుకూలంగా అర్చకుల విషయంలో  చర్చించడ్డాయిని చెబుతున్నారు. చాలా సంతోషం .   మొత్తం మీద ఇప్పుడు 24,440 దేవాలయల్లో  ఒక్క వెయ్యి రూపాయలు కూడా జీతం రాకుండా  పనిచేస్తున్న విషయం  వాస్తవమేనా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.11.00

రెండవ అంశమేమంటే నెలకు వంద రూపాయలు కూడా ఆదాయం లేని దేవాలయాలు చాలా ఉన్నాయి.   ఆ దేవాలయాల్లో నైవేద్యం పెట్టే పరిస్థితి కూడా లేదు.  అటువంటి మీ దృష్టికి వచ్చాయా?  అర్చకుల వెల్ఫేర్ కోసం రూ.75 కోట్లతో ఒక ఫండ్ ఏర్పాటుచేయమని సుప్రీంకోర్టు డైరెక్షన్ ఇచ్చిందని చెబుతున్నారు.  అందులో రూ.9.90 కోట్లు మాత్రమే డిపాజిట్ చేశారు. తరువాత దానికి రూ.13 కోట్లు వచ్చి జమ అయినది.  ఇప్పుడు మొత్తం కలిపి సుమారు రూ.23 కోట్లు ఉన్నాయి. మొత్తం రూ.75 కోట్లు జమచేయలేదు.  సుప్రీంకోర్టు తిరిగి రూ.25 కోట్ల ఫండ్ ఏర్పాటుచేయమని చెప్పింది.  అది కూడా వివిధ దేవాలయాలనుండి తీసుకోమని చెప్పటం జరిగింది.  సుప్రీంకోర్టు మొదటి తీర్పు అమలుచేయలేదు.  రెం డవ తీర్పులో ఆ మొత్తాన్ని రూ.25 కోట్లకు కుదించినప్పటికీ దానిని కూడా అమలుచేయలేదు.  దీనిపై మంత్రిగారు లోతుగా ఆలోచించి ఈ సమస్యను పరిష్కరించాలి.  ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌వారు స్కేల్స్ ఇస్తున్నామని చెప్పారు.  ఎలాంటి ఆదాయం లేకుండా క్రింది స్థాయిలో ఉన్న దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీసం కన్‌సాలిడేటెడ్ శాలరీ అయినా ఇవ్వాలి.  ప్రభుత్వం ఆవిధంగా ఆలోచన చేస్తుందా?  మంత్రిగారు దీనిపై సమాధానం చెప్పాలి.  భూమి ఉన్న దేవాలయాలు కౌలుదారుల చేతుల్లో ఉన్నాయి.  అర్చకులకు ఆదాయం రావటంలేదు.  ఒక బస్తా, రెండు బస్తాల బియ్యం కూడా ఇవ్వటంలేదు.  ధూపదీపాలతో నైవేద్యం  వంటి కార్యక్రమాలు

నిర్వహించటానికిగాను అర్చకులకు కనీసమైన ఆర్థిక సహాయం అందించటానికి వీలుగా ఆదాయం వచ్చే పెద్దపెద్ద దేవాలయాల తోడ్పాటుతో కామన్ గుడ్ ఫండ్ ఏర్పాటుచేసే చర్య ఏదైనా తీసుకుంటారా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో అర్చకుల జీవన పరిస్థితులు చాలా దుర్భరంగా ఉన్నాయి. వారు దేవునికి మాత్రమే కాకుండా ఇ.ఓ.లకు, దేవాలయ కమిటి ఛైర్మన్‌లకు, మెంబర్ల సేవచేయాలి. పోలీసులకు, రాజకీయ నాయకులకు అందరికీ భయపడాలి. కటికి దుర్భర పరిస్థితుల్లో వారు జీవనం కొనసాగిస్తున్నారు. 1997 సుప్రీంకోర్టు జడ్జిమెంట్ మేరకు రూ.75 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటుచేయాలి. ఎంతమేరకు ఆ కార్పస్ ఫండ్ ఏర్పాటుచేశారు? సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం అద్దె ప్రాతిపదికన అర్చకుల కొరకు క్వార్టర్స్ నిర్మిస్తామన్నారు. ఎంతమందికి గృహవసతి కల్పించారు? వారియొక్క ఎంతమంది పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఏర్పాటుచేశారు? ఆగమ పాఠశాలలు ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఎక్కడ ఏర్పాటుచేశారు? సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌లో అర్చకులకు నష్టం కలిగించేవి ఇంప్లిమెంట్ చేశారు, లాభం కలిగించేవి ఇప్పటివరకు ఇంప్లిమెంట్ చేయలేదు. పే స్కేల్స్ ఏర్పాటుచేయమని చెప్పారు. కొన్ని దేవాలయాల్లో పే స్కేల్స్ ఏర్పాటుచేశారు. మిగిలినచోట్ల చేయలేదు. అక్కడ భూములు ఉన్నాయి కాబట్టి పే స్కేల్స్ ఏర్పాటుచేయలేదని చెబుతున్నారు. రైతులకు సొంత భూములు ఉన్నప్పటికీ, వారు సాగుచేసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అర్చకులకు కొన్ని భూములు ఉన్నాయని చూపించి వారికి పే స్కేల్స్ ఏర్పాటుచేయకపోవటం ఎంతవరకు సబబు? ఫలహారాలు, ప్రసాదాలు మొదలైనవి తయారుచేయటంలో అర్చకుల కుటుంబం అంతా డివోటెడ్‌గా పనిచేస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్నారు. కృష్ణా జిల్లా కైకలూరులో 17 నెలలుగా జీతం ఇవ్వకుండా అక్కడి ఇ.ఓ. అనేక రకాలైన వేధింపులకు గురిచేస్తే అక్కడ కూడా ఆత్మహత్య చేసుకోవటం జరిగింది. అర్చకుల కొరకు ఆగమ పాఠశాలను ఏర్పాటుచేయాలి. ఎక్స్‌పర్ట్స్‌తో కమిటీని ఏర్పాటుచేసి యాక్ట్ 35/87కు సమగ్రమైన సవరణలను రూపొందించాలి. అర్చకులను బాధించే విధంగా, దేవాలయాలను దెబ్బతీసే విధంగా ఈ చట్టం ఉంది కాబట్టి దీనికి సవరణలు తెచ్చి ఈ ఆత్మహత్యలను ఆపాలి.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ దేవాదాయశాఖామాత్యులు ''రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల జీవన స్థితిగతులు బాగా లేవనే విషయం వాస్తవమా'' అన్న మొదటి ప్రశ్నకు ''లేదు'' అని సమాధానం ఇచ్చారు. కాని దాని తరువాత దేవినేని నెహ్రూగారు అడిగిన సప్లిమెంటరీస్‌కు మంత్రిగారు మనసులోని మాట బయటపెట్టారు. మంత్రిగారి స్వభావమే అది. వాస్తవం ఏది ఉన్నా వారు మనసులో దాచుకోలేరు. అందువలననే వారి స్థితిగతులు బాగాలేవని చెప్పటం జరిగింది. ఈనాడు ఇచ్చిన సమాధానంలో 6(ఎ), 6 (బి) క్రింద ఉన్న దేవాలయాలలో పనిచేసే అర్చకులకు మాత్రమే పే స్కేల్స్ ఉన్నాయి, వారి స్థితిగతులు బాగున్నాయని చెప్పటం జరిగింది. 6 (ఎ) క్రింద కేవలం 73 దేవాలయాలు, 6 (బి) క్రింద 724 దేవాలయాలు మాత్రమే ఉన్నాయి. ఈనాడు 6(సి) క్రింద దాదాపు 33,888 దేవాలయాలు ఉన్నాయి. ఈ 33,888 దేవాలయాల్లో నిత్యం జరగవలసిన పూజలు కూడా జరగటంలేదు. అక్కడ పూజారులు కూడా లేరనే మాట సవినయంగా మనవిచేస్తున్నాను. 1987వ సంవత్సరంలో 30/87 చట్టం తీసుకువచ్చారు. వంశపారంపర్యం వ్యవస్థ ఉంచరాదనేదే ఈ చట్టంయొక్క ముఖ్య ఉద్దేశ్యం. 1987లో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి ఎన్.టి. రామారావుగారికి ఈ వ్యవస్థపై సదభిప్రాయం లేదు. అర్చకులన్నా, వంశపారంపర్య వవస్థన్నా వారికి సదభిప్రాయం లేదు. దానివలన ఈ చట్టాన్ని ఆదరాబాదరగా పాస్ చేశారు. 1987, ఏప్రిల్ 9వ తేదీ నాడు ఇదే శాసనసభలో సాయంత్రం 4 గంటలకు చర్చ మొదలుపెడితే రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. రాత్రి 9 గంటలకు ఆనాటి దేవాదాయశాఖామంత్రి చర్చకు సమాధానం చెప్పి, ఈ చట్టాన్ని మార్చి, వంశపారంపర్య వ్యవస్థకు ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ లేకుండా పాస్ చేసుకోవటం జరిగింది. చాలామంది రాష్ట్ర హైకోర్ట్‌కు, సుప్రీంకోర్ట్‌కు పోవటం జరిగింది. 1996లో సుప్రీంకోర్ట్‌లో జడ్జిమెంట్ వచ్చింది. అసెంబ్లీ పాస్ చేసిన చట్టాన్ని సమర్థిస్తూ, వంశపారంపర్యం పద్ధతి ఉండకూడదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. అర్చకుల సంక్షేమం కోసం రూ.75 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటుచేయాలని ఆనాడు చెప్పటం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పెద్ద దేవాలయాలైన టి.టి.డి.వంటి దేవాలయాలనుండి ఈ డబ్బు

వసూలుచేసుకోవాలని చెప్పటం జరిగింది. టి.టి.డి. నుండి రూ.6 కోట్లు, రాష్ట్రంలో ఉన్న మిగిలిన పెద్ద దేవాలయాలనుండి రూ.3.9 కోట్లు, మొత్తం కలిపి దాదాపు రూ.9.9 కోట్లు వసూలుచేయటం జరిగింది. 1997లో ఆనాటి రాష్ట్రపతి శంకర్‌దయాళ్‌శర్మ తిరుమల తిరుపతిలో దీనిని లాంఛ్ చేయటం జరిగింది. దాని తరువాత టి.టి.డి. వారు తాము ఈ డబ్బు కట్టలేమని చెప్పటం జరిగింది. ఆనాడు ప్రభుత్వం శ్రద్ధ చూపించకపోవటంవల్ల సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చినప్పటికీ డబ్బు ఎక్కడా జమకాలేదు. చిన్న దేవాలయాల్లో ఉన్న అర్చకులకు ప్రభుత్వం ఎటువంటి వసతులు కూడా కల్పించటంలేదు. గౌరవసభ్యులందరూ చెప్పినట్లుగా ఈ రూ.75 కోట్ల కార్పస్ ఫండ్‌ను తప్పకుండా గేదర్ చేయాలి. దీనిపై వచ్చే వడ్డీతో, భూములనుండి వచ్చే ఆదాయంతో సుమారు 33,000 దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు స్కేల్స్ ఏర్పాటుచేస్తే వారికి జీవనభృతి దొరకటానికి అవకాశం కలుగుతుంది. ఈనాడు చాలా ఉదంతాలు ఉన్నాయి. ''వీధినపడ్డ పూజారి కుటుంబం'', ''ఆత్మహత్యలకు పాల్పడ్డ పూజారులు'' అనే వార్తలు వస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్‌లో చాలా ప్రసిద్ధమైన దేవాలయం ఉంది. అక్కడి పూజారి ఆత్మహత్యకు పాల్పడటం జరిగింది. దయచేసి ఈ ప్రభుత్వం చిన్న దేవాలయాల్లో పనిచేస్తోన్న పూజారులపైన దృష్టిపెట్టి వారికి జీవనభృతి కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. సురేఖ(శ్యాంపేట్): అధ్యక్షా, 1966లో బిల్లు ప్రవేశపెట్టారు. ఎంతో ఎక్సర్‌సైజ్ చేసిన తరువాత ధార్మిక హిందూ దేవాలయాల చట్టాన్ని 1966లో పాస్ చేశారు. ఆదరాబాదరాగా 30/87 చట్టాన్ని ఆమోదం పొందటంద్వారా అర్చకుల స్థితిగతులు తారుమారై దేవాలయాలన్నీ మూలనపడే పరిస్థితి ఏర్పడింది. ఈనాడు 31,969 దేవాలయాలు అక్కరకు రాకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. ఈనాడు ఏ దేవాలయానికి వెళ్లి పూజారుల పరిస్థితి చూసినా చాలా బాధాకరంగా ఉన్నది. వ్యవసాయ భూమి చాలా దేవాలయాలకు లేదు. ఉన్నప్పటికీ వాటివల్ల వారికి ఎటువంటి ప్రయోజనంలేదు. ఈ రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ భూములన్నింటినీ లిస్ట్ అవుట్ చేయించండి. అదేవిధంగా వారి స్థితిగతులపై ఒక రిపోర్ట్ తెప్పించుకోండి. వ్యవసాయ భూముల్లో బోరు వేయించి వాటర్ ఫెసిలిటి కల్పించండి. అదేవిధంగా స్కేల్స్ అందరికీ ఇచ్చేవిధంగా చూడండి. చిన్న దేవాలయాలు, పెద్ద దేవాలయాలు అనకుండా ఒక యాక్షన్ ప్లాన్ కూడా తయారుచేయండి. అంతేకాకుండా వీరికి గవర్నమెంట్‌నుండి కొంత బియ్యం అందేవిధంగా చర్యలు తీసుకోండి.

ఉ. 11.10

అదేవిధంగా అర్చకుల పిల్లలకు ఉచితంగా చదువు చెప్పించడానికి చర్యలు తీసుకుంటారా? సుప్రీం కోర్టు వారసత్వ అర్చక వ్యవస్థను అపోజ్ చేసినందువల్ల దానిపైఅర్చకుల కుటుంబాలను ఆదుకోవనడానికి, అదేవిధంగా దేవాలయాలను కూడా ఆదుకోవడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరముందని మంత్రి గారినికోరుతున్నాను.

డా. డి.ఎల్.రవీంద్రా రెడ్డి(మైదుకూరు): అధ్యక్షా, ఇ చాలా సింపుల్ క్వశ్చన్. కాని మంత్రి గారు తమ జవాబులో A ప్రశ్నకు NO అన్నారు. మళ్లీ ఆయన హృదయం స్పందించి వారి ఆర్థిక పరిస్థితి, జీవన స్థితిగులు బాగా లేవని ఒప్పుకున్నారు. అధ్యక్షా, దీనికి స్పెసిఫిక్ ఆన్సర్ కావాలి. ఎందుకంటే Archakas in 6(a) and part of 6(b) categories of temples have been granted corresponding Government scales. అన్నారు. అధ్యక్షా, ఎంత మంది అర్చకులకు మీరు గవర్నమెంట్ స్కేల్స్ ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాను.అధ్యక్షా, 1987లో 30/87 చట్టం తెచ్చినప్పుడు ఆ రోజుల్లో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉప నాయకులుగా వున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ శాసన సభా పక్షం దానిని నిర్ద్వంద్వంగా వ్యతిరేకించడం జరిగింది. ఇప్పుడు ఆ చట్టాన్ని మీరు రెవ్యూ చేస్తారా? ఈరోజు అర్చకులకు ఏలాంటి రక్షణ లేకుండా పోయింది. వారి జీవన స్థితిగతులు బాగాలేకపోవడం వల్ల, వాళ్లు తినడానికి తిండి కూడా లేని పరిస్థితుల్లో వున్నారు. దేవునికి పెట్టే నైవేద్యాన్ని తిని బ్రతుకుతున్నారు. వారి పరిస్థితి చాలా ఘోరంగా, దయనీయంగా వుంది. నేను మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. అర్చకుల జీవన స్థితిగతులు అధ్వాన్నంగా మారిన ఈ పరిస్థితుల్లో ఈ 30/87 చట్టాన్ని రెవ్యూ చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.నరసింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు అంతరాత్మ ప్రబోధం మేరకు నడుకునేవారే. కాని ఈ ప్రశ్నకు వారిచ్చిన సమాధానం విషయంలో మాత్రం ఏదో కొంత తేడా కనిపిస్తున్నది. అధ్యక్షా, తమరికి బాగా తెలుసు. అసలు పూజారి లేకుండా ఏ దేవాలయం కూడా అభివృద్ధి చెందదు. పూజారులే ఆ దేవాలయం యొక్క ప్రాశస్త్యాన్ని ఆ దేవాలయం యొక్క స్థల పురాణాన్ని భక్తులకు వివరించి వారిని ఆకట్టు కొని ఆ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడానికి, తద్వారా ఆ దేవాలయాని అధిక ఆదాయం సమకూరడానికి, అభివృద్ధి చెందడానికి దోహదపడతారు. గతంలో వేములవాడ దేవస్థానంలోని ఒక పూజారి చెప్పడం జరిగింది. దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఎంతో ఆదాయం వచ్చినప్పటికీ పూజారులం పస్తులుంటున్నామని చెప్పడం జరిగింది. ఆ విధంగా అర్చకుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. వారి కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. వారికి వారి పిల్లలకు విద్య, వైద్య సౌకర్యాలు కూడా కల్పించవలసిన అవసరమున్నది. వారికి ఇంకా అనేక అవసరాలున్నాయి వాటిని కూడా తీర్చడానికి చర్యలు తీసుకోవాలి. ఈ 30/87 చట్టం వారి పరిస్థితులు మెరుగుపరచడానికి అడ్డు అయితే దాన్ని సవరించడానికి చర్యలు తీసుకోండి. ఇదేమైనా బైబిల్, ఖురాన్ లేక భగవద్గీతనా దాన్ని మార్చడానికి వీలు లేదనడానికి.రాజ్యాంగాన్నే మన అవసరాల మేరకు సవరించుకోవడం జరిగింది. కాబట్టి అర్చకుల సమస్యలు సానుభూతితో పరిష్కరించడానికి వారి కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఏ వైఖరి అవలంబించబోతున్నదో చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాము.

శ్రీ డి.రాజశేఖర్: అధ్యక్షా, అర్చకుల సమస్యలపై అన్ని పార్టీలవారు సానుభూతిని వ్యక్తపరచడం జరిగింది కాబట్టి మంత్రి గారు అన్ని పార్టీలకు చెందిన మమ్మల్నందర్నీ పిలిచి ఒక సమావేశం ఏర్పాటు చేసి అర్చకుల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో వారికిచ్చిన భూములను భూస్వాములు కబ్జా చేయడం జరిగింది కాబట్టి అలాంటి భూములను వారికి ఇప్పించి, ఆ భూములపై వచ్చే పంటను వారికే చెందేలా చర్యలు తీసుకోవలసిన అవసరముందని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, ఈ అర్చక కుటుంబాలకు సరియైన గృహవసతి లేనందువల్ల చాలా మంది దేవాలయాలలోని ఒక గదిలో తమ కుటుంబంతో సహా నివసిస్తున్నారు. వారు తమ గృహవసతి కోసం మన శాసనసభ్యుల దగ్గరకు వస్తున్నా చట్టంలో వున్న నిబంధనల వల్ల వారికి గృహవసతి కల్పించలేని పరిస్థితి వుంది. కాబట్టి వారికి దేవాదాయ చట్టం క్రిందనే గృ హ వసతి ఏర్పాటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రావు: అధ్యక్షా, దాదాపు అన్ని పార్టీల వారుకూడా అర్చకులపై వారి కుటుంబ జీవన స్థితిగతులపై సానుభూతి వ్యక్తం చేస్తూ మాట్లాడడం జరిగింది. నాకు తెలుసు. వారి జీవనస్థితి గతులపై అందరికీ సానుభూతి వుంది కాబట్టే దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగింది. నిజంగా వారి పరిస్థితిపై నాకు బాధ వున్నది.నేను కూడా అందరి అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. గతంలో మా ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులుగా వున్నప్పుడు ఈ చట్టాన్ని కాంగ్రెస్ సభాపక్షం తరపున వ్యతిరేకించినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఆదరాబాదరగా ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని మిత్రులు రవీంద్రా రెడ్డి గారు చెప్పారు. నేను అప్పుడు ఈ సభలో లేను. ఎమ్.పి.గా ఢిల్లీలో వున్నాను. ఈ చట్టాన్ని రెవ్యూ చేయవలసి వస్తేఅన్ని పార్టీల వారిని పిలిచి రెవ్యూ చేసి తగు నిర్ణయం తీసుకుంటాము.Basic structure of the Constitution నే మార్చగలిగినప్పుడు దీనిని సవరించడం ఏం పెద్ద విషయం కాదు. తప్పకుండా అందరి అభిప్రాయం తీసుకొని ఒక వేళ ఈ యాక్ట్‌నే ఛేంజ్ చేయాలంటే తప్పకుండా దాన్ని పరిశీలిస్తాము.

(సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

## వేటపై ఆధారపడిన గిరిజనులకు ఉపాధి అవకాశాలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.250 బి.(90-U)

Sri Solipeta Ramalinga Reddy, Patlolla Shashidhar Reddy - Will the Minister for Forests and Environment be pleased to state:

a) Whether it is a fact that thw Wild Animal Protection Actis being implemented strictly in the State;
b) Whether it is also a fact that due to the implementation of this Act, the Girijans who are traditionally dependent on hunting of wild animals and birds are facing the problem of their livelihood; and
c) If so, the measures contemplated by the Fovernment to to provide the alternative employment?

**MINISTER FOR FORESTS(SRI S.VIJAYARAMARAJU):**

a) Yes, Sir.
b) No, Sir.
c) Does not arise.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డిః అధ్యక్షా, అనాదిగా అడవి తల్లి ఒడిలో జీవించే గిరిజనులు కాని ఆదివాసులు కాని అడవిలోని క్రూర జంతువులను, అదేవిధంగా పక్షులను వేటాడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.వారి ప్రధానమైన వృత్తి వేట. వన్య మృగ సంరక్షణ చట్టాన్ని ప్రభుత్వం కఠినంగా అమలు పరచాలన్న ఉద్దేశంతో వారి నుండి వేట సామగ్రిని స్వాధీనం చేసుకొని వారికి జీవనోపాధి లేకుండా చేయడం జరిగింది. తరతరాలుగా ఈ గిరిజనుల ప్రధాన వృత్తి వేట కావడం వల్ల వేట మీదనే ప్రధానంగా ఆధారపడిబ్రతుకుతున్న ఈ ఆదివాసుల విషయంలో ప్రభుత్వం అన్యాయం చేసినట్లైంది. దీని వల్ల వారు జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. వాళ్ల జీవనం దుర్భరమై పోయింది. అయితే జీవనోపాధి కోల్పోయినఅలాంటి వాళ్లకు ప్రభుత్వం వాళ్ల మీద జాలి చూపించి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు కల్పించవలసిన అవసరమున్నది. అందువల్ల వేటనే ప్రధానవృత్తిగా చేసుకొని బ్రతుకుతున్న ఆదివాసి గిరిజనులకు ఈ చట్టాన్ని అమలుపరచడం వల్ల ఏర్పడిన ఇబ్బందులను తొలగించడానికి, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడానికి వీలుగా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇచ్చి దాన్ని సేద్య యోగ్యం చేసుకోవడానికి గాను బోరు బావుల ద్వారా ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను.
ఉ.11.20

ఈరోజు కోట్ల రూపాయల కుంభకోణాలను చేసిన వ్యక్తులను, మనుష్యులను నరికి చంపిన వాళ్లను అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టడం లేదు కాని తరతరాలుగా వృత్తిలో భాగంగా వన్య ప్రాణులను పట్టుకున్న వాళ్లను తీసుకొచ్చి జైళ్లలో పెట్టి అక్రమ కేసులు బనాయించి వేధించడం సరైనది కాదు. చదువు సంధ్యలు లేక, సమాజానికి దూరంగా బ్రతుకుతున్న వాళ్లను చట్టం పేరుతో వేధించడం కరెక్ట్ కాదు. దయచేసి వీరి విషయంలో కొంత దయాగుణంతో వ్యవహరించాలి. వీరికి చట్టం గురించి అవేర్‌నెస్ క్రియేట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, ప్రధానంగా ఆదిలాబాదు, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలలో వున్నటువంటి బోయలు, చెంచులు ముఖ్యంగా ఆదివాసులు వరద, ఎరుకల, వాల్మీకులు వీరందరికీ – భారత రాజ్యాంగం చేత కల్పించబడిన రైట్ టు వర్క్ క్రింద వచ్చే విధంగా అనేక వేల సంవత్సరాలుగా జీవనోపాధి ఏమంటే అడవుల్లోకి వెళ్లి పిట్టలు తదితర జంతువులను వేటాడడం . ఈ ఆదివాసులందరికీ ఒక్కొక్క కుటుంబానికి కనీసం మూడు నుంచి ఐదు ఎకరాల భూమిని కేటాయించి వాళ్లను మెయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకరావాలి. బిలో పావర్టీ లైన్‌లో వున్న వాళ్లను ఎబౌ పావర్టీ లైన్‌కు తీసుకొచ్చి మెయిన్‌స్ట్రీమ్‌లో కలపాలి.

ఈ వన్య ప్రాణుల సంరక్షణ చట్టం వల్ల వాళ్లకు ఏమీ కాకుండా వాళ్లకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు, దారిద్ర్య రేఖకు దిగువన వున్న వాళ్లను ఎగువ రేఖకు తీసుకరావడానికి గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, వన్య ప్రాణులను సంరక్షించాలన్నది మనందరి బాధ్యత ఈ ఆదివాసులను జంతువులను వేటాడడం నుంచి దూరం చేయాలంటే మన సోదరులు చెప్పినట్లు ల్యాండ్ ఇచ్చి, సంక్షేమ పథకాలు అమలు చేస్తే బాగుంటుంది. మంత్రిగారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. రాష్ట్రంలో వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని గట్టిగా అమలుపరుస్తున్నారా అని అడిగితే అమలు పరుస్తున్నామన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయమైన ఆయుధాలతో ఏ జంతువునైనా అది National Bird కావచ్చు, లేదా National Animal అయినా కావచ్చు, దాన్ని చంపి వారు తినవచ్చు అనే మాట వాస్తవమా, కాదా? రెండవదేమంటే, మా తూర్పుగోదావరి, విశాఖ జిల్లాలలో అడవి పందులు ఎక్కువై విపరీతంగా కొండ క్రింద వున్న పంటలను శుభ్రంగా పాడు చేస్తున్నాయి. ఆవిధంగా అడవి పందులు పంటలను నాశనం చేస్తున్నందువల్ల పంట నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందా? లేకుంటే అడవి పందులు పంటలను నాశనం చేయకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతంలో వుండే గిరిజనులు ప్రధానంగా కోయ దొరలు, కొండరెడ్లు . జంతువులతో సమానంగా మా గిరిజనులు కూడా కలిసి జీవిస్తున్న పరిస్థితి వుంది. గిరిజనులకు సాంప్రదాయమైన విల్లంబులు తప్ప వారికి ఎటువంటి మారణాయుధాలు వుండవు. కాని ఈ పేరుతో వన్య మృగాల సంరక్షణ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న కొంతమంది దుర్మార్గులు, వ్యాపారులున్నారు. అటువంటి వారి మీద ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటోంది? గాడిదను గుర్రాన్ని ఒకే గాట కట్టేయడం వల్ల జైళ్ల పాలవుతున్నది ఎక్కువ మంది మా గిరిజనులే. ఆటపాటలతో కలిసి వుండే గిరిజన ప్రాంతాలలో ఈ విషయంలో గిరిజనులకు కొంత సడలింపు వుండాలి. ఎందుకంటే వారు సాంప్రదాయంగా వస్తున్న విల్లంబులను మాత్రమే వాడుతున్నారు. కాని తుపాకులు ధరించి స్వేచ్ఛగా జంతువులను వేటాడే వాళ్లపై కఠిన చర్యలు తీసుకోండి. గిరిజనులకు మాత్రం కొంత స్వేచ్ఛ కల్పించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) : అధ్యక్షా, ఆదివాసులంటే అడవుల్లో జీవించే వారు. అడవుల్లో సహజంగానే రకరకాల జంతువులు, విష సర్పాలుంటాయి. వాటితో సహజీవనం చేసే వాళ్లే ఆదివాసులు . అయితే అక్కడ వుండే ఆదివాసులు పశు సంపదను ఆధారంగా చేసుకుని జీవిస్తున్నారు. అడవుల్లో వుండే పులులు గాని, వేరే మృగాలు గాని ఆ పశువుల మీద దాడి చేసి చంపేస్తే వాళ్లు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతోంది. అటువంటి సందర్భాలలో వారికి నష్టపరిహారం అందించడంలో సంబంధిత డిపార్టుమెంటు వాళ్లు జాప్యం చేస్తున్నారు. అలాగే ఈ పులులు, ఎలుగుబంట్లు కొన్ని సందర్భాలలో ప్రజల మీద దాడులు చేసి ప్రాణాలను తీస్తున్నాయి. అటువంటి పరిస్థితులలో ప్రాణాలను కాపాడుకునే ప్రయత్నంలో మాకున్నటువంటి సాంప్రదాయమైన ఆయుధాలతో వాటిని ఎదుర్కొనపుడు అవి చనిపోవడం జరుగుతుంది. అయితే అపుడు వన్య మృగాలను చంపారని వన్య మృగాల సంరక్షణ చట్టం క్రింద గిరిజనుల మీద కేసులు పెడుతున్నారు. వన్య మృగాలేమో మనుష్యుల ప్రాణాలను హరిస్తున్నాయి. అలాంటి సందర్భాలలో నష్టపరిహారం చెల్లించే విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తోంది. ఈ రెండు అంశాలకు సంబంధించి మంత్రిగారు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్): స్పీకర్ సార్, చాలా అడవి ప్రాంతాలలో మా గిరిజనులు నివశిస్తుంటారు. ఆ గిరిజనులు పంటలు వేసుకుంటుంటారు. వారే స్వయాన అంటించి నష్టపరిస్తే వారి మీద కేసులు పెట్టాలి. ఒక రైతు తోటలు వేసుకుంటే అడవి పందులు మందలు మందలు వచ్చి నాశనం చేస్తుంటాయి. ఆ పందులను అక్కడి నుంచి పారద్రోలడానికి పటాకులు కాల్చడం, డప్పులు కొడుతూ బాగా అరుస్తుంటారు అక్కడ వున్న కాపలా వాళ్లు . ఆవిధంగా చేసినపుడు అవి అడవిలో

ఉరికీ ఉరికీ , పోగా పోగా ఏ చెరువులోనో, కుంటలోనో, బావిలోనో పడి చస్తుంటాయి. వాటిని తీసుకొచ్చి మీరే చంపారని ఫారెస్ట్ డిపార్టుమెంటు వాళ్లు గిరిజనులపై కేసులు పెడుతున్నారు. అంతేగాకుండా పులులు జింకలను, ఆయా జంతువులను చంపు తుంటాయి. ఆవిధంగా చచ్చిపోయిన జింకలను తీసుకొచ్చుకుని వాటి చర్మాన్ని ఇంట్లో పెట్టుకుంటే వాటిని మీరే చంపారని గిరిజ నుల మీద కేసులు పెట్టి నానా ఇబ్బందులు పెడుతున్నారనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇటువంటివి భవిష్య త్తులో పునరావృతం గాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, 1972 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ వన్య మృగాల సంరక్షణార్థం Wild Life Protection Act ను తీసుకొచ్చింది. ఉదాహరణకు ఒక విషయం చెబుతాను. ఈ చట్టం తెచ్చేనాటికి మన రాష్ట్రంలో కేవలం 32 పులులు మాత్రమే ఉండేవి. వాటి సంఖ్య 2002 సంవత్సరం నాటికి, ఈ చట్టం తీసుకొచ్చినందు వల్ల, 196 కి పెరి గింది. వాటిని వేటాడడం నిషేధించకపోతే ఈపాటికి పెద్ద పులి ఎలా వుండేదో మనందరికి తెలిసేది కాదు. అడవుల్లో వుండే వన్య మృగాలను మనం రక్షించాలి. వాటిని వేటాడి చంపి బ్రతికే కొంతమంది గిరిజనులున్నారని చెప్పారు. గత 30 సంవత్సరాల నుంచి ఇదిగో ఈ చట్టం తీసుకరావడం వల్ల వేట చేస్తున్న మాకు ఉపాధి లేకుండా పోతోంది, మేము బ్రతక లేమని చెప్పిన కేసు ఇప్పటివరకు ఒక్కటి కూడా రాలేదు. వీళ్లకు సంబంధించి ఆల్‌రెడీ వన సంరక్షణ సమితులు, ఇకో డెవలప్‌మెంటు కమిటీలు న్నాయి. వాళ్లకు ఆల్‌రెడీ ఉపాధి కల్పించడం జరుగుతోంది. ఒకవేళ అలాంటి కేసులుంటే వాటిని మా దృష్టికి తీసుకొస్తే వారికి ఉపాధి సౌకర్యం కల్పించడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, అడవుల్లో భూములు ఇవ్వమన్నారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో భూములు ఇవ్వడానికి మాకు ఎటువంటి అధికారం లేదు, ఏ ప్రభుత్వానికి కూడా లేదు, అది సెంట్రల్ యాక్ట్ . మైదాన ప్రాంతాలలో ఇవ్వాలంటే సంబంధిత ఎంఆర్‌ఓ, కలెక్టర్‌కు రెప్రజెంట్ చేయండి. This is the business of the Collector, not the forest department. అడవుల్లో వుండే జంతువుల వల్ల వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లితే, లేదా తాము పెంచుకున్న ఆవుల వంటి వాటిని వన్య మృగాలు చంపినపుడు ప్రభుత్వం నష్టపరిహారం గాని, ఎక్స్‌గ్రేషియా గాని ఇవ్వడం లేదన్నారు. అటువంటి కాంపెన్జే షన్ మేము ఇస్తున్నాం . I am also living in the forest area. నాలుగు సంవత్సరాల క్రితం ఒక ఏనుగు ఒక మనిషిని చంపేస్తే అప్పుడు ఒక లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చాం . వ్యవసాయానికి సంబంధించి జరిగిన నష్టం విషయంలో నష్టపరిహారం ఇవ్వ డానికి ఆల్‌రెడీ డిఎఫ్‌ఓ ఆధీనంలో ఫండ్ వుంది. గత సంవత్సరం మేము ఆర్థిక శాఖామంత్రి దగ్గరకు వెళితే, రూ. 40, 50 లక్షలు వారు ఎలాట్ చేయడం జరిగింది.

ఉ.11.30

ఈ విషయంలో ఎటువంటి జాప్యం జరుగదు. నెల లోపు ఇస్తున్నాము. స్పెసిఫిక్ కేసులుంటే ఇవ్వండి. జంతువులు అడవులలో ఉంటాయి, గ్రామాలలో ఉండవు. ఎవరైనా వేటకు వెళితే immediately he will be put in jail.

శ్రీ జి.దేముడు: అధ్యక్షా, గిరిజనులు తమ సాంప్రదాయిక ఆయుధాలను బాణాలు, విల్లంబులతో ఏ జంతువును అయినా చంపవచ్చు, వారు తినవచ్చు. గిరిజనులకు ఆ చట్టం ఉందో లేదో చెప్పమనండి. ప్రాణ రక్షణ కోసం చేయవచ్చు.

శ్రీ ఎస్.విజయరామరాజు: ఆయనకు తెలుసో తెలియదో. సప్త వ్యసనాలలో వేట ఒకటి. మొదటి నుండి గిరిజనులు విల్లంబులు పెట్టి చంపాలనే విషయం ఏమి లేదు.

శ్రీ జి.దేముడుః అధికారులను అడగమనండి. అడవులలో సంచరించేటప్పుడు ఏదైనా జంతువు కాని, నేషనల్ జంతువు కాని కనిపిస్తే కొట్టవచ్చు. దాని మీద కేసు లేదు. కావాలంటే ఒకసారి చూసుకోమనండి.

శ్రీ ఎస్ . విజయరామ రాజుః ఆయుధాలకు లైసెన్సు ఇవ్వడం ఆత్మరక్షణ కోసం ఇస్తారు. అడవి పందినో, మనిషినో, ఇంకెవరినో చంపమని లైసెన్సు ఇవ్వరు.

శ్రీ పి.శశిధర్ రెడ్డిః ఈ అడవులలో ఉండి సంచరించే వారిని మెయిన్ స్ట్రీమ్‌లోకి తెచ్చే ఆలోచన ఉందా? బిలో ది పావర్టీ లైన్ నుండి అబౌ ది పావర్టీ లైన్‌కు తీసుకువచ్చే ఆలోచన ఉందా? దానికి ప్యాకేజ్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా?

శ్రీ ఎస్.విజయరామరాజుః అడవులలో ఉండే వారు మైదాన ప్రాంతాలలో ఉండడానికి కలెక్టర్‌ను సంప్రదిస్తే వారికి ఇచ్చిన ల్యాండ్స్ సర్టెన్లీ దే ...........

**S.N.Q.No.250C**

MR.SPEAKER: S.N.Q.No.250C is postponed. Now Zero Hour.

## జీరో అవర్

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః అధ్యక్షా, గత నెల ఏడవ తేదిన చిన్న చింతకుంట మండలం, మహబూబ్ నగర్ జిల్లా, దుప్పల్లి గ్రామంలో శ్రీనివాసులు అనే రైతు బ్యాంకులో అప్పు తీసుకోవడం కోసం పాస్‌బుక్ గురించి తన తల్లితో గొడవ పడ్డారు. వారిద్దరూ ఘర్షణ పడుతున్న సమయంలో ప్రక్క ఇంటిలో సారా అమ్మే అమ్మాయి ఖాజాబి వారితో ఘర్షణ పడి చిన్న చింతకుంట పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చింది. ఐదారు రోజుల తరువాత శ్రీనివాసులును పిలిపించి ఇంటారాగేషన్ చేసి వదిలి పెట్టారు. మరల నాలుగైదు రోజుల తరువాత ఖాజాబి పోలీసులకు డబ్బులు ఇచ్చి, మరల అతనిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, అతనిని కొట్టించింది. ఆ విధంగా కొట్టడం వల్ల చనిపోయే స్థితిలో ఉన్నతనిని పది, పన్నెండు గంటల సమయంలో ఇంటిలో పడవేసి వెళ్లారు. తరువాత ఆ రైతు చనిపోయాడు. తెల్లవారి ఆ గ్రామస్తులు శవాన్ని తీసుకువెళ్లి బజారులో పెట్టినా ఎవరూ స్పందించడం జరగలేదు. సాయంత్రం 10 గంటలకు ఆర్‌డిఓ, ఎమ్‌డిఓ వెళ్లి తప్పు జరిగిందని , ఎంక్వైరీ చేసి రు.10 వేలు ఫ్యామిలీ బెనిఫిట్ క్రింద ఇచ్చారు. అదే రోజు డిఎస్‌పిగారు అక్కడ ఉండే గ్రామస్థుల మీద లాఠీ ఛార్జీ చేశారు. ఆ శవాన్ని అక్కడే ఉంచారు. అదేరోజు ఎస్‌ఐని, కానిస్టేబుల్‌ని మంచి పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఒక రైతును చంపినతనిని అదే రోజు గంట సేపట్లో ఎస్‌ఐని మంచి పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆ ఎస్‌ఐ మీద, కానిస్టేబుల్ మీద చర్య తీసుకోవాలి. దీని మీద ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదు. వారిది చాలా పేద కుటుంబం, తినడానికి తిండి లేదు.వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. రైతు ప్రభుత్వం అని ప్రభుత్వం చెబుతుంది. అక్కడకు ఒక్క నాయకుడు కూడా వెళ్లలేదు. అధికారులు కూడా స్పందించలేదు. దీని మీద హోమ్ మినిస్టరుగారు స్పందించాలని కోరుతున్నాను.

SRI KONATHALA RAMAKRISHNA: Noted Sir. I will get the information.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డిః అధ్యక్షా, హైదరాబాదు నడిబొడ్డున ఉన్న అనాథ ఆశ్రమాన్ని ఇతరులు ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్న చర్యలు ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. మాజీ మంత్రి కీ .శే. సంగం లక్ష్మీబాయిగారు అనాథలకు, వితంతువులకు సైదాబాద్‌లో అనాథ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంస్థ మనుగడ కోసం రు.100 కోట్లు విలువ గల స్థిర,

చరాస్థులతో ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఆమె జీవించిన కాలంలో 300 మంది విద్యార్థులను చదివించారు. ఆమె చనిపోయిన తరువాత కుమారులు బోజిరెడ్డి, రాంరెడ్డి లు ఆ సంస్థను నడిపారు. తరువాత కూతురు ఛైర్మన్‌గా ఉన్నారు. సైదాబాద్‌లో 30 ఎకరాల భూమి, ఘట్‌కేసర్‌లో 17 ఎకరాల భూమి మొత్తం 47 ఎకరాలను తక్కువ ధరకు కమీషన్ను తీసుకొని ఇప్పటికే అమ్మివేశారు. ఈ సంస్థ ఆస్థులు ఇంకా వంద కోట్ల వరకు ఉన్నాయి. సంస్థాపకురాలు అనాథ ఆశ్రమం ఏర్పాటు చేసిన ఉద్దేశ్యానికి తిలోదకాలు ఇచ్చి దానిని వ్యాపార సంస్థగా మార్చారు. అక్కడ దశల వారీగా 300 మంది ఉండే వారిని ఐదు మందికి తగ్గించారు. ఆ అనాథ ఆశ్రమాన్ని మూసి వేయాలని చూస్తున్నారు.
మ 11.40

ఇది చాలా తీవ్రమైన విషయం. 100 కోట్ల రూపాయల విలువ గల ఆస్తులను దానం చేసి స్థాపించిన సంస్థాపకురాలి ఆశయాలకు విరుద్ధంగా వినియోగం చేస్తున్నారు. అనాథ ఆశ్రమాన్ని మూసివేయడం, వున్నటువంటి పిల్లలను బయటకు గెంటి వేయడం లాంటి చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. ఈ ఆశ్రమం పేరు కూడా ఇందిరా సేవాసదనం. ఇందిరమ్మ రాజ్యంలో మనమున్నామని అనుకుంటున్నాము. ప్రభుత్వం ఇటువంటి విషయాల పైన క్షుణ్ణంగా పరిశీలించాలని తమరి ద్వారా కోరుతున్నాను. సంస్థ అక్రమాలపై, కోట్ల రూపాయల దుర్వినియోగాలపై ప్రభుత్వం వెంటనే సిబిసిఐడి., చేత విచారణ జరిపించాలని కోరుతున్నాను. అలాగే నిధుల దుర్వినియోగం, అక్రమాలకు పాల్పడడం వలన యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, వారిని అరెస్ట్ చేయాలని కోరుతున్నాను. ఇంతవరకు అక్రమంగా అమ్మిన రెవిన్యూ భూములను కూడా రెవిన్యూ భూముల చట్టం క్రింద స్వాధీనం చేసుకొని సంస్థకు వెంటనే స్వాధీనం చేసి, సంస్థాపకురాలి యొక్క ఆశయాలను వెంటనే నెరవేర్చాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అంశం చాలా ముఖ్యం. అక్కడ రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. ఆ ప్రాంతంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అనాథలైన యస్.సి, యస్.టి పిల్లలను బయటకు గెంటివేసి, బూతులు కూడా తిట్టి పంపించారు. దీనిని తీవ్రంగా తీసుకొని వంద కోట్ల రూపాయల ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు, అనాథలకు న్యాయం జరిగే విధంగా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

DR.J. GEETHA REDDY :Sir, noted it down. I will get the necessary information.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగుడ): సర్, ఇది సహకార సంఘాలకు సంబంధించిన సమస్య. 2,600 సహకార సంఘాలను ఈ రోజున మూసివేయడానికి, పది వేల ఉద్యోగులను తొలగించడానికి కావలసినటువంటి విధానాలు చేపడుతున్నారు. గత ప్రభుత్వమే ఆర్డినెన్స్ తీసుకువచ్చి వాళ్లందరిని కూడా తొలగించేటటువంటి చర్యలు మొదలుపెట్టారు.

ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తామని పదే పదే చెబుతున్నారు. కాబట్టి వ్యవసాయ రంగానికి సహకారం అందించే ఈ సహకార రంగాన్ని నిర్వీర్యం చెయ్యడానికి ఏ మాత్రం సమంజసం కాదు. మొన్న బిల్లు పెట్టిన సందర్భంగా కూడా మేము దీనిని గట్టిగా అపోజ్ చేసి మాట్లాడడం జరిగింది. ఆ సందర్భంగా గౌరవ మంత్రిగారు రోశయ్య గారు చెబుతూ 400 మంది కంటె ఎక్కువగా ఉద్యోగులను తొలగించే పరిస్థితి వుండదు అని చెప్పారు. కాని ఈ రోజున అందరికీ నోటీసులు ఇస్తున్నారు. వారందరినీ తొలగించడానికి ఆర్డర్స్ ఇస్తున్నారు. దాని వల్ల 10 వేల మంది ఉద్యోగులను ఈ రోజు వీధిపాలు చేసేటటువంటి విధానాలు చేపట్టడం జరుగుతుంది. జీవోల మీద జీవోలు, ఆర్డర్‌ల మీద ఆర్డర్‌లు, బిల్లు మీద బిల్లులు తీసుకువచ్చి ఈ విధంగా చేస్తున్నారు. ఆ ఉద్యోగస్తులు ఎంతో ఆశతో వున్నారు. ఎందుకంటే గత ప్రభుత్వం వారిని అనేక విధాలుగా వేధించారు. వారికి నష్టం చేశారు. రైతు ప్రభుత్వం వస్తుంది, కనీసం రైతులకు ఉపయోగపడే ఈ సహకార రంగాన్ని స్ట్రెంతెన్ చేసి వారికి ఉపయోగపడే విధంగా వున్నారని వారు ఆశతో వున్నారు. కాని మీరు కూడా అదే పద్ధతిలో పోవడం వల్ల నిన్న 5,6 వేల మంది ఉద్యోగులు ఇక్కడకు వచ్చారు. ఉద్యోగుల సమస్య కాదు, లక్షలాది మంది రైతులకు ఉపయోగ పడే ఈ రంగాన్ని ఈ విధంగా పాడుచెయ్యడం, నిర్వీర్యం చెయ్యడానికి కావలసినటువంటి ప్రయత్నం చెయ్యవద్దు. దయచేసి మీరు ఆలోచించండి, పునరాలోచించండి.

ఎందుకంటే ఈ సహకార రంగానికి నష్టం చెయ్యడం మంచిది కాదు. వీరందరినీ కూడా పనిలో నుండి తొలగించకండి. ఇప్పుడు వున్న 2,600 సంఘాలను అదే విధంగా మెయింటెయిన్ చెయ్యండి. సంస్కరణల పేరుతో ఉద్యోగులను తొలగించవద్దు. వారికి న్యాయం చెయ్యాలి తప్ప సంస్కరణల పేరుతో వారికి అన్యాయం చేసే విధానాలు చేపట్టడం సరియైంది కాదు. మీరు పునరాలోచించి ఎవరికీ నష్టం లేకుండా, ఎవరినీ తొలగించకుండా, ఆ సంఘాలను రద్దు చేయకండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. రైతుల సంక్షేమాన్ని కాంక్షించి, రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందో ఆ రకంగా చేస్తాము.

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే గ్రామీణ ప్రాంతాలలోని కేబుల్ ఆపరేటర్లు ఇప్పటికే కరువు రక్కసితో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న సందర్భములో పేమెంట్స్ రావడం లేదని మాకు కంప్లెయింట్ చేస్తున్నారు. మొదటి విషయమేమిటంటే గోరుచుట్టుపై రోకటి పోటులాగా కరెంటు డిపార్టుమెంట్ ఒక్కొక్క పోల్‌కు నెలకు 10 రూపాయల చొప్పున వారు పే చెయ్యాలని చెప్పడమే కాకుండా దానిని కరెంటు బిల్లులో కూడా యాడ్ చేస్తున్నారు. రెండవ విషయమేమిటంటే కరెంటు స్థంభాలను ఉపయోగించుకోవడం వలన ఒక్కొక్క స్థంభానికి వారు 30 రూపాయల చొప్పున డిపాజిట్ చేయాలని, వారికి ఆదేశాలు జారీ చేశారు. వినోదపు పన్ను ఇంతవరకూ ఎప్పుడూ లేదు. కేబుల్ ఆపరేటర్స్ దగ్గర వినోదపు పన్నును వసూలు చెయ్యమని ఇటీవలనే అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కొన్ని కొన్ని ప్రాంతాలలో వాళ్లు మూసివేసే పరిస్థితి వచ్చింది. అందువలన దీని మీద తక్షణమే చర్యలు తీసుకొని, వారిని ఆదుకోవాలని తమరి ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I have noted down. I will get back to the member.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను రెయిజ్ చేస్తున్న విషయం మానవతా దృక్పథానికి సంబంధించినది. రాష్ట్రంలో 15 సంవత్సరాల వయస్సు లోపు గల పిల్లలు ఈ రోజున గుండె జబ్బులతో చనిపోతున్నారు. జన్మించడమే పాపమైనట్లు పుట్టీ పుట్టగానే అనారోగ్యంతో గుండె లోపంతో బాధ పడుతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజానీకంలో ఈ రకమైనటువంటి పసి పిల్లలు పుట్టిన తరువాత వారు అనేక రకాల ఇబ్బందులకు గురైతున్నారు. ఈ పసి పిల్లలను ఆదుకోవలసిన బాధ్యత ఈ సమాజానికి, ఈ ప్రభుత్వానికి వుందని చెప్పి తమరి ద్వారా మనవి చేస్తున్నాను. పసి పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమత లేని కారణంగా సరైన సమయంలో, సరైన వైద్య సదుపాయం అందక చనిపోతున్న సంఘటనలు వున్నాయి. ప్రతిరోజూ పసి పిల్లల తల్లిదండ్రులు మా దగ్గరకు, ఎం.ఎల్.ఏల దగ్గరకు, ఎం.పి.ల దగ్గరకు సి.యం రిలీఫ్ ఫండ్ కోసం, పి.యం రిలీఫ్ ఫండ్ కొరకు వచ్చి వెళుతున్నారు. ఇటీవల మీరు టి.వి.9 చూసే వుంటారు. టి.వి.9 మరియు కేర్ హాస్పిటల్ సంయుక్తంగా ఈ స్కీం క్రింద సాయం చేస్తామంటే ఇప్పటికి 350 మంది పసి పిల్లలు మాకు సాయం కావాలి, మాకు గుండె ఆపరేషన్ కావాలని చెప్పి టి.వి.9 దగ్గరకు, కేర్ హాస్పిటల్ దగ్గరకు వెళ్లారు. ఒక ప్రైవేటు సంస్థ ఆ రకంగా సాయం చేస్తున్నప్పుడు ప్రభుత్వ పరంగా వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న మనం ఇనీషియేట్ తీసుకొని గుండె ఆపరేషన్ చెయ్యవలసిన పసి పిల్లలకు ఎందుకు సాయం అందించలేక పోతున్నాము? ఆరు మంది పసి పిల్లలు వస్తే ఇద్దరు పిల్లలకు సి.యం., రిలీఫ్ ఫండ్ నుండి 25 వేల రూపాయల చొప్పున వారికి సహాయం చేశాము. కాని వారికి లక్షా, లక్షా యాభై వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. మనం ఇస్తున్న 25 వేల రూపాయలు ఎక్కడా కూడా సరిపోదు. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి దీని మీద ఒక చట్టం చెయ్యాలి. వారికి కావలసిన మెడికల్ ఎయిడ్‌ను అందించవలసిన అవసరం వుంది. అవసరమయితే ప్రభుత్వం ఒక స్పెషల్ టీం డాక్టర్స్‌తో కమిటీని ఏర్పాటు చేసి సహాయం అందించవలసిందిగా కోరుతున్నాను. పేదలు, మధ్య తరగతి ప్రజలు చాలా ఇబ్బందులకు గురైతున్నారు. కాబట్టి ఒక సమావేశంను ఏర్పాటు చెయ్యమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

DR.J. GEETHA REDDY: I have made a note of it, Sir. We will thoroughly examine it.

(Sri Muqtada Khan, M.L.A.
Replied by Sri Mohd.Ali Shabbeer)

جناب محمد مقتداء خان - جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ ہوم منسٹر صاحب کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ جب سے اڈیشنل کمشنر ٹرافک تیج دیپ صاحبہ آئی ہیں ٹرافک پولیس کے چالانات سے حیدرآباد کے عوام بہت پریشان ہیں - خصوصاً طلباء اور چھوٹے کاروبار کرنے والے لوگ بہت پریشان ہیں اور میرے حلقہ کاروان میں مہدی پٹنم سے قریبی مقام ریتی باولی پر تقریباً 40 سال سے ریت کی لاریاں ٹہرتی ہیں اور ریتی ' اینٹ وغیرہ کے کاروبار ہوتے ہیں۔ ریتی کے کاروبار کرنے والوں کو پریشان کیا جارہا ہے وہاں سے اڈے کو ہٹانے کیلئے پولیس کی جانب سے پارکنگ کو Base بناتے ہوئے سینکڑوں اندھا دھن چالانات کئے جارہے ہیں۔ آج میرے پاس چالانات رکھے ہوئے ہیں انمیں -/100 روپے سے لیکر -/1000 روپے تک چالانات کے رسید ہیں - ان لوگوں کا جرم Wrong Parking ہے - Wrong Parking میں ایک کو -/100 روپئے تو دوسرے کو -/1000 روپے کا چالان کررہے ہیں۔ میں ہوم منسٹر صاحب کو آپ کے ذریعہ بتلانا چاہتا ہوں کہ ان ہزاروں غریبوں لوگوں کو یہاں سے ہٹانے کی کوشش کی جارہی ہے جو یہ کاروبار سے وابستہ ہیں۔ اگر یہ غریب اور پریشان لوگوں کو یہاں سے ہٹا دیا جائے تو ان لوگوں کے زندگیاں پریشانی میں پڑ جائیں گے - اسی طریقہ سے کوٹھی پر بھی پریشان کیا جارہاہے ' مدینہ بلڈنگ پر بھی پریشان کیا جارہا ہے - اور اندھا دھن چالانات کئے جا رہے ہیں اور پولیس کے جوان بھی پریشان کرتے ہوئے ان سے معمول وصول کر رہے ہیں اور چالانات بھی کررہے ہیں۔ چالانات کی وجہہ سے طلباء پریشان ہیں - نوجوان بچے جو اسکوٹر پر جاتے ہیں اُن کو بھی روک کر پریشان کیا جا رہا ہے - میں آپ کے ذریعہ پھر ایک بار ہوم منسٹر صاحب کو بتلانا چاہتا ہوں کہ تیج دیپ صاحبہ جب سے حیدرآباد میں آئی ہیں ٹرافک پولیس کے چالانات سے عوام بڑی پریشان ہے انکو کنٹرول کیا جائے۔

جناب محمد علی شبیر - جناب اسپیکر صاحب معزز رکن نے جو بتایا ہے میں نوٹ کر لیا ہوں ' ہوم منسٹر صاحب کو بتلاؤں گا -

---

ఉ.11.50

శ్రీ పి. శశిధర్ రెడ్డి: అధ్యక్షా, ఇది ఎండోమెంట్స్ మినిస్టర్‌కి సంబంధించిన ప్రశ్న. తెలంగాణా జిల్లా అయిన మెదక్‌లోని వర్గల్ మండలంలో నాచారం గ్రామంలో ఉన్నటువంటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి సంబంధించినటువంటి ఆస్తికి సంబంధించి సర్వే నెం. 95లో 5 కుంటల భూమిని గత తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పాలక వర్గం, ఎండోమెంట్ ఆఫీసర్ ఇద్దరూ కలిసి అక్కడ స్థానికంగా ఉన్నటువంటి లక్ష్మి వైఫ్ ఆఫ్ మల్లా గౌడ్‌కి ఇల్లీగల్‌గా రిజిస్ట్రేషన్ చేశారు. దానిని వెంటనే రద్దు చేసి ఆ ఆస్తిని దేవస్థానానికి అప్పజెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా దేవస్థానం మెట్ల దగ్గర ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఒక వైన్ షాపును తెరిచారు. ఈ వైన్ షాపు వల్ల భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి వెంటనే ఆ లైసెన్సుని రద్దు చేసి, వైన్ షాపు ఎవరైతే తెరిచారో వారి మీద చట్ట బద్ధంగా, న్యాయబద్ధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా కరీంనగర్ జిల్లా మెట్‌పల్లిలో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ క్యాంప్‌లో ఉన్నటువంటి రామాలయం టెంపుల్‌ని ఎండోమెంట్స్ వారు స్వాధీనపరచుకున్నారు. అక్కడ కొన్ని అక్రమాలు జరిగాయి. అక్కడ జరిగినటువంటి అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నా దగ్గర లెట్ ర్ కూడా ఉంది. మంత్రి గారికి పంపుతాను.

శ్రీ యం. సత్యనారాయణ రావు: అధ్యక్షా, నాకు లెటర్ పంపించమనండి. నిజంగా ఎవరైతే అక్రమాలు చేశారో వారి పైన సివియర్ యాక్షన్ తీసుకుంటాం.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్): అధ్యక్షా, గవర్నమెంట్ అండ్ లోకల్ బాడీస్ స్కూళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి కంప్యూటర్లు, టీవీలు పెట్టడం జరిగింది. కరెంటు బిల్లులు కట్టలేదని ఆ స్కూళ్లలో పవర్ కట్ చేయడం జరిగింది. స్కూళ్లలోని కంప్యూటర్లు, టీవీలు నిరుపయోగంగా ఉన్నాయి. ఆ స్కూళ్లలో కరెంటు బిల్లులు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆ స్కూళ్లలో ఉచితంగా కరెంట్‌ను సప్లై చేసే విధంగా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అదే విధంగా చాలా స్కూళ్లలో ఎలక్ట్రిఫికేషన్ లేదు. గ్రామాలలో కరెంటు లేని స్కూళ్లు చాలా ఉన్నాయి. అన్ని స్కూళ్లలో ఎలక్ట్రిఫికేషన్‌ని చేయించాలని కోరుతున్నాను.

మహ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రి గారికి చెబుతాను.

శ్రీ ఎస్. ఉదయభాను: అధ్యక్షా, సముద్రంలో ఉండే నీటి గుర్రాలను వేటాడకూడదు. అటవీ జంతువుల చట్టం క్రింద చంపరాదని నిషేధం కూడా ఉంది. అయినప్పటికీ కొంతమంది మిర్చి ఎక్స్‌పర్ట్ చేసే వాళ్లు గుంటూరు కేంద్రంగా తీసుకొని, అక్రమంగా రవాణా చేస్తున్నారు. సముద్ర జంతువులు చాలా ప్రాముఖ్యమైన జంతువులు. వీటిని అక్రమంగా రవాణా చేస్తుంటే తమిళనాడులో కొన్ని చోట్ల పట్టుకున్నారు. గుంటూరు మిర్చి కేంద్రంలో వాటిని దాచిపెట్టి, గత నెల 28వ తేదీన ఒక కంటెయినర్‌లో సుమారు 250 బస్తాల మధ్య ఈ నీటి గుర్రాలను పెట్టి అక్రమంగా రవాణా చేసారు. అవి ఈ నెల 20వ తేదీన సింగపూర్ చేరాయి. రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ గారు , డి.ఆర్.ఐ వారు సమాచారం అందుకొని ఆ కంటెయినర్‌ని డౌన్ లోడ్ చేయకుండా తిరిగి మద్రాసుకి తీసుకురావడం జరిగింది. ఈ అక్రమ రవాణా వెనుక తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులున్నారు. దీని వెనుక తెలుగుదేశానికి సంబంధించిన మాజీ ఎం.పిల హస్తం ఉంది. వారి కుటుంబసభ్యులు ఈ సీ హార్స్‌లను అక్రమంగా రవాణా చేస్తున్నారు. వారి మీద చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, ఇది పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన ప్రశ్న. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో చేపడుతున్నటువంటి కాంట్రాక్ట్ పనులలో అధిక భాగం చిన్న మొత్తంతో కూడిన పనులు. అందులో ప్రభుత్వ నిధులు చేయునున్న ప్రణాళిక, ప్రణాళికేతర గ్రాంట్లు వచ్చే పనులకు ప్రభుత్వ నిధులు చేయు ఎల్.ఒ.సిల ద్వారా ఇంతకు పూర్వం పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు ట్రెజరీ బుక్స్ ద్వారా పనులు చేసిన కాంట్రాక్టర్లకు పేమెంట్ చేసేవారు. అవి చిన్న చిన్న పనులు కాబట్టి పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఆఫీసులో బిల్లు తెచ్చిన వెంటనే పేమెంట్ చేసేవారు. రెండు సంవత్సరాల నుండి ఆ పద్ధతిని మార్చి కాంట్రాక్టర్లకు పే అండ్ అకౌంట్స్ ఆఫీసు ద్వారా నెలలో ఒకసారి మాత్రమే పేమెంట్ జరగాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఈ విధంగా చేసినందువల్ల చిన్న చిన్న పనులు చేయు పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధంగా చేయడం వల్ల కాంట్రాక్టర్లకు 20వ తేదీ నుండి నెలాఖరు లోపల పేమెంట్ చేస్తున్నారు. వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అందువల్ల ప్రభుత్వం, వెంటనే పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్ తరపున చేసే పనులకు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ల ద్వారా మాత్రమే పేమెంట్ జరిగేటట్లు ఉత్తర్వులు తీసుకురావాలని కోరుతున్నాను. పేమెంట్లు చేస్తున్నటువంటి హెడాఫీసులు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉండడంవల్ల కాంట్రాక్టర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పద్ధతిని రద్దు చేసి గతంలో ఉన్నటువంటి పద్ధతిని అమలుపరచాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, శ్రీనివాసులు రెడ్డి గారు చెప్పిన విషయం ఇప్పటికే నా దృష్టికి వచ్చింది. ఇది గత ప్రభుత్వం చేపట్టిన విధానం. దీని వల్ల ప్రభుత్వానికి ఏ రకమైన లాభాం జరగడం లేదు. దీని వల్ల మరింత ఖర్చు పెరుగుతుంది తప్ప ప్రభుత్వానికి ఏ లాభం రాదు. కాబట్టి ఫైనాన్స్ మినిస్టర్ గారితో మాట్లాడి ఆ విధానాన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను.

మ.12.00

## ప్రభుత్వ బిల్లు

## 2004, ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

MR.SPEAKER: I request the Minister for Major Irrigation to move the motion to introduce the A.P.Water Resources Development Corporation (Amendment) Bill, 2004.

SRI PONNALA LAKSHMAIAH, MINISTER FOR MAJOR IRRIGATION: Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2004."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2004."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## సంతాప ప్రతిపాదన

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి టి.ఎస్.సదాలక్ష్మి మృతి పట్ల

MR.SPEAKER: This House places on record its deep sense of sorrow at the demise of Smt.T.N.Sadalakshmi, a former member of Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

Smt.T.N.Sadalakshmi was born on 25.12.1928. She was moved by the address of Sri B.R.Ambedkar and joined politics leaving her profession as doctor and was first elected in 1952 as a Member of Parliament from Peddapalli Constituency. She represented Kamareddy Constituency of Legislative Assembly from 1957 to 1962 and Yellareddy Constituency from 1962 to 1967. She served as Deputy Speaker from 1960 to 1962 during the tenure of Sri N.Sanjeeva Reddy and also served as Minister for Endowments and Social Welfare. She was instrumental in posting of an I.A.S. officer as Executive Officer in the Tirumala Tirupathi Devasthanam. She was known for her spotless career as a politician. She strived hard for the upliftment of Scheduled Castes and downtrodden.

She expired on 24.7.2004 while undergoing treatment for her heart ailment. She was 75 years old and is survived by husband, two daughters and a son.

We shall observe two minutes silence as a mark of respect to the departed soul.

(The House then observed silence nem con for two minutes)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1) A copy of the Annual Report and Accounts of Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2002-2003, in compliance with Sections 617, 619-A and 619-B of the Companies Act, 1956.

2) 1) A copy in each of the Annual Statements of Kakatiya Urban Development Authority, Warangal for the years 1993-94, 1994-95, 1995-96 and 1996-97, along with reasons for delay and also a copy of the Audit Report on the Accounts of the Visakhapatnam Urban Development Authority fo the year 2000-2001, as required under Section 24(4) of Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

## 2004 – 2005 సం.నకు వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం. | **II** | **(2)** | **-** | గవర్నరు, మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. | **III** | **(3)** | **-** | న్యాయ పరిపాలన |
| అభ్యర్థన నెం. | **IV** | **(4)** | **-** | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. | **XIX** | **(19)** | **-** | సమాచార, పౌర సంబంధాల |
| అభ్యర్థన నెం. | **I** | **(1)** | **-** | రాష్ట్ర శాసన మండలి |
| అభ్యర్థన నెం. | **IX** | **(9)** | **-** | విత్తపాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకాలు |

(ప్రతిపాదించబడినవి)

SRI K.ROSAIAH, MINISTER FOR FINANCE: Sir, on behalf of Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.13,28,46,000/- under Demand No.II(2) - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.255,65,23,00/- under Demand No.III(3) - Administration of Justice.":

"That the Government be granted a sum not exceeding Rs.224,70,25,000/- under Demand No.IV (4) - General Administration and Elections."

Sir, on behalf of Minister for Information and Public Relations, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.47,32,08,000/- under Demand No.XIX (19) - Information and Public Relations."

Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.34,63,70,000/- under Demand No.I(1) - State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.3920,94,28,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics."

MR.SPEAKER: All the demands are moved. Cut motion Nos.1066 to 1123 are deemed to have been moved.

Now Tea Break for ten minutes.

(The House then adjourned for Tea Break for ten minutes, at 12.03 p.m.)

(సభ టీ విరామం తరువాత మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభమైనది )
(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రకటన

CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged for the Members in the inner lobby of Assembly Buildings at 1.00 p.m. The Members are requested to participate in the lunch. The press is also requested to participate in the lunch arranged behind the Committee Hall No.1 of Assembly Buildings.

Now, we will take up the 1st 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

### కోనసీమ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు చేసిన రు.3 కోట్ల చెల్లింపును గూర్చి.

DR. D.L. RAVINDRA REDDY: I have given notice under Rule 304.

SRI Y. RAMAKRISHNUDU: I am on a Point of Order. కౌల్ అండ్ షక్దర్ పేజ్ 314 – అధ్యక్షా, గవర్నమెంట్ ఇచ్చిన రిప్లయ్‌లో 304 కి సంబంధించినంతవరకూ కూడా రిప్లయ్ అంతా ఒక లెటర్‌ని ఆధారం చేసుకుని ఇచ్చినట్లుగా కనపడుతోంది. It is a fact. అయితే ఇటువంటి లెటర్‌ని బేస్ చేసుకుని రిప్లయ్ ఇచ్చినప్పుడు ఆ లెటర్‌కు

సంబంధించినటువంటి ఒరిజనల్ కాపీని ఇక్కడ తమ వద్ద ఉంచవలసిన అవసరం కూడా ఉంటుంది. మామూలుగా అయితే ఫోటోస్టాట్ కాపీ మీద కానీ దీని మీద కానీ మనం డిస్కస్ చేయడానికి అవకాశం లేదు. మేము అడిగేది ఆ ఒరిజినల్ లెటర్‌ని తమ వద్ద పెట్టవలసిన అవసరం ఉంది. మీ పెరూజల్‌కి పెట్టవలసిన అవసరం ఉంటుంది. అదే విధంగా మీ పెరూజల్‌కే కాకుండా మీరు సాటిస్‌ఫై కావలసిన అవసరం ఉంది. అవన్నీ అయినప్పుడే ఏదైతే బేస్ చేసుకుని మీరు ఆన్సర్ పెట్టారో ఆ ఆన్సర్ మీద డిస్కషన్ స్టార్ట్ కావడానికి స్కోప్ ఉంటుంది అన్నది నా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

Page 314 of Kaul and Shakdhar-- Second paragraph says that " if the Minister gives in his own words a summary or a gist of a document or a state paper, it is not necessary for him to lay relevant papers on the table. However, the Speaker may on demand in the House require the Minister to produce the original document or paper for his perusal so that he may satisfy himself with the summary or gist given was infact fair and adequate. దానిలో రెండు, మూడు కాంపోనెంట్స్ ఉన్నాయి. మామూలుగా అయితే అడగకపోతే మామూలుగా జరుగుతూ ఉంటుంది. కానీ మేము ఇక్కడ డిమాండ్ చేస్తున్నాము. ఎందుచేతనంటే ఆరోజున కూడా మేము అడగడం జరిగింది. It is a forged document. ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్ అని మేము చెప్పడమే కాకుండా అక్కడ పార్టీ కూడా చెప్పారు. ఎవరైతే డైరెక్టర్ రాశారని మీరు ఎలీజ్ చేశారో వారు కూడా ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్ అని చెప్పారు. అది ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్ అని సింగపూర్ కోర్టులో అఫడవిట్‌లో తేలింది. ఆ విధంగా సెటిల్‌మెంట్ చేసుకుంటూ ఈ డాక్యుమెంట్‌తో మాకు సంబంధం లేదని రెండు పార్టీలు కూడా చెప్పారు. ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్ అని ఎలిగేషన్ ఉన్న దాని మీద ఈ హౌస్‌లో ఎలా డిస్కస్ చేస్తారు? ఒకవేళ డిస్కషన్ చేసినప్పుడు ఒరిజనల్ కాపీ పెట్టవలసిన అవసరం ఉంది. అది మీ పెరూజల్‌కి పెట్టవలసిన అవసరం ఉంది. ఒరిజినల్ లెటర్‌ని మీ పెరూజల్‌కి పెట్టడమే కాకుండా మీరు సాటిస్‌ఫై కావాలి. అసలు ఒరిజినల్ కాపీ మీ ముందు పెట్టడానికి ఏమిటి అభ్యంతరం అని అడుగుతున్నాను. ఒకవేళ మీ ముందు పెడితే మీరు సాటిస్‌ఫై అయ్యారా, లేదా? This is a technical point that is involved. We want ruling on this. అది అయిన తరువాత ఒరిజినల్ కాపీ పెట్టిన తరువాత మీరు సాటిస్‌ఫై అయిన తరువాత డిస్కషన్‌కు ఎలా చేయాలి. అదే విధంగా 304 కి సంబంధించి ఒరిజినల్ లెటర్ అని సాటిస్‌ఫై కావాలి. దీని మీద ముందు చైర్ సాటిస్‌ఫై అయినట్లుగా చెప్పవలసిన అవసరం ఉంది. లేదా ఏ విధంగా చెబుతున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి రూలింగ్ కూడా ఇవ్వాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు కోట్ చేసినట్లు కౌల్ అండ్ షక్దర్‌లో పేజ్ 314 ఫస్ట్ లైన్ చదవండి.
" files or papers in the custody of a Member cannot be demanded for inspection unless the Member concerned has quoted from them. " Secondly, వారు చదివిన పేరాగ్రాఫ్ మరలా రిపీట్ చేస్తున్నాను. " If a Member gives in his own words a summary or gist of a document or state paper, it is not necessary for him to lay relevant papers on the table. However, the Speaker may on demand in the House require the Minister to produce the original document or paper for his perusal so that he may satisfy himself with the summary or gist given was infact fair and adequate. A Member can point out any mistake or inaccuracy in a statement made by a Minister or any other Member after seeking Speaker's permission and make a statement in reply thereto. "
మ. 12.30

అధ్యక్షా, దీనిలో వున్నటువంటిది ప్రొహిబిషన్ ఏమీ లేదు. రెండు, తమరు శాటిస్‌ఫై కావాలని అంటున్నారు. ఇది కొత్తగా చర్చకు వచ్చిన అంశం కాదు. నాకు గుర్తున్నంతవరకు నేను శాసనసభ్యునిగా లేని రోజుల్లో , ఎన్నికలకు ముందే చాలా కాలం క్రితం ఈ సమస్య మీద శాసనసభలో కొంచెం లోతుగానే , వాడిగా వేడిగా చర్చలు జరిగినట్లు ఒక పౌరునిగా నేను పత్రికల్లో చదివాను. దీని మీద ప్రజల్లో ఎన్నో అపోహలు వున్నాయి. ఒక సభ్యుడు దీనిపైన నోటీసు యిచ్చారు. ఈ నోటీసును తమరు నాలుగు రోజులుగా ఎజండాలో వరుసగా వేస్తున్నారు. ఈ యిస్యూ ఏదో ఒక కారణంగా టేకప్ కాకుండా వాయిదాపడుతూ వచ్చింది. ఈరోజు, రేపు మాత్రమే మనకు సమయం వుంది. ఎల్లుండి అప్రాప్రియేషన్ డే కనుక దీనిమీద శంకలు కాని,

సందేహాలు గాని వుండవలసిన అవసరం లేదు. ఒకసారి థరోగా శాసనసభలో చర్చించబడిన అంశమే యిది. ఇప్పుడు 304 రూపంలో వచ్చింది. వారు లేవనెత్తిన అభ్యంతరాలను తమరు దయచేసి ఆ అభ్యంతరాలను పక్కకు పెట్టి, నోటీసు యిచ్చిన సభ్యుడు మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్: డి.యల్. రవీంద్రారెడ్డిగారూ, మాట్లాడండి.

SRI Y. RAMAKRISHNUDU: It is a very serious matter. ....

CHAIRMAN: The Chair is fully satisfied. It is not necessary for him to lay the relevant papers on the Table. However ......

SRI Y. RAMAKRISHNUDU: First hear us and then you give a ruling.

CHAIRMAN: Already, I have given.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్యగారు నేను చదివిందే చదివారు. నేను ఆనరబుల్ చైర్మన్‌ను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. సెకండ్ లైన్‌లో స్పెసిఫిక్‌గా వుంది. ' Speaker may' అని వుంది. మేము డిమాండ్ చేశాము. లాస్ట్ టైమ్ హౌస్‌లో డిస్కషన్ జరిగినప్పుడు ఇది ఫోర్జ్డ్ అని మేము చెప్పడమే కాకుండా concoted అని కూడా చెప్పారు. Members have every right to know whether the original order is there or not. ఒరిజినల్ లెటర్ వున్నప్పుడు డిస్కస్ చేయండి. మేము డిస్కషన్‌కు అడ్డురావడం లేదు. We are prepared to discuss on it. Before that, we wanted to know. Where is the original letter? Whether you are going to produce the original letter. If they fail to produce the original letter, it is nothing but a forged one. స్పీకర్ కూడా శాటిస్‌ఫై కావాలి. We are demanding that they should produce the original letter. ఒరిజినల్ లెటర్ ప్రొడ్యూస్ చేసిన తరువాత ' may ' అని తప్పించుకో రాదు. The Opposition may entertain doubts. రోశయ్య గారి ఇంటర్‌ప్రెటేషన్ కరెక్ట్ కాదు. స్పీకర్‌గారు రియాలిటీస్‌ను దృష్టిలో వుంచుకొని ఫాల్స్, ఫోర్జ్డ్, అలేజ్డ్ డాక్యుమెంట్ మీద డిస్కస్ చేయడానికి అవకాశం లేకుండా , రియాలిటీస్ మీద డిస్కషన్ జరిగినప్పుడు సరియగు డిస్కషన్ జరుగుతుంది. ప్రజలు అప్రిషియేట్ చేస్తారు. ఫోర్జ్డ్ డాక్యుమెంట్‌కు, గాలిలో వున్న దానికి స్పీకర్ గారు అనుమతి యిస్తే ఎలా? ' నేను శాటిస్‌ఫై అయినాను' అని మీరు అనుకోవాలి. ఫోర్జ్డ్ అయినా ఫరవాలేదు అని అనడం మంచి సాంప్రదాయం కాదు. We are saying that it is a forged document. Once we say that it is forged one, the Party concerned stated that it was a forged document, ఫోర్జ్డ్ డాక్యుమెంట్ మీద ఇప్పుడు ఎలా డిస్కషన్ జరుగుతుంది? జరగకూడదని మాల్వాంకర్ గారు రూలింగ్ కూడా యిచ్చారు. ఫోర్జ్డ్, ఫాల్స్ డాక్యుమెంట్ మీద డిస్కషన్ జరగకూడదని రూలింగ్స్ కూడా యిచ్చారు. హౌస్‌లో అటువంటి సాంప్రదాయం వుంది. We are ready to discuss the issue. మా పెరూజల్‌కు అక్కరలేదు. స్పీకర్‌గారి పెరూజల్‌కు కావాలి. స్పీకర్‌గారు శాటిస్‌ఫై కావాలని క్లియర్‌గా వుంది. స్పీకర్‌గారు పెరూజ్ చేస్తారు. మీరే పెట్టండి. స్పీకర్ శాటిస్‌ఫై అవుతే we can go for discussion. There is no doubt about it.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతి రోజు ప్రెస్‌లో వచ్చిన అంశాల కటింగ్స్ తెచ్చి ఎన్నో విషయాలు ప్రస్తావన చేస్తున్నారు. వాటన్నింటికి ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఎక్కడినుండి తెస్తున్నారు? అధ్యక్షా, ఇదంతా చూస్తూ వుంటే ఒకటి అనిపిస్తోంది. ' ఈ విషయం చర్చకు రాకుండా వుండాలి. చర్చకు వస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజలలో పలచన అవుతాము' అనే భయం కనబడుతోంది తప్ప అంతకంటే ఏమి వుందండీ? మీరు ఎన్ని పేపర్లు పట్టుకు వచ్చి, ఎన్ని పత్రికలు పట్టుకువచ్చి , రెండు చేతులతో చూపించి దీని సంగతి ఏమిటి, దాని సంగతి ఏమిటి అంటూ రోజూ గందరగోళం చేస్తున్నారా, లేదా? ఒరిజినల్

డాక్యుమెంట్స్ వుండే మాట్లాడుతున్నారా? డాక్యుమెంట్స్ అన్నీ విచారణలో తేలే విషయాలు. దీనిలో ఒకటే విషయం . ఒక డాక్యుమెంట్ వుంది. అది ఒరిజినల్ అనో, ఫేక్ అనో, ఫోర్జ్డ్ అనో రామకృష్ణుడు గారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు అది విచారించవలసిన తీవ్ర విషయంగా పరిగణిస్తున్నాము. అది కాపీ ఆఫ్ ది డాక్యుమెంట్ అయినా, దానిని గాలికి వొదిలిపెట్టి , మూడు కోట్ల రూపాయలే కదా అని వొదిలిపెట్టడం ప్రభుత్వానికి విధి కాదు. విచారణ చేయాలి. నిజానిజాలు తేల్చుకోవాలి. మీరు అన్నట్లుగా అల్టిమేట్‌గా విచారణలో యిది ఫోర్జరీ అనో, కల్పితం అనో వుంటే అప్పుడు యాక్షన్ వుండదు. కానీ విచారణే చేయకుండా , విచారణ అక్కరలేదంటే ఎలా అధ్యక్షా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మేము చర్చించము అని అనడం లేదు. We are ready to discuss it. నాలుగు రోజుల క్రితం ముందు వేసుకొని, వెనుక వేసుకొని, అదే విధంగా మరొక 304 తీసి, అది వెనుక వేసి, ముందు వేసి మీరు డాట్ చేశారు, మేము డాట్ చేయలేదు. We are prepared to discuss it. We are prepared to answer it. అధ్యక్షా, తమరు చెప్పండి. Before going to the Debate, I want to know from the Chair. పేజ్ నం . 278లో మావ్లాంకర్ గారి రూలింగ్‌లో క్లియర్‌గా వుంది. I will read it out:

"It is a breach of privilege and contempt of the House to present false, forged or fabricated documents to either House or to a Committee thereof with a view to deceiving them. The necessity of preventing the production before the House of false or fabricated documents was emphasised by Speaker Mavalankar in Sinha Case when he stated in the Lok Sabha:--- It is necessary, in the first instance, to examine the genuineness or otherwise of the documents laid down the Table of the House by Dr. Sinha; such an examination is necessary to prevent the production before the House of any documents which are not genuine or are fabricated, and to see that no Member misleads intentionally or un-intentionally any section of the House by referring to or placing on the Table of the House documents which are not genuine and are ultimately found to be forged or fabricated."

అధ్యక్షా, యిక్కడ నేను మనవిచేసేది ఏమంటే ఫోర్జ్డ్ డాక్యుమెంట్ అనేది డిస్కషన్ జరిగింది. ఫోర్జ్డ్ డాక్యుమెంటా కాదా, ఫాల్స్ డాక్యుమెంటా కాదా, ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంటా కాదా తెలుసుకోవాలన్నప్పుడు , ఒరిజినల్ డాక్యుమెంట్‌ను తమరు చూడవలసిన అవసరం వుంది. మాకు చూపించండని మేము అడగడం లేదు. స్పీకర్ గారికి, వారి పెరూజల్ కొరకు చూపించండని అంటున్నాము. ఒ.కె, I am satisfied. Let us take up Debate. ఇది ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్ అనుకున్నప్పుడు , ఒరిజినల్ డాక్యుమెంట్ ఏది అనేది మా ప్రశ్న. ఒరిజినల్ డాక్యుమెంట్‌ను స్పీకర్ గారి దగ్గర పెట్టమనండి. We are obliging it. We are denying it. We have received original letter and we are satisfied - అనమనండి. We are ready to discuss the issue.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను ఒకటికి రెండుసార్లు చెప్పాను. ఇది విచారణ చేస్తే తప్ప , ఫోర్జ్‌డా, కన్‌కాటెడా లేకపోతే అసలు ఎక్కడా లేనిది తెచ్చారా ఏమిటి అనేది ఎట్లా తెలుస్తుంది? గవర్నమెంట్ రెస్పాన్సిబిలిటీ ఏమిటి? గవర్నమెంట్ దృష్టికి మీరు పరిపాలన చేస్తున్న రోజుల్లో ఆకాశరామన్న ఉత్తరం వస్తే న్యాయం కోసం సీరియస్‌గా తీసుకొని చేస్తారా, లేదా? మాకు ఒక డాక్యుమెంట్ కాపీ వచ్చింది. మేము విచారణ చేస్తూ వున్నాము. విచారణ చేసిన తరువాత మీరు అన్నట్లుగా ఫోర్జరీ అనేది తేలితే, ఫోర్జరీ డాక్యుమెంట్ యిచ్చిన వారి మీద చర్య తీసుకోవడానికి అప్పుడు ఆలోచిద్దాము. అట్లా కాకుండా యిది వాస్తవమే. దీనిలో పెద్ద ఎత్తున – అంటే మరీ పెద్ద ఎత్తున కాదు – రు. 3 కోట్లు చేతులు మారాయని వస్తే దానిపైన ఏమి చేయాలో అప్పుడు చూసుకోవాలి.

మ.12.40

అంతేగాని, మాకు ఇష్టమే, మేము చర్చ వద్దనలేదు, కాని ప్రొసీడ్ కావడానికి వీల్లేదు, మాకు చర్చ ఇష్టమే, మేము వద్దనడం లేదు, కాని ఒరిజినల్ డాక్యుమెంట్ మీ దగ్గర పెడతారా లేదా అంటున్నారు. నేను రామకృష్ణుడుగారిని అడుగుతున్నాను ఎన్నో సందర్భాల్లో మీరు చర్చలు చేసినపుడు స్పీకర్ దగ్గర ఎన్ని డాక్యుమెంట్లు పెట్టారండీ? ఎన్ని సందర్భాల్లో?

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఇ.దయాకర్‌రావు : రేపు రోశయ్యగారి మీద కూడా ఆరోపణలు వస్తాయి...

శ్రీ కె. రోశయ్య : రేపటి దాకా ఎందుకు? నిన్న చేశారు కదా ! గౌరవనీయులు దయాకర్‌రావూ, నువ్వు వ్రాయి నాపైన. ప్రభుత్వం అవసరమనుకుంటే రోశయ్య మీదే కాదు, రోశయ్యగారి తాత మీద కూడా విచారణ జరిపించండి. వ్రాయండి. వ్రాస్తారు అని బెదిరించక్కర్లేదు. నువ్వు బెదిరించమాకు. నీ పైన వ్రాస్తారు వ్రాస్తారు అని బెదిరించక్కర్లేదు. వ్రాస్తే ఏమవుతుంది? వ్రాయి. ఎవరు వద్దన్నారు? అధ్యక్షా, నాకేమి భయం లేదంటూ, మాకేమి చర్చ అక్కర్లేదంటూ సాగిస్తున్న వ్యవహారం చూడండి. చర్చకు రాకుండా చేయాలనే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు. చర్చించండి. నిగ్గు తేల్చండి.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, వీరికి రూల్స్ అక్కర్లేదు. ఆ రోజున మీరు అడగలేదేమో ! అడిగి ఉంటే గవర్నమెంట్ ఏమి చెప్పి ఉండేదో. మీ దగ్గర ఏ విధమైన లెటర్ ఉందో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు ఫోరెన్సిక్ ఎంక్వయిరీ వేశారు. అయితే వారు ఫోర్జెడ్ డాక్యుమెంట్స్ మీద ఎంక్వయిరీ చేయించరు. ఇటువంటి సందేహాలు చాలా ఉన్నాయి. ఎందుకంటే ఇందులో లీగల్ పాయింట్స్ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. వాటిని నివృత్తి చేసుకోవాలి. కాబట్టి ఈ విషయాలను నివృత్తి చేసుకోవాలన్నా, డిస్‌కషన్ ప్రాపర్‌గా జరగాలన్నా, ఏది జరగాలనుకున్నప్పటికీ హౌజ్‌లో తమరి సమక్షంలో ఒరిజినల్ లెటర్‌ను తప్పకుండా పెట్టవలసిన అవసరం ఉంది. దానికి భయమెందుకు? 3 కోట్లు కావచ్చు, 20 లక్షలు కావచ్చు. ఇటువంటివి చాలా వస్తుంటాయి. వాటన్నింటిని మేము రేయిజ్ చేయడానికి సిద్ధంగా లేము. ఇవ్వాళ జరుగుతున్న ఇష్యూ మీద రోశయ్యగారు సమాధానం చెప్పాలి. ఉన్న తతంగం అంతా చెప్పాలంటే, 118 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీకి ఆ మాత్రం చరిత్ర లేకుండా ఉండదు. అయితే నేను దాని జోలికి పోవడం లేదు. నేను రోశయ్యగారిని అడగటం లేదు. వారు రిప్లయ్ చెప్పవలసిన అవసరం లేదు. రోశయ్యగారు చెప్పవలసిన పాయింట్స్ రోశయ్యగారు చెపుతారు. అయితే ఒరిజినల్ లెటర్ మీద డిబేట్ చేయడం కరెక్టా లేకపోతే ఫోర్జెడ్ డాక్యుమెంట్ మీద డిబేట్ చేయడం కరెక్టా అనేది తమరు చెప్పాలి. తమరు satisfy కావాలి. తమరు satisfy అయితే డిస్‌కస్ చేయడానికి రెడీగా ఉన్నాము. అయితే అది ఫోర్జెడ్ డాక్యుమెంటా, ఒరిజినల్ డాక్యుమెంటా చెప్పాలి. ఒరిజినల్ డాక్యుమెంట్ కాకపోతే దానిని ప్రొడ్యూస్ చేయమని మీరు డైరక్షన్ ఇవ్వండి. అప్పుడు చూద్దాము ఎవరు ఏ మాట్లాడుతారో !

శ్రీ కె. రోశయ్య : వారికి ఒకటే మనవి చేస్తున్నాను. ఇదివరలో కూడా చర్చకు వచ్చింది. మీరు గవర్నమెంట్‌లో ఉన్నారు. మీరు దీనిపైన విచారణ చేసి మీ పద్ధతుల్లో, ఇది ఫోర్జెడ్ డాక్యుమెంట్ అని ఏమైనా రికార్డుల్లో వ్రాశారా? మీరు వ్రాశారా? మీరు ఇప్పుడు దీనిని ఫోర్జెడ్ డాక్యుమెంట్ అని ఎట్లా అంటున్నారు? ఆనాడు మీ చేతిలోనే అధికారం ఉన్నప్పుడు ఈ ఆరోపణ వచ్చినపుడు మీరు తగు విధమైన విచారణ జరిపించుకొని, దీనిని మేము క్లోజ్ చేశాము, ఇది ఫోర్జెడ్ డాక్యుమెంట్ అని ఎవరి మీద అయినా చర్య తీసుకున్నారా? ఎందుకు తీసుకోలేదు? ఫోర్జెడ్ డాక్యుమెంట్ అయినా మీరు ఎందుకు ఫైల్‌లో దానిని అట్టే పెట్టి ఉంచారు?

SRI Y. RAMAKRISHNUDU: It is not fair on the part of the Finance Minister to react. I am not asking the Finance Minister. I am asking the Speaker. Whether the Speaker is going to direct the Government to produce original copy of the letter on the Floor of the House. That is the first point. The second point is whether the Speaker is going to satisfy about the authenticity of the letter. నేను తమరిని అడుగుతున్నాను. గవర్నమెంట్‌ను అడగటం లేదు. గవర్నమెంట్‌తో డిస్కస్ చేయవలసింది డిస్కస్ చేస్తాము. I have raised a technical point. ఒరిజినల్ లెటర్ పెట్టమని మీరు గవర్నమెంట్‌కు ఒక డైరక్షన్ ఇవ్వండి.అది ఒరిజినల్ లెటర్ అని మీరు satisfy అయితే డిస్కస్ చేద్దాము. లేదూ, మాకు ఒరిజినల్ లెటర్ అక్కర్లేదూ, నేను ఫోర్జ్డ్ లెటర్ అయినా అలౌ చేస్తాను, ఫ్యాబ్రికేటెడ్ లెటర్ అయినా అలౌ చేస్తాను అని మీరు అనుకుంటే, O.K. We are ready to debate it. We have no objection. అది తమరు చెప్పాలి. రోశయ్యగారు కాదు.

CHAIRMAN: The Point of Order is not in order. 304 will continue.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, రూల్ 281 కింద మీకు ఈ లెటర్ ఇస్తున్నాను....

(ఒక కాగితాన్ని గౌరవ సభాపతికి అందచేయబడింది)

అధ్యక్షా, వారు ఎందుకు భయపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. విచారణకే భయపడుతున్నారు అంటే ఖచ్చితంగా వారు తప్పు చేసినట్లే లెక్క.

డా.ఎన్. జనార్దన రెడ్డి (నాగర్ కర్నూల్): ఇక్కడ నీకు భయపడే వాళ్లు ఎవరూ లేరు.

డా.డి.ఎల్. రవీంద్రా రెడ్డి : ఈ 304కు చాలా ప్రాముఖ్యం ఉంది. గత పది సంవత్సరాలుగా పరిపాలన సాగించిన తెలుగుదేశం ప్రభుత్వం....

(శ్రీ వై. రామకృష్ణుడు నుండి అంతరాయం )

ఛైర్మన్ :రామకృష్ణుడుగారూ కూర్చోండి.

DR. D.L.RAVINDRA REDDY: They have taken the Power sector for ride. విద్యుత్ ఉత్పాదన పేరు మీద పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి ఈ రోజు విద్యుత్ రంగం సంక్షోభంలో పడటానికి దోహదం చేసే నిర్ణయాన్ని గత ప్రభుత్వం తీసుకున్నది...

(అంతరాయం )

మీరు ఎందుకు భయపడుతున్నారండీ ?

(అంతరాయం )

ఛైర్మన్ : వన్ మినిట్ రవీంద్రారెడ్డిగారూ . చెప్పండి రామకృష్ణుడుగారు.

శ్రీ పై. రామకృష్ణుడు :అధ్యక్షా, రవీంద్రారెడ్డిగారు బహుశా మెంబర్. గవర్నమెంట్ తరఫున ఆయన ఏదో లెటర్ మీకు పంపించినట్లుగా మేము చూశాము. ఆ లెటర్ ఏమిటో మేము తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఆ లెటర్ గవర్నమెంట్ పెట్టిందా, మెంబర్ పెట్టారా? అది ఒరిజినల్ లెటరా లేక ఫోర్జెడ్ లెటరా కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది. అది ఏ లెటరో చెప్పాలి. లేకపోతే వట్టి పేపర్ పంపించి, దానిని లెటర్‌గా చెపుతున్నారా? రోశయ్యగారిని చెప్పమనండి. అది ఒరిజినల్ లెటరా లేక అదే లెటర్‌ను ఫోటోస్టాట్ తీసి పంపించారా చెప్పమనండి. తరువాత డిస్కస్ చేద్దాము.

శ్రీ కె. రోశయ్య :గౌరవనీయులైన రామకృష్ణుడుగారు చాలా చతురత ప్రదర్శిస్తున్నారు. ఇందాక నువ్వు మాట్లాడవద్దు నిన్ను అడగలేదు, నాకు స్పీకర్‌గారు చెప్పాలన్నారు. ఇప్పుడేమో మీరు మాట్లాడుతుంటే, మీరు కాదు, నాకు రోశయ్యగారు చెప్పాలంటున్నారు. ఏమి న్యాయం? ఈ లాజిక్ ఏ లాజికండీ? స్పీకర్‌గారి ద్వారా ఇందాక సమాధానం చెప్పాను. నేను మరల కూడా చెపుతున్నాను గవర్నమెంట్‌కు ఎక్కడి నుండైనా, ఏదైనా ఇన్‌ఫర్మేషన్ రావచ్చు. అది టెలిఫోన్ ద్వారా రావచ్చు, కాగితం ద్వారా రావచ్చు. వచ్చినపుడు దానిని చెత్తబుట్టలో వేయడం ప్రభుత్వ విధి కాదు. ....

డా.ఎన్. జనార్ధన రెడ్డి :బుర్రలోకి స్వయంగా ఆలోచన కూడా రావచ్చు. ......

శ్రీ కె. రోశయ్య : జనార్ధనరెడ్డిగారిలాంటి మేధావులకు ఎక్కడ ఎక్కడ నుండో వస్తాయి ఆలోచనలు. ఎవరూ వద్దనరు. మీకు ఏ ఆలోచన వచ్చినా, ఆ ఆలోచన వచ్చిన తరువాత, సమాచారం వచ్చిన తరువాత దాని మీద విచారణ చేయవలసిన గురుతర బాధ్యత అప్పటి ప్రభుత్వం మీద ఉంటుంది. ఆ బాధ్యత నిర్వహించకపోతే, అది బాధ్యతారాహిత్యమైనటువంటి ప్రభుత్వం అవుతుంది......

(అంతరాయం )

దీంట్లో అధ్యక్షా, ఎందుకు వారు భయపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు కాని నేను చదివినంతవరకు, నేను అర్థం చేసుకొన్నంత మేరకు ఎవరి పేరూ లేదు. నాగం జనార్ధనరెడ్డి పేరు లేదు, రామకృష్ణుడు పేరు గాని లేదు. దీంట్లో బిగ్ బాస్ అని మాత్రమే ఉంది. బిగ్‌బాస్ అంటే ఏమిటి? సినిమాలు కూడా వస్తున్నాయి. కనుక ఎవరెవరు ఏమిటి అనేది తెలుసుకోవాలి. ఎందుకు ఇంత ఆదుర్దా ? విచారణ చేయిస్తామనగానే ఈ రకమైన ఆందోళన వ్యక్తం చేస్తూ ఉంటే అధ్యక్షా, గుమ్మడి కాయ దొంగ భుజాలు తడుముకుంటున్నట్లుగా తడుముకుంటున్నారు మేమేమి అనకొండానే, వారి మీద ఆరోపణలు ఏవీ చేయకుండానే. ఒక పేపర్ వచ్చింది. దానిపైన విచారణ చేయాలి.

మ. 12.50

అని ప్రభుత్వం ఆలోచిస్తూ వుంటే, ఒక గౌరవ సభ్యుడు శాసన సభ నిబంధనావళి కింద 304 రూలు కింద మోషను ఇచ్చారు. తమరు అనుమతి ఇచ్చారు. ఎజెండాలో వేశారు. జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. రెయిజ్ చేసిన మెంబరు చెప్పే ఎలిగేషను ఏమిటి? ఎలా సబ్‌స్టాన్షియేట్ చేస్తాడు? చూద్దాం. ఒకవేళ వట్టి మాటే చెబితే, అలా మనకు అభిప్రాయం కలిగితే .. ..

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం )

'అబ్బా' ఏమిటి? ' అబ్బా' అంటూ ఈ పాలికేక లేమిటి?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా నా పాయింటాఫ్ ఆర్డరు రెయిజ్ చేశాను. నా పాయింటాఫ్ ఆర్డరు ఇచ్చింది, గవర్నమెంటు ఇచ్చిన ఆన్సర్ ఆల్‌రెడీ సర్క్యులేట్ అయింది. it came several times before the people దీనిలో వేరే డిస్‌ప్యూట్ లోకి పోవడం లేదు. ఎవరు బిగ్‌బాస్ అనేది మేమూ చెప్పగలం. మీ ఆన్సర్ ఆ లెటర్ మీద ఆధారపడి ఉన్నట్లు, ఆ లెటర్‌ని బేస్ చేసుకుని ఎంక్వయిరీ చేస్తున్నట్లు ఉంది. అందుచేత లెటర్ ఒరిజినల్ డాక్యుమెంటు ప్రొడ్యూస్ చేయాల్సిన అవసరం ఉందని మౌలాంకర్ రూలింగ్సు వంటివి ఉన్నాయి. దానిని గురించే మాట్లాడుతున్నాను. అది గవర్నమెంటు ప్రొడ్యూస్ చేయాలి. మెంబరు అడిగిన దానికి నేను సమాధానం చెప్పడం లేదు. The Member has got every right. I am not questioning that గవర్నమెంటు ఆన్సర్‌లో చెప్పాలి కాబట్టి, ఆ లెటర్‌కు సంబంధించిన ఒరిజినల్ కాపీ e the governfment has to produced before the Hon'ble Speaker. అది ఎందుకు ప్రొడ్యూస్ చేయడం లేదు? చేయండి . మీ వద్ద సమాచారం ఉంది కదా! మీరు ఎంక్వయిరీ చేయడం వేరు. మేము క్వశ్చన్ చేశాక కావలసిన డాక్యుమెంటు ఫర్నిష్ చేయాల్సిన బాధ్యత గవర్నమెంటు మీద ఉంది. అది ప్రొడ్యూస్ చేయాల్సిన అవసరం ఉంది. దేని మీద డిస్కస్ చేస్తారో eWe wanted to know.

శ్రీ నాగం జనార్దన రెడ్డి : అధ్యక్షా, నా పేరు తీశారు.

(అంతరాయం)

అయ్యా, బాంబులు రెడ్డి, ఫ్యాక్షన్ రెడ్డి అందరూ ఉన్నారీ హౌసులో. ఒక్క బియ్యం రెడ్డే లేడు. ఆల్‌రెడీ ఎంక్వయిరీ వేశారు. ముగ్గురు మినిస్టర్లు చెప్పారు, ముఖ్యమంత్రితో సహా. ఒకవేళ నా ఇన్‌వాల్వుమెంటు ఉంటే పేరు పెట్టండి.

అధ్యక్షా, రోశయ్య గారు మాట్లాడుతూ అన్నారు. నిన్న తెలుగుదేశం పార్టీ ఏదో చేసిందన్నారు. మేమేం చేశాం? ఆయన కోడలు వచ్చి కనిపించిన వారందరికీ, అయ్యో, అన్యాయం జరిగిందని అంటే ...

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

న్యాయం చేయాలి కదా!

ఛైర్మన్ : దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, విషయానికి సంబంధం లేకపోయినప్పటికీ కూడా వేరే ప్రస్తావన తెచ్చారు గౌరవనీయులైన జనార్దన రెడ్డి గారు.

శ్రీ నాగం జనార్దన రెడ్డి : మీరే తెచ్చారు.

శ్రీ కె. రోశయ్య : నేను చెప్పానా? సరే. అధ్యక్షా, నేను ఈ విషయంలో భాగం కాకపోయినప్పటికీ కూడా వేరే ప్రస్తావన తెచ్చి, ఒక లేడీని నా కోడలని క్లెయిమ్ చేసిందని అన్నారు.

( శ్రీ ఇ. దయాకర రావు నుంచి అంతరాయం)

నువ్వు క్షణ క్షణం కూడా అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, ఎందరి ప్రాణాలో తీసి, నీ ప్రాణం ఎప్పుడు తీస్తారో అని భయంతో తిరిగే నువ్వటయ్యా నన్ను గురించి మాట్లాడేది? నా చేతిలో ప్రాణం లేదు, నన్నెపుడు చంపుతారో అంటూ– నువ్వా మాట్లాడేది? ఒకటే చెబుతున్నాను. వీళ్లకి నీతి గాని, నిజాయితీ గాని ఉంటే, కమాన్, సభా సంఘం అక్కర్లేదు. నోముల నరసింహయ్య గారు, వెంకట రెడ్డి గారు, కిషన్ రెడ్డి గారు, టిఆర్ఎస్ నాయకులు, ఎంఐఎం నాయకులు – ఈ ఐదుగురూ కూర్చుని, విచారించి, రోశయ్యకి లవలేశం సంబంధం ఉందని ఆరోపణ చేస్తే, నేను శాశ్వతంగా రాజకీయాల నుంచి బయటకు వెళ్లిపోతాను. వారు నాపైన ఆరోపణ చేసిన వారు. మనిద్దరం దూరంగా ఉందాం. మధ్యలో గౌరవ శాసనసభ్యులు 5 గురిని పెట్టుకుందాం. వారి చేత విచారణ చేయించండి. లవలేశం సంబంధం ఉందని, నైతికంగా నాకు బాధ్యత ఉందని నిర్ధారిస్తే, నేను ఏ శిక్షకైనా తయారు. మీరు ఏ శిక్షకైనా తయారుగా ఉన్నారా? మీరు విచారిస్తారా? ఆ ధైర్యం మీకుందా?

(గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)
( ఈ దశలో శ్రీ ఇ. దయాకర రావు స్పీకరు పోడియం వద్దకు వెళ్లారు.)

MR. SPEAKER: Please resume your seat as the issue has been closed.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : చెయ్యి పెట్టి బెదిరిస్తారా? సభలో జరగాల్సిన మర్యాదేనా ఇది?

శ్రీ ఇ. దయాకర రావు: అధ్యక్షా, నేను రోశయ్య గారి కోడలు గురించి గాని, దేన్ని గురించీ గాని ప్రస్తావన తేలేదు. నేను ఒకటే చెప్పాను. నిన్న కూడా వాళ్ల కోడలు వచ్చి అక్కడ మొత్తుకుంటూ వుంటే కూడా ..

( అంతరాయం)

పర్సనల్ విషయంలో మాకు సంబంధం లేదని మాట్లాడేమే తప్ప దేనినీ రాజకీయం చేయలేదు. ఆ ఆలోచన మాకు ఎప్పుడూ లేదు. ఎప్పుడూ మేము కూడా ఎత్త లేదు. అనవసరంగా కోడలు విషయం నేను ఎత్తానని ..

మిస్టర్ స్పీకర్ : మీరు ఏమి చేయాలనుకుంటున్నారు? Close the issue.

శ్రీ ఇ. దయాకర రావు : నేను ఖూనీకోరు నని, హత్యలు చేసే మనిషి ననీ అన్నారు. నన్ను హత్య చేసేందుకు మళ్లీ హత్య చేయడానికి పన్నాగం అన్నారు. దానిని డిస్కషను పెట్టడానికి ఈవాళో రేపో అవకాశం ఇవ్వాలి. నేను హత్యలు చేసే వాడినని వారు ఆరోపణ చేసినపుడు అప్పుడు మీరు హౌసులో లేరధ్యక్షా. నేను ఒకటే ఛాలెంజ్ చేస్తున్నాను. నా మీద ఇంతవరకూ అంటే, 23 – 24 సంవత్సరాల నుంచి రాజకీయాలలో ఉన్నాను, నా మీద చిన్న పెట్టీ కేసు కూడా లేదు. మొన్న ఎన్నికల ముందు ఒక మర్డరు అయితే, నన్ను ఇన్‌వాల్వు చేస్తే, నేనే ముఖ్యమంత్రి గారిని, హోం మినిస్టరు గారిని కలిసి సి.బి.సి.ఐ.డి. ని వెయ్యమని అన్నాను. పోలీసు కూడా క్లియర్ రిపోర్టు ఇచ్చారు. దయాకర రావు గారికి ఈ మర్డరుతో ఏమీ సంబంధం లేదని. ఈరోజు ఒక అధికార పార్టీలో ఫైనాన్సు మినిస్టరు, రెండవ ముఖ్యమంత్రిగా ఇక్కడ వ్యవహరించే వ్యక్తి నా మీద అభాండం వేస్తే, దానిని తేల్చవలసిన

బాధ్యత ఉంది. నా ఇన్‌వాల్వ్మెంటు ఉంటే నేనైనా రాజీనామా చేస్తాను. నా మీద ఆరోపణ ప్రూవ్ చేయకపోతే వారు రాజీనామా చేస్తారా? సినిమా టాకీసులో చేసినందుకు వారి మీద అభాండం ఉంది.

మ . 1 . 00

వారు ఇది నిర్ధారణ చేయాలి . లేకపోతే క్షమాపణ చెప్పాలి . ఏదో ఒకటి కావాలి . లేకపోతే నేను ఈ సభలో ఉండదలచుకోలేదు .

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా ......

డా నాగం జనార్ధన రెడ్డి ః ఛాలెంజ్ చేశారు సార్ మాతో .

మిస్టర్ స్పీకర్ ః ఏమి ఛాలెంజ్‌లండీ , you please resume your seat.

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, ఇదంతా ఎందుకు వస్తుంది అంటే ఈ చర్చ రాకుండా చేయడానికి, అంతకంటే మరేమీ లేదు . దేవేందర్ గౌడ్‌గారు ఒక మాట చెప్పారు . నేను అన్నమాట తమరు చూడండి . మీరు ప్రతిక్షణం అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని నన్ను చంపుతారు, చంపుతారు అని మాట్లాడుతున్నారు . మీరు ఎన్ని చేసి ఉంటే ఇటువంటి వాతావరణం వస్తుంది అని చెప్పాను తప్ప ఆయనను మర్డర్ కేసులో ఇన్‌వాల్వ్ చేశారని చెప్పారు . కేసు రుజువై కొట్టివేసే వరకు ఇన్‌వాల్వ్ అయ్యారా లేదా అనేది తెలుస్తుంది . ఎవరి మీదనైనా వస్తుంది . కావాలని పొలిటికల్ రైవల్స్ మీమీద కేసు పెట్టి వుండవచ్చు నేను కాదని అనను . విచారణ జరగాలా వద్దా ? విచారణ జరిగి నిర్దోషి అని తేలితే సంతోషం . దోషులని తేలాలని అనుకోవడంలేదు . ఒక విషయం ప్రభుత్వదృష్టికి వచ్చింది . దాని ముందు తేల్చాల్సింది ఒకటి ఉంది . ప్రభుత్వం దీనిపై విచారణ చేసి ఎవరిపై అపోహలు ఉన్నాయో వాటిని విచారణ చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాలి . కొన్ని సందర్భాలలో అపోహలు అక్రమంగా రావచ్చు . విచారణ జరిగితే అపోహలు తొలగిపోవచ్చు . గవర్నమెంట్ నడిపిన వారు, వారికి అనుభవం ఉంది . ఒక మర్డర్ కేసు జరుగుతుంది . జరిగిన తరువాత పోలీసులు స్ట్రైట్‌గా వెళ్లి మర్డర్ చేసినవారిని పట్టుకునే మాట సాధ్యం కాదు . ఎన్నోరకాల క్లూస్ నిర్ధారణకు వెతుకుతుంది . విచారణలో ఏదన్నా ఉంటే, నేను ఒక మాట చెబుతున్నాను . ఈ ప్రభుత్వం ఎవరిమీదో బురద చల్లాలని, కొత్తగామేము గవర్నమెంట్‌లోకి వచ్చిన తరువాత లెటరు బయటకు రావడం కాదు . దయచేసి ఒకటి గుర్తు పెట్టుకోండి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు పరిపాలన చేసున్న రోజులలో ఆరోపణ వచ్చింది . దీనిని తిరస్కరించారు .

( అంతరాయం )

ఏ మాత్రం ఓపిక లేకపోతే ఎట్లా ? మీరు మాట్లాడుతున్నంత సేపు వింటున్నాను . స్పీకర్‌గారు డైరెక్ట్ చేసి జవాబు చెప్పమని అన్నపుడు చెప్పాలి గదా ? ఇది వరలో వచ్చింది, కంటిన్యూగా కేసు జరుగుతోంది . ఇప్పుడు ఒక 304 వచ్చింది, దీనికి ప్రభుత్వం జవాబు చెప్పాలా వద్దా ? తమరి అనుమతితో అజెండాలో వేసిన తరువాత మాపాత్ర మేము నిర్వహించేదానికి ఇంత ఆవేశకావేశాలు అవసరం లేదు . వేరే విషయాలు జోడించనవసరం లేదు . చర్చిద్దాము, నిజానిజాలు నిగ్గు తేల్చుదాము, ఇందులో ఏముంది అధ్యక్షా .

మిస్టస్ స్పీకర్ ః let met set the records straight.

డా ఎన్ జనార్ధన రెడ్డి ః He took my name.

మిస్టర్ స్పీకర్ : ఛాలెంజ్ ఎలిగేషన్స్, అన్నీ వస్తాయి . మీరు కూర్చోండి .

డా ఎన్ జనార్ధన రెడ్డి : He took my name.

మిస్టర్ స్పీకర్ : I want to set the records straight. ఆర్గ్యుమెంట్ అక్కడనుండి జరిగినా, ఇక్కడ నుండి జరిగినా, allegations without proper notice will not go on record and they will be expunged. Even if any Minister challenges or if he makes any allegation without proper notice, they will also be expunged from the records. మినిస్టరుగారు ఏ ఉద్దేశ్యంతో అన్నారో ఆ మాట చెప్పారు . వారి ఎలిగేషన్స్, మీ కౌంటర్ ఎలిగేషన్స్‌తో సమయం చాలా వృధా అవుతుంది . వారు ఛాలెంజ్ చేసి, మీరు ఛాలెంజ్ చేస్తే without proper notice, they will also be expunged from the records. మీరు చెప్పినదానికి మినిస్టరుగారు క్లారిఫై చేశారు . Rules apply equally to both the sides. Now, we have to get into Rule 304.

శ్రీ ఇ దయాకర రావు : నా మీద ఆరోపణ చేశారు . నేను హత్యలు చేయించి వచ్చాను అన్నారు . నేను వూరుకోను . వారు క్షమాపణ చెప్పాలి . హత్య చేశానని మాట్లాడారు . ఈ సభలో ఇలా మాట్లాడితే ఎట్లా ? నా మీద ఆరోపణ చేశారు .

శ్రీ పి శశిధర్ రెడ్డి ( మెదక్): గుమ్మడికాయల దొంగ మాదిరిగా నీవు చేయించకపోతే బాధ ఎందుకు ?

శ్రీ ఇ దయాకర రావు : నేను హత్యలు చేయించానా చెప్పండి .

మిస్టర్ స్పీకర్ : ఛైర్ చెప్పినపుడు మీరు వినాలి .

( టిడిపి గౌరవసభ్యుడు శ్రీ ఇ దయాకర రావు పోడియం దగ్గరకు వచ్చి కూర్చుని అక్కడనుండే మాట్లాడసాగారు )

( అంతరాయం )

శ్రీ ఇ దయాకర రావు : నా మీరు వారు ఆరోపణలు రుజువు చేసేవరకు నేను ఇక్కడే కూర్చుంటాను .

మిస్టర్ స్పీకర్ : మీరు వినండి . ఇక్కడ నుండి ఎలా మాట్లాడుతారు . మీ సీటుకు వెళ్లండి .

శ్రీ ఇ దయాకర రావు : నా మీద ముఖ్యమంత్రి స్థాయిలో వున్న వ్యక్తి ఆరోపణ చేయడం ఎట్లా అధ్యక్షా ఇది . మీరు మాకు సహకరించకపోతే ఎవరు చేస్తారు ?

మిస్టర్ స్పీకర్ : మీరు ముందు పోయి కూర్చుంటే కదా మాట్లాడడానికి . ఇక్కడనుండి మాట్లాడే అలవాటు ఏమిటంటే ఇది .

శ్రీ ఇ దయాకర రావు : మీరు చెప్పిన తరువాత లేస్తాను .

మిస్టర్ స్పీకర్ ః రామకృష్ణుడుగారూ, I have to set the records straight. We are governed by certain rules and procedures.

(Interruptions)

How can I address, when the Member is sitting here. I am very sorry, you cannot dictate terms to the Chair, when the Chair says something, you should listen.
మ.1.10

శ్రీ వై.రామకృష్ణుడు ః అధ్యక్షా, హౌజ్‌ను పాండమోనియమ్ చేయడం కరెక్ట్ కాదు. ఒక సీరియస్ మేటర్ మీద డిస్కస్ చేసే ముందు, డిబేట్ చేసే ముందు ఒక టెక్నికల్ పాయింట్ రెయిజ్ చేసిన తరువాత లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారికి సమాధానం వుంటే దాని మీద సమాధానం చెప్పాలి, లేకపోతే దానిని సమర్థించుకుంటున్నట్లయితే, ఆ విధంగా మాట్లాడాలి. కాని దాని గురించి చెబుతూ ఇంకొకటి మాట్లాడడం కరెక్ట్ కాదు. ఎందుకంటె మెంబర్ హర్ట్ అయ్యారు. మెంబర్ హర్ట్ అయిన తరువాత ఆ మెంబర్‌కు చెప్పుకునే అవకాశం వుంది. స్పెసిఫిక్‌గా డిబేట్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు. అందుకు మాకూ అభ్యంతరం లేదని చెప్పాము, మీకూ అభ్యంతరం లేదని అంటున్నారు.

డిబేట్ చేసే ముందు, ఒక లెటర్ వుంది. ఆ లెటర్‌ను మీ ముందర పెట్టమన్నాము. ఒరిజినల్ లెటర్ వుంటే, మీ ముందర పెడితే, మీరు శాటిస్‌ఫై అయితే దాని మీద డిస్కస్ చేద్దామని అన్నాము. లేకపోతే అది ఫోర్‌జ్డ్ లెటర్ అయినట్లయితే, దాని మీద డిస్కస్ చేద్దామంటే దాని మీద డిస్కస్ చేద్దామని అన్నాము. కాని అది ఏమిటో చెప్పాలి. అట్లా కానట్లయితే కొన్ని కేసులలో కంటెంప్ట్స్ క్రింద, ప్రివిలేజెస్ క్రింద వస్తాయని మల్వాంకర్ గారు ఇచ్చిన రూలింగ్స్ వున్నాయి. అందుచేత స్పీకర్ గారిని రూలింగ్ అడిగాము.

ఆ సందర్భంలో లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారు మాట్లాడుతూ మాట్లాడుతూ, ఇంకొక ఇష్యూలోకి డైవర్ట్ చేసి, ఒక మెంబర్ హర్ట్ అయ్యే విధంగా మాట్లాడారు. నేచురల్‌గా ఆ మెంబర్ హర్ట్ అవుతారు. The House has gone into pandemonium. అది కరెక్ట్ అయిన విధానం కాదు. ఆ మెంబర్ యొక్క అభిప్రాయం కూడా తెలుసుకోవాలి. ఆ విధంగా తెలుసుకుని, then, we will go to the next point అనేది తమరు చెప్పాలి.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, మనందరి కళ్ల ముందే లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారు హౌజ్‌ను తప్పుదోవ పట్టించారు అన్నట్లుగా రామకృష్ణుడు గారు అంటున్నారు. రికార్డ్స్ వున్నాయి, కావాలంటే వెరిఫై చేయండి.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ ఇష్యూ మీద ఆయనగారు మాట్లాడుతున్నప్పుడు జనార్ధన రెడ్డిగారు ఇష్యూను డైవర్ట్ చేసి, 'రోశయ్య గారి కోడలు' అనే ఎలిగేషన్ తీసుకొచ్చిన విషయం వుంది, మీరు రికార్డ్స్‌లో చూడండి. వారు ఆ విషయాన్ని తీసుకొచ్చి, మళ్లీ రోశయ్యగారు ఇష్యూను డైవర్ట్ చేసారని చెప్పే పద్ధతి కరెక్ట్ కాదు. అసలు ఇంతగా ఎందుకు భయపడుతున్నారు ? ఏదో ఒక టెక్నికల్ గ్రౌండ్ పెట్టుకుని ' బిగ్ బాస్ ' ఎవరు అనేది బయటకు రాకుండా వుండే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

‘ బిగ్ బాస్ ’ ఎవరు అనేది బయటకు వస్తే అంత ఇబ్బందికరమైన పరిస్థితులు వున్నాయా వారికి ? లెటరేమో ఫోర్జ్డ్ అంటారు. ఆ రోజు ఇచ్చిన లెటర్ ఫోర్జ్డ్ అవునా కాదా చెప్పమని అంటారు. ఒకవేళ ఆ లెటర్ ఫోర్జ్డ్ అయి వుంటే, ఆ రోజు కూడా వారు చెప్పి వుంటే, ఊరికే ఒక నోటి మాట అసెంబ్లీలో ప్రభుత్వం వైపున కూర్చుని చెబితే సరిపోతుందా ? ఆ విషయాన్ని హౌజ్ దృష్టికి ఆ రోజున తీసుకువచ్చినపుడు, వారికి చిత్తశుద్ధి వుండి వుంటే, దానిపైన ఎంక్వైరీ ఏమైనా చేయించారా ? ఎంక్వైరీ చేయించి, ఇది ఫోర్జ్ చేసారు అంటే, కనీసం ఫోర్జ్ చేసిన వారు ఎవరైనా వుండాలి కదా ? ఆ ఫోర్జ్ చేసిన వారు ఎవరో తేల్చారా ? ఆ ఫోర్జ్డ్ లెటర్ ‘ఫలానా’ వారి దగ్గరకు వచ్చి వుంటే ఆ ‘ఫలానా’ వారి దగ్గరకి ఎలా వచ్చిందనేది తేల్చాలి కదా ? ఎవరో ఒక సభ్యుడు ఈ హౌజ్‌లో ఆ లెటర్‌ను ప్రొడ్యూస్ చేసారా లేదా ?

ఆ ప్రొడ్యూస్ చేసిన వ్యక్తికి ఆ లెటర్ ఎక్కడ నుంచి వచ్చిందనేది తేలాలి కదా ? ఒకవేళ ఆ రోజే ఎంక్వైరీ చేసి వుంటే, ఫోర్జ్డ్ లెటర్ ఆయన దగ్గరకు వచ్చి వుంటే, ఆయన ఫోర్జ్డ్ లెటర్ హౌజ్‌లో పెట్టి వుంటే ఆ ఫోర్జ్డ్ లెటర్‌ను హౌజ్‌లో పెట్టిన అసెంబ్లీ సభ్యుడి పైన చర్య ఏమైనా తీసుకున్నారా, లేకపోతే కనీసం ఆ ఆలోచనైనా చేసారా ? ఆ ఆలోచన చేయకుండా, ఆ ఆరోపణ చేసిన వ్యక్తిని మీ పార్టీలో చేర్చుకున్నారా ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఇవన్నీ హౌజ్‌లో వున్నవే. హౌజ్‌ను మేము మిస్‌లీడ్ చేయడం లేదు. Let us not go into the technicalities. ఈ డాక్యుమెంట్స్ ఫోర్జ్డ్ అవునా కాదా అనేది తెలియాలి కదా. Under the guise of technicalities, let the people of Andhra Pradesh shall not be kept under dark. నిజానికి ఈ టెక్నికాలిటీస్ ఏమీ అడ్డం రాకూడదు. నిజం నిక్కచ్చిగా తేలాలి. పారదర్శకత వుండాలి. ఎవరు చేసారు అనే విషయం తెలియాలి. ఒక వ్యక్తి ‘ ఫలానా బిగ్ బాస్ ’కు డబ్బు ఇచ్చానని వ్రాసిన లెటర్‌కు సంబంధించి, ఆ ‘బిగ్ బాస్’ ఎవరో తేలాలి. ఒక వేళ ఆ వ్యక్తి వ్రాయకపోయి వుంటే, ఫోర్జ్ చేసి వుంటే, ఫోర్జ్ చేసిన వ్యక్తి ఎవరో తేలాలి. ఆ ఫోర్జ్డ్ లెటర్‌ను హౌజ్‌లో ప్రొడ్యూస్ చేసిన వ్యక్తి ఎవరో తెలియాలి కదా.

ఆ ఫోర్జ్డ్ లెటర్ హౌజ్‌లో ప్రొడ్యూస్ చేసిన వ్యక్తి మన అందరి కళ్ల ముందు వున్నారు.

( అంతరాయం )

అది అతనికి ఎట్లా వచ్చింది ఈ ఫోర్జ్డ్ లెటర్ అనేది తేలాలి కదా ? ఆ వ్యక్తి ఇప్పుడు ఏ పార్టీలో వున్నారనేది కూడా తేలాలి కదా ? టెక్నికాలిటీస్ ముసుగులో ట్రూత్‌ను దాచిపెట్టే ప్రయత్నం చేయకూడదు. Let us not discuss that. ఈ ఇష్యూను డైవర్ట్ చేసే కార్యక్రమాన్ని రోశయ్య గారు చేయలేదు. దయచేసి రికార్డ్స్ చూడండి. Janardhana Reddy, who tried to divert the issue? మీరు ఏదో రకంగా ఇష్యూను డైవర్ట్ చేసే ప్రయత్నం చేయకుండా, let us not talk about anything else. Please allow Dr.D.L.Ravindra Reddy to initiate the discussion.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: Better both of you begin. రామకృష్ణుడు గారూ, మీరు రెయిజ్ చేసిన ఇష్యూకి సంబంధించి 2 ఇష్యూస్ వున్నాయి. I am coming back. Before that, as far as Dayakar Rao's issue is concerned, once I came back here, దయాకర రావు గారు మాట్లాడారు. నా పైన ఈ విధంగా ఆరోపణ చేసారని హౌజ్‌కు మరొకసారి చెప్పారు. చెప్పిన తరువాత రోశయ్య గారు మాట్లాడుతూ, he said that his intention was not that అని క్లియర్‌గా చెప్పారు. రోశయ్య

గారు క్లియర్‌గా చెప్పారు. చెప్పిన తరువాత, the issue is closed. Now we are coming to the second issue of 304.

( అంతరాయం )

One minute. Once the issue is clarified, it is over. The issue has been clarified అని చెప్పారు. He has cleared the issue.

( తిరిగి అంతరాయం )

దయచేసి మీరు కూర్చోండి. మీరు మాట్లాడిన తరువాతనే వారు మాట్లాడారు. ఇప్పుడు మైక్ ఇవ్వలేదంటే ఎట్లా ? Now we are going to take up the matter posted under Rule 304.

SRI Y.RAMAKRISHNUDU: Sir, I want to submit one thing.

శ్రీ ఇ.దయాకర రావు : సర్, నేను నా ప్రాణ రక్షణ కోసం ప్రభుత్వాన్ని సెక్యూరిటీ అడిగాను. ఈవాళ నా మీదే ఆరోపణ చేసారంటే, .....

( అంతరాయం )

MR.SPEAKER: How do I do it? The Member might be emotional. I request you to kindly console him. The issue has been clarified adequately.

( తిరిగి అంతరాయం )

అవునండీ, మీరు చెప్పారు, ఆ తరువాత వారు చెప్పారు. చెప్పిన తరువాత మీరు మళ్లీ మైకు కావాలంటే ఎట్లా ? I am very sorry. I cannot permit. Please take your seat.

శ్రీ ఇ.దయాకర రావు : సర్, మేము దయచేసి ఎవరి మీదా ఆరోపణ చేయ దలచుకోలేదు.

మిస్టర్ స్పీకర్ : దయాకర రావు గారూ, మీరు చెప్పారు, మీరు చెప్పిన తరువాత లెజిస్లేటరీ అఫైర్స్ మినిస్టర్ గారు చెప్పారు. చెప్పిన తరువాత, the issue has been closed. ఇప్పుడు 304లోకి వెళుతున్నాము. మీరు మాట్లాడిన తరువాత ఆయన నా ఇన్‌టెన్షన్ అది కాదని చెప్పారు.

శ్రీ ఇ.దయాకర రావు : నా ప్రాణాలకు ముప్పు వుందని మీతో చెప్పుకుంటే, నేనే హత్యలు చేసానని అంటే ఎట్లా సర్, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి.

MR.SPEAKER: Subsequently, he has clarified. మీరు అన్న తరువాత ఆయన క్లారిఫై చేసారు. Ramakrishnudu garu, I have to close the issue. One person cannot hold the House like this. I am sorry. Already you have spoken adequately. మీరు ముందర చెప్పారు, ఆ తరువాత వారు క్లారిఫై చేసారు. You have submitted twice on this. What more do you want to say? The issue has been closed. మీరు చెప్పారు, వారు అటు వైపు నుంచి మాట్లాడారు.

( శ్రీ ఇ.దయాకర రావుచే అంతరాయం )

మీరు చెప్పాల్సింది చెప్పారు. ఈ విధంగా నా మీద ఆరోపణలు చేసారని అన్నారు. దానికి వారు చెప్పారు. He has replied. What is this? Again you are going to reiterate the same points. The issue is closed. How can I reopen the issue? ఏమిటండీ ఇది ?

మ.1.20

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఏమి మాట్లాడతారు. మళ్లీ అదే రీఇట్రేట్ చేస్తారు. మీరు చెప్పిన తరువాత క్లోజ్ అయింది. మళ్లీ ఎలా ఓపెన్ చేస్తారు. ఇప్పుడు మనం 304కి వెళ్లాలి.

శ్రీ పి. కేశవ్: సభ్యుల ఆవేదనను ఎవరికి చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: హౌజ్ ఆర్డర్‌లో లేదు. ఇక్కడి నుండి, అక్కడి నుండి ఆరోపణలు చేస్తున్నారు. మళ్లీ నా పేరు నా పేరు అని అరగంట మాట్లాడితే ఎలా? ఇది ప్రాపర్ కాదు.

శ్రీ పి. కేశవ్: రికార్డ్ చూడండి. మీరు సాటిస్‌ఫై అయితే మేము కూర్చుంటాము. వారు అన్నారా, లేదా? అనలేదని అంటే కూర్చుంటాము. దయాకరరావు ఖూనీకోరుఅని అన్నారా లేదా? చెబితే కూర్చుంటాము....

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఈ చర్చ అయిన తరువాత కూడా మాట్లాడారు. వారు మాట్లాడిన తరువాత వీరు మాట్లాడారు. ఇష్యూ క్లోజ్ అయింది.

శ్రీ పి. కేశవ్: మీరు రికార్డ్ చూడండి. సాటిస్‌ఫై అయితే కూర్చుంటాము...

( అంతరాయం )

MR.SPEAKER: After that, the issue is closed. You cannot divert it now. Please take your seat. He will reiterate once again.

శ్రీ కె. రోశయ్య: నేను పొరపాటునకానీ, స్లిప్‌అయి కూడా వారిని ఖూనీకోరు అన లేదు. నేను అన్నది మరలా రిపీట్ చేస్తున్నాను. వారిని దగ్గర కూర్చోబెట్టుకొని అడిగాను, వారిని చెప్పమనండి, అవునా, కాదా? ఎందుకు మీరు విరోధులు. ఇంత ప్రమాదం ఎందుకు? ఏమిటని అడిగానా, లేదా? వారి స్నేహితుడిగా క్షేమం కోరేవాడిగా అడిగాను. కాని వారి మీద దుర్మార్గం కానీ, దౌర్జన్య దృష్టి నాకు లేదు.

( అంతరాయం )

నా మాట వినమంటున్నాను. రికార్డ్‌లో చూడమంటున్నారు. దయచేసి నేను అన్నది వినమనండి. నేను ఖూనీకోరు అన లేదు, అన లేదు. నేను అన్నది ఒక్కటే. మీరు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని తిరుగుతున్నారు, ఎందుకు ఇటువంటి పరిస్థితి వచ్చింది? ఏమి చేసి ఉంటారు, ఎన్ని ఖూనీలు చేసి ఉంటారు అని వారిని అన్నానే తప్ప ఖూనీకోరుఅని అన లేదు.

MR.SPEAKER: The Minister has clarified the issue. He has made himself very clear. నేను ఆ మాట అనలేదని వారన్నారు. So, let us close the issue now. This is not the right behaviour.

( అంతరాయం )

అనలేదని అన్నారు కదా.

శ్రీ ఇ . దయాకరరావు: నాకు అర్థం కాలేదు. ఆ మాట అనలేదని కాదు. తమరు మా హక్కులు కాపాడాలి. నాకు ప్రాణ భయం ఉందని తమకు చెప్పుకున్నాను. సభలోముఖ్యమంత్రికి చెప్పుకున్నాను. ఫైనాన్స్ మినిస్టర్‌కి చెప్పాను. ఫ్లోర్ లీడర్స్ అందరికి చెప్పాను. నాకు వారంతా సానుభూతి వ్యక్తపరచారు. ముఖ్యమంత్రి గారు రక్షణ కల్పిస్తామని చెప్పారు. హామీ ఇచ్చారు. తమరు కూడా చొరవ తీసుకొని ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టి ఆల్‌రెడి డిస్కస్ చేశారు. నేను కోరేదేమంటే, నా జీవితంలో చిన్న కేసు కూడా లేదు. మొన్ననే ఫోర్స్‌బుల్‌గా ఒక కేసు బుక్ చేస్తే, దానిని పోలీసువారు ఫాల్స్ కేసని విత్‌డ్రా చేసుకున్నారు. ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, ఫైనాన్స్ మినిస్టర్‌గారి సభను తప్పుదోవ పట్టించారు. నువ్వు హత్యలు చేశావు కాబట్టి నీకు ప్రాణ భయం ఉందని అన్నారు. ఇది రికార్డ్ చూసుకోవాలి. నేను తమ ద్వారా వారిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. వారు తప్పుడు మాటలు మాట్లాడారు. వారిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. దయచేసి రికార్డ్స్ పరిశీలించండి. అందులో ఉన్నది చూడమంటున్నాను. వారు నన్ను ప్రోత్సహించినట్లుగా, ప్రభుత్వం ఇన్‌డైరెక్ట్‌గా రోశయ్యగారు, నన్ను హత్య చేయమని ప్రోత్సహించినట్లవుతుంది. నేను హత్యలు చేస్తే, అలా వారు అన్నా కూడా భరించేవాడిని. కానీ ఇన్‌డైరెక్ట్‌గా దయాకర్‌రావుని హత్య చేయమని అన్నట్లు ఉంది. విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. లేకపోతే రేపు వారికే ముడి పడుతుంది. వారిని ఆ మాటలు విత్‌డ్రా చేసుకోమనండి. వారు విత్‌డ్రా చేసుకుంటే నేను కూర్చుంటాను. ముఖ్యమంత్రిగారు కూడా సానుభూతి వ్యక్తపరచారు. మీకు ఇబ్బంది ఉంది, మీకు ప్రొటెక్షన్ పెంచుతామని అన్నారు. కానీ రోశయ్యగారు తప్పు దోవ పట్టిస్తున్నారు. వారు విత్‌డ్రా చేసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Dayakar Rao garu, you have to address the Chair. What do you have to say, you say.

శ్రీ ఇ. దయాకరరావు: నా ఆవేదనను వ్యక్తపరుస్తున్నాను. తప్పు మాట మాట్లాడారు. దయచేసి వారిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: దయాకరరావుగారి మనస్సు చాలా గాయపడినట్లుంది. నేను అనని మాటలు అన్నట్లుగా భావించి బాధ పడుతున్నారు. వారు బాధ పడడం నాకు ఇష్టం లేదు. నాకు ఆయన పట్ల ఎటువంటి శతృత్వం లేదు. వాస్తవం గా వారికి ఇటువంటి పరిస్థితి రాజకీ యాల్లో ఎందుకు వచ్చిందనే ఆవేదన, బాధ తప్ప మరొకటి కాదు. వారికి బాధ కలిగినందుకు నా మాటలను ఉపసంహరించుకుంటున్నాను. నా మాటలన్నీ రికార్డ్ నుండి తీసివేయండని తమకు తెలుపుతున్నాను.

( అంతరాయం )

MR.SPEAKER: That is not the subject. Please take your seat now. You have made your point clear. Already, he has clarified. మీరు ఎక్స్‌ప్రెస్ చేశారు.

శ్రీ వై. రామకృష్ణుడు: ఒరిజినల్‌గా సబ్మిట్ చేశారో లేదో, పోవడం లేదు. తమరు రూలింగ్ ఇవ్వాలని అడిగాము. మీరు మీ ఛాంబర్‌లో ఉంటూ విని ఉండాలి. రూలింగ్ ఇస్తే రికార్డ్‌లోకి వెళుతుంది. మీరు రూలింగ్ ఇవ్వండి, కట్టుబడి ఉంటాము. We want to go on record. It will be there forever in future. I wanted to clarify. నేను తప్పుదారి పట్టించినట్లుగా

రోశయ్యగారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. రోశయ్యగారేమో, జనార్ధనరెడ్డిగారు మాట్లాడితే జనార్ధనరెడ్డిగారి మీద మాట్లాడాలి తప్ప దయాకర్‌రావు మీద ఎందుకు మాట్లాడాలని తమద్వారా వారికి తెలుపుకుంటున్నాను.ఈ విషయం క్లారిఫై కావాలి. మనం హౌజ్‌ని టెక్నికల్ పాయింట్ మీద నడుపుతున్నాము. టెక్నికల్ పాయింట్‌కి స్టికాన్ అవ్వడం లేదు. మేము రైజ్ చేశాము. దయాకర్‌రావుగారు సమాధానం చెప్పాలి. మీరు రూలింగ్ ఇవ్వాలి. .....

( అంతరాయం )

MR.SPEAKER: You have made your point clear. Now please take your seat now.

SRI CH.RAJESWARA RAO: I am on a Point of Order?

MR.SPEAKER: Yes. Under what Rule?

SRI CH.RAJESWARA RAO: I would like to draw your attention to Rule 53 and 54 of the Rules. మన రాష్ట్ర శాసనసభ చర్చా సరళిని నిర్ణయించడానికి నిబంధనలు ఏర్పాటు చేసుకున్నాము. గౌరవసభ్యులకు తెలుసు. 53,54 నిబంధనలు తయారుచేయడంలో, సవరించడంలో అనేక పర్యాయాలు బాధ్యతగా పాల్గొన్న , నాకు ఈచర్చా సరళి పట్ల సందేహం కలిగి తమరి దృష్టిని ఆకర్షిస్తున్నాను ప్రత్యేకంగా, ఈ చర్చల సంధర్భంగా సబ్‌స్టాన్షియేట్‌కి సంబంధించి గౌరవ శాసనసభ్యులు, ముఖ్యమంత్రిగారు చెప్పినవి కూడా నాకు ఎలాంటి అభిప్రాయ బేధం లేదు. ఎవరి అభిప్రాయం వారు చర్చకు వచ్చినప్పుడు చేయవచ్చు. కానీ, ఏ సమయమయినా ఉన్న రిలవెన్స్ లేనిది శాసనసభలో చర్చకు స్పీకర్‌గారు తెలిసి ఇచ్చినా, తెలియక ఇచ్చినా, అభ్యంతరం తెలియచేసే హక్కు మాలాంటి వారికి ఉంది. సభ్యులకు కూడా నెం.5,4 ఇది అంతా మోషన్‌కి సంబంధించింది. 53(1) Save in so far as is otherwise provided in the Constitution or in these rules, no discussion on a matter of general public interest shall take place except on a motion made with the consent of the Speaker; ఇది తమరు కంసెంట్ ఇచ్చారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అందుకే లేవదీసాను మీకే అడ్రస్ చేస్తున్నాను, ఎవరికీ చేయడం లేదు. (2) Notice of such a motion shall be given in writing addressed to the Secretary. తమ దగ్గర మోషన్ ఉంటుంది. మేము అడిగితే తమరు చదివి వినిపించవచ్చు. 54. In order that a motion may be admissible, it shall satisfy the following conditions namely that :

(i) it shall rise substantially one definite issue; Speaker Sir, I would like to draw your kind, learned, attention towards this particular clause.

(ii) it shall not contain arguments, inferences, ironical expressions, imputations, or defamatory statements.

MR.SPEAKER: If you are referring to Rules 53 and 54, then, this is not a Motion.

మ.1.30

MR.SPEAKER : Let me make it clear. It is only 304 which has come up for discussion. It is not a Motion. If it is a Motion, voting should be there. Therefore, it is not a Motion. It is only 304 which has come up.

SRI CH. RAJESHWARA RAO: Motion means even a discussion on 304 on the Floor of the House.

MR. SPEAKER: That is your interpretation.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :– నేను మనవి చేసేది ఏమంటే, మోషన్ అనగానే, రెండు గంటల డిస్కషన్, ఒక గంట డిస్కషన్, షార్ట్, లాంగ్ డిస్కషన్స్ కాదు. Any discussion - that is a Motion. Here, we are discussing a Motion under 304 that has been allowed. It is admitted . Now I am raising a Point of Order. This Motion does

not satisfy the rules specified in 53 and 54. దయచేసి దీనిపై రూలింగ్ ఇవ్వండి. అటువంటి రూలింగ్ ఉంటే, It should be definite without any inference. ఎవరిమీద, ఎక్కడ, ఏ విధంగా మాకు స్పష్టంగా తెలియజేయండి. ఆ కాగితాన్ని చదవండి. ఆ తరువాత తమరు నిర్ణయం చెప్పండి.

MR. SPEAKER: That is your plea before the Chair.

SRI V. VASANTHA KUMAR: So many 304s were taken up in this House based on News items. ఒక పేపర్‌లో వచ్చిన వార్తని చూపిస్తే ఈ సభలో గతంలో ఎన్నోసార్లు రూల్ 304 క్రింద చర్చించబడ్డాయి. ఏ నిబంధనసైనా.......

(అంతరాయం)

ఈ పేపర్‌లో వచ్చిన వార్త ఆధారంగా ఈ 304 నిబంధన ఇవ్వబడింది. ఈ 304 చర్చకు వారు అడ్డు చెపుతున్నారు. ఇదే 304ని గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు అలా చేయడం జరిగింది.

Mr.Speaker : One minute

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, మోషన్ అంటే, పెద్దలు రాజేశ్వరరావు గారు రూల్ 53, 54 గురించి చెప్పారు. మోషన్ అంటే ఓటింగ్ ఉండాలి. This is under 304. రూల్ 304ని క్లియర్‌గా చదవండి. Under Rule 304, "No matter, ..." Not - no Motion. "No matter, however important and urgent may be, shall be raised by any Member, without having given at least half an hour's notice to the Speaker before the commencement of the sitting for the day and obtained his permission." ఎక్కడైనా మోషన్ ఉందా? రాజేశ్వరరావు గారు పెద్దలు, వారితో వాదించడానికి సిద్ధంగా లేను. వాదించను. మోషన్ అంటే ఓటింగ్‌ఉండాలి. That is the Motion. అలా కాకుండా, established Rules క్రింద అనేక విషయాలు తీసుకు వస్తున్నాము. టెక్నికాలిటీలు వదిలిపెట్టి We will discuss అన్నాము. రామకృష్ణుడు గారు చెప్పిన తరువాత మళ్లీ టెక్నికాలిటీస్‌లోకి వెళుతున్నారు. దీంట్లో పెద్దగా ఏమీ లేదు. వారుచెప్పే ఉపన్యాసం చెపితే, నేను రెండు పంక్తుల్లో చెపుతాను. We can go to the next subject.

MR. SPEAKER : There are two issues now. Let me say. రాజేశ్వరరావు గారు అడిగిన దానిపైన I have to give my ruling. The points raised by you about the Motion - you are well aware that this has been taken as a Notice under Rule 304 and it has been admitted before the House with the consent of the Speaker. Once it is a Notice, it is a Notice. The Notice cannot be interpreted as a Motion. If you interpret it as a Motion, then it is subjected to voting. I have given permission under rule 304 where a Notice was given to me. It has been admitted under rule 304. So, the issue before the House has been admitted under rule 304.

Before taking up of discussion on 304, the Hon'ble Member Sri Ramakrishnudu has raised an issue whether it can be discussed or not basing on certain documents whose authenticity has to be established. Now, the 304 has been admitted with the consent of the Speaker. During the course of discussion, the Government will reply about the authenticity. Hence, the debate may continue on 304.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, గతంలో ఈ సబ్జెక్టుపై చర్చ జరిగినప్పుడు మీరు సభలో ఉన్నారు. మీకు అన్ని విషయాలు తెలుసు. రామకృష్ణుడు గారు రూలింగ్ కోరుతున్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి గారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ రోజు జరిగిన చర్చలో అప్పుడు ఉన్న చర్చల సందర్భంగా కోర్టు లో అఫిడవిట్ ఫైల్ చేయబడిందని ఒక కాపీ ఎగ్జిబిట్ చేసినట్లు నాకు గుర్తు. Yes Records are there. సింగపూరు కోర్టుకి సంబంధించిన ఒక డాక్యుమెంట్ ఇక్కడ ఎగ్జిబిట్ చేయడం జరిగింది. నేను అనేది ఏమంటే, If it is a false affidavit or false document - దాని తరువాత గవర్నమెంట్ ఆ ఫాల్స్ డాక్యుమెంట్‌ని, అంత డీఫేమ్ చేసే పరిస్థితిని తీసుకువచ్చినప్పుడు, థరో ఎంక్వైరీ చేయించాల్సిన అవసరం

ఉండేది. ఆనాడు ఇక్కడ చర్చ చేసిన సభ్యుడు...... Yes Boss అన్నారా, No boss అన్నారా అది వేరే మాట. దాని గురించి అడగడం లేదు. పెద్దలు రాజేశ్వరరావు గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. నేను వారిని అభినందిస్తున్నాను. విధానాలు నిర్ణయించే సభలో, ఎక్కడ మొదలు పెట్టి ఎక్కడికి వెళుతున్నాము. ఎందుకు వెళుతున్నాము అని వచ్చినప్పుడు అధికారపార్టీ లేకపోతే ప్రతిపక్షపార్టీ పై పెట్టడం కాదు. రాజేశ్వరరావు లాంటి పెద్దమనిషి ఖచ్చితమైన మాటాలు చెపితే బాగుంటుదని నాకు ఉన్న అభిప్రాయం. నేను అభినందిస్తున్నాను. రామాయణం అంతా విని రాముడుకి సీత ఏమౌతుందంటే! అంతా విన్నాము. ఎవరిది తప్పో చెప్పగల్గితే సరిపోతుంది. ఈ చర్చలు నిన్నటి వరకు ఒక రకంగా జరిగితే, నేడు మరో రకంగా జరుగుతోంది. ఇది సరైనది కాదు. దీన్ని ఆల్‌రెడీ మీరు తీసుకు వచ్చారు. నోటీస్ ఇచ్చారు. హౌస్‌లో ఉన్నదంటే, It is the House property. ఇదే విషయం రామకృష్ణుడు గారు కూడా చెప్పారు. ఇంతకు ముందు సవివరంగా చర్చ జరిగింది. ఒక సస్పెన్షన్ వరకు వెళ్లింది. గతంలో జరిగిన ఈ అంశాలకు సంబంధించి సందేహాలు ఉన్నాయి. తరచు పత్రికల్లో వస్తోంది. ప్రజల్లో చర్చ జరుగుతోంది. అది ఎవరి వైపు నుండైనా ఉండనీ కాక, దోషులు ఎవరని కాదు కదా ప్రశ్న. ఇది తప్పు. మరో రకంగా ఉన్నదని చెప్పాల్సిన బాధ్యత మనపైన ఉందన్నది నా అభిప్రాయం. ఛాలెంజస్ చేసుకొంటున్నారు. ఫతేమైదాన్ క్లబ్ ఉంది అక్కడ ఆ ఛాలెంజస్‌కి వెళితే మంచిది. I am not naming anybody-else. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో, తమర్ని కోరేదేమంటే, మీరు వర్కింగ్ లంచ్ అరేంజ్ చేశారు. డిమాండ్స్‌పై చర్చించాల్సి ఉంది. ఈ అంశంపై తక్కువ సమయాన్ని కేటాయించి డిస్కస్ చేసి మిగిలిన ఎజండాలో వెళ్లాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Thank you.

మ. 1.40

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, ముఖ్య మంత్రి గారికి చాలా హ్యాపీగా ఉంది. నేను చూస్తున్నాను చాలా ఆనందపడుతున్నారు. చాలా ఉత్సాహంతో నవ్వుకుంటూ ఉన్నారు. తన్మయత్వంలో ఉన్నారు. ఆయన ఎందుకలా ఉన్నారో నాకు అర్థం కావడం లేదు.

అధ్యక్షా, ఒకటి గుర్తుపెట్టుకోవాలి . మీరు ఇక్కడ ఈ బెంచీల్లో ఉన్నారు. ఒక లెటర్ తీసుకు వచ్చి ఆ రోజు డిబేట్ చేయడం జరిగింది. అది కూడా ఇప్పుడు చూస్తే ఒక ఫేక్ లెటర్, ఫోర్జరీ లెటర్ తెచ్చి, దానిని తీసుకు వచ్చి డిబేట్ చేయడం జరిగింది. దాని మీద మేము ఆరోజే చెప్పాము. కమిటీ కూడా కండక్ట్ చేశారు. సింగపూర్ కోర్టులో ఇది పెట్టారని నోముల నర్సింహయ్య గారు చెప్పారు. అక్కడ కోర్టులో దానిని డిస్మిస్ చేశారు. అన్నీ జరిగాయి. ఈ రోజు కావాలని , ఉద్దేశ్య పూర్వకంగా బురదజల్లే కార్యక్రమంగా, రాజకీయ హరాస్‌మెంట్ కోసం వారు తీసుకు వచ్చారు తప్ప ఇంకోటి కాదు. ఇప్పటికే పదకొండు ఎంక్వయిరీలు వేశారు. ఈ హౌస్‌లో దానితో కలిపి 11 ఎంక్వయిరీలు పెట్టారు. మేము ఎవరికీ భయపడం . రాజకీయాలలో మీరు ఆలోచిస్తే, ఒకటి మీరు గుర్తుంచుకోవాలి. మీరుగానీ దయాకర రావు గారి పొజిషన్‌లో ఉంటే , ఏ విధంగా బాధపడతారా ఒకసారి ఆలోచించండని కోరుతున్నాను.

నర్సింహయ్య గారు మాట్లాడుతున్నారు. వెంకట రెడ్డి గారు, కిషన్ రెడ్డి గారు , టిఆర్ఎస్ వారు ఉన్నారు. ఒక వ్యక్తి ప్రాణ భయం ఉందని మీ దగ్గరకు వచ్చి ఇదే హౌస్‌లో డిస్కస్ చేస్తే,.... (అంతరాయం )

ఆల్ ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిన తర్వాత, ఇదే హౌస్‌లో రోశయ్య గారు మాట్లాడిన మాటలు చూస్తూ ఉంటే వారికి అయితే ఆయనను హత్య చేయాలని ఎవరయితే అనుకుంటున్నారో వారిని ఎంకరేజ్ చేసే పరిస్థితికి వస్తున్నారు. నేను అడుగుతున్నాను మీరు ఆనందపడుతున్నారు. మీరు దేనికి ఆనంద పడుతున్నారు? అంటే మాకు ప్రాణ భయం ఉందంటే

మీరు ఆనంద పడే పరిస్థితి వస్తే , ఇది రాజకీయం కాదా అని మిమ్మల్ని అడుగుతున్నాను? మీరు ఏమైనా చేయండి. నేను భయపడడం లేదు. ఒకటి గుర్తు పెట్టుకోండి. మీరు అన్నీ కలిపి ఎంక్వయిరీ వేయండి. ఎన్ని ఎంక్వయిరీలు అయినా వేసుకోండి. ఏమైనా చేసుకోండి. కానీ ఈ బురద జల్లే కార్య క్రమం చేయవద్దని మరొకసారి చెబుతున్నాను.

డిస్కషన్ మరొకసారి చేయండి. టెక్నికల్ పాయింట్స్ చెప్పడం లేదు. మీరు చర్చించుకోండి. ఇంకా చర్చించండి. న్యాయం చేయండి. కావాలంటే ఎలాంటి ఎంక్వయిరీ అయినా వేసుకొని, ఎలాంటి శిక్ష అయినా వేసుకోండి, తెలుగు దేశం పార్టీ భయపడే పరిస్థితి లేదని చెబుతున్నాను. నేను ఏదో భయపడతానని మీరు అనుకుంటున్నారు. రాజకీయంలో ఉన్నాను. రాజకీయాలలో ఉన్నప్పుడు ప్రాణానికే భయపడనప్పుడు, దేనికీ భయపడే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. నిన్న కూడా మేము గమ్మున ఉన్నాము. మీరు చర్చించండి. ఎలాంటి ఎంక్వయిరీ అయినా వేసుకోండి. ఎలాంటి చర్యనైనా తీసుకోండని మరొకసారి కోరుతున్నాను.

మేము కూడా అధికారంలో ఉన్నాము . కానీ రాజకీయ కక్షలు ఎప్పుడు చేయలేదు. సుమారు తొమ్మిదిన్నర సంవత్సరాల పై చిలుకు మేము అధికారంలో ఉన్నాం . కానీ రాజకీయ క్షలు ఎప్పుడూ చేయలేదు. ఆ రోజు మేము రాజకీయ కక్షలు చేయదలచుకుంటే మీరు కూడా అనుభవించే వారే. కానీ అది మంచిది కాదు. మంచి సంప్రదాయం కాదు. నేను అప్పుడే అనుకున్నాను. ఒక ఫ్యాక్షనిస్ట్ లీడర్ ముఖ్యమంత్రి అయితే ఎలాంటి బాధలు పెడతారో, దానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

SPEAKER: Whatever un-Parliamentary if at all there are expunged. Un-Parliamentary words are expunged.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు చాలా ఆవేశంగా, అంటే ఏవేవో ఊహించుకుని మాట్లాడుతున్నారు. నేను వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం విధానంగా మీరు పరిపాలన చేసినప్పుడు మీ నోటీసుకు ఏదయినా ఒక సీరియస్ ఎలిగేషన్ ఎవరి మీదయినా వస్తే, దానిని మీరు విచారించరా? దానిని మీరు విచారణ లేకుండా అవతల పారవేసే వారా? మీరు ఒక మాట చెప్పండి . మేం కూడా ఇక్కడ వారినే అన్నామని వారు ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు.

అధ్యక్షా చంద్ర బాబు నాయుడు గారు వారినే అన్నామని అనుకుంటున్నారు. (అంతరాయం ) అనుకోవడం లేదని అంటే ఈ గంటన్నర చర్చ ఎందుకండీ? ఎవరి మీదా కక్షతో కాదు. ఒక కంక్లూషన్ లేదు. ఒకటి ఒక ఎలిగేషన్ వచ్చినపుడు ప్రభుత్వం .....

(అంతరాయం )

తమ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కొంచెం ఆవేశాన్ని అందరూ కంట్రోల్ చేసుకోవడం మంచిది. నేను ఒకటి చెబుతున్నాను. మేము ఏదో ఒకరిని సాధించాలని కాని, ఒకరిని మనసులో పెట్టుకుని గానీ విచారణ చేయడం కాదు. అసలు చర్చకు రావాలి. ఇదివరలో చర్చ జరిగింది. అధికారం వారి చేతిలో ఉన్నటువంటి రోజున ఇది వట్టి ఫాల్స్ డాక్యుమెంట్ అని ... it does not require any further investigation - అని అవతల పారవేసి, క్లోజ్ చేసి ఉంటే అసలు ఇష్యూయే లేదు. మరి ఎందుకు పెండింగ్‌లో పెట్టారో తెలియదు. నేను అనుకుంటున్నాను, బహుశా ఇంకా ఎవరో అయి ఉంటారని అనుకుని ఉంటారు. అందుకే వారు విచారణ చేద్దామనుకున్నారేమో? ఈ రోజు మేము కూడా అనుకుంటున్నాం ఫలానా మనిషి అని కాదు.

ఎవరన్నది తేల్చాలి. ఎవరో తేల్చాలి, విచారణ చేయాలన్నది తప్ప ఎవరి మీదా కక్షలు, కార్పణ్యాలతో కాదు. దయచేసి ఆవేశ కావేషాలూ అక్కరలేదు.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, 304 విషయమై ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఎందుకు ఆవేశానికి పోతున్నారో నాకు అర్థం కావడం లేదు. నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు గత శాసన సభలో ఇది చర్చించడం జరిగింది. The issue I want to raise is relating to payment of Rs.3.00 crores made by Konaseema Power Corporation Limited through its Director. గత 10 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పాలనలో వారు రూ. 100 కోట్లు సంపాదించుకున్నారు. I am least bothered about three crores. నేను ఈ రూ. 3 కోట్ల గురించి పర్సనల్లీ బాధపడటం లేదు. But, the impact of Rs.3.00 crores and the permission given by the then Government to a Power Project - ఈ రాష్ట్ర ప్రజలు ఒక 50 సంవత్సరాల వరకు వాళ్ళు అనుభవించవలసి ఉంది. అది మెయిన్‌గా నా బాధ . దయచేసి అందరూ కూడా ఆవేశకావేషాలకు పోవద్దు.

1995 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత నేను శాసన సభ్యుడిగా ఉన్నాను. గవర్నమెంట్ ఒక పాలసీ అనౌన్స్ చేసింది - short gestation Power projects - Naptha based Power projects. We strongly opposed. మేము ఆరోజు అపోజ్ చేశాము. అయ్యా, ఈ విషయంలో వయబుల్ కావు, రాష్ట్ర ప్రజలకు ఈ విధమైన విద్యుత్తు ఉత్పత్తి తలకు మించిన భారం అవుతుంది అని చెప్పాం . మీరు కూడా అప్పుడు శాసన సభలో ఉన్నారు. మేము ఎన్ని చెప్పినా కూడా వారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. అందులో భాగంగా ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయి. అదొక పెద్ద కథ అవుతుంది. మొట్టమొదట ఇంటర్నేషనల్ కాంపిటీటివ్ బిడ్డింగ్‌లో టెండర్స్‌ను పిలిచినప్పుడు Energy Power Systems and Oakwell పార్టిసిపేట్ చేశాయి. They entered into Power Purchase Agreements after Letter of Intent. ఎల్.ఓ. ఐ అయిన తర్వాత పిపిఎ అగ్రిమెంట్ అయింది. For obvious reasons best known to the then Chief Minister, this company has entered into an Agreement with Konaseema Power. దీని రిప్రకేషన్స్ ఎలా ఉంటాయో చూడండి? For Naptha based and barge based power generation అప్పుడు ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే తర్వాత కోనసీమ పవర్ లెటర్ ఆఫ్ ఇంటెంట్ లేకుండా, లైసెన్సు లేకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో దొడ్డి దారిన గ్యాస్ పవర్ ఎలకేట్ చేసుకుని వచ్చి EPS Oakwell జాయింట్ వెంచర్ పవర్ చేసుకుని, మొట్టమొదటిగా , ఒరిజినల్‌గా ఇపిఎస్ అండ్ ఓక్ వెల్ 100 మెగావాట్స్ - two units of hundred megawatts each - తర్వాత ఆ రెండూ జాయింట్ వెంచర్ అయ్యాయి. దీనికి 358 మెగావాట్స్ తర్వాత of late 445 మెగావాట్స్ అంటున్నారు. ఎందుకు ఇన్ని అవకతవకలు జరిగాయి? ఇది కాకుండా కోనసీమ,ఓక్‌వెల్ కన్నా ముందు మూడు కంపెనీలు పవర్ జనరేట్ చేయడానికి త్రూ ప్రాపర్ ఛానల్ గ్యాస్ కావాలని అడిగాయి.
మ.1.50

కోనసీమ రాకఎయిన గ్యాస్ యాలకేషన్ జరిగింది. ఇవి అన్ని సభకు దృష్టికి ఎందుకు తీసుకొనవస్తున్నాను అంటే దీనివల్ల ఇంప్లికేషన్సు చాలా ఉన్నాయి. ఆ నేపధ్యంలో ఎం .ఎస్.రామారావు, డైరక్టర్, కోనసీమ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆయన ఒక లెటరు వ్రాసారు. J.C.Kaseena, C.E.O., Engineering Power Systems Limited అని ఈ లెటర్లో బిగ్‌బాస్ త్రూ పి.కృష్ణప్రసాదు ద్వారా 30 బిలియన్ల ఇచ్చి దాంట్లో వివరాలు ఇచ్చారు. ఆ లెటరు మీరు ఒకసారి చూసినట్లయితే, ఆ లెటరు అందరి దగ్గర ఉన్నది. I am reading it out.

"Dear Sir,

I am glad to inform you that we have completely fulfilled the old commitment of Rs.30 millions for the Big Boss through Mr.T.K.Prasad. I have requested him to confirm the same to both of you. My father, Mr.Murthy, ex-MP is contesting for the Parliamentary election for the Teluigu Desam Party under the leadership of Mr.Chandrababu Naidu, Chief Minister from Visakhapatnam City on 11th September. I shall be available at Visakhapatnam City on 12th September to help my father in the election. You can reach me on the following numbers. Office:.... Home:... Mobile:.... In my absence please follow it up with Mr.R.K.Naroola and Mr.T.K.Prasad for getting our EOPL amendment approved from Government of Andhra Pradesh on or before 30th September which is very crucial for the project. A new Government will come into place on 7th October and we will have to start afresh with a new commitment for getting our approval.

Kind regards,

M.S.Rama Rao, Director"

ఎవరు ఈ బిగ్‌బాస్, అధ్యక్షా, సభా సమయం అంతా వృధా చేసింది ప్రతిపక్షం . గతంలో చర్చ జరిగింది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వాళ్లు it was their responsibility on that day to get it enquired into. అది మర్చిపోయారు. ఫోర్జరీ లెటరు అయితే this has been filed as an affidavit in the High Court of Singapore. It is a fact. The Government on that day accepted saying that this is an afidavit filed before the Singapore High Court. మరి ఇప్పుడు రూల్ పొజిషన్ ఏమిటి చెప్పి ఎందుకు నాకు అర్థం కావడం లేదు. ఇప్పుడు రోశయ్యగారు చెప్పారు. సభ్యుడు ఎవరైతే రైజ్ చేసినారో దాని మీద ఎంక్వైరీ జరిపించి.. if it is untrue or forged one then action can be taken against the member also. ఆ నాడు రైజ్ చేసిన సభ్యుడు ఇవాళ మీతో చేరారు. ఎస్ బాస్ అన్నారు. దీని గురించి రాద్ధాంతం చేస్తున్నారు. ఇది ఒక యాస్పెక్టు దీనివల్ల జరగబోయే నష్టాల గురించి చెబుతున్నారు. కోనసీమ, వేమగిరి,జివికె స్టేజ్ 2, గౌతమి ఇవి అన్ని కలిపి 1250 మెగావాట్సు These four companies have managed to get full linkage from GAIL without having gas supply in connivance with the Government of India in those days. మేము మా పార్టీ తరపున గతంలో గవర్నరుగారికి రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో ఒక లెటరు ఇవ్వడం జరిగింది. Specifically we mentioned about the letter. బిగ్‌బాస్ గురించి , ఎందుకు వాళ్లు బాధ్యతలు నుంచి అప్పటి ప్రభుత్వం తప్పించుకొంది నాకు అర్థం కావడం లే దు. అప్పుడే దీని మీద ఎంక్వైరీ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఈ ఇస్యూ ప్రభుత్వం రిప్లయిలో సిఐడి ఎంక్వైరీ చేస్తామని చెప్పారు. The issue is bigger than CBCID enquiry. ఈ నాలుగు కంపెనీలు గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో గ్యాస్ యాలకేషన్ ఉందని చెప్పి జివికె 2 , గౌతమి, మేము అప్పుడు గవర్నర్‌గారికి రిప్రజంటేషన్ చేయడమేకాకుండా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరుపున ఐడిబికి మేము రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. ఇవి అన్ని గ్యాస్ యాలకేషన్ లేకుండా శాంక్షన్ చేస్తున్నారు ఇది తప్పు పిపిఎలకు ఎంటర్ అవుతున్నారు, పిపిఎలు ఎంటర్ అయిన తరువాత గ్యాస్ లేదని, పవర్ జనరేషన్ లేకుండా ఫిక్సుడు కాస్టు మీద they will be taking money to the tune of Rs.1200 crores. ఇవి అన్ని దృష్టిలోపెట్టుకోకుండా మేము గవర్నర్‌గారికి ఇచ్చిన రిప్రజంటేషన్ కాని ఐడిబికి ఇచ్చిన రిప్రజంటేషన్ కాని ఇవి అన్ని ప్రక్కన పెట్టి వారు అధికారంలో ఉన్నప్పుడు 4కంపెనీల పిపిఎ అయిపోయింది . ఇవాళ ఈ 4 కంపెనీల వాళ్లు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి విద్యుత్ ఉత్పాదన చేస్తున్నాము మేము ఫిక్సుడు కాస్టు ఇవ్వండి అంటే what is the fate of APTRANSCO? మీ ద్వారా అడుగుతున్నాను. My feeling is-- ప్రభుత్వం సిబిసిఐడి వద్దు సిబిఐ ఎంక్వైరీకి పోతే ఈ మొత్తం ఇస్యూ బయటకు రాదు. Who is the Big Boss? నిర్ధారించి ఈ లెటరు ఫోర్జిరిదా? ఒర్జినలా and has it been filed in the High Court of Singapore? ఆ కేసు ఏమైనది నిజంగా డబ్బులు పేచేసి వుంటే what action has to be taken against the company Director who took the money? దీని మీద చర్చ తీసుకోవాలి. బిగ్‌బాస్ ఎవరు? డబ్బులు రామారావు ఇచ్చిన విషయం వాస్తవమా? ఈ లెటరు వాస్తవమా? ఒక యాంగిల్, 2వ యాంగిల్ అప్పుడు ప్రభుత్వం చేసిన నిర్వాహకం ఇవాళ కోనసీమ, వేమగిరి, జివికె 2, గౌతమి, ఈ 4 కంపెనీలు పిపిఎలు అయినప్పుడు పవర్ ఉత్పత్తి చేసే పరిస్థితులు ఉన్నాయా? గ్యాస్ యాలకేషన్ లేకుండా విద్యుచ్ఛక్తి ఉత్పాదన లేకుండా ఫిక్సుడు కాస్టు డబ్బులు తీసుకోవాలని ఆలోచనతో ఉన్నారా? ఇట్లా గ్యాస్

యాలకేషన్ కాని ఈ లెటరు ఇంటెంటు విషయంలో కాని ఇవి అన్ని రావాలంటే సిబిఐ ఎంక్వైరీ ఖచ్చితంగా రావాలి. This needs enquiry by CBI and not by CBCID. The implications of the decision of the then Government are far-reaching. దయచేసి ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని దీని వెనుక ఎవరు ఉన్నారు. ఎందుకు తప్పులు జరిగాయి, చేయవలసిన అవసరం వున్నది అందుకని I request the Government through you to order for CBI enquiry.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, కొంత డిస్కషన్‌లోకి పోయేముందు ఈ రోజు సభలో చాలా జరిగింది. ఈసభలో సభ్యులు తమ దృష్టిని ఆకర్షించే ప్రయత్నంలో రకరకాలుగా చేస్తూవుంటాము. మాటలు రాని బిడ్డ ఆకలి వేస్తే ఏడ్చి తల్లిదృష్టిని ఆకర్షిస్తుంది. మాటలు వచ్చిన బిడ్డా తల్లిని విసిగించి దృష్టిని ఆకర్శిస్తుంది. ఇక్కడ కూడా అడ్డు వస్తే ఎట్లా? నేను అడిగేది ఏమిటంటే వారు ఒకటి చెబితే మీరు బాధ పడుతూవుంటే? బాధ పడవద్దు అని చెబుతూ వుంటే దానిని కూడా వినకపోతే ఎట్లా?
మ.2.00

సర్, మాటలు వచ్చిన బిడ్డ ఒక్కోసారి విసిగించినా తల్లి దృష్టిని ఆకర్షిస్తుంది. మేము కూడా అదే ప్రాసెస్‌లో ఉన్నాము. మైక్ రావాలనే ఉద్దేశ్యంతో రకరకాల ప్రయత్నాలు చేస్తాము, మిమ్మల్ని బాధించాలనే ఉద్దేశ్యం ఎంతమాత్రం లేదు. కేవలం మీ దృష్టిని ఆకర్షించాలనే ఆరాటం తప్ప వేరేది కాదు. సందర్భం వచ్చింది కాబట్టి, మైక్ ఇచ్చారు కాబట్టి చెబుతున్నాను. మరల మరల చెప్పుకునే అవకాశాలు మాకు దొరకవు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆవేశం, ఆవేదన ఎక్కువగా ఉంటాయి. అధికారపక్షం వాటిని సహించి ముందుకుపోవాలి. ఎంతోమంది మంత్రులు ఉన్నారు. నేను సబ్జెక్ట్‌లోకి పోవటంలేదు. ఎక్కడా కాంట్రవర్సీలోకి పోను. ఇక్కడ మంత్రులుగా ఉన్నవారు బూట్లు నాకాలన్నారు, తిట్టారు. బూట్లు నాకినవారు ఇక్కడ ఉన్నారన్నారు. అయినా మేము పట్టించుకోలేదు. ఈ రకమైన ధోరణి సరైనది కాదు. మనం కరెక్ట్‌గా పోవటంలేదు. డెమొక్రసీని స్ట్రెంగ్థెన్ చేయటంలో ప్రతిపక్షానికి ఒక రైట్ ఉంది.

(అంతరాయం)

దయచేసి మీరు ఇప్పుడైనా రన్నింగ్ కామెంట్రీ ఆపితే మంచిది. సభ్యులగురించి మాట్లాడినప్పుడు కూడా రన్నింగ్ కామెంట్రీ చెబితే ఎట్లా?

MR. SPEAKER: Kesavgaru, let us get into the subject.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, నిన్న పేపర్లో సోమనాథ్ ఛటర్జీగారి కామెంట్ ఒకటి చూశాను. అద్వానీగారు ఎప్పుడు లేచి నుంచున్నా మైక్ ఇస్తాను, వారు ఎంతసేపు మాట్లాడినా కంటిన్యూ చేస్తున్నానని వారు చెప్పారు. That is the respect Indian democracy has given to the opposition. ఈ హౌస్‌లో కూడా అదే జరుగుతుందని ఆశిస్తున్నాను. మనందరం డెమొక్రసీలో ఉన్నాము. డెమొక్రసీని స్ట్రెంగ్థెన్ చేస్తామని సభా నాయకులు ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాకపోతే మనమేమైనా పొరపాటున guided democracy with captive audience వైపు వెళుతున్నామనేటువంటి ఒక భయం కలుగుతుంది. దయచేసి అట్లా జరగనీయకూడదని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: అటువంటి అప్రెహెన్షన్స్ పెట్టుకోకండి. The House is well run as per the rules and procedure.

SRI P. KESAV: Thank you. మీ మీద మాకు పూర్తి నమ్మకం ఉంది. సర్, మీకు తప్ప మేమెవరికీ చెప్పుకోలేము కాబట్టి చెప్పుకుంటున్నాము. దయచేసి స్పీకర్‌గారితో మనసు విప్పి మాట్లాడనీయండి. మరల మరల నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈరోజు నేను ఈ సభలో ఉండవచ్చు, రేపు ఈ సభలో ఉండకుండా బయట ఉండవచ్చు. తమరు ఈరోజు ఛైర్‌లో ఉండవచ్చు,

రేపు పార్లమెంట్‌లో ఉండవచ్చు. People may come and go, individual may come and go, but the tradition, the practices, the system have to be respected. They have to be upheld. They have to be continued. ఎందుకు చెబుతున్నానంటే టెక్నికాలిటీస్ మీద ఈ సభా సమయం గంటసేపు వృథా అయినదనే భావనలో చాలామంది ఉన్నారు. నేను తమరిని రూలింగ్ ఇవ్వమని అడిగాము. తెలుసుకోవాల్సిన బాధ్యత మాకు ఉంది. టెక్నికాలిటీస్ మీద ఈ సభా సమయం వృథా అయినదా, లేదా అనేది మీకు చెప్పాముగాని వేరేది కాదు. దయచేసి మమ్మల్ని మీరు పొరపాటుగా ఎక్కడా అర్థంచేసుకోవద్దు.

MR. SPEAKER: Kesavgaru, I really appreciate you. సభ రూల్స్ అండ్ ప్రొసీజర్స్ ప్రకారం నడవటానికి అందరూ కోఆపరేట్ చేయాలనే మాట మీరు చెప్పారు. I really appreciate you for that suggestion.

శ్రీ పి. కేశవ్: సభలో టెక్నికాలిటీస్ మీద సమయం వేస్ట్ అయినదని అంటుంటే, ''అవలేదనుకుంటాను, తెలుసుకునే ప్రయత్నం జరుగుతోంది'' అని తమరి దృష్టికి తీసుకువచ్చాను. నేను కాస్త ఎక్కువగా మాట్లాడితే అన్ని వైపులనుండీ ఇంటర్‌ఫిరెన్స్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి సబ్జక్ట్‌లోకిపోక తప్పటంలేదు. సభలో ఎంక్వైరీస్ పర్వం కొనసాగుతోంది. ఈ 30 రోజుల్లో 10, 15 ఎంక్వైరీలు వేశారు. దానికేమీ బాధలేదు. ఈ ఎంక్వైరీస్ కూడా ముందే ఆర్డర్ చేశారు కాబట్టి మాకు డిమాండ్ చేసే బాధ తగ్గించారు. అయినదానికి, కానిదానికి ; అడిగినదానికి, అడగనిదానికి విచారణలు వేస్తూనే పోయాము. రేపొద్దున ఏ స్థితికి పోతామంటే వేసిన విచారణ లు సమర్థవంతంగా జరుగుతున్నాయో, లేదో చూడటానికి మరొక విచారణ కూడా వెయ్యవచ్చు. అయినా ఫర్వాలేదు. ప్రభుత్వం ఏదైనా ఒక dubious record of putting more enquiriesకు వెళ్లాలన్నా మాకు అభ్యంతరం లేదు.

(అంతరాయం)

I am not yielding. When they get their turn, they can speak. మీరు ఇవ్వండి. ఇంత మంచి మాటలు చెబుతుంటే కూడా వినటానికి సిద్ధంగా లేరు. మా మీద విచారణలు మేము స్వాగతిస్తున్నామంటే కూడా మీరు హర్షించలేకపోతున్నారు. వింటే అర్థమౌతుంది. అంత తొందరపాటు ఎందుకు? వినండి. రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ చాలా విషయాలు లేవనెత్తారు. 304 క్రింద గతంలో కూడా ఈ సభలో చర్చ జరిగింది. అయితే ప్రధానంగా లెటర్ ఉందా, లేదా; నిజమా, కాదా అనే విషయంపై తమరు రూలింగ్ ఇచ్చారు, చర్చకు వచ్చింది. ఉన్నటువంటి లెటర్ కూడా ఏ లెటర్? ఫోటోస్టాట్ ఉందా, ఫాక్స్ ఉందా? అదేదో ఒక లెటర్ సభ్యులు చదివి విన్పించారు. ఈరోజు ప్రభుత్వం ఒక రిప్లై ఇచ్చింది. నాకెక్కడా అదనపు సమాచారం లేదు. కొద్ది మాత్రమే దొరికింది. నేనేమి మాట్లాడినా కూడా ప్రభుత్వం ఇచ్చిన సమాచారం మేరకే మాట్లాడాలి. ఏ లెటర్ ఆధారంగా అయితే, ఏ ఫోటో కాపీనో లేక ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్ అనబడుతున్న లెటర్, డాక్యుమెంట్‌ను చూపి మనం చర్చ జరుపుతున్నామో ఆ లెటర్ తారీఖు ఇంగ్లీష్ నోట్‌లో 25-8-99 అని ఉంది. తెలుగులో ఆ తారీఖు 22-8-99 అని ఉంది. ఈ రెండూ ఒకే లెటరా లేక రెండూ వేర్వేరు లెటర్లా?

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్: దయచేసి వింటే సబ్జక్ట్ తెలుస్తుంది. ఇక్కడ more loyal than the king అయిపోతున్నారు. కేబినెట్ ఎక్స్‌పాన్షన్ అయ్యేదాకా ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే అందరూ వీరావేశం చూపిస్తారు. వారు అటు పోగానే నిశ్శబ్దంగా బయటకు వెళ్లి కూర్చుంటున్నారు. అయ్యా, మాకు క్రొత్తగా పోయేదేమీ లేదు, ఇక్కడకు వచ్చి కూర్చున్నాము. వీరంతా more loyal than the king. రెండవ విషయం ఏమంటే ఇంగ్లీష్ నోట్‌లో 25-8-1999 అని, తెలుగు నోట్‌లో 22-8-1999 అని ఉంది. ఈ నోట్ ప్రభుత్వం ఇచ్చినది, నేను చెప్పేది కాదు. మీరు ఏ లెటర్స్‌గురించి మాట్లాడుతున్నారు? ఇవి రెండూ ఒకే లెటర్సా లేక వేర్వేరు లెటర్స్ ఏమైనా ఉన్నాయా అనేది చెబితే నేను కంటిన్యూ చేయటానికి అవకాశం ఉంటుంది. చర్చ జరిగిన తేదీగురించి

నోట్‌లో ఏమి చెబుతున్నారంటే, "It may be recalled that on 29th September, 2003 discussions took place in this House" అని అన్నారు. 29 సెప్టెంబర్ నాడు నిజంగా ఈ సభలో చర్చ జరిగిందా, లేదా అనేది కూడా తెలియాలి. ఈనాడు విచారణ వేయాలనే తొందరలో సరైన, సమగ్రమైన ఇన్ఫర్మేషన్ లేకుండా ఏదో ఒకటి ఈ సభముందు పెట్టాలి, ఈ సభ అయ్యేలోపు బురదచల్లాలనే ఆలోచనతో ప్రభుత్వం పెట్టినట్లు ఉన్నది. ఆ రెండు లెటర్స్‌గురించి మాకేదైనా వివరణ ఇస్తే నేను కంటిన్యూ చేస్తాను.

శ్రీ కె. రోశయ్య: వారు చెప్పేదంతా చెప్పమనండి. నేను రిప్లై చెప్పేప్పుడు చెబుతాను.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, నేను అడిగేది అది కాదు. సర్, నేను 1, 2, 3 విషయాలు మాట్లాడటాను. రామకృష్ణుడుగారు సభముందు పెట్టిన విషయమై మిమ్మల్ని అడిగారు. మీరు శాటిస్‌ఫై అయ్యారా, లేదా అని అడిగారు. మీరు రూలింగ్ ఇచ్చారు, మేము ఆనర్ చేస్తున్నాము. రోశయ్యగారు మాట్లాడుతూ అథెంటిసిటి గురించి మనం ఎంక్వైరీ చేద్దామని అన్నారు. దానిగురించి నేను చర్చ చేయలేదు. 25వ తేదీ వ్రాసిన లెటర్ కరెక్టా లేక 22వ తేదీ వ్రాసిన లెటర్ కరెక్టా? రెండూ ఒకటేనా లేక వేర్వేరా? గవర్నమెంట్ సభముందు పెట్టినదాని గురించి నేను అడిగితే కూడా చెప్పకుండా నన్ను మాట్లాడమంటే నేనేమి మాట్లాడతాను?

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, ఇంగ్లీష్ వెర్షన్ మరియు తెలుగు వెర్షన్‌ల డేట్స్‌లో వేరియేషన్ ఉందని అంటున్నారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను ప్రకటన చేయబోయేప్పుడే ఈ కరెక్షన్ చెప్పాలని అనుకున్నాను. Discussion on Big Boss issue took place in the assembly on 25th September, 2003, not on 29th September, 2003. This was errneously typed. 25, సెప్టెంబర్‌గా దయచేసి కరెక్ట్ చేసుకోవాలి. ఇంగ్లీష్ స్టేట్‌మెంట్‌లో పేజ్ నంబర్ 2, లాస్ట్ పేరాగ్రాఫ్ ఫస్ట్ సెంటెన్స్‌లో, "it may be recalled that on 29th September" అని ఉంది. That is wrong, it is 25th September. నేను కరెక్ట్ చేసుకుని పెట్టుకున్నాను. నేను ఇందాక ఏమన్నానంటే మీ ప్రసంగం అయిన తరువాత నేను కరెక్ట్‌చేసి చెబుతానని చెప్పాను. 25, సెప్టెంబర్‌గా కరెక్ట్‌చేసి పెట్టుకుని నేను బిగినింగ్‌లోనే, before making a statement, ఈ కరెక్షన్స్ చెప్పాలని అనుకున్నాను. 25th September, 2003 is correct.

శ్రీ పి. కేశవ్: లెటర్ డేట్స్‌గురించి అడిగాను. అవి రెండు లెటర్సా లేక ఒక లెటరా?

మ.**2.10**

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, నా పాయింట్‌ఆఫ్ సబ్‌మిషన్ ఏమిటంటే ప్రభుత్వం సభలో ఒక స్టేట్‌మెంట్‌ను పెట్టే సందర్భంలో ఆ స్టేట్‌మెంటుకు సంబంధించిన లెటర్స్ కాని , మెటీరియల్ కాని దానితో పాటే హౌస్‌లో పెట్టాలి. ఈ స్టేట్‌మెంటును హౌస్‌లో పెట్టి నాలుగురోజులైంది. నాలుగు రోజులైనప్పటికీ ఆ స్టేట్‌మెంటుకు సంబంధించిన లెటర్స్ సభలో పెట్టలేదు, దానిలో కరెక్షన్స్ గురించి కూడా చెప్పలేదు.ఇంకా డిబేట్ మొదలయ్యే ముందైనా చెప్పలేదు. దానిపై డిబేట్ జరుగుతున్న సందర్భంలో, అదీ మెంబర్ పాయింటౌట్ చేసిన తరువాత ఇప్పుడు చెప్పడమనేది కరెక్ట్ కాదు. జనరల్‌గా ఇలాంటి మిస్టేక్స్ అప్పుడప్పుడూ జరుగుతుంటాయి. కాని ఇక ముందైనా ఇలాంటి మిస్టేక్స్ జరగకుండా చూసుకుంటే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రామకృష్ణుడు గారి సలహాకు ధన్యవాదాలు. నేను మామూలుగా సభ ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నప్పుడు నేనే లేచి before I rise, ఈ కరెక్షన్స్ వున్నాయండీ, ఈ తప్పులున్నాయండీ అని చెప్పేవాణ్ణే. అంతే కాని

నాలుగురోజుల నుండి వస్తూ వుంటే ఒక రోజో, ఇంకొక రోజో మధ్యలో ఇంటర్‌వీన్ అయ్యి ఈ కరెక్షన్స్ వున్నాయండీ, ఈ తప్పులున్నాయండీ అని వాటిని కరెక్ట్ చేసుకొమ్మని మీరు కూడా చెప్పివుండరనుకుంటాను.

SRI P. KESAV : Sir, the whole statement of the Government is based on a letter, original or forged. కాని మీరు రెండూ ఇచ్చారు. దానిపైనమేము మాట్లాడుతున్నాను. Then there are two letters which have been referred. ఇంగ్లీష్ వర్షన్‌లో ఒకటుంది. తెలుగు వర్షన్‌లో ఒకటుంది. దేనిని ఆధారంగా చేసుకొని మాట్లాడాలి? ఒక లెటర్ ఆధారంగా మాట్లాడారా? లేక రెండో లెటర్ ఆధారంగా మాట్లాడారా? అసలు లెటర్ ఇచ్చారా? ఒకటే వుందా? ఏ లెటర్‌లో ఏ సబ్జెక్ట్ వుందో సభ్యులు మాట్లాడారు. అందుకనే దానిని చదివి వినిపించమని చెప్పాను.

శ్రీ కె. రోశయ్య: మీరు ఏ లెటర్స్ గురించి డిస్కస్ చేస్తున్నారో ఆ letter dated 25th August. దానిని తెలుగులో ట్రాన్స్‌లేట్ చేసేటప్పుడు టైపింగ్‌లో జరిగిన తప్పే తప్ప ఇంగ్లీష్‌లో వున్న లెటర్‌లో 25 th అని వుంది. నేను ఇందాక చదివి వినిపించాను. మీకు కావాలంటే ఒక కాపీ ఇస్తాను. ఆ letter dated 25th August,1999. మీ దగ్గర కూడా వుండి వుంటుంది.

శ్రీ పి. కేశవ్: సర్, నేను అడిగేది ఏమిటంటే…పెద్దలు రోశయ్య గారు కన్‌ఫ్యూజన్‌లో వున్నారు కాబట్టి చెప్పలేకపోతున్నారు. దానికి నేను ఏమీ అనుకోవడం లేదు. పెద్దలు వారికున్న మెమరీ పవర్ గురించి నేను ఆలోచించుకోవలసిన అవసరముంది. వారికి 83 ఏళ్ల వయసులో కూడా ఎనార్మస్ మెమరీ పవర్ వుంది కాబట్టి దాని గురించి నేను ఏమీ అనడం లేదు. చిన్నప్పటి ఇష్యూస్ గురించి కూడా వారు రెఫర్ చేస్తున్నారు. I really, appreciate his memory power.

శ్రీ కె. రోశయ్య: నా వయసు మరీ 83 ఏళ్లకు పెంచమాకండీ. అంత లేదు. ఇంకా కొన్నేళ్లు పోతే కాని 83 రాదు……

శ్రీ పి. కేశవ్: సర్, ఇష్యూ ఏమిటంటే… వారు కన్‌ఫ్యూజన్‌లో వున్నట్లున్నారు. నేను పెద్దగా వారి గురించి మాట్లడలేదు. అయితే నాకు కూడా కన్‌ఫ్యూజన్ వచ్చింది. రెండు లెటర్లు ఏమైనా వున్నాయా అని…రెండోది నా దగ్గరుందేమో. అధ్యక్షా, నాకుఒకటే అనిపిస్తోంది. ఫస్ట్‌డే బిల్లు పెట్టినప్పుడు నేనే పాయింటౌట్ చేశాను. అప్పుడు బ్లండర్ జరిగింది.అసలు ఈ బిల్లు is to be redrafted…… అన్నాను. సరే మొదటి రోజుల్లో తెచ్చారు కాబట్టి తప్పులతో పెట్టారనుకున్నాను. ఆ రోజు మీరు ఏదైతే పెట్టారో……….

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: Sir, what is this confusion ?

శ్రీ పి. కేశవ్: You have created confusion by not putting the correct statement in the House. You have created the confusion. సర్, ఏమిటి సార్ ఇది? వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కేవలం అప్పటి గవర్నమెంటు మీద బురద చల్లాలనే ఆలోచనతో స్టేట్‌మెంట్ ఇచ్చారు అధ్యక్షా.

(అంతరాయం)

మిత్రమా, మీరు ఎంత మాట్లాడినా నేను సబ్జెక్ట్ దాటిపోయి మాట్లాడే వాణ్ణి కాదు. కేవలం సబ్జెక్ట్ గురించి మాట్లాడేవాణ్ణే.

(అంతరాయం)

సర్, అసలు నేను ఈ రోజు డేట్స్ గురించి ముందే అడిగాను. వాటి గురించి క్లారిఫై చేసినందుకు థ్యాంక్స్ చెబుతున్నాను. లెటర్స్ గురించి మాట్లాడుతున్నారు. అయితే విచారణ చేయాలన్న తొందరలో ఏదో ఒక స్టేట్‌మెంట్ సభలో పెట్టారు. బాగానే వుంది. ఈ లెటర్ ఫోటోస్టాట్ కాపీ మీద గత శాసనసభలో చర్చ జరిగింది అధ్యక్షా. నేను శాసనసభ లైబ్రరీకి వెళ్లి మొత్తం రికార్డ్స్ అన్నీ తీసుకొని చదువుకోవడం జరిగింది. ఏ ఎమ్మెల్యే అయితే ఆ లెటర్ ఈ సభ ముందు పెట్టారో ఆ రోజు కూడా ఆయన కాంట్రవర్షియల్ పద్ధతిలోనే పెట్టడం జరిగింది. పులిరాజాకు ఎయిడ్స్ వస్తుందా? అన్న విషయంపై ఏవిధంగా ప్రజలు చర్చించుకోవడం జరిగిందో అదే పద్ధతిలో అందరూ చర్చించుకునేలా బిగ్ బాస్ విషయంపై కూడా చర్చించుకునేలా చేశారు. అయితే వారు ఒక విషయం స్పష్టంగా చెప్పలేదు. అసలు ఆ పేపర్ ఒరిజనలా? నకిలీనా? ఈ విషయం తెలుసుకోవడానికి రికార్డ్స్ మొత్తం తిరగేశాను. అంతకుమించి ఆ శాసనసభ్యుణ్ణి ఏమీ అడగలేదు. ఇది ఒరిజనలా, కాదా అని మాత్రమే అడిగారు. దాదాపు ఆ శాసనసభ్యుని బాధ, మనోవేదన ఎట్లా వుందంటే ఏదో ఇక ఎలక్షన్స్ దగ్గరకు వస్తున్నాయి కాబట్టి గవర్నమెంటు మీద ఒకఅడ్వాంటేజ్ తీసుకొని గవర్నమెంట్ మీద బురద చల్లాలనే చేశారు. తరువాత ఆ శాసనసభ్యుడు మా దగ్గరకు వచ్చేశారు. అలా వచ్చినందుకే వారు బాధపడుతున్నారు. అది వేరే విషయం అనుకోండి……

(అంతరాయం)

సర్, ఈ రోజు వారి బాధంతా అదే!వాళ్ల ఇద్దరు సభ్యులు మాట్లాడింది కూడా దాని గురించే.

(అంతరాయం)

Sir, this House certainly gives us freedom of speech. మీరు ఎంత సేపు మాట్లాడితే నేను అంత సేపు సైలెంట్‌గా వుంటాను. సర్, నేను సీనియర్ శాసనసభ్యుణ్ణి కాదు. వాళ్లు అరుస్తున్నా మాట్లాడే శక్తి ఇంకా నాకు రాలేదు. కాబట్టి నేను మాట్లాడేటప్పుడు మధ్యలో మాట్లాడితే నేను సైలెంట్ అయ్యే పరిస్థితి వస్తుంది కాబట్టి దయచేసిసహకరించండి.

(అంతరాయం)

అధ్యక్షా, This House definitely gives us freedom of speech. కాని మన బాధ్యతలను విస్మరించడంలో మాత్రం ఫ్రీడం ఇవ్వదు. సర్, ఆ రోజు ఆ సభ్యుడు ఆ పేపర్‌ను సభలో పెట్టి సభ ముందు ఒక ప్రశ్న లేవనెత్తారు. ఆ రోజు ఇది అసలా, నకిలీనా అంటే గవర్నమెంట్ స్పష్టంగా అది ఫోర్జరీ డాక్యుమెంట్ అని చెప్పింది. అయితే దానికి సంబంధించి కొన్ని డిటెయిల్స్‌లోకి వెళితే వారు ఆ లేఖలో ప్రస్తావించిన అంశాల గురించిన రికార్డ్స్ అన్నీ తీసుకొని క్రోనలాజికల్ ఈవెంట్స్ అనీ పెట్టాను. అధ్యక్షా, అప్పుడు గవర్నమెంట్ డినై చేసింది.సర్, గవర్నమెంట్ చెప్పేది నిజం కాదు అబద్ధం అనుకోవచ్చు. ఆవిధంగా మీరు గవర్నమెంటుకు ఏవైనా మోటివ్స్ అట్రిబ్యూట్ చేయవచ్చు. కాని లెటర్ ఎవరైతే రాశారని చెబుతున్నారో ఆ వ్యక్తి ఎమ్.ఎస్.రామారావు అనే అయన కూడా కేటగారికల్‌గా డినై చేశారు. లెటర్ ఎవరైతే రిసీవ్ చేసుకున్నారో ఓక్‌వెల్ కంపెనీ వాళ్లు కూడా మేము రిసీవ్ చేసుకోలేదని కేటగారికల్‌గా డినై చేశారు. దాని మీద మన గౌరవసభ్యులు డి.ఎల్.రవీంద్రా రెడ్డి గారు మాట్లాడుతూ ఇది సింగపూర్ కోర్టులో వచ్చిందన్నారు. తరువాత గౌ.సభ్యులు నర్సింహయ్య గారు కూడా మాట్లాడారు. సర్, దీనిలో ఒకటి స్పష్టంగా తెలుస్తుంది. ఆ లెటర్ విషయానికి సంబంధించి అప్పుడు మూడు కంపెనీలు అందులో ఇన్‌వాల్వ్ అయ్యాయి.అందులొ ఓ.ఇ.సి. ఒకటి. అంటే ఓక్‌వెల్ ఇంజనీరింగ్ కార్పోరేషన్, ఇంకొకటి ఇ.పి. ఎస్. సి. అంటే ఎనర్జీ పవర్ సప్లై కార్పోరేషన్ మరొక టి కోనసీమ పవర్ కార్పోరేషన్. ఇందులో ఓ.ఇ.సి.,ఇ.పి.ఎస్.సి. అనేవి రెండూ విదేశీ కంపెనీలు. ఒకటి అమెరికన్ కంపెనీ, ఒకటి ఆస్ట్రేలియన్ కంపెనీ. ఒరిజినల్‌గా విదేశీ కంపెనీలైనటువంటి ఈ రెండు కంపెనీల మధ్య డిస్‌ప్యూట్ వస్తే వారిరువురూ సింగపూర్ కోర్టుకెళ్లారు. ఎందుకంటే ఆ ప్లెయింటిఫ్ సింగపూర్‌లో వుంటారు కాబట్టి సింగపూర్ కోర్టుకు వెళ్లాల్సివచ్చింది. ఆ సింగపూర్ కోర్టులో ఒక అఫిడవిట్ ఫైల్ చేశారు. ఏమని ఫైల్ చేశారంటే వారి భాగస్వామ్యం రికార్డ్స్‌లో రాసుకున్న దానికి భిన్నంగా జరిగినందుకు వాళ్లు కోర్టుకు వెళ్లాల్సివచ్చింది. భాగస్వామ్యం రికార్డ్స్‌లో రాసుకున్నదేమంటే ఆంధ్రప్రదేశ్‌లో స్టార్ట్ చేయబోయే పవర్ ప్రాజెక్టులో తొమ్మిది కోట్ల రూపాయలు ఈ రకంగా, ఈ రకంగా వాటాలు

వేసుకుందామన్న పద్ధతిలో వారి బాధ్యతలు ఇవీ అని రాసుకున్నారు. తరువాత అది హైకోర్టులోకి వచ్చి చర్చ జరిగింది. ఎవరైతే పెటర్ రాశారని చెప్పారో ఆ ఎమ్.ఎస్.రామారావు ఫస్ట్ టైమ్ ఆ లెటర్‌ను ఎప్పుడు చూశారంటే........ ఇదంతా కోర్టు ప్రొసీడింగ్స్‌లో వుంది సర్ . నేను కొత్తగా చెబుతున్నది కాదు. ఆయన హైకోర్టులోనికి వెళ్లినప్పుడు దీనికి సంబంధం లేనివ్యక్తి , ఎవరో ఒక థర్డ్ పర్సన్ ఆ డాక్యుమెంట్‌ను అక్కడ పెట్టారు. మూడు కోట్ల రూపాయలు బిగ్ బాస్‌కు ఇచ్చాము, కాబట్టి ఆ డబ్బును మీరు మీ అకౌంట్‌లోనుండి వేసుకొమ్మని ఆ డాక్యుమెంట్‌లో వుంది. ఇమీడియట్‌గా దీనిని కోర్టులో ఒక ఎగ్జిబిట్‌గా పెట్టినప్పుడు వారు షాక్ అయ్యారు. అలా షాక్ అయిన తరువాత దీనితో మాకు సంబంధం లేదని రాసిన వ్యక్తి అన్నారు. ఎవరైతే రిసీవ్ చేసుకున్నారని చెబుతున్నారో ఆ వ్యక్తి నాకు అది అందనేలేదని చెప్పారు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగిన వివాదం . దీనిలో రాసిన వ్యక్తి, రిసీవ్ చేసుకున్న వ్యక్తి డినై చేశారు. అయినా దీని గురించి సభ చర్చిస్తున్నదంటే............ అది వేరే సంగతి. దాని ప్రయోజనాలు వేరే వున్నాయి. ఆశించిన ప్రయోజనాలు లభిస్తాయా లేదా అన్నది తరువాత కాని తెలియదు. ఆ డాక్యుమెంట్‌ను ఒక టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌కు రెఫర్ చేశారు. అధ్యక్షా, ఆ టెక్నికల్ ఎక్స్‌పర్ట్ ఏమి చెప్పారంటే...... ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌గవర్నమెంటు చెప్పిందా, ఇంకొకరు చెప్పారా అన్న విషయం పక్కన పెడదా ము. లేకపోతే నేను చెప్పేదే నమ్మాల్సిన అవసరం లేదు. ఇంటర్నేషనల్ బ్యూరో ఆఫ్ క్వశ్చన్ డాక్యుమెంట్ అనేవారు ఏమి చెప్పారంటే........ అధ్యక్షా, మొత్తం కంటెంట్ చాలా వుంది.

మ.**2.20**

Sir, letter dated 25th August, 1999. " provides a strong prima facie evidence of having been forged, not written by the writer, appears to be a free hand forgery." ఆ టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌కి కూడా ఒక ఫోటోస్టాట్ కాపీనే ఇచ్చారు. ఒర్జినల్ వుంటే గవర్నమెంట్ ఎవాల్యుయేట్ చేస్తే బాగుంటుంది. టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కూడా ఏమన్నారంటే, at present, the report is based on a Xerox copy. Original copy is required. సార్, టెక్నికల్ స్క్రుటినీ అయిపో యింది . ఈ వివాదం హైకోర్టులో ఉన్నపుడు ఏమి జరిగిందో ఒకసారి తెలుసుకుందాం . అసలు హైకోర్టుకు ఈ డాక్యుమెంట్ ఎందుకు వచ్చిందో తెలుసుకుందాం . The agreement was orally made in between the parties of KPCL and BPL and the plaintiff 's office , i.,e., (Oakwell Company, Singapore) on 15th July, 1999, oral agreement. Sir, the terms of oral agreement as follows : " At the request of Plaintiff the BPL group agreed to make payments to various creditors and plaintiff in Andhra Pradesh of a sum of rupees thirty million Indian rupees. Such payment was to be made for and on behalf of plaintiff." By 25th Augut, 1999, Mr. Rama Rao, Managing Director of KPCL informed the parties that the amount has been duly paid. ఈ లెటర్ ద్వారా డబ్బు ఇవ్వాలని, ఇచ్చారన్నారు. ఈ డబ్బు ఎవరికి ఇవ్వమని ఉంది ఈ అగ్రిమెంటులో . క్రెడిటర్స్ ఎవరో తెలుసుకోవాలి. డబ్బు ఇచ్చిన వాళ్లను క్రెడిటర్స్ అంటారు, this is a defined term. క్రెడిటర్స్‌కు రూ.3కోట్లు చెల్లించండని చెప్పి అగ్రిమెంటు అయిందన్నది ఆ హైకోర్టులో వేశారు. ఆ క్రెడిటర్‌కి రూ. 3కోట్లు చెల్లించానని ఈ ఎండి గారు లెటర్ వ్రాశారని ఒక ఫోర్జ్డ్ డాక్యు మెంటును పెట్టారు. ఇది మూడు కంపెనీల మధ్య వివాదం . ఆంధ్రప్రదేశ్ కంపెనీకి సంబంధం లేదు. రెండు విదేశీ కంపెనీలు ఒకరికొకరు పోటీ చేసే విషయంలో వాళ్లు ఆంధ్రప్రదేశ్ కంపెనీ లెటర్‌ను రెఫర్ చేశారు. ఇది కూడా కేవలం అఫిడవిట్, కోర్టు జడ్జి మెంటు కాదు. దీన్ని ఒక కక్షిదారుడు తన వాదనను వినిపించే భాగంలో ఫైల్ చేశాడు. ఈ ఓక్వెల్ ప్లస్ కోనసీమ వాళ్లను పిలి పించి అక్కడ అడిగినపుడు they expressed their shock. this is the court proceedings. They expressed shock over the document saying that it has never been either written by them or received by them. వ్రాసి నవాడు వ్రాయలేదంటున్నాడు, రిసీవ్ చేసుకున్నవాడు రిసీవ్ చేసుకోలేదంటున్నాడు, టెక్నికల్ ఎక్స్‌పర్ట్ ఇది ఫోర్జరీ డాక్యుమెంటని అంటున్నాడు. ఇదంతా అయిపోయిన తర్వాత హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. ఆ డాక్యుమెంటు తప్పు అని తేల్చేసింది. దాని మీద మళ్లీ సింగపూర్‌లో సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లారు. అక్కడ వాదప్రతివాదనలు, టెక్నికల్ స్క్రుటినీ ఇవన్నీ జరిగిన తర్వాత సుప్రీంకోర్టు కేసును తోసిపుచ్చి నిజాలను నిగ్గు తేల్చింది. ఇది ఫోర్జరీ డాక్యుమెంట్, దీన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం లేదని చెప్పి వీళ్లకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. న్యాయస్థానం ఎక్కడ వున్నా న్యాయస్థానమే. ఇది ఒక ఫోర్జరీ

డాక్యుమెంటనీ టెక్నికల్ స్క్రుటినీలో తేలిపోయింది, జుడీషియల్ స్క్రుటినీలో అదే విధంగా తేలింది. వ్రాసిన వాడు వ్రాయ లేదంటున్నాడు, రిసీవ్ చేసుకున్న వాడు రిసీవ్ చేసుకోలేదంటున్నాడు. కాని ఇక్కడ మాత్రం చాలామందికి ఆ లెటర్ మీద కన్‌సర్న్ వుంది. I really appreciate. ఆమాత్రం కన్‌సర్న్ వుండాలి, ఎందుకంటే ఆ బిగ్ బాస్ ఎవరన్నది, ఎవరిమీదైనా బురద జల్లడానికి ఉపయోగపడుతుంది కాబట్టి ఆ మాత్రం కన్‌సర్న్ వుండవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, వారు ఆరోజు ఇచ్చిన ప్రెస్ నోట్‌ను కూడా తీసుకున్నాను. ఎందుకంటే మాట్లాడే ముందు కొంచెం సబ్జెక్ట్ వుంటే అలాగైనా అవకాశం ఇస్తారని. ఆరోజు సభలో జరిగిన దాని మీద wild and baseles allegtions in the august House on the veracity of letter proposed to have written by the company. At the outset we make it clear explicitly that such a letter has originated from our company and obviously the work of mischievous, by unscrupulous and vested interests. ఈ vested interest ఏమిటో చూడాలి. The Company came to learn about this when the letter was exhibited in the court proceedings and clarified that no such letter was issued or even received by the Oakwell Engineering Company. So, forensic expert స్క్రుటినీ కూడా అయిపోయింది. ఆరోజు సభలో ఎంఎల్ఏ గారు కూడా ఇది ఇచ్చారు, చేశారు, నా దగ్గర ఆధారం వుందని సీరియస్‌గా చెప్పినట్లు ఎక్కడా లేదు. 20, 25 పేజీలలో రకరకాల చర్చల్లో వచ్చింది, డైరెక్ట్‌గా దీని మీద రాలేదు, వేరే చర్చ జరుగుతూ వచ్చింది. దీంట్లో ఒకే ఒక్కటి కోట్ చేశారు. సృష్టించిందెవరు, అసలీదా, నకిలీదా, బిగ్‌బాస్ ఎవరు, వెరిఫై చేయండి – మొత్తం కాంటెంట్ చూస్తే వారి ఫైనల్ డిమాండ్ ఇది. బిగ్‌బాస్ ఎవరో తెలుసుకోవాలనే ఇంట్రస్ట్ అందరికీ వుంది. అందులో తప్పు లేదు. ఆరోజు ఎలక్షన్స్ వున్నాయి కాబట్టి ఎలక్షన్స్ ముందు ఎవరైనా దాన్ని సృష్టించి వుండవచ్చు. దాంట్లోకి మనం పోనవసరం లేదు. ఆ లెటర్ కూడా చాలా స్పష్టంగా వ్రాసినట్లు నాకిపుడు వారు చదువుతున్నపుడు అర్థం అయింది. Towards their old commitments అన్నట్లుగా వ్రాశారు. వారు చెబుతున్నపుడు నోట్ చేసుకున్నాను సార్ . 25 వ తేదీకి ముందున్న కమిట్‌మెంట్స్‌కు మాత్రమే ఇది పే చేశామని, అంటే 25 కు ముందు ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందా లేదా అన్నది చూస్తే, రూ. 3కోట్లు ఎవరికి చెల్లించారన్నది తెలుసుకునే అవకాశం వస్తుంది. నేను రవీందర్ రెడ్డి గారితో చాలా విషయాలలో ఏకీభవిస్తున్నాను. వారు చాలా విషయాలు రీజనబుల్‌గా మాట్లాడతారు. సభ లోపల, బయట కూడా ఒక్కొక్కసారి దాదాపు ఏకీభవిస్తారు. వారు మాట్లాడుతూ చాలా grave concern to the State express చేశారు. ఎందుకంటే ఆరోజు తీసుకున్న నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెటేస్తుందని చెప్పారు. Really, it is a grave concern. We should really think about it. Because, వారు చెప్పినట్లు నిజంగా ఏదైనా జరిగి టారిఫ్ పెంచి వుంటే రేపు పొద్దున వేలాది కోట్లు, ఎన్‌రాన్‌లో ఇచ్చినట్లు రూ. 20 కోట్లు ఇచ్చే పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ లేదు. I definitely agree with him. అసలు వీళ్లకు ఎంత ఇచ్చామో ఒకసారి సమీక్ష చేద్దాం . 89–94లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు జివికె, స్పెక్ట్రమ్ మొదలైన రెండు, మూడు కంపెనీలకు ఇచ్చారు. మనం వాళ్లకు ఎంత టారిఫ్ కు ఇచ్చాం, ఈ కంపెనీలకు ఎంత టారిఫ్‌కు ఇచ్చాం చూస్తే తెలుస్తుంది. వీళ్లకు 94 పైసలకు ఆరోజు ఇచ్చారు. గత ప్రభుత్వం ఏమి చేసిందంటే , మీరు 94 పైసలకు ఇస్తే తప్పు మీదగ్గర ప్రభుత్వం కొనుగోలు చేయదని అన్నారు. ఒర్జినల్‌గా వీళ్ల అప్లికేషన్ పెట్టుకున్నపుడు రూ. 1.60 పైసలకు ప్రాజెక్టు అప్రూవ్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే జివికె, స్పెక్ట్రమ్ కంపెనీలకు ఇచ్చారు, అయితే ప్రైస్‌కు సంబంధించి అది కరెక్టో కాదో తెలియదు, ఏమైనా వుంటే క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ః సభ్యునికి ఈ విషయంలో చాలా తక్కువ నాలెడ్జ్ వుందని అనుకుంటున్నాను. జివికె, స్పెక్ట్రమ్ వాళ్లకు రేట్లు ఎప్పుడు ఫైనలైజ్ చేశారు, వారు ఎపుడు గ్రిడ్‌లో ఎంటర్ అయ్యారనే విషయం కూడా చెబితే కొంచెం అర్థం అవుతుంది. 1989–94 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే ఇచ్చారని అంటున్నారు. This is totally distorting the facts.

శ్రీ పి. కేశవ్ ః If I am wrong, I stand to be corrected. నేను స్పష్టంగా ముందే చెప్పాను, నాకు ఈ సబ్జెక్ట్‌లో పూర్తి అవగాహన లేదు. (కాంగ్రెస్ సభ్యుల నుంచి నవ్వులు) అయితే మీకు చెప్పేంత సమాచారం మాత్రం నాదగ్గర వుంది, అంత

తెలిసి కూడా వుంది.   వాళ్లు ఎప్పుడు గ్రిడ్‌లోకి వచ్చారు, ఎప్పుడు రేట్లు ఫైనలైజ్ చేశారనే విషయంపై సభలో చర్చపెడితే మాట్లా డుదాం .   నాకు గుర్తున్న వరకు రోశయ్యగారు పవర్ మినిష్టర్‌గా వున్నపుడు జివికె విషయం ఫైనలైజ్ చేశారని అనుకుంటున్నాను. I am only referring to it. వారు క్లారిఫై చేస్తే I stand to corrected.

శ్రీ కె. రోశయ్య ః  అధ్యక్షా, మెంబర్ మాట్లాడినపుడు, ప్రత్యేకంగా ఒక మనిషి పేరు చెప్పినపుడు వెరిఫై చేసుకుని మాట్లా డడం మంచిది.   Please, correct yourself. నేను ఆరోజు పవర్ మినిష్టర్‌గా లేను.   మీకు తెలియకుంటే ఎదుటివారి మీద ఇలాంటి నింద  వేసి ఆ నింద నుంచి బయటపడదామనే ప్రయత్నం చేయకండి.

శ్రీ పి. కేశవ్ ః  అన్యాయంగా నిందలు వేయడం అపచారం అధ్యక్షా .   అలాంటి ఆలోచన నాకేమీ లేదు.   I stand to be corrected అని ముందే చెప్పాను.   నేను పాలిటిక్స్ కు కొత్త.   ఆరోజున్నది మాత్రం కాంగ్రెస్ గవర్నమెంట్.   జివికె విషయం ఫైన లైజ్ అయింది కాంగ్రెస్ గవర్నమెంటులోనే, to that much, I can say.

మ.2.30

కాంగ్రెసు ప్రభుత్వంలో జివికె ఫైనలైజ్ అయింది.   అంతవరకు స్పష్టంగా చెప్పగలను.     ఫైనల్‌గా రవీంద్రా రెడ్డిగారు మాట్లాడుతూ చాలా గ్రేవ్ కన్‌సర్న్ ఎక్స్‌ప్రెస్ చేశారు.    ఈ కంపెనీకి ఇచ్చిన రేట్లు పొరపాటు పడితే ఆంధ్ర రాష్ట్రం అంధకారంలో పడుతుంది.   పవర్ టారిఫ్స్ మొత్తం ఓవరాల్‌గా  లోయెస్ట్ ఉన్న కంపెనీలలో  ఇది కూడా ఒకటి.   ప్రత్యేకంగా బెనిఫిట్స్ ఏమైనా చేసిందా అని చూస్తే మెయిన్ కన్‌సర్న్ ఫిక్స్డ్ ఛార్జెస్,  రెన్యువబుల్ ఛార్జెస్ ఏమిటి?    ఈ కోనసీమ   పవర్‌కు వస్తే  ఇప్పుడు రు.1.60 ఎక్కడ?  పై.90 ఎక్కడ?   ఆ విధమైన తేడాలున్నాయి.   ఆ సబ్జెక్ట్‌లోకి పోను.   ప్రభుత్వం వారికి ఏమి చేసిందనేది లేదు. వారు గ్యాస్ గురించి రిఫర్ చేశారు.    ఆంధ్ర రాష్ట్రంలో కాని భారత దేశంలో కాని  ఆ రోజు ఈ సభలో ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ బిల్ పెట్టినప్పుడు , ఆ బిల్లు మీద డిస్కషన్ ఇనిషియేట్ చేసిన  మొదటి  వ్యక్తిని నేను.   ఆరోజు సబ్జెక్ట్ రెయిజ్ చేసినప్పుడు కాంగ్రెసు వారు రెసిస్ట్ చేశారు.   నేను అడిగాను.  రిఫార్మ్స్ వద్దంటున్నారు.   మీ యూనియన్స్ కావాలంటున్నాయి.   ఒరిస్సాలో  కావాలని చాలా జరిగింది.   ఆ రిఫార్మ్స్ ఇనిషియేట్ చేసి, ప్రాసెస్‌లో వచ్చినప్పుడు ఈ ప్రయివేటు కంపెనీలు షార్ట్ జస్టేషన్ ప్రాజెక్ట్స్ తీసుకురావడం అనేది వచ్చింది.  ఆ  రిఫార్మ్స్ ప్రాసెస్ స్పీడప్ అయింది.  భారతదేశంలో గ్యాస్ బేస్డ్ పవర్ ప్రాజెక్ట్స్ ఎక్కడా లేవా? నాకు తెలుసు.  ఆ రోజు ఉన్న పరిస్థితులలో  టెండర్ బిడ్స్ చూస్తే స్పెసిఫిక్‌గా ...........

/అంతరాయం/

నేను ఇగ్నోరెంట్‌ను కాబట్టి తెలుసుకోవాలి.   టెండర్ ప్రాసెస్‌లో  ఫ్యుయెల్ అనేది టుబి డిసైడెడ్ బైది  బిడ్డర్ అని ఉందా, లేదా? మీరు ఇంటరప్ట్ చేస్తే నేను  ఉంటాను తప్ప వదిలే వాడిని కాదు.  గ్యాస్ గురించి ఆందోళన వ్యక్తం చేశారు.   ఆ డాక్యుమెంట్సులో టెండర్స్ టుబి డిసైడెడ్ బై ది బిడ్డర్ అని ఉందా, లేదా? Is it left to the bidder?  అంత గ్రేవ్ కన్‌సర్న్  అయితే we have to verify and if there is any mistake committed by the government we have to really point it out.   ఫ్యు యలా? గ్యాసా? నాఫ్తానా? ఇంకొకటా? అని కాదు.   టుబి డిసైడెడ్ బైది బిడ్డర్ అనేది చూడాలి.   ఎంతసేపు మాట్లాడినా ఆ రోజు లేవనెత్తిన ఎమ్ఎల్ఏ వాళ్ల దగ్గర ఉన్నాడు, వాళ్ల దగ్గర ఉన్నాడు అని అంటున్నారు.     మా దగ్గర చేరినందుకు బాధపడుతున్నారని అనిపించింది.  రేపు గ్యాస్ అయిపోతే ఫిక్స్డ్ ఛార్జెస్ తీసుకుంటారని చాలా బాదపడాలి.  అటువంటివి జరిగితే కరెంటు రాకుండా డబ్బులు కట్టే పరిస్థితి వచ్చిందంటే సామాన్యునికి.............

శ్రీ కె.రోశయ్యః మిత్రుడు మా దగ్గర నుండి అక్కడకు  వెళితే బాధపడుతున్నారా? అని అన్నారు.  అలా కాదు.  అతనిని నమ్మించి రాజ్యసభ సీటు ఇస్తామని మోసం చేశారని కాని,  మాకు ఎందుకు బాధ?

శ్రీ పి. కేశవ్: సభ్యుడికి తెలుసు. ఎవరి మీద బాధపడి, ఎంత బాధపెడితే ఇటు వచ్చారో మీకు వదలి వేస్తాను. I am only raising few doubts.

రవీంద్రా రెడ్డిగారు భవిష్యత్తు సినారియోను చాలా చక్కని పాయింట్ చెప్పారు. గ్యాస్ లేకుండా అయిపోతే ఈ ప్రభుత్వం చేసిన ఫిక్స్డ్ కమిట్‌మెంట్స్ వల్ల, ఏ ప్రభుత్వం చేసినా, కమిట్‌మెంట్సు వల్ల పడే ఛార్జెస్ సామాన్యుడు భారం మోయలేడు. మునిగిపోతాము. ఏదో జరిగిపోతుందని సభలో చర్చించే సాంప్రదాయం లేదు. ఈ రోజు సిబిసిఐడి ఎంక్వైరీ వేస్తామన్నారు. చాలా మంచిది. మేము డిమాండ్ చేసే బాధ తప్పించారు. చాలా సంతోషం . డిస్కషన్ కంటే ముందే చెప్పారు. అడిగిన దానికి, అడగని దానికి ఎంక్వైరీలు వేశారు. ఏ ఎంక్వైరీ ఎక్కడ ఉందనే పరిస్థితిలో అసెంబ్లీలో ఉండకూడదని అంటున్నాను. దాదాపు 30 రోజులలో 11 ఎంక్వైరీలు వేశారు. I really appreciate this government for creating this dubious record. ఇంకా చాలా జరుగుతున్నాయి. బిల్ కలెక్టర్ నుండి డిస్ట్రిక్ట్ కలెక్టర్ వరకు, విలేజ్ సెక్రటరి నుండి ప్రిన్సిపల్ సెక్రటరి వరకు ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు. ఇది చాలా మంచి రికార్డ్. మరల పొదుపు చేస్తామంటున్నారు. ............

/అంతరాయం/

ఏమి చేద్దాము చెప్పండి. ప్రజల గురించి ఆలోచించే వారికి కొన్ని పనులు చేతకావు. ఈ బిగ్‌బాస్ ఎవరనేది సభ్యులందరూ తెలుసుకోగలిగితే మంచిది. గోల చేసి, అరిచే బాద నుండి తప్పించి సిబిసిఐడి ఎంక్వైరీ వేశారు. బేసిక్‌గా ఎవరడిగినా ఆ లెటర్ ఒరిజినల్ అవునా, కాదా? లెటర్ ఫేక్ అని టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పారు. కోర్టు స్క్రూటినీ అయిపోయింది. అన్నీ అయిపోయాయి. మధ్యలో ఏమైనా అనుమానాలు వస్తే మాత్రం మీరు మాకు మైకు ఇవ్వండి.

శ్రీ నోముల .నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు సుదీర్ఘమైన అన్ని వివరాలతో రిటెన్ ఆన్సర్ ఇచ్చారు. తెలుగులో , ఇంగ్లీషులో ఇచ్చారు. వీటిలో మాకు 2, 3 అనుమానాలున్నాయి. ఈ క్లారిఫికేషన్సుకు సంబంధించి ప్రభుత్వం చాలా స్పూర్తితో వ్యవహరించాలని కోరుతున్నాము. గతంలో బిగ్‌బాస్ వచ్చినా ఏది వచ్చినా చర్చ కోసం కాదు. గతంలో పిపిఎలకు సంబందించి ఈ హౌస్ నుండి ఎన్నోసార్లు బయట పెట్టమన్నా, డార్క్ రూమ్‌లో పెడతామన్నారు. తరువాత కాలు కదపకుండా వెళ్లాలని , బయటకు రావద్దనే ధోరణి వచ్చింది. ఆ పాపంలో కేశవ్ భాగస్వామి కాదు. అయ్యా మీరు చెప్పిన దాని ప్రకారం .....

/అంతరాయం/

శ్రీ కె. సుబ్బారాయుడు: గౌరవ సభ్యులు నర్సింహయ్యగారు మాట్లాడుతూ ఏమి జరిగిందో చెబితే బాధ లేదు. సభను తప్పుదోవ పట్టించకూడదనే ఉద్దేశ్యంతో లేచాను. మేము ఆ రోజున సభలో పిపిఎలు చూపించమంటే ఎన్ని రోజులు, ఎన్నిసార్లు చూస్తామన్నా అన్ని రోజులు చూపించాము. రిఫార్మ్సులో ఎపిఆర్‌సి వచ్చిన తరువాత పిపిఎలు అన్నీ పబ్లిక్ డాక్యుమెంట్సుగా ఉన్నాయి. సీక్రెసీ లేకుండా చేశాము. కొత్త పవర్ ప్రాజెక్ట్సు వస్తే వాటిని పబ్లిక్‌తో డిస్కస్ చేసిన తరువాత ఎపిఆర్‌సి ఎప్పుడూ ప్రభుత్వంతో లేకుండా పూర్తిగా అన్ని కోణాలలో ఆలోచన చేసి నిపుణులకు సలహాలు తీసుకున్న తరువాత ఈనాడు కొత్త పవర్ ప్రాజెక్ట్సు ఇచ్చే సిద్ధాంతాన్ని మేము ప్రవేశ పెట్టిన విషయాన్ని కూడా చెబితే బాగుంటుంది. భారతదేశంలో ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం పిపిఎలను ప్రభుత్వం అందరికీ చూపించి ఓపెన్ డాక్యుమెంట్సుగా చేసిందంటే అది మా ప్రభుత్వంలోనే అని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎన్.నర్సింహయ్య: నేను ఆ ప్రభుత్వం మీద అపనింద వేస్తున్నారు. ముగ్గురి ప్రాణాలు పోయిన తరువాత వందలాది మంది వీపులు పగిలిన తరువాత పిపిఎలు పబ్లిక్ డాక్యుమెంట్లుగా అయ్యాయి. పెంట తవ్వితే పెంకలు పగులుతాయి.

శ్రీ వై.రామకృష్ణుడు: అది జరిగిన తరువాత కూడా ఇఆర్సి మీటింగ్ పెట్టి పబ్లిక్ హియరింగ్ ఇస్తే వీళ్లు, వాళ్లు ఒప్పుకున్నారు.

శ్రీ ఎన్.నర్సింహయ్య: ఆ విషయం కాదనడం లేదు. మేము వెళ్లాము. మా ఆవేదన చెప్పాము. What is against to the public అని చూపించగలిగాము.
మ 2.40

what is the against to the public అనేది మేము చూపించగలిగాము, ఇప్పటికీ చెబుతున్నాము. ఆ రోజు కూడా ప్రారంభంలోనే అంత గోప్యంగా వుంచవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఎవరికి వారు ఆత్మ పరిశోధన, ఆత్మ పరిశీలన చేసుకోండి. అధ్యక్షా, నేను అడిగేది ఏమంటే అవునన్నా, కాదన్నా మంత్రిగారు ఇచ్చిన రిప్లయ్ ప్రకారంగా వారు చెప్పింది ఒకటి. మెస్సర్స్. కోనసీమ ఇ.పి.యస్., ఓక్వెల్ పవర్ లిమిటెడ్కు సంబంధించి అప్పుడు వున్నటువంటి వారు అగ్రీ అయినటువంటి 359 మెగావాట్లకు కాకుండా 445 మెగావాట్లకు మారింది. ఈ సందర్భంలో ఏమేమి అంశాలు చోటు చేసుకున్నాయి? ఏమి లేకుండా, ఏ రకమైన ఇబ్బంది, ఖర్చు లేకుండా వచ్చిందా? అనే అంశం మన ముందు వున్నది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తీయాల్సిందే. ౹౹ఎ లలో దొరికితేనే దొంగలు, దొరకక పోతే అంతా దొరలే. అందుకనే ఈ విషయం గురించి మేము పట్టుబడుతున్నాము. ఇప్పుడు కూడా పదే పదే ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకొక అంశం ఈ ఉత్పత్తి మీద. విద్యుత్ ఉత్పత్తి తయారీకి వ్యయం పెరగడం వల్ల పడుతున్న భారం అంతా వినియోగదారుల మీదనే కదా? వినియోగదారుడు భరించలేనటువంటి భారం పడుతుంది. ఎవరికీ అగుపడకుండా డార్క్ రూంలో దోచుకొని, బయటకు వెళ్లిన తరువాత భారాలు పడుతున్నాయి. దీనికి సంబంధించిన అంశాలు, ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చించవలసిన అవసరముంది. వాస్తవాలను బయటకు తీసుకురావలసిన అవసరం వుంది. ఇందుకు సంబంధించినంత వరకు, ఈ రెండు అంశాలకు సంబంధించి ప్రత్యేకంగా చూడవలసిన అవసరం వుంది. బిగ్ బాస్ ఎవరో, ఎటు పోయారో, ఏమైనారో అది సమస్య కాదు. ఇది ప్రజలలో వున్న ఇబ్బంది. ఈ ౹౹ఎల వెనకాల వున్న గాధలు, ప్రజలు భరిస్తున్న బాధలు, ఈ బాధలకు సంబంధించి స్పెసిఫిక్గా, ఆ రోజు అనవసరమైన ఖర్చు పెరగడానికి కారణం ఎవరు? దీని వెనకాల వున్న కథ ఏమిటో బయట పెట్టండి. జరుగుతున్నటువంటి ట్రాన్సాక్షన్స్ అన్నీ ఏవిధంగా మలుపు తిప్పుతున్నాయో వివరంగా తెలియజేయండి. ఇది ఒకరికే వర్తించిందా? మిగిలిన వారికి కూడా ఇవి వర్తించాయా? ఏమైంది అనే దాని మీద వివరణ ఇవ్వండి. ప్రజలకు వున్న అపోహలు తొలగించడం కోసం తగిన చర్చ జరగాలని మేము కోరుతున్నాము. ఇప్పుడు అయినా సరే ఎవరు చేశారు, సింగపూర్ కోర్టు ఏమైనా అన్నదా? ఆ లెటర్ ఫోర్జరీనా, మరొకటా అనే దానిపై ఏదైనా వున్నా వారు చేయలేకపోయారని అంటున్నారు, మీరు తీస్తే ఇంకా మంచిది. ఆ రకంగా భారాలు పడకుండా చూస్తే మంచిది. ఆ ౹౹ఎ లలో ఇంకా ఏమేమి వున్నాయో తీస్తే మంచిది. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని వివరణ ఇవ్వవలసిందిగా, తగిన విధమైన పంథాలో ప్రభుత్వం వ్యవహరించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి : అధ్యక్షా, కోనసీమ ప్రాజెక్టుకు సంబంధించి ఈ బిగ్ బాస్ విషయాలన్నింటి పైనా హౌస్లో దీర్ఘంగా చర్చ జరుగుతుంది. మొత్తం మీద కోనసీమ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం గురించి గందర గోళం ప్రారంభమైనట్లుగా దీనిని బట్టే అర్థమైతుంది. మొట్టమొదట ఈ ఉత్పాదనా ప్రాజెక్టులో మెస్సర్స్. ఓక్వెల్ సంస్థకు విద్యుత్ ఉత్పత్తికి అనుమతి వుంది. గ్యాస్ ఉత్పత్తి చెయ్యడానికి అనుమతి లేదు. కోనసీమ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి చేసే దానికి అనుమతి లేదు కాని గ్యాస్కు అనుమతి వున్నది. దీని వలన ఈ రెండింటిని కూడా మెర్జ్ చేసి 1997లో మెస్సర్స్. ఓక్వెల్ సంస్థ విద్యుత్ ఉత్పత్తికి అనుమతి పొందింది.

ఈ ఉత్పత్తి నాఫ్తాతో తయారు చేయడానికి అనుమతి వుంది. గ్యాస్ ఉపయోగించడానికి అనుమతి లేదు. కోనసీమ ప్రాజెక్టుకు ప్రభుత్వ అనుమతి లేదు. ఈ ఓక్‌వెల్ సంస్థకు ప్రభుత్వ అనుమతి వున్నది. అయితే గ్యాస్ ఉపయోగించడానికి గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుండి అనుమతి పొందింది. ఇది ఎలా సాధ్యం అనే ఒక ప్రశ్నను నేను మీ ముందు వుంచుతాను. ఈ రెండు సంస్థలు ఒక అంగీకారానికి వచ్చి కోనసీమ ఓక్‌వెల్ ప్రాజెక్టుగా రూపొంది, తరువాత ప్రభుత్వం నుండి విద్యుత్ ఉత్పత్తికి అనుమతిని పొందింది. 1999లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ ఏర్పడింది. అంతకు ముందు ఆ్కఖిఉఆ వుంది. 1997లో ఆ్కఖిఉఆతో ఒప్పందం చేసుకున్నాయి. 1999లో ఆంధ్ర ప్రదేశ్ రెగ్యులేటరీ కమీషన్ ఏర్పడిన తరువాత విద్యుత్ ఉత్పత్తికి అనుమతి పొందింది. ఒప్పందం ప్రకారం 16 నెలల లోపు విద్యుత్ ఉత్పత్తి చేసి ట్రాన్స్‌కోకు ఇవ్వాలి. అయితే ఎందుకు విద్యుత్ ఇవ్వలేదు? దీనికి సంబంధించి ఎందుకు ఆలస్యం, జాప్యం అయినది. ఒప్పందం ప్రకారం సరైన సమయానికి ఇవ్వకపోతే పెనాల్టీ వేయవలసి వుందని కూడా ఇందులో నిర్ణయించబడింది. దానిని ఎందుకు అమలు చేయడం లేదు. పెనాల్టీ చెల్లించే దానికి ఒప్పందం వుందా,లేదా? మాకు వున్న అనుమానాలను, సందేహాలను నివృత్తి చేయవలసిందిగా ప్రత్యేకంగా తమరి ద్వారా కోరుతున్నాను. పెనాల్టీ వేస్తే అగ్రిమెంట్‌లో వున్న ప్రకారంగా ఇప్పటికి వంద కోట్ల రూపాయలు చెల్లించవలసిన అవసరం వుంది. నేను చెప్పింది మా దగ్గర వున్న సమాచారం ప్రకారంగా లెక్కలు చెబుతున్నాను. ఇది వాస్తవమా, కాదా? అనేది తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇప్పుడు జెన్‌కో ద్వారా ప్రభుత్వ రంగములో విద్యుత్ ఉత్పత్తి అయినప్పుడు యూనిట్ కాస్ట్ తక్కువ అవుతుంది. ప్రైవేటు రంగములో కొనుగోలు చేసినప్పుడు విద్యుత్ యూనిట్ కాస్ట్‌కు ఎక్కువ పెట్టవలసి వుంది. దీనికి సంబంధించి ఎందుకు ఈ గందరగోళం జరుగుతుంది? దీనికి సంబంధించి గతంలో బడ్జెట్ ప్రసంగంలో నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌ను లోతుగా సమీక్షించవలసిన అవసరముంది. ప్రజలకు చాలా అనుమానాలు వున్నాయి. గత ప్రభుత్వంలో ఈ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లో కొన్ని లోపాలు జరిగాయి. కొంత లాలూచీ జరిగింది. ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహించారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి ఆ ప్రభుత్వం పని చేసింది. ఇటువంటి అనేకమైన సంశయాలు ప్రజలలో వున్నాయని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏదైనా పవర్ ప్రాజెక్ట్‌ను సమీక్షిస్తామని ఆరోజు ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి లోతుగా పరిశీలన చెయ్యాలి. అసలు ఈ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ ఏ విధంగా జరిగాయి? దానిలోని లోతుపాతులను సభ ముందు వుంచితే ఇంకా బాగుంటుంది. ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజల సొమ్ము. ఈ ప్రజాస్వామ్యంలో ప్రజలకు నష్టమంటే ప్రభుత్వానికి నష్టమే. ఈ రకమైన పద్ధతులను, ఈ పవర్ పర్చేజ్ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిగా పరిశీలన జరగాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ వంద కోట్ల రూపాయల పెనాల్టీని ప్రభుత్వం ఎందుకు వసూలు చేయలేకపోతుంది. దానికి కారణాలు ఏమిటి? ఇప్పటికీ వసూలు చేసే పరిస్థితి వుందా, లేదా? పోయిన అసెంబ్లీలో మేము లేకపోయినప్పటికీ కూడా పత్రికల ద్వారా, మీడియా ద్వారా విన్నాము, చూశాము. ఎవరు అనేది ఇప్పటికీ తేలలేదు. అది శేషప్రశ్నగా మిగిలి పోయింది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారు సిబిసిఐడి., ద్వారా ఒక విచారణ వేయిస్తామని ఇందులో పొందుపరిచారు. ఏది ఏమైనప్పటికీ కూడా ఏ రకంగా ముప్పై మిలియన్‌ల డబ్బు మధ్యవర్తుల ద్వారా ఇవ్వబడిందని రిపోర్టులో పొందు పరిచారు. అందువలన ఈ ముప్పై మిలియన్‌ల డబ్బు ఎక్కడ నుండి వచ్చింది, ఎప్పుడు వచ్చింది, దీనిలోని వాస్తవాలు ఏమిటి? ఈ వివరాలన్నింటినీ సభ ముందు వుంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చెయ్యవలసిన అవసరం వుంది. ప్రభుత్వం పైన బాధ్యత వుంది. వాస్తవాలను ప్రజలకు చెప్పవలసిన అవసరం వుంది. ఈ వంద కోట్ల రూపాయల పెనాల్టీని ట్రాన్స్‌కో ఎందుకు వసూలు చెయ్యలేదు? దీనికి ఎవరు అడ్డు పడ్డారు? సమాచారం తెప్పించవలసిన అవసరం వుంది. దీనికి గల కారణాలను లోతుగా సభ ముందు వుంచవలసిన అవసరం వుందని తమ ద్వారా కోరుతున్నాను. అందుకని ఈ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌ను ట్రాన్స్‌కో సమీక్ష చెయ్యవలసిన అవసరముంది. ఇది ఒక్క కోనసీమలోనే వచ్చిందా, లేక ఇంకా ఏ ప్రాజెక్టులు వచ్చాయో సభ ముందు వుంచాలి. ప్రజలకు తెలిసే అవకాశం వుంది కాబట్టి దానిని స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఈ విద్యుత్ ఉద్యమాలలో మేమంతా పాల్గొన్నాము. మా మీద కేసులు జరుగుతున్నందున ఇప్పటికీ మేము కోర్టు చుట్టూ తిరుగుతున్నాము. ఆగస్ట్ 28 మళ్లా వస్తుంది. ఆగస్ట్ 28వ తేదీ నాడే ముగ్గురిని బలిగొన్న బషీర్‌బాగ్ సంఘటన గుర్తుకు వస్తుంది. 2000 సంవత్సరంలోని ఆగస్ట్ 28వ తేది ఒక చీకటి దినం. అటువంటి పరిస్థితులలో మరలా ఆగస్ట్ 28వ తేదీ మరలా దగ్గరకొస్తుంది.

కాబట్టి ఈ విద్యుత్ రంగములో జరిగిన కుంభకోణాలను గాని, లోపాలను గాని, గందరగోళాలను గాని ప్రభుత్వం స్పష్టంగా ప్రజల ముందు వుంచవలసిన అవసరం వుందని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, 1996 లో స్వల్ప వ్యవధి చర్చకు అనుమతి ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం 100 మెగావాట్స్ మించితే ఇంటర్నేషనల్ బిడ్డింగ్ కావాలనే కండిషన్ పెట్టడం జరిగింది. Out of eight projects, which were sanctioned at that time, only two projects have come into existence. ఈ రెండు ప్రాజెక్ట్స్‌కు ఒకే కంపెనీ పేరుతో ఇవ్వడం జరిగింది. ఓక్‌వెల్, సింగపూర్ పేరుతో వంద, వంద మెగావాట్స్ ప్రకారం ఈ విధంగా జరిగింది.

మ.2.50

31.3.1997 అగ్రిమెంట్ అయితే 24.7.1999 వరకు they did not give any reply to the Government. తరువాత they requested the Goverment at that time - 'We are unable to proceed with this Project.' కోనసీమ పవర్ ప్రాజెక్టును మేము చేర్చుకుంటాం అని అడగడం జరిగింది. అసలు ఈ కోనసీమ పవర్ కార్పొరేషన్ ఎవరిది? కోనసీమ పవర్ కార్పొరేషన్ అనేది మొదట్లో కరెంటుకు సంబంధించిన వ్యవహారం కాదు. వాళ్ల ఇంట్రస్ట్ అంతా ఫెర్రో అలాయిస్, బాట్లింగ్ మీద ఉన్నది. దీనికి అధ్యక్షులు, కారకులు ఎవరంటే ఆనాడున్నటువంటి ఎం.పి, ఎం.వి.ఎస్. మూర్తి, ఎక్స్ సెక్రటరీ అని మనవిచేస్తున్నాను. ఈనాడు ఎవరైతే లైటర్ రాసారో 30 మిలియన్ డాలర్లు ఇచ్చారనంటే రామారావు గారి కుమారుడని మనవిచేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వారు పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించారు. ఈ పది సంవత్సరాలలో చాలా కుంభకోణాలు చేశారు. నా దగ్గర లెక్కలు ఉన్నాయి. ఏలేరు స్కాం, తుఫాను బియ్యం, పనికి ఆహార బియ్యం, నకిలీ నోట్ల వ్యవహారం, స్కాలర్‌షిప్ స్కాం,కృషీ బ్యాంక్ స్కాం, చార్మినార్ స్కాం, జనతా బ్యాంక్, కాకినాడ పోర్టు స్కాం, కిడ్నాప్ స్కాం, సి.యం రిలీఫ్ ఫండ్ స్కాం, పశుగ్రాసంలో స్కాం, గవర్నమెంట్ లాండ్స్‌ని తక్కువ ధరకు అమ్మిన స్కాం, ఒప్పందం కుదుర్చుకొని సిమెంట్ రేట్లు పెంచిన స్కాం ఇన్ని స్కాములు ఉన్నాయి. వీటికి అధనంగా ఉన్న స్కాం ఏమిటంటే కోనసీమ పవర్ ప్రాజెక్ట్ స్కాం అని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Venkat Reddy garu, let us go into subject.

SRI G. VENKAT REDDY: Sir, these are the various scams that have taken place during their period. 9 సంవత్సరాలలో ఇటువంటి స్కాములలో ఇది పెద్ద స్కామని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఈ విధంగా డిస్టర్బ్ చేస్తే కష్టం సార్.

DR.N.JANARDHAN REDDY: Sir, I am on Point of order.

MR. SPEAKER: What is your Point of order?

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, కాంగ్రెస్ సభ్యులు, టి.ఆర్.ఎస్ సభ్యులు ప్రతి ఒక్కరూ ఫుడ్ ఫర్ వర్క్ అంటే, జనార్ధన రెడ్డి గారు తప్పు చేశారని భావిస్తున్నారు. వారు ఆధారం చూపించి నా ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని ప్రూవ్ చేస్తే నేను సభ్యత్వాన్ని విడిచిపెడతానని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. లేకపోతే వాళ్లు సభ్యత్వాన్ని వదిలిపెడతారా? వెంకటరెడ్డి గారు చేసిన ఆరోపణలను వాపసు తీసుకోమని అడుగుతున్నాను. వాళ్లు ఎన్ని స్కాముల్లో ఇన్‌వాల్వ్ అయ్యారనేది చెప్పాలంటే పెద్ద చరిత్ర అవుతుంది.

శ్రీ గాదె వెంకట రెడ్డి: అధ్యక్షా, సింగపూర్ కంపెనీకి సంబంధించి కోర్టులో ఏదో చెప్పారని చేశారని మాట్లాడుతున్నారు. ఎక్కడైనా లంచం ఇచ్చినటువంటి వ్యక్తి ముడుపు తీసుకున్నానని ఒప్పుకుంటాడా? తీసుకున్న వాడు లంచం తీసుకున్నానని ఒప్పుకుంటాడా? కోర్టులో వాళ్లు తీసుకోలేదు, వీళ్లు తీసుకోలేదు అనే సిద్ధాంతం ఉందో, సబ్‌స్టాన్షియల్‌గా దీనిని సమర్థించుకోవాలని ప్రయత్నం చేస్తే మాత్రం చాలా తప్పు. ఆనాడున్నటువంటి తెలుగు దేశం ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు ముడుపులిచ్చారంటే ఎవరికిచ్చారో ఎంక్వయిరీ వెయ్యాలి. ఈ లెటర్ యొక్క కంటెంట్ కూడా తమకు మనవి చేస్తున్నాను. 25th August, 1999 just before the Election, it is a letter that has been addressed by Mr. Rama Rao, Director ఎవరి పేరు మీద ఇచ్చారంటే, జె.సి.కేజిన్, సి.ఇ.ఒ ఇంజనిరింగ్ పవర్ సిస్టమ్ పేరు మీద పంపించారు. ఎందుకు మనవి చేస్తున్నానంటే, వాళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి ఈ డబ్బు ఎవరికి ముట్ట చెప్పారో పేర్లు నేను చెప్పకూడదు. మూడు కోట్ల రూపాయలు తీసుకున్నారనే విషయంలో అనుమాన పడవలసినది లేదు. ఇందాక ఈ విషయం వచ్చినప్పుడు రామకృష్ణుడు గారిని అడ్డు పెట్టి టెక్నికల్ పాయింట్‌లో దీనిని అవాయిడ్ చెయ్యాలని చూశారు. అలాగే రోశయ్య గారి పేరు తీసి ఈ ఇష్యూ రాకుండా చెయ్యాలని ప్రయత్నం చేశారంటే, దొంగలు ఎవరు? దోషులు ఎవరు? కాబట్టి it requires a strong enquiry. దీనికి ఎవరు బాధ్యులు, మూడు కోట్ల రూపాయలను ఎవరు తీసుకున్నారో తెలియాలి. అప్పుడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి గారా! మంత్రి గారా! ఎవరు తీసుకున్నారో తేలవలసిన అవసరం ఉంది. ఆ డబ్బు వేరే వాళ్లకు పోయింది కాదు. మూడు కోట్ల రూపాయలు తీసుకున్న మాట వాస్తవం. ఈ విషయం అందరికి తెలుసు. దీని నుండి తప్పించుకుపోలేరు. ఇందాక రవీంద్రా రెడ్డి గారు సి.బి.ఐ ఎంక్వయిరీ వేయమని అడిగారు. సి.బి.ఐ ఎంక్వయిరీ ఖచ్చితంగా వేయవలసిందే! ఈ లెటర్‌లో కంటెంట్ చూడండి My father Mr. Murthy, Ex. M.P. is contesting for Parliamentary Election from TDP under the Presidentship of Chandrababu Naidu. It clearly indicates that there was a nexus between Murthy and Company. ఇంకొకటి కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 455 మె.వా ఆనాడు పర్మిషన్ ఇచ్చారు. అప్పుడు ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఎనర్జీ కూడా దానిని 22.7.2000 నాడు అంగీకరించారు. కెంద్ర ప్రభుత్వం అభ్యంతరం పెట్టినప్పటికీ ఏ ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించారో, ఎలా తీసుకున్నారో ఆలోచించాలి. Letter dated 22.7.2000 by Principal Secretary, Mr. Sampath. This was agreed in spite of so much objection by the Government of India. This man has written a letter and accepted this offer to convert into 458 అనే విషయం మీకు మనవిచేస్తున్నాను.

( ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్. జనార్ధన రెడ్డి ఏయ్ ముసలోడా అని గాదె వెంకటరెడ్డిని అన్నారు)

శ్రీ గాదె వెంకట రెడ్డి: జనార్ధన రెడ్డి గారి మీద చాలా ఆరోపణలున్నాయి. మాకు అటువంటివి లేవు. Don't comment like that.

(శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్షస్థానంలోకి వచ్చారు.)

SRI GADE VENKAT REDDY: Speaker Sir, I did not mention anybody who is responsible for this. Where is Big Boss? Who is Big Boss? These are the things to be enquired. Therefore, ఎంక్వయిరీ

కావాలని మేము అడుగుతున్నాను. This must be only against TDP who were in power at that time. We cannot dispute that fact. కాబట్టి ఈ విషయంలో తప్పకుండా ఎంక్వయిరీ జరపవలసిందే ! సి.బి.ఐకి టైం ఫిక్స్ చేసి, గవర్నమెంట్ అఫ్ ఇండియాకి రాయాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టులకు ట్రాన్సాక్షన్‌లో ఇల్లీగల్‌గా, ఇర్రెగ్యులర్‌గా ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. 172 మె. వా శక్తి ఉన్నటువంటి కంపెనీకి 450 మె.వా ప్రొడ్యూస్ చెయ్యడానికి ఎక్కడ అధికారం ఇచ్చారో, ఎలా ఇచ్చారో క్షుణ్ణంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. 27.2.04 నాడు ఫైనాన్షియల్ ఇయర్ క్లోస్ అయ్యిందంటున్నారు.
మ. 3.00

What is the stage of the Project? Whether they have started this? నేను అంటున్నాను, ఇది తేలవలసిన అవసరం ఉంది. ఈ విషయానికి సంబంధించినంత వరకు బిగ్‌బాస్ ఎవరు, ఈ అగ్రిమెంట్‌లో లోపాలేమిటి, 172 MWs, 458 కోట ఎట్లా కన్వర్షన్ ఇచ్చారు అనేది సమగ్రంగా విచారణ జరపాలి. దీని విషయంలో గవర్నమెంట్ చెప్పాలి. అందు వల్ల నేను మనవి చేస్తున్నాను. దీని విషయంలో ఇంప్లిమెంటేషన్ విషయం కూడా క్లియర్‌గా లేదు. గవర్నమెంట్ నుంచి ప్రాపర్ రిప్లయ్ లేదు. That also has to be necessarily clarified by the Government. Whether this project has already started or about to be started or if it is started what is the stage now? గవర్నమెంట్ చెప్పవలసిన అవసరం ఉంది. తప్పకుండా, దీనికి సంబంధించి బిగ్‌బాస్ వ్యవహారాలు ఇమీడియెట్‌గా, క్లియర్‌గా కనపిస్తోంది. పేపర్ స్టేట్‌మెంట్ కానీ ఆ నాడు జరిగిన సంభాషణ కానీ ఆలోచిస్తే, జి.కె..టి.కె. ప్రసాద్, రామారావు, మురారి_whoever is concerned to this project. They are all connected with the Government - either with the Chief Minister or with any Minister. హయ్యస్ట్ లెవెల్‌లో జరిగింది అని అర్థం అవుతోంది. ఎంక్వయిరీ చెయ్యండి. I request the Government to immediately refer to the C. B. I. I request the Government to fix up time and see that the matter is expedited.

( శ్రీ సి. నర్సిరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ వి. వసంత కుమార్(ఉంగుటూరు): అధ్యక్షా, ఈ నాడు రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన తీవ్రమైన విషయం ఈ రూపంగా చర్చకి రావడం జరిగింది. ఈ సభలో ప్రజాహితమే పరమావధిగా, నిర్భయంగా, నిస్సంకోచంగా చర్చించవలసిన ఆవశ్యకత ప్రతి సభ్యుని మీదా కూడా ఉంది. అయితే గత ప్రభుత్వంలో ప్రైవేట్ పవర్ సెక్టార్‌లో పయొనీరింగ్ ప్రాజెక్ట్‌గా ఫస్ట్ జనరేషన్ పవర్ ప్రొడ్యూసర్స్‌గా మొత్తం 3 ప్రాజెక్టులను టేకప్ చేశారు. ఒక్క 50 కి.మి డిస్టెన్స్‌లో స్పెక్ట్రమ్ పవర్, జి.వి.కె పవర్, ఎ.పి.జి.పి.సి.ఎల్ పవర్ కన్‌కరెంట్‌గా ఒకే టైంలో మూడు గ్యాస్ బేస్డ్‌గా కన్‌స్ట్రక్షన్ చెయ్యడం జరిగింది. మూడు ఇప్పుడు ప్రొడక్షన్‌లోకి వచ్చాయి. జి.పి.సి.ఎల్ క్వాజీ గవర్నమెంట్ ప్రాజెక్టుగా రు. 2.3 కోట్లు పర్ మెగావాట్‌కి కంప్లీట్ చేస్తే, ఫిక్స్‌డ్ కాస్ట్ చాలా చాలా తక్కువగా ప్రజలు భరిస్తుంటే, అదే టైంలో అతి దగ్గరలో గల పవర్ ప్రాజెక్ట్స్ – స్పెక్ట్రమ్, జి.వి.కె రు. 4.1 కోట్లు, రు. 4.2 కోట్లు పర్ మెగావాట్‌కు ఖర్చు అని చూపుతే, ప్రభుత్వం గుడ్డిగా వారికయిన ఖర్చుని చూసి, ఫిక్స్‌డ్ కాస్ట్‌ను ఫిక్స్ చేసింది. అది ప్రక్కకు పెడదాము. ఈ రోజు ఈ చర్చ జరుగుతోంది. కోనసీమ, ఓక్వెల్ లలో బిగ్‌బాస్‌కు రు. 3 కోట్లు లంచం వచ్చిందనే ఆరోపణ మీద ఈ రోజు చర్చ జరుగుతోంది. సభ్యులు తెలుసుకోవాలి. This is only a tip of ice-berg. ఒక్క కోనసీమ ప్రాజెక్టులోనే రు. 3 కోట్లు అవినీతి రూపంగా లంచంగా ఇచ్చారనేదే కాకుండా పవర్ ప్రాజెక్ట్స్ అగ్రిమెంట్‌లో ఏవయితే ఇప్పటి వరకూ పర్మిషన్ ఇవ్వబడ్డాయో, దానిలో పూర్తిగా పవర్ ప్రొడ్యూసర్స్‌కి బెనిఫిట్ జరిగే విధంగా, ప్రభుత్వ విధానాలను వారికి అనుకూలంగా మార్చడం, పూర్తిగా పక్షపాత ధోరణిలో, నిర్లక్ష్యంతో, అవినీతి, అక్రమాలను ప్రోత్సహించి, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో గల విద్యుత్ పవర్ ప్రాజెక్టలను, ఎ.పి ట్రాన్స్‌కో, జెన్కోలను నష్టాలలోకి తోయడమే కాకుండా, కన్‌స్యూమర్స్, కస్టమర్స్ ఈ భారం భరించే విధంగా క్రియేట్ చెయ్యడం జరిగిందంటే, గత ప్రభుత్వ తప్పిదం వల్లనే అని స్పష్టం చేస్తున్నాను. గతంలో గల పవర్ ప్రాజెక్టులే కాక, గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి తప్పిదం వల్ల, కనీసం క్యూబిక్ మీటర్ గ్యాస్ పవర్ జనరేషన్ కోసంకానీ ఇతర ఇండస్ట్రీస్

కోసం కానీ అవైలబుల్‌గా లేదని తెలిసినా కూడా 4 విద్యుత్ ప్లాంట్స్ పవర్ ప్రొడ్యూసర్స్‌తో కన్నేవ్ అయి '' మా వద్ద గ్యాస్ లేదు'' అని తెలిపినా కూడా గ్యాస్ ఇస్తామని చెప్పి యాక్సెప్టెన్స్ లెటర్స్‌లో ఇవ్వడం జరిగింది. కోనసీమ పవర్‌కి 468 మెగావాట్లకి, వేమగిరి పవర్‌కి 370 మెగావాట్లకి, జి.వి.కె ఫేజ్-2 కి 2 మెగావాట్లకి, గౌతమ్ పవర్‌కి ఫస్ట్ ఫేజ్‌లో 360 మెగావాట్లకి, సెకెండ్ ఫేజ్‌లో 125 మెగావాట్లకి గ్యాస్ ఇస్తామని చెప్పి, ఫిక్టీషియస్‌గా లెటర్ ఆఫ్ ఫ్యూయెల్‌కి లింకేజ్ ఇచ్చారు.దానిలో పవర్ ప్రొడ్యూసర్స్ మెడలు వంచి అందుకున్నారు. అప్పుడు అధికారంలో గల రాష్ట్ర ప్రభుత్వం కానీ కేంద్ర ప్రభుత్వం కానీ ఆ విధంగా మెడలు వంచి సంతకాలు పెట్టే విధంగా దోహదం చేశారు. దాదాపు 1400, 1500 మెగావాట్ల పవర్ ప్రొడక్షన్‌కి ఒక్క క్యూబిక్ మీటర్ గ్యాస్ లేకున్నా, ఫ్యూయెల్ లింకేజ్ లెటర్స్ ఇచ్చారు. అంటే దాని వెనుక ఎంతటి శక్తుల వత్తిడి ఉందో అర్థం చేసుకోవాలి. Basing on these fuel linkage letters, ఈ పవర్ ప్రాజెక్ట్స్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ అయిన ఐడిబిఐ, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఐ.సి.ఐ.సి.ఐ, ఐ.ఎఫ్.సి.ఐ అనే నాలుగు సంస్థల నుంచి ఫైనాన్స్ తెచ్చుకుని, ఫైనాన్షియల్ క్లోజర్ చెయ్యడం జరిగింది. ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఎంత వంచనకు గురి అవుతున్నారంటే, ఒక్క మెగావాట్ అదనంగా ప్రొడ్యూస్ చేసే నిమిత్తం గెయిల్ పవర్ ఇవ్వలేని పరిస్థితి ఉంది. దాదాపు రు. 5 వేల కోట్ల నుంచి రు. 6 వేల కోట్ల వరకూ ఈ నాలుగు కంపెనీలు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి అప్పు తెచ్చుకున్నాయి. ఆ నాటి ప్రభుత్వం లెటర్స్ ఇచ్చింది. ఏ విధంగా అంటే ఫ్యూయెల్ డెఫినిషన్ అగ్రిమెంట్‌లో స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు. నాఫ్తా కానీ గ్యాస్ బేస్డ్ కానీ అని. గ్యాస్ ఎవైలబిలిటీ లేదని తెలిసి కూడా గ్యాస్ బేస్డ్‌గా పవర్ ప్రొడక్షన్ లెక్క వేసి, 98 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ ఫిక్స్ చేశారు.ఇది కోనసీమ ప్రాజెక్టుతో పాటు, మిగతా పవర్ ప్రాజెక్టులవ్యవహారం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వాస్తవాలు వస్తున్నాయంటే దయచేసి నన్ను ఆపమని చెప్పమనండి. ఇవి వాస్తవాలు. Let the Government respond. 98 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ ......

ఛైర్మన్ః కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ వి. వసంత కుమార్ః 98 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ చేసి, 2005 కి ప్రొడక్షన్‌లోకి రావాలని పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్‌లో క్లాజ్ పెట్టారు. 2005 కి వారు ప్రొడక్షన్‌కి రెడీ అయ్యే నాటికి గ్యాస్ ఎవైలబిలిటీ ఉండదు. 2007 ఫస్ట్ క్వార్టర్‌లో రిలయెన్స్ వారు తెస్తారని చెబుతున్నారు. ఆ నాటికి వస్తేనే కానీ ఈ కంపెనీ – గెయిలీ కానీ మరొకటికి కానీ గ్యాస్ ఇవ్వగలిగే పరిస్థితి లేదు. వారు రెడీ అయిన నాటి నుంచీ కూడా 98 పైసలు పర్ యూనిట్‌కి వారికి కంపెనీ నడవకున్నా, ప్రభుత్వం చెల్లించవలసిన దుస్థితి వస్తుంది, గ్యాస్ బేస్డ్ అయితే. నాకు తెలిసిన సమాచారం ప్రకారం అప్పటికి ఇ.ఆర్.సి ఒకవేళ న్యాఫ్తా ప్రొడ్యూస్ చేసినా కూడా, గ్యాస్ బేస్డ్‌గా ఎంత ఫిక్స్‌డ్ కాస్ట్ పొందారో, అంతకే పరిమితం చేస్తామంటే, ఆ రోజున ఇ.ఆర్.సి మీద వత్తిడి తెచ్చి, ఆ క్లాజ్‌ను విత్‌డ్రా చేయించారు. ఈ రోజున గ్యాస్ ఎవైలబిలిటీ లేని పరిస్థితులలో ఈ పవర్ ప్రొడ్యూసర్స్ – నాఫ్తా బేస్డ్‌గా ప్రొడ్యూస్ చేస్తాము, మీరు కొని తీరాలి అంటే దాదాపు రు. 4.50 పైసలకు ఫిక్స్‌డ్ కాస్ట్ పెట్టి, పవర్ కొనే పరిస్థితి ఉంది. 15 నెలల కాలానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు గ్యాస్ బేస్డ్ అయితే రు. 12 వందల కోట్లు, నాఫ్తా బేస్డ్ అయితే రు. 5 వేల కోట్లు ఈ పవర్ ప్లాంట్స్ ప్రొడ్యూస్ చెయ్యకుండా, ఒక్క యూనిట్ పవర్ రాష్ట్రానికి సప్లయ్ చెయ్యకుండా ఉన్నా, రాష్ట్రం నుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసే పరిస్థితి ఉంది. ఇటువంటి పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్స్ చేశారు. ఉదాహరణకు చెబుతున్నాను. ఎల్.వి.ఎస్ పవర్ ప్రాజెక్ట్ ఉంది. ఆ పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్ ఎంత నిర్లక్ష్యంతో, అవినీతికి తావు ఇచ్చి చేశారంటే, రు. 4 యూనిట్‌కు కొంటామని అగ్రిమెంట్ చేసి, ఈ రోజున అది మూసివేస్తేనే లాభమని, ప్రొడ్యూస్ చేస్తే నష్టం వస్తుందని మూయించి, ఏటా రు. 36 కోట్లు ప్రభుత్వం ఎల్.వి.ఎస్ పవర్ ప్లాంట్‌కు ఇస్తోంది.
మ 3.10

దయచేసి దీని వెనుక ఎంతటి అవినీతి ఉన్నదో అర్థం చేసుకోండి. కోనసీమ పవర్ ప్రాజెక్టు ఒక్కటే కాదు. మిత్రులు చెప్పినట్లు కోనసీమ పవర్ ప్రాజెక్టు మొట్టమొదట లైసెన్సు లేకుండా 172 మెగావాట్లు ప్రొడ్యూస్ చేసుకోవడానికి వారు గ్యాస్ ఏలకేషన్ తెచ్చుకున్నారు. ఆ తరువాత దానిని 250 మెగావాట్లకు పెంచారు. దాని తరువాత 359 మెగావాట్లకు పెంచారు. దాని తరువాత 445 మెగావాట్లకు పెంచారు. అల్టిమేట్లీ 468 మెగావాట్లకు వీళ్లు గ్యాస్‌కి అని చెప్పి పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ తెచ్చుకున్నారు అని ఒక దురభిప్రాయం కలిగించి వీరు ఈ రోజు పిపిఏలు చేయడం జరిగింది. ఇందాక మిత్రులు కేశవ్ గారు చెబుతూ మనకు సంబంధం లేని వ్యవహారం, అది మూడు కంపెనీల వివాదం ఎమ్.ఎస్. రామారావు, ఓక్వెల్ ఇంకో కంపెనీ వారి మధ్య తప్ప మన రాష్ట్రానికి ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధం లేదని చెబుతున్నారు. ఇది మూడు కంపెనీల మధ్య వివాదం కాదు, నాలుగు వ్యవస్థల మధ్య జరిగిన వ్యవహారం. దీనిలో పవర్ ప్రొడ్యూసర్స్ ఒక పార్టీ అయితే, గెయిల్ ఒక పార్టీ అయితే ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ మరొక పార్టీ అయితే, ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ప్రజలు నాల్గవ పార్టీగా ఇందులో ఉన్నారు. మొత్తం గోలుమాలు జరిగి కొన్ని వేల కోట్ల రూపాయలు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రజలు నష్టపోయారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల గోళ్లూడగొట్టి, కన్స్యూమర్స్ నుంచి ఎ.పి గవర్నమెంటు నుంచి, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు నుంచి ఈ ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్ వసూలు చేసుకునే దుస్థితి గతంలో ఎంటర్ అయిన పవర్ ప్రాజెక్టుల అగ్రిమెంటుల ద్వారా వచ్చింది కాబట్టి ఏదైతే సి.బి.ఐ ఎంక్వయిరీ చేయమని కోరుతున్నామో దాని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో గెయిల్ ఏ రకంగా వీరి దగ్గర గ్యాస్ లేకున్నా ఫ్యూయల్ లింకేజ్‌కు ఏ రకంగా యాక్సెప్టెన్స్ లెటర్ ఇచ్చారో అదే రకంగా నాలుగు రకాల ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడా without entering into PPA with Konaseema Power Project ఏ రకంగా ఇన్ని వేల కోట్ల రూపాయలు ఈ ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్స్‌కు వీరు లోనుగా శాంక్షన్ చేశారు అన్నది కూడా టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో తీసుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, వారు నా పేరు తీసుకు వచ్చి నేను చెప్పిన దానిని వక్రీకరించి చెప్పి హౌస్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. అది నేను కరక్టు చేయదలచుకున్నాను. వట్టి వసంత కుమార్ గారు మాట్లాడుతూ చాలా ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా వారి ఆవేదనతో నేను ఏకీభవిస్తున్నాను. రాష్ట్ర ప్రజానీకం పట్ల ఏ ఒక్కరి పైన భారం వేయడానికి సిద్ధంగా లేము. ఇదేదో మనకు సంబంధం లేదని నేను చెప్పలేదు. లెటరు గురించి ప్రస్తావన వచ్చినప్పుడు ఆ లెటరు రాసింది ప్రైవేటు కంపెనీ, ఆ ప్రైవేటు కంపెనీల మధ్య వివాదం సింగపూర్‌లో జరిగింది అని చెప్పాను తప్ప ఇది ఖచ్చితంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంబంధించినదే. నాలుగు వ్యవస్థలకు సంబంధించినదే. మేము ఇక్కడ డిఫర్ కావడం లేదు. అయితే వారు చెప్పిన విషయంలో నేను చెప్పిన దానిని మిస్‌గైడ్ చేస్తూ రాంగ్ ఒపీనియన్‌కి పోవడం సబబు కాదు.

చైర్మన్:-క్లారిఫై చేశారు కదా. కూర్చోండి.

శ్రీ పి. కేశవ్:- గెయిల్ గురించి వారు రిఫర్ చేశారు. వారు దాని గురించి రెండు విషయాలు చెప్పారు. నాకు కూడా అదే అనుమానం ఉంది. నాకు అవకాశం వచ్చింది కాబట్టి అడుగుతున్నాను. గెయిల్ భారత ప్రభుత్వ సంస్థ ఎట్లా నిజంగా ఈ జివికె కోనసీమ కు అంత పెద్ద ఎత్తున ఇచ్చిందీ అని మనం అందరమూ కూడా ఆలోచించవలసిన విషయం. అయితే గెయిల్ ఆ రోజున ఇచ్చిన పరిస్థితులలో సభ్యులు తెల్ల కాగితం మీద అర్జీ పెడితే – గ్యాస్ ఎందుకు ఉపయోగపడుతుందో తెలియని పరిస్థితులలో గ్యాస్ ఇచ్చారు. అటువంటి గ్యాస్‌కు లైసెన్సు తీసుకున్న సభ్యులు ఈ శాసన సభలో అధికార పక్షంలో ఉన్న విషయం వాస్తవం కాదా? గ్యాస్ గురించి చిత్తు ప్రతి మీద అర్జీ పెడితే శాంక్షన్ అయింది. వారు అధికార పక్షంలో ఉన్న విషయం వాస్తవం కాదా? వారి పేరు అడగవద్దు. నాతో చెప్పించవద్దు.. ఈ రోజు గ్యాస్‌కు చాలా డిమాండ్ అయింది. ఆ రోజు ఎవరు కొంటారు, ఎవరు కొంటారు గ్యాస్ అని అడుగుతూ భారత దేశ ప్రభుత్వం మార్కెట్ చేసింది. ఇక్కడ 200 నుంచి 400 మెగావాట్లకు ప్రభుత్వం పెంచింది. ఏ

ఉద్దేశ్యంతో ప్రభుత్వం పెంచింది? ఆ రోజున పొరపాటున ఏమైనా ప్రభుత్వం ఇంకా పెంచాలని పాలసీ తీసుకుని అన్ని కంపెనీలకు పెంచారా?

(బెల్)

అంటే అన్ని ప్రైవేటు కంపెనీలనుంచి ప్రభుత్వం ఎక్కువ పెట్టుబడులు రావాలని అనుకుంటే ఒక్క కంపెనీకే పెంచిందా, అన్ని కంపెనీలకు పెరిగాయా? జివికె కన్నా ఇది రేటు తక్కువ ఉన్నదా, లేదా? గోయల్ కంపెనీని పిలిచి మరీ గ్యాస్ లైసెన్సు ఇచ్చిందా, లేదా? ఎల్.వి.ఎస్ పైన పత్రికలలో చాలా ఘోరంగా వచ్చింది. సభ్యుడు మాట్లాడుతూ చాలా ఆవేదన చెందారు. కోట్లాది రూపాయలు ఆ కంపెనీ మూసుకున్నా ఇవ్వడం లేదు. ఆ పార్టీకి చెందిన ఎం.పి కొడుకు డైరెక్టర్‌గా ఉన్నారు అన్నారు. అది కూడా చెబితే బాగుండేది. ఎమ్.ఎస్. రామారావు ఎవరైతే లెటరు రాశారో వారు టిడిపి ఎమ్.పి మూర్తి గారి కొడుకు అన్నారు. వారు ఇంకో విషయం కూడా చెబుతారు అనుకున్నాను. వారికి చాలా విషయాలు తెలుసు. వారు కాంగ్రెస్ ఎం.పి కె.ఎల్. రావు గారి అల్లుడి విషయం కూడా చెబుతారు అనుకున్నాను. ఆయనకు అందులో షేర్ ఉన్నదా, లేదా అని చెబితే బాగుండేది. పోనీ గవర్నమెంట్ అయినా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు):- అధ్యక్షా, ప్రభుత్వాన్ని ఒక విషయం క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మొట్టమొదటి సారి ఓక్వెల్ అనే పవర్ కంపెనీని ఏ విధంగా సెలక్ట్ చేశారు? రెండవది - ఈ యొక్క ఫ్యూయల్ ఏ విధంగా ఉండాలి, ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అన్నది ఒక ప్లాంట్ యొక్క కెపాసిటీని ఈ రెండిటనీ ఆనాడు ఇంటర్నేషనల్ బిడ్డింగ్ ఇచ్చినప్పుడు నిర్ణయించుకునే అధికారం కంపెనీలకు ఇచ్చారా, లేదా క్లారిఫై చేయాలి. చాలా చర్చ జరిగింది. ఈ రాష్ట్రంలో చాలా పవర్ కంపెనీస్ వచ్చాయి. ఇవ్వాళ ప్రైవేటు రంగంలో చాలా విద్యుత్ కంపెనీలు వచ్చాయి. పవర్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. నేను మంత్రి గారిని అడిగేది ఏవైతే కంపెనీలు ఒరిజినల్‌గా అగ్రిమెంట్స్ చేసుకున్నారో, ఏదైతే ఒరిజినల్‌గా ఫ్యూయల్‌గా అనుకుని కంపెనీలు ఏర్పాటు చేశారో నాఫ్తా కావచ్చు, ఫర్నేస్ ఆయిల్ కావచ్చు - ఆ విధంగా లైసెన్సు తీసుకున్న కంపెనీలు ఎన్ని నేచురల్ గ్యాస్‌కు వెళ్లడం జరిగింది? ఫ్యూయల్ గానీ, ఫర్నేస్ ఆయిల్ గాని ఈ ఆయిల్స్ నుంచి నేచురల్ గ్యాస్‌కు వెళ్లినందువల్ల ప్రభుత్వానికి లాభమా, నష్టమా? ఒకవేళ లాభం జరిగితే ఏ మేరకు లాభం జరిగే అవకాశం ఉంది? ఎందుకంటే ఇవ్వాళ విద్యుత్తు ఛార్జీలు నిర్ణయించడంలో కానీ ఏదైతే ఫర్నేస్ ఆయిల్ కాని ఇతరత్రా ఆయిల్స్ వాడితే వాటిని కూడా మనం ఖరీదు నిర్ణయించే పద్ధతి ఉంది కాబట్టి వీటి నుంచి నాఫ్తాకు కన్వర్ట్ అయినందువల్ల పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌లో ఆ యొక్క రేట్లు తగ్గిన మాట వాస్తవమా, కాదా? అది ప్రభుత్వం క్లారిఫై చేయాలి. ఇందాక గౌరవ సభ్యులు చెప్పారు. గతంలో పి.పి.ఏలు రహస్యంగా చేసుకునే అవకాశాలు ఉండేవి కాని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ కోనసీమ పవర్‌కి సంబంధించి పి.పి.ఏ అగ్రిమెంటు ఏ.పి.ఇ.ఆర్.సి దగ్గరకు వెళ్లింది. ఏ.పి.ఇ.ఆర్.సి వద్దకు వెళ్లిన తరువాత ఎంత కాలానికి అప్రూవ్ చేశారు? అప్రూవ్ చేసిన తరువాత ఎప్పుడు ట్రాన్స్‌కో కోనసీమ పవర్ వారితో పి.పి.ఏ ఎంటర్ అయింది? పబ్లిక్ హియరింగ్ ద్వారా కానీ, ఇతరత్రా కాని ఆ రేట్లు ఎంత కాలానికి అంగీకరించారు? అంగీకరించిన తరువాత ట్రాన్స్‌కో వారు వీరితో పి.పి.ఏలు ఎప్పుడు అగ్రిమెంట్ చేశారు? అదంతా డేట్స్‌తో సహా స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

ఇందాక గౌరవ సభ్యులు వెంకట రెడ్డి గారు చెప్పారు. ఎందుకంటే వారు అధికారంలో ఉన్నారు కాబట్టి --

చైర్మన్:- పాయింట్స్ మాత్రమే అడగండి. ఉపన్యాసం కాదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- ఉపన్యాసం కాదు సర్. క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి బురద వేస్తాము, లేకపోతే ఏది జరిగినా మీదే అనే విధంగా అంటున్నారు. ఇవ్వాళ పేపర్లలో చాలా వస్తున్నాయి. నిన్న గాక మొన్న

వచ్చింది. బదిలీల విషయం ఏమి జరిగిందో – కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి అని చెప్పారు. అవన్నీ కూడా వాస్తవం అనుకోమంటారా?
ను.3.20

అవన్నీ వాస్తవం అనుకోమంటారా అధ్యక్షా? ఒక లెటర్ కోట్ చేశారు అధ్యక్షా. రవీంద్రారెడ్డిగారు, వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ ఒక లెటర్ విషయం కోట్ చేశారు. ఏమి వుంది అధ్యక్షా ఆ లెటర్‌లో. ' మా తండ్రి మూర్తిం యంపిగా పోటీ చేస్తున్నారు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ' అని వుంది. తెలుగుదేశం పార్టీ తరఫున ఆయన పోటీ చేశారు.

( ఇంటరప్షన్స్ )

చాలా వున్నాయి లింక్స్. ' మా తండ్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీలో పోటీ చేస్తున్నారు' అని చెప్పారు. అందులో తప్పు ఏమి వుంది? మా గౌరవ సభ్యులు చెప్పారు. ' కె.యస్. రావు గారి అల్లుడు వున్నారు' అని. మీ పార్టీకి ఏమయినా సంబంధం వుందా అనేది ఆలోచించవలసిన విషయం . ఈ లెటర్ కరెక్ట్ కాదని చెబుతున్నారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. సిబిసిఐడి ఎంక్వయిరీ వేసినట్లు మీ సమాధానంలో చెప్పారు. నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. సిబిసిఐడి ఎంక్వయిరీ మీరు ఏవిధంగా వేశారు? సిబిసిఐడి ఎంక్వయిరీ వేసినప్పుడు ఏయే విషయాలను పరిగణనలోనికి తీసుకున్నారు? స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను.

( బెల్ )

ఇది ఫేక్ లెటర్ అని స్పష్టం చేస్తున్నారు. ఒక ఫేక్ లెటర్ మీద సిబిసిఐడి ఎంక్వయిరీ ఎలా వేస్తారు? ఇది ఎటువంటి ప్రభుత్వం? ఒక ఫోన్ కాల్ వచ్చినా స్పందించవలసిందే. కానీ అది సరిఅయిందా కాదా అనేది వెరిఫై చేసుకొని , వాస్తవమా, కాదా అనేది నిర్ణయించి విచారణ చేస్తే బాగుండేది. లెటర్ వ్రాసిన వ్యక్తి, అందుకున్న వ్యక్తి ఫేక్ లెటర్ అన్నప్పుడు ఏవిధంగా ఎంక్వయిరీ చేస్తారు అని అడుగుతున్నాను.

( మైక్ తొలగించడం జరిగింది )

ఛైర్మన్: ఐ యాం సారీ . రిపిటీషన్స్ వద్దు . రోశయ్యగారూ, జవాబు చెబుతారా? 304 అంటే హాఫ్ యాన్ అవర్ డిస్కషన్. అందరూ ఉపన్యాసాలు మొదలుపెడితే ఎలా? దీనిపైన ఉపన్యాసం యివ్వడానికి వీలులేదు. చాలా మాటలు యిప్పటికే జరిగాయి. గవర్నమెంట్ రిప్లయ్ చెబితే బాగుంటుంది.

SRI G.VENKAT REDDY(Bapatla): Mr. Chairman, Sir, I don't want to touch upon the points raised by my friends here. The letter contains two aspects i.e. payment of Rs. 3.00 crores which is already mentioned by my friends and the second is leakage of letter to the son of Sri Murthy, M.P.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, 304 మీద జరగవలసిన చర్చ కంటే విస్తారంగా చర్చ జరిగింది. అనేకమంది మిత్రులు అటువైపు, ఇటువైపు, దీనిలో భాగస్వాములు కాని మిత్రులు కూడా అనేకమంది మాట్లాడారు. మాట్లాడిన మిత్రులందరి మాటలు నేను వింటూనే వున్నాను. నేను ఒక్కమాట స్పష్టం చేయదలచుకున్నాను. ఈ రాష్ట్రంలో పవర్ ప్రాజెక్ట్స్ పెట్టి ప్రజలకు సరసమైన ధరలకు విద్యుత్ సరఫరా చేయడానికి ఎవరైనా ముందుకు వస్తే వారికి నిరాశానిస్పృహలు కలిగించే ప్రయత్నం మాత్రం మనమందరం చేయకూడదు. ప్రభుత్వానికి ఏమాత్రం అటువంటి భావన లేదని స్పష్టంగా చెబుతున్నాను. అధ్యక్షా, దీనిలో ఒక ఉత్తరానికి సంబంధించిన కథ వున్నది అధ్యక్షా. ఈ ఉత్తరం కాపీస్ అందరి దగ్గర వున్నాయి. తరువాతే మాకు వచ్చింది.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: ఒరిజినల్ ఎవరి దగ్గరా లేదు. అందరి దగ్గర కాపీస్ వున్నాయి. ఒరిజినల్ మాత్రం మీ ముందు వుంచరు అధ్యక్షా. ఒరిజినల్ లెటర్ మీ ముందు వుంచలేదు. మీరు శాటిస్‌ఫై అయినారు. మాపై బురద చల్లే కార్యక్రమం పొద్దున నుండి జరుగుతోంది. నేను ఒక్కటే సూటిగా అడుగుతున్నాను. లెటర్ ఒరిజినల్ ఎక్కడ? అది వాస్తవం అయిందా, కాదా?

( ఇంటరప్షన్స్ )

ఒక పేపర్ మీద నర్సిరెడ్డిగారి సంతకం, రోశయ్య గారి సంతకం నేను ట్రాన్స్‌ఫర్ చేయలేనా ఈనాటి టెక్నాలజీలో? ఒరిజినల్ లెటర్ లేకుండా యింత చర్చ చేయడం, సిబిసిఐడి ఎంక్వయిరీ ఎంక్వయిరీ వేయడం ఏమిటి? ఒరిజినల్ లేకుండా అన్ని ఎంక్వయిరీలు చేయిస్తారా సర్? లెటర్ వుందా లేదా అనేది ఎంక్వయిరీ చేయిస్తున్నారా? పొద్దున నుండి వింటున్నాను, మామీద దుమ్మెత్తిపోస్తున్నారు. నాకు అర్థం కానిది ఒకటే. లేని ఉత్తరంలోని కంటెంట్స్ గురించి మాట్లాడుతున్నారు. ఆ ఉత్తరం వాస్తవమా? ఈ నాటి టెక్నాలజీలో రోశయ్య గారి రాజీనామా ఉత్తరం వ్రాసి , క్రింద వారి సంతకం, ముఖ్యమంత్రి సంతకం కూడా పెట్టిస్తాను. రోశయ్య ఒప్పుకుంటే 15, 20 నిముషాల్లో అలాంటి ఉత్తరం తెప్పిస్తాను. ఊరికే తమాషాగా యిదంతా? ప్రతి దానికి రోశయ్య ప్రభుత్వం ముందుబ అన్నీ ఎంక్వయిరీస్ పెట్టి సభాసమయం , ప్రభుత్వ సమయం వృథా చేసి చంద్రబాబునాయుడు గారి మీద, ఆ ప్రభుత్వం మీద కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు తప్ప మరొక కార్యక్రమం చేయడం లేదు. ఉత్తరం వుంటే సభముందు పెట్టండి. ఎంక్వయిరీ వేయండి. ప్రతి రోజూ మా మీద దుమ్మెత్తిపోసే కార్యక్రమం చేస్తున్నారు. గత ముప్పది రోజులుగా చూస్తున్నాను. ఒక ప్రశ్న ద్వారానో, 304 ద్వారానో, మరొక విధంగానో రాజకీయంగా మమ్ములను యిబ్బందిపెట్టడానికి చూస్తున్నారు. వీరు రోజూ మమ్మల్ని హెరాస్ చేస్తున్నారు. అంతకంటే వీరు చేస్తున్న కార్యక్రమం మరొకటి లేదు. ఇందువల్ల ప్రజలకు ఏమి ఉపయోగం జరిగింది? ప్రజలకు ఉపయోగం జరిగేందుకు గాను ఈ సభకు పంపిస్తే ఇదా వారు చేసేది? ఎట్లా అధ్యక్షా. లేని ఉత్తరం సృష్టించే వారిని సమర్థిస్తారా అధ్యక్షా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మొట్టమొదటి మాట ఏమిటంటే, జనార్దనరెడ్డిగారు మాట్లాడుతూ ' లేటెస్ట్ టెక్నాలజీ వచ్చింది. రోశయ్య సంతకం పెడతాను' అన్నారు. కొంపముంచే పని చేయవాకు నాయనా. రెండవ విషయం అందరం వింటున్నాము అధ్యక్షా. చంద్రబాబునాయుడు పేరు చెప్పింది జనార్దనరెడ్డా? లేక మరెవరైనా అన్నారా?

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం .

శ్రీ కె. రోశయ్య: ఇలా అడ్డం రావడం న్యాయం కాదు.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, వారు తప్పు దోవ పట్టిస్తున్నారు సర్. రోజూ ఒక ప్రశ్న ద్వారానో, 304 ద్వారానో, మరో డిస్కషన్ పెట్టో గతంలో వున్న ముఖ్యమంత్రిమీద దుమ్మెత్తి పోస్తున్నారు అని అన్నారు. నేను గత ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోస్తున్నారని అన్నాను గాని లెటర్ విషయం గాని, చంద్రబాబునాయుడు గారి విషయం గాని మాట్లాడేనా సర్? రోశయ్య గారి సంతకం అంటే ఫ్యాక్స్‌కు పోయో, మీ ఆఫీస్‌కు పోయో చేసి యివ్వమంటే చేసి యిస్తారు. రోశయ్య గారి రిజిగ్నేషన్ లెటర్ ముఖ్యమంత్రికేమీ పంపించను. చెన్నారెడ్డి లాంటి వారికే నువ్వు భయపడవే? నీకు ఈ ముఖ్యమంత్రి ఒక లెక్కా?

శ్రీ కె. రోశయ్య: నాకు లెక్క లేదు గాని మీకు చాలా లెక్క వుంది. లెక్కల వివరాలకు వెడితే అసలు సమస్య పక్కకు పోయి లేనిపోని సంవాదం వస్తుంది. జనార్దనరెడ్డిగారికి కావలసింది ఒకటే. దీనిపైన సూటిగా సమాధానం చెప్పకూడదు. ఏదో అదీ, యిదీ

మాట్లాడి, ఎవరూ ఎత్తకుండానే తానే చంద్రబాబునాయుడు పేరు ఎత్తారు. నేను ఏమన్నానయ్యా? చంద్రబాబునాయుడు మీద దుమ్ముచల్లుతున్నారు అన్నారు. ఫలానా వారు అని పేరుపెట్టి ఆరోపణచేశారా? చెప్పండి.

ము.3.30

అధ్యక్షా, ఇందాక జనార్దనరెడ్డిగారు చివరలో మాట్లాడుతూ కొన్ని ధర్మసందేహాలు వెలిబుచ్చారు. నేను ఒకటే అడుగుతున్నాను, ఈ విషయం గతంలో కూడా అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మీరు ఆ రోజున పరిపాలనలో ఉన్నారు. మీరు దీనిపైన విచారణ చేసి, "All this is false, fabricated, there is no truth in it and it does not require any enquiry" అని మీరు ఏమైనా తేల్చారా? ఎందుకు వదిలిపెట్టి ఊరుకున్నారు? అందువల్ల అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే ఫోకసింగ్ అంతా చంద్రబాబునాయుడుగారి మీదనే అని దయచేసి మీరు అపోహ పడకండి. అంతే కాదు, అసలు కథ ఏమిటి? క్రోనలాజికల్‌గా చూద్దాము.

24.7.1996 -- M/s Oakwell Power Project was selected through international competitive bidding by Government of Andhra Pradesh

31.3.1997 -- Power Purchase Agreements entered for two numbers 100 mw each capacity Barge Mounted projects

అధ్యక్షా, గుర్తు పెట్టుకోండి. గ్రౌండ్ మీద కాదు, ల్యాండ్ మీద కాకుండా బార్జ్ మీద పెట్టేటట్లు రెండూ రెండు వందల మెగావాట్ల చొప్పున.

10.7.1997 -- M/s Oakwell formed M/s EPS Oakwell Power Limited

20.10.1997 -- Government of Andhra Pradesh guarantee issued.

22.5.1998 -- Government of Andhra Pradesh approved change of technology from furnace oil to gas for Barge Mounted one.

అధ్యక్షా, ఇంకా గ్రౌండ్ మీదకు రాలేదు, ల్యాండ్ మీదకు రాలేదు. బార్జ్ మీద ఉండగానే ఫర్నేస్ ఆయిల్ మార్చుకునే దానికి పర్మిషన్ ఇచ్చారు.

19.7.1999 -- M/s EPS Oakwell Power Limited requested for induction of Konaseema Power Corporation as partner since they have obtained gas allocation of 0.9 million cubic metres.

అధ్యక్షా, దాని తరువాత, Government of Andhra Pradesh approved establishment of project by Konaseema Power Corporation. పేర్లు చూడండి అధ్యక్షా. ఓక్వెల్‌తో మొదలుపెట్టి, ఓక్వెల్ మారి M/s EPS Oakwell గా మారి, అక్కడి నుండి మరలా మారి Konaseema EPS Oakwell Power LImited అని మారింది. 200 నుండి 359 మె.వా. కెపాసిటీతో పెట్టుకునే దానికి, అంతే కాకుండా on par with the lowest fixed cost of M/s Gouthami permission was granted for setting up on land instead of barge. On 15.12.2000 on the request of the company, capacity enhanced from 359 mw to 445 mw. అధ్యక్షా, 100తో మొదలయి 2 సెట్లు 200 చొప్పున, ఆ 200 కూడా బార్జ్ మీద పెడతామన్నారు. అక్కడి నుండి అనేక కంపెనీలు కలిసాయి. 359 కు వెళ్లింది. 359 నుండి 445కు వెళ్లింది. అంతేకాకుండా అధ్యక్షా

19.2.2001 -- GAIL has increased gas allocation to 2.0 million cubic metres a day

including fall back allotment of 0.2 mcmd suitable for generation of power at 80% P.L.F.

5.12.2001 -- Amended and restated PPA sent for consent in compliance with Reforms Act, 1998

12.4.2003 -- Consent given by the Commission duly following regulatory process

26.5.2003 -- APTRANSCO entered into amended and restated PPA

27.2.2004 -- Company reported financial closure and works are under progress

26-3-2005కు 140 మె.వా. కల్గినటువంటి రెండు గ్యాస్ టర్బయిన్స్ కమీషన్ అవుతుందని. ఇలా అధ్యక్షా, క్రానలాజికల్‌గా చూస్తే, ఒక పవర్ ప్రాజెక్టు, దీనిని మినహాయిద్దాము, ఆంధ్ర దేశంలో మరో పవర్ ప్రాజెక్టు వచ్చినపుడు, అనేక ఛేంజెస్, ఒకరు, ఇద్దరు, ముగ్గురు ఇలా తరువాత కలవడం జరిగింది. కెపాసిటీ కూడా 200 దగ్గర నుండి 359కు, అక్కడి నుండి బార్జ్ కాకుండా ల్యాండ్ మీదకు తీసుకొని రావడం, తరువాత 445 కు రావడం. వీటన్నింటికి కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఈ మార్పులు ఒప్పుకోకపోయినప్పటికీ కూడా ఇక్కడ చేయడం, ఇవన్నీ చూస్తే ఎవరికైనా దీనిపైన విచారణ చేయాలనే భావన కల్గుతుందా లేదా తమరు ఆలోచించమని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ మూడు కోట్ల రూ.లు పెద్ద అమౌంట్ అని నేను అనను. ఈ రాష్ట్రంలో ఎన్నో వింటున్నాము. ఎన్నెన్నో జరుగుతున్నాయి. కాదూ, మూడు కోట్ల కోసం ఇంత పెద్ద హడావుడి, ఇదంతా ఉంటుందని నేను అనుకోను.....

(శ్రీ పి.కేశవ్ మరియు డా.ఎన్.జనార్ధనరెడ్డిల నుండి అంతరాయం )

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఇది ఫోర్జ్‌డ్ లెటర్ అని గత అసెంబ్లీలో చర్చకు వచ్చినపుడే క్లియర్‌గా చెప్పాము. సింగపూర్ కోర్టులో కూడా ఇరు పార్టీల వారు అగ్రీ అయ్యారు, ఈ లెటర్‌తో సంబంధం లేదు, ఎక్కడి నుండి వచ్చిందో మాకు తెలియదని చెప్పారు. కోర్టులో కేసు కొట్టేశారు......

ఛైర్మన్ : ఒక నిమిషం వినండి, రోశయ్యగారు ఆ విషయానికి ఇంకా రాకముందే మీరు చెపితే ఎట్లా?

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, రామారావుగారే పత్రికలో స్టేట్‌మెంట్ ఇచ్చారు ఇది వాస్తవం కాదని. తరువాత 1999 సంవత్సరంలో పిపిఎ కుదుర్చుకుంటే, రోశయ్యగారు 2000 సంవత్సరం నుండి చదువుకుంటూ వస్తున్నాడు. పిపిఏలో అన్ని పార్టీలకు చెందిన వ్యక్తులున్నారు. కె.ఎస్.రావు, ఎం. పి.గారి అల్లుడు కూడా ఈ రామారావు. మా ఎం .పి. మూర్తిగారి పేరు ఒకటే తీస్తున్నారు. మూడు కోట్ల రూపాయలు ఎంత అంటున్నారు. నిన్న పాపం ఒక మహిళ వచ్చి కోటి రూపాయలు ఇవ్వమని అడిగింది, పాపం ఇచ్చేయవచ్చు కదా !

ఛైర్మన్ : మీరు ఇప్పుడు చెప్పింది ఏదీ రికార్డుల్లోకి పోదు.....

శ్రీ పి. కేశవ్ :అధ్యక్షా, నేను అడిగిన దానికి జవాబు రాలేదు....

శ్రీ కె. రోశయ్య : కేశవ్‌గారూ, I am not yielding. అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు లేవగానే నేను మర్యాదగా ఉండి ఈల్డ్ అయి, వారేదో నేను మాట్లాడిన మాటల గురించి చెపుతారనుకున్నాను. నేనేమి మాట్లాడకుండానే, మూర్తిగారి పేరు నేనేమి చెప్పలేదు, కావూరి సాంబశివరావు పేరు నేను చెప్పలేదు. ఎక్కడెక్కడికో పరుగెత్తి, పరుగెత్తి ఆయాసం వస్తుందయ్యా నీకు, ఎందుకు అంత పరిగెత్తుతావు? వారేదో ఆడమనిషంటా, కోటి రూపాయలు ఇవ్వాలంటా ! బహుశా ఆయన దగ్గర కావలసినంత

ఉండి ఉంటుంది, ఆ కోటి రూపాయలు ఇచ్చే శక్తి నీకే ఉంటుంది. నాకుంటుంది అని అనుకోవడం లేదు. అధ్యక్షా, మాట్లాడేటప్పుడు ఏదైనా వ్యంగ్యంగా మాట్లాడితే పరవాలేదు. సందర్భం లేకుండా, జనార్దనరెడ్డి నేను చెపుతున్నాను, ఇలా సందర్భం లేకుండా అమర్యాదకరంగా, సభను అగౌరవపరిచే విధంగా మీ ఇష్టం వచ్చినట్లుగా మీరు మాట్లాడితే ఒకటికి నాలుగు తినడానికి రెడీగా ఉండి మాట్లాడు, వన్ ఈస్ట్ ఫోర్. ...

(డా.ఎన్. జనార్దన రెడ్డి నుండి అంతరాయం )

నో ..నో..... I am not yielding....No...I am sorry. దయచేసి కూర్చోండి. చాలు, చాలు. మర్యాదగా ఉన్నారు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

అధ్యక్షా, I am not yielding. You have had your say. మీకు అవకాశం ఉన్నా, లేకపోయినా మీరు మాట్లాడుతుంటే మాట్లాడకుండా కూర్చొన్నాను. దయచేసి కూర్చొండి. నేను ఈల్డ్ కావడం లేదు.

అధ్యక్షా, ఆ వివరాలే కాకుండా, ఒకసారి టారిఫ్ చూస్తే, ఇందాకే మిత్రులు ఎవరో అన్నారు. కోనసీమ 97 పైసలు అన్నారు. అధ్యక్షా, 97.50 పైసలు ఫిక్స్‌డ్ ఛార్జెస్. 86.77 వేరియబుల్ ఛార్జెస్. టోటల్ చేస్తే, పర్ యూనిట్ 184.27 పైసలు. అందువల్ల 97 పైసలే అనే ఇంప్రెషన్ కరక్టు కాదు. వేరియస్ ఛార్జెస్, ఫిక్స్‌డ్ ఛార్జెస్ కూడా కలుపుకోవలసిన అవసరం కూడా ఉంది. అధ్యక్షా, నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఏమిటంటే, ఇన్ని సందేహాలు ఉన్నప్పుడు, ఇన్ని వేరియేషన్స్ ఉన్నప్పుడు మేము విచారణ చేస్తాం అన్నాము. ఈ ఉత్తరం ఫేక్ అన్నారు, కన్‌కాక్టెడ్ అన్నారు. దానిని కూడా తేల్చుదాము అని అనుకున్నాము.

మ.3.40

అంతే కాని, ఈ ఉత్తరం కరెక్టుగా ఉందని, మేము విచారణ లేకుండానే ఎవరి నెత్తి మీదనో బురద చల్లే ప్రయత్నం చేయడం లేదు. అలా బురద జల్లే కార్యక్రమం ఎవరికైనా ఉందేమో. కాని మాకు సంబంధించినంత వరకూ ఈ రంగాన్ని సవ్యంగా నడిపేందుకే ప్రయత్నం. దీని మీద అపోహలు వచ్చి శాసనసభలో సుదీర్ఘమైన చర్చ జరిగిన అంశం మీద ఆనాడు అర్థాంతరంగా ఆపి వేశారు. ఆనాడు ప్రభుత్వమే దీనిని క్లోజ్ చేసి ఉంటే, ఈ రోజు రీఓపెన్ అయ్యే అవకాశం లేదు. ఎన్ని సందర్భాలలో ప్రభుత్వ పరిశీలనలోకి వచ్చినపుడు అన్నీ చూచే ఇక్కడకు వస్తున్నాయా? అన్నీ ప్రస్తావన చేస్తున్నామా? కొన్ని చూస్తాము, క్లోజ్ చేస్తాము, తగిన ఎంక్వయిరీ చేసి. అలాగే ఇది కూడా జరిగి ఉంటే బాగుండేది. It is an unpleasant job.

విచారణ, విచారణ అంటూ పెద్ద అందరూ మాట్లాడేరు. ఈ ప్రభుత్వం కూడా చాలా జాగ్రత్తగా విచారణ జరిపిస్తుంది. ప్రతిదానికీ విచారణ చేస్తున్నారు, ప్రతి దానికి ఎంక్వయిరీ అంటున్నారు, గత ప్రభుత్వం మీద కక్ష సాధించే ప్రయత్నం చేస్తున్నారని, ఆ ఇంప్లికేషనులోకి పొరబాటున కూడా రాకూడదని, చాలా జాగ్రత్తగా, ఎంతో ఓర్పుతో ఉన్నా, అవతలి వైపు నుంచి, మేము లేచి లేవగానే '' వెయ్యి ఎంక్వయిరీ, దమ్ముంటే వెయ్యి ఎంక్వయిరీ '' అంటూ తొడ కొడుతూ వుంటే ఎక్కడ చావ మంటారు. అధ్యక్షా. వెయ్యకపోతే మా నిజాయితీని, పాతివ్రత్యాన్ని రుజువు చేయడానికి అవకాశం ఇవ్వరా అనే మాట అంటారు. కాబట్టి ఆ మాటకు ఆస్కారం లేకుండా ఉండాలని చేస్తున్నాం.

( శ్రీ నాగం జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

జనార్ధన రెడ్డి గారూ, నేను పూర్తి చేశాక you will have your say. ఫరవా లేదు.

అధ్యక్షా, మామూలుగా పవర్ ప్లాంటులో ఉదాహరణకు, ఎల్.వి.ఎస్. ప్లాంట్ వైజాగ్‌లో ఉంది. ఈవేళ పవర్ జనరేషన్ లేకుండానే సంవత్సరానికి రూ.35 కోట్ల 68 లక్షలు చెల్లిస్తున్నాము. ఒక్క యూనిట్ కూడా పవర్ తీసుకోవడం లేదు. కాని మనం చేసుకున్న ఎగ్రిమెంట్ అమలు చేయాలి కాబట్టి రూ.35 కోట్ల 68 లక్షలు చెల్లిస్తున్నాము. దీని పేరు కూడా లార్డ్ వెంకటేశ్వర ప్లాంట్ ఎట్ వైజాగ్. దీన్ని గురించి ఆంధ్రజ్యోతి దిన పత్రికలో పదే పదే మెన్షన్ చేశారు. ఫొటో కూడా వచ్చింది.

గవర్నమెంట్ ఎన్‌హేన్స్‌మెంట్ ఆఫ్ కెపాసిటీకి ఒప్పుకున్నందు వల్ల 200 మెగావాట్ల నుంచి 445 మెగావాట్లకి ఒప్పుకున్నందు వల్ల to increase any capacity of 245 mw results in additional payment of fixed charges of Rs.167.40 crores. ఇది అడిషనల్ కమిట్‌మెంటు. దయచేసి ఆలోచించండి. ఏదో 3 లేక 5 కోట్ల రూపాయలు అని కాదు. ఈ కమిట్‌మెంటు వల్ల కెపాసిటీ ఎన్‌హేన్స్‌మెంట్ చేసుకోడానికి చాలా లిబరల్‌గా పర్మిషన్ ఇచ్చినందు వల్ల ఈ వేళ ఫిక్సెడ్ చార్జీలు కింద సంవత్సరానికిరూ.167 కోట్ల 40 లక్షలు అదనంగా రాష్ట్రం భరించవలసి వస్తోంది. ఇది సీరియస్ ఇష్యూ అవునా కాదా అనే యాంగిలే తప్ప మరొకటి కాదు.

అంతేకాకుండా అధ్యక్షా, కోనసీమ పవర్ కార్పొరేషన్ అనేది డైరెక్టుగా బిడ్డింగ్ ద్వారా రాలేదు. They came through backdoors. They joined EPS Oakwell. They did not get the project directly through international competitive bidding. ఇది అందరికీ తెలుసు దొడ్డి దారిన వచ్చి చేరేరన్నది, అన్నపుడు జనరల్‌గా సందేహాలు వస్తాయి. దీనిని నివృత్తి చేసుకోవడానికి విచారణ చేస్తున్నాం. ఆ విచారణ కూడ ఎవరో అనుకున్నట్లు కాదు. విచారణ చేస్తున్నది సి.బి.సి.ఐ.డి. వారికి కావలసిన డాక్యుమెంట్లు ఇచ్చి, గోప్యంగా, గౌరవ ప్రదంగా చేద్దామనే తప్ప ఇంకో రకంగా చేయడానికి సిద్ధంగా లేము. మా ధ్యేయం ఒకటే. సవ్యంగా వ్యవహారాలు జరగాలి. పవర్ సెక్టార్ రిఫారమ్సు బాగా అమలు జరగాలి . పవర్ సెక్టర్ బాగు పడాలి. consumsers కు better services కావాలి. తలకు మించిన భారం కాకుండా అదుపులో ఉండాలి అందుకే కక్షలుగాని, కార్పణ్యాలు కాని లేకుండా In totality, letter తో మొదలు పెట్టి క్రానలాజికల్‌గా ఈ మూడు కంపెనీలు ఉన్నా బార్జి నుండి ల్యాండు మీదకు ఎట్లా వచ్చింది. మరలా ల్యాండు నుంచి ఎక్కడకు పోతోందో తెలియదు. వీటన్నిటి మీద సమగ్రంగా విచారణ చేస్తున్నాము. సి.బి.సి.ఐ.డి తో విచారణ చేయించి ఎవరు దోషులో చూడాలి . Circumstantial evidence చూడాలి. కొన్ని సందర్భాలలో ఒక సంఘటన జరుగుతుంది. అక్కడ మనిషి ఉన్నాడా లేదా అన్నది మనం నిర్ధారించ లేక పోవచ్చు. అందువల్ల సర్కమ్‌స్టాన్షియల్ ఎవిడెన్స్ ను బట్టి ప్రొసీడ్ కావడానికి ఇష్టపడటం లేదు. సబబైన ఎంక్వయిరీ చేయిద్దాము. వాస్తవాలు చూద్దామన్న ఉద్దేశ్యంతో ఉన్నాము. సభ్యులు అర్థం చేసుకుని మీ వద్ద సమాచారం ఏదైనా ఉంటే ఇచ్చి మా ఎంక్వయిరీ కి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ : నేను అడిగిన దానికి జవాబు చెప్పలేదు. సభను తప్పుదోవ పట్టించారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, 304 లో క్వశ్చన్స్, ఆన్సర్స్ లేవు. నేను చెప్పాల్సింది చెప్పాను.

శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి : స్పీకర్ సార్, బిగ్‌బాస్ ఎవరో మిత్రులు కేశవ గారికి బాగా తెలుసనుకుంటాను. ఎవరు బిగ్ బాసో వారు చెప్పగలరు. రూ. 3 కోట్ల ముడుపులు తీసుకున్నదెవరో వారికి తెలుసు. వారు చెప్పిన ఇన్ఫర్మేషన్ సింగపూరు హైకోర్టులో ఇరుపార్టీలు – ఎనర్జీ పవర్ సిస్టమ్స్, ఓక్‌వెల్ మధ్య కొట్లాడుకుని కోర్టుకి పోయారు. అది వాస్తవమే. సింగపూర్

హైకోర్టు కి పోతే ఆ కోర్టులో ఈ లెటర్ ఫైల్ చేశారు. It is a fact. ఎవరు సభను తప్పు దోవ పట్టించారు. జేమ్స్ కేసినకు ఉత్తరాన్ని రాయలేదని వీరంటున్నారు. సింగపూర్ హైకోర్టులో ఆ ఉత్తరం రామారావు నాకు రాశారని కన్‌ఫర్మ్ చేశారు. అఫిడవిట్ ఫైల్ చేశారు. It is a fact . కేసినకు రామారావు ఉత్తరం రాసింది ఫ్యాక్ట్. అందులో మోడ్ మెన్షన్ చేశారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. Mr.T.K.Prasad of Uni Ads is an established intermediary of the Big Boss. దయచేసి ఈ కోణంలో కూడా దర్యాప్తు చేయించండి. Everybody knows that Mr.Krishna Prasad is a close associate of Mr.Chandrababu Naidu. That is a known fact.. దీనిలో ఏమీ లేదని ప్రభుత్వం కూడా బిగ్ బాస్‌ని వదిలి పెడుతున్నారు. బిగ్ బాస్‌కి 3 కోట్ల ముడుపులు ముట్టాయి. ఇందులో పెద్ద angle-- gas allocation, power purchases. వాస్తవాలు బయటకు రావాలంటే సి.బి.ఐ ఎంక్వయిరీ ఖచ్చితంగా వేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. This should be enquired into by C.B.I.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రవీంద్ర రెడ్డి గారు చెప్పిన వన్నీ పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ చేయిస్తాము.

( అంతరాయం )

ఛైర్మన్ : నేను దేవేంద్ర గౌడ్ గార్కి పర్మిషన్ ఇస్తే ఆయన మాట్లాడక పోతే ఎట్లా?

శ్రీ పి. కేశవ్ : నేను చెప్పనివి వారు చెప్పారు.

CHAIRMAN: I am sorry. మీరడిగినపుడల్లా నేను పర్మిషన్ ఇవ్వాలా? సభ నడవాలంటే కొన్ని పద్ధతులకు అలవాటు పడాలి. I am sorrry. I cannot give. I am permitting only Devender Goud Garu. If he wants to talk he can talk. Otherwise none. I am sorry. I am not permitting you. That is not good.
మ . 3 . 50

ఛైర్మన్ : మాట్లాడాలంటే దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడవచ్చు . లేకపోతే డిమాండ్స్‌కు వెళదాము .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మధ్యాహ్న 1 . 30 లకు ప్రారంభమయింది . చాలా తర్జనభర్జనలు అయిన తరువాత మేము కూడా ఇక్కడ నుండి అబ్జర్వ్ చేస్తున్నాము . టెక్నికల్ , మిగతా విషయాలు అయిన తరువాత మొత్తం చర్చ అంతా ఒక లెటరు చుట్టూ పరిభ్రమించింది . మేము అనుకున్నాము డిబేట్ అయిన తరువాత - the Hon'ble Minister would say that the letter is false. ఈనాడు టెక్నికాలిటీ ఎంతవరకు వచ్చింది అంటే ఫోర్జరీగా ఎవరి సంతకం అయినా తీసుకోడానికి వీలుంది . ఆ విధంగా వచ్చింది కనుక ఫోర్జరీ లెటరు అని ఆ టైంలో చెప్పాము, ఇప్పుడు కూడా చెబుతున్నాము . అదే లెటరు తెచ్చి పొలిటికలైజ్ చేస్తున్నారు అని చెప్పాము . వారి ప్రభుత్వం ఉంది . న్యాచురల్‌గా ఈ డిబేట్ ఈ రోజు ఇచ్చింది ఇంకెవరో కాదు . కాంగ్రెస్‌పార్టీ సభ్యులే ఇచ్చారు, ప్రభుత్వం వారిదే ఉంది . వాళ్ల కొన్ని విషయాలు చెప్పదలచుకున్నారు, ప్రభుత్వం సిబిసి ఐడికి ఇచ్చామని చెప్పారు . నాకు అర్థం కానిది గవర్నమెంట్ మీ చేతిలో ఉంది, ఒక ఎంక్వయిరీకి ఆర్డరు ఇచ్చారు, ఆ విషయంపై డిబేట్ చేయాల్సిన అవసరం ఏమిటి ? ఇంతసేపు సభాసమయం వృధా చేసిన తరువాత ఫైనల్‌గా ప్రభుత్వానికి కొత్తవిషయం ఏమి తెలిసిందో నాకు అర్థం కావడంలేదు . డిబేట్ ఎందుకు తెచ్చారో అర్థ కావడంలేదు . ఇప్పటికీ గౌరవమంత్రిగారిని ఒకటే కోరుతున్నాను . ఏదన్నా లెటరు ఒరిజినల్ వస్తే ఏదన్నా ఎంక్వయిరీ ఏజెన్సీ ఫొరెన్సిక్ ల్యాబ్‌కు రిఫర్ చేస్తారు . కరక్టా కాదా అనే నిర్ధారణకు ఎక్స్‌పర్ట్స్‌ను పంపుతారు . ఒరిజినల్ లెటరు ఉంటే తప్ప ఏ ఏజెన్సీకి వేసినా, ఫాల్స్ అనేది తేలుతుంది తప్ప ఇంకొకటి కాదని నేను చెప్పదలచుకున్నాను . ఇది కాకపోతే మెరిట్స్, డీ మెరిట్స్‌కు వెళ్లడంలేదు. మీరు

చాలా మాట్లాడుతున్నారు . You can decide now. Nobody is stopping you. మేము మిమ్ములను ఆపలేము . ఆపే అవసరం లేదు . ఏమి చేయదలచుకున్నారో చేయండి . క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు . పిపిఎస్ రెవ్యూ చేస్తున్నారు అన్నారు . ఆ విధంగా చేసి, రేట్లు తగ్గించగలిగితే మేమంతా సంతోషిస్తాము . అందులో ఏ మాత్రం వెనక్కుపోము . ఈ ప్రాజెక్టులో కూడా మీరు థరోగా చేసుకోండి, ఇందులో ఏ మాత్రం బెనిఫిట్ అయినా మేము సంతోషిస్తాము . ఎలిగేషన్స్ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు, ప్రభుత్వం మీ చేతిలోక వచ్చి రెండున్నర మాసాలయింది . అన్ని ఛానల్స్ నుండి ఇన్ఫర్మేషన్ తెప్పించుకోడానికి అవకాశం ఉంది . ఆ రోజు చేసిన డిబేట్, ఈ రోజు మొత్తం రెండున్నర గంటలు చేసిన డిబేట్‌లో ఏ విధమైన కొత్త విషయాలు గమనించారో నాకు అర్థం కాలేదు . ఇంకెవరికయినా అర్థం అయివుంటే నేను వారికి శెల్యూట్ చేస్తాను . కొత్త విషయాలు వస్తే తప్పనిసరిగా అంగీకరించేవాడిని . ప్రభుత్వం మీ చేతికి వచ్చి మీరు ఎలిగేషన్ చేసిన వ్యక్తులు మీరు ఇక్కడ వుండి ఇంత డిబేట్ చేసిన తరువాత, మేము ఎంక్వయిరీ చేస్తున్నామని ఏ ఎంక్వయిరీ అయినా మీరు చేయడానికి అధికారం ఉంది కనుక సిబి ఐ వేయవచ్చు. దానికి సభ పర్మిషన్ అవసరం లేదు . సభ్యుల అనుమతి అవసరం లేదు . ఎలాంటి ఎంక్వయిరీకయినా రూల్స్ పర్మిట్ చేస్తాయి అటువంటి అవకాశం మీకు ఉంది . ఈ సభలో పెట్టి డిబేట్ చేసి తద్వారా లబ్ధి పొందాలని వాళ్లు అనుకుంటున్నారు . ఇప్పటికి 12 ఎంక్వయిరీలు వేశారు, ఇది 13వ ఎంక్వయిరీ, ఇంకా 30, 40 వేసినా, కక్ష సాధింపులు చేయండి, అపోజిషన్ అందరినీ జైలులో పెట్టి మమ్ములను రాష్ట్రంలో లేకుండా చేద్దామని అనుకుంటే మీ ఇష్టం . ప్రజలు ఉన్నారు . ఎవరి అప్రోచ్ ఏ విధంగా ఉంది, ఎవరు ఏమిటి , కొత్త ప్రభుతం వస్తే ఏమి చేయదలచుకున్నారు ఆ విషయాలు తెలుసుకోవాలని ప్రజలు ఉన్నారు . చాలా విషయాలు మీరు చెప్పారు . ఈ సభలో గత రెండున్నర నెలల కాలంగా కొత్తవి చెప్పలేదు . ఎలక్షన్లలో చెప్పారు . నమ్మించారు . వోట్లు వేసుకున్నారు . గెలిచారు . అధికారం మీ చేతిలోకి వచ్చిన తరువాత ఇంకా తృప్తి పడకుండా రకరకాల కొత్త కొత్త ఎలిగేషన్స్ తేవాలని ప్రయత్నం చేస్తున్నారు . పొలిటికల్‌గా లాభం వస్తుందని మీరు ఏవిధంగా అనుకుంటున్నారో దానివలన నష్టం వస్తుంది , ప్రజలు అసహ్యించుకుంటారు, వ్యక్తిగత కక్షలకు అలవాటు పడ్డ ప్రభుత్వ, వ్యక్తుల సముదాయం కనిపిస్తుంది తప్ప కొత్త విషయం కనిపించడంలేదు . నేను మొదటే ఎందుకు మాట్లాడలేదు అంటే ఏదన్నా ఉంటే ఒరిజినల్స్ తెస్తారు, లేకపోతే జరిగేది జరుగుతుందని అనుకున్నాము కొత్త విషయాలు చెబుతారు, దాని మూలంగా మాట్లాడవచ్చు అనుకున్నాము ఇందులో ఏ కొత్త విషయం లేకుండా మీ నోటి దురుసుతనం ప్రదర్శించాలని చేస్తున్న ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు . దీనిపై నేను చాలా గట్టిగా ఈ ప్రభుత్వధోరణిని , ఏదైతే మీకు న్యాయంగా పరిపాలన చేయడానికి అవకాశం ఇచ్చారో, మంచిపనులు చేయడానికి, మాకంటే ఉత్తమమైన పరిపాలన చేయమని అధికారం ఇచ్చి కూర్చోబడితే ఈ శాసనసభలో ఏ ఒక్క కొత్త విషయం శాసనసభలో తేకుండా, ఇలాంటి కార్యక్రమాలు ప్రతిరోజు తెచ్చి మీరు సంతోషపడడం, మీలో ఉన్న కక్ష, ద్వేషాన్ని ఈ విధంగా ప్రదర్శించడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు . I am reailly sorry about this.

మ.4 .00

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : దేవేందర్ గౌడ్‌గారు కక్ష సాధింపు అనే పద్ధతిలో వ్యవహారం చేస్తున్నాము అని ఒక ఉపన్యాసం ఇచ్చారు . I want to make it absolutely clear. I categorically say that we are not here to take revenge at all. మాకు ఎందుకు రెవెంజ్ ? ఎవరికి పట్టింది ? ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారు అధ్యక్షా , వారు అంటారు మెంబర్‌కు ఉన్న రైట్ వారికి గుర్తు చేయాలా ? గత 5 సంవత్సరాలుగా హోంమినిస్టరుగా పనిచేశారు, అంతకుముందు మంత్రిగా ఉన్నారు, మెంబరుకు 304 ఇచ్చే రైట్ ఉందా లేదా అనే విషయం ఆయన కు ఈ సభ ద్వారా చెప్పించే అవసరం కలగడం దురదృష్టకరం . మెంబరు 304 ఇవ్వకూడదా ? స్పీకరు ఎడ్మిట్ చేశారు . సభ ముందుకు వచ్చింది . It is the responsibility of the Government to reply. ఇంత అన్యాయంగా మాట్లాడడం భావ్యం కాదు . మన అందరి కళ్ల ముందు కనిపిస్తుంది . గడచిన 10, 15 రోజులుగా పుంఖానుపుంఖాలుగా ఆంధ్రజ్యోతి పేపర్లో న్యూస్ ఐటంగా వస్తున్నాయి, ప్రైవేటు పవర్ ఉత్పత్తిదారుల దోచుకుంటున్నారనే విషయం విశదంగా వచ్చింది . గడచిన 7, 8

సంవత్సరాలుగా ఈ ఏపి జెన్‌కో పూర్తిగా మార్జినలైజ్ కాబడ్డాయి . ఏపి జెన్‌కో చాలా గొప్ప ఇనిస్టిట్యూషన్ - it is one of the few Institutions in the Country. ఏపి జెన్‌కో టోటల్‌గా మార్జినలైజ్ చేసి దానివలన ఉత్పత్తి కొత్తగా యాడ్ చేసుకునే కెపాసిటీ ఏపి జెన్‌కోకు బాగా వున్నా, పూర్తిగా పక్కకు పెట్టి ప్రైవేటు పవర్ ఉత్పత్తిదార్లు చాలా అందంగా ఉంటారని, వారి పవర్ చాలా బాగుంటుందని, క్వాలిటీ పవర్ వస్తుంది అనే పద్ధతిలో ఏదైతే వ్యవహారం చేశారో, వాళ్లు రాష్ట్రాన్ని ఏ విధంగా పుట్టి ముంచుతున్నారు అనే విషయం కనీసం ఇప్పుడయినా గమనించుకోలేకపోతే, దేవేందర్ గౌడ్‌గారూ, మీరు ఇంతవరకు చేసిన నిర్వాకం బాగుంటుంది అని నమ్ముతున్నారా ? ఏపి జీపిసిఎల్ గవర్నమెంట్ కంపెనీ, దాని ఫిక్స్‌డ్ కాస్ట్ 90 పైసలయితే, ప్రైవేటు ప్రొడ్యూసర్స్ దగ్గర రు 1 . 30 పైసల నుండి రు 1 60, 1 .70 ఉండడానికి కారణం ఏమిటి ? ఎందుకు చేశారు ?

( టిడిపి గౌరవసభ్యుడు డా ఎన్ జనార్థన రెడ్డి మాట్లాడడానికి తమస్థానం నుండి లేచారు )
ఆయనేదో మాట్లాడుతారట, మాట్లాడమనండి .

ఛైర్మన్ : కూర్చోండి మీరు దయచేసి .

( డా ఎన్ జనార్థన రెడ్డి దినపత్రిక కటింగ్ సభకు చూపి తమస్థానంలో కూర్చున్నారు )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : దీనివలన సాలీనా రు 200 కోట్లు ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్స్‌కు ఇస్తున్నారు , రీ నెగోషియేట్ చేయాలని 5 సంవత్సరాల క్రితం కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, సుప్రీంకోర్టు జడ్జికి సమానమైన స్థాయి కల అధికారి రిపోర్టు రాసి ఇచ్చినా, వరుసగా రెండు సంవత్సరాలు రాసి ఇచ్చారు . విద్యుత్ రీ నెగోషియేట్ చేయండి అని క్యాటగరికల్‌గా చెప్పారు . ఏమన్నా ప్రయత్నం చేశారా చేయలేదు . ఈ వేమగిరి, జివికె, గౌతమి, కోనసీమ 4 ప్రాజెక్టుల విషయంలో లోన్ క్లియరెన్స్ కోసం గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా దగ్గర వీటికి కావలసిన ఫ్యూయిల్ ఇవ్వడానికి గ్యాస్ లేకపోయినా వారి దగ్గర వుందని ఆ ఇనిస్టిట్యూషన్‌కు ప్రెజెంటేషన్ కూడా ఇప్పించారు . నేను మూడు రోజుల క్రితం ఓఎన్‌జిసి ఛైర్మన్‌తో మాట్లాడాను . గ్యాస్ లేదని మీరు అంటున్నారు, ఇప్పుడు ప్రైవేటు ప్రొడ్యూసర్స్‌కు కావలసినంత గ్యాస్ లేదు . 78, 80 పర్సంట్ ఇవ్వడంలేదు . ఓఎన్‌జిసి కొత్త ప్రొడక్షన్ లేదు . రిలయెన్స్ 2007 కు గానీ రాదు . ఇవన్నీ జివికె, వేమగిరి, కోనసీమ, గౌతమి ఈ నాలుగు 2005 మధ్యలో ప్రొడక్షన్‌కు వస్తుంది . ప్రొడక్షన్ లోకి వస్తున్న వాటికి సంబంధించి పిపిఎల్ ఎందుకు ఇచ్చారు, ఏమిటి సంగతి మోటివేషన్ నేను 100 శాతం చెప్పలేను గానీ, ఫ్యూయల్ గ్యాస్ బార్ నాఫ్తా ఉంటాయి . వాటికి సంబంధించి పిపిఎల్ ఎంటర్ అయ్యేప్పుడు నాఫ్తా విపరీతమైన కాస్ట్ ఉండి, పవర్ ప్రొడ్యూస్ చేయడానికి వీలులేదు అనే విషయం తెలిసినా ఫ్యూయల్ విషయలో గ్యాస్ బార్ నాఫ్తా 2005 మిడిల్ అంటే వచ్చే సంవత్సరం ఈ రోజుల వరకు ప్రొడక్షన్‌లోకి తెచ్చుకుని రడీగా ఉంటామని అన్నారు . ఒక్క కంటైనర్ నాఫ్తా వారి దగ్గర పెట్టుకుని మా దగ్గర పవర్ తీసుకోండి అంటే ఎలక్ట్రిసిటీ బోర్డు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటుంది . వారి దగ్గర పవర్ కొంటే నాఫ్తా కాస్ట్ యూనిట్‌కు రు 4 . 50 , ఫిక్స్‌డ్ కాస్ట్ మరొక 95 పైసలు అవుతుంది . రు రు 5 . 50 యూనిట్ కాస్ట్ పెట్టి పవర్ కొనాలా ? దయచేసి పవర్ ప్రొడ్యూస్ చేయవద్దు మహాప్రభో అని చేయకపోవడానికి 95 పైసలు ఇస్తామని ఏపి ట్రాన్స్‌కో చెప్పాలా ? ఆ విధంగా పవర్ వారి దగ్గర తీసుకోకుండా పోయిన సంవత్సరానికి రు 1000 కోట్లు, రు 1100 కోట్లు వారికి చెల్లించాల్సి వస్తుంది . ఈ రోజు చూస్తున్నాము లార్డ్ వెంకటేశ్వరా పవర్‌కు ( ఎల్‌వి ఎస్ ) గడచిన సంవత్సరంలో రు 36 1/2 కోట్లు పవర్ ప్రొడ్యూస్ చేయకుండానే , ఆ కంపెనీ ఫ్యూయల్ మీద పనిచేస్తుంది . ఫర్నేస్ ఆయిల్ పవర్ ప్రొడ్యూస్ చేయించుకోగలిగితే ఫ్యూయల్ కాస్ట్ రు . 3 కంటే తక్కువ ఉంటుంది, మరొక రు 1, లేక రు 1 . 25 పైసలు ఫిక్స్‌డ్ కాస్ట్ మొత్తం రు 4 దాటిపోతుంది కాబట్టి పవర్ తీసుకోకపోతే, ట్రాన్స్‌కోపై కోర్టుకు వెళితే, హైకోర్టు, సుప్రీంకోర్టు చెప్పింది కాబట్టి ఇస్తున్నాము అని ట్రాన్స్‌కో అంటారు . పవర్ తీసుకోకుండా రు 36 కోట్లు ఇస్తున్నా . చిన్న చిన్న కంపెనీలకు రు 36 కోట్లు ఇస్తే ఎంతో కొంత సర్వైవ్ అవుతుంది . ట్రాన్స్‌కో ఎంటే ఎలక్ట్రిసిటీ బోర్డు అయితే రు 1100 కోట్లు ప్రతి సంవత్సరం పవర్

కొనకుండానే ఇస్తే - Will the Government or the Electricity Board survive? ఇదంతా ఎందుకు జరిగింది . We are not here to say - బిగ్‌బాస్ ఫలానా వాళ్లు అని మేము అనడం లేదు . బిగ్‌బాస్‌కు సొమ్ము ఇచ్చినదానివలన వారికి ఎగ్రిమెంట్‌లో కొంత మేలు జరిగిందా ? ఎగ్రిమెంట్‌లో మేలు జరగడం కోసం ఈ డబ్బు ఇవ్వడం జరిగిందా ? చూచి చేశారా, చూడకుండా చేశారా మాకు తెలియదు . ఎగ్రిమెంట్ మటుకు తెలిసో తెలియకో, సంవత్సరానికి గ్యాస్ లేకుండా రు 1000 కంపెనలకు ఇచ్చి కళ్లు మూసుకుని అగ్రిమెంట్ రాసుకున్నారా మాకు తెలియదు . ఇటుంటి పరిస్థితి ప్రతిరోజు పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి . మరొక సంవత్సరానికి ప్రొడక్షన్‌కు మేము రడీగా వున్నాము గ్యాస్ ఎవైలబిలిటీ లేదని అంటే, కేంద్రమంత్రి మణి శంకర్ అయ్యర్‌తో మూడు నాలుగు రోజుల క్రితం మాట్లాడాను . ఓఎన్‌జిసి ఛైర్మన్‌తో మాట్లాడాము . మేము చచ్చిపోతాము, మాకు ఇబ్బంది అవుతుంది, ఎట్టి పరిస్థితులలో కనీసం ఒక సంవత్సరం గ్యాస్ అదనంగా ప్రొడ్యూస్ చేసి ఇవ్వకపోతే, ఈ 4 కంపెనీలు ప్రొడక్షన్‌కు వస్తే మేము ఎక్కడ వుంటామో మాకే తెలియదు . అని దయనీయంగా అడుక్కున్నా ఏమీ చేయలేము ఉన్న పరిస్థితిలో రెండు మూడు సంవత్సరాలలో రిలయెన్స్ ఏ విధంగా 2007 కు ప్రొడక్షన్‌కు వస్తున్నారు . కొత్తగా ఓఎన్‌జిసి వెల్స్ లేవు, వచ్చినపుడు 2008 కు ప్రొడక్షన్‌కు పెట్టడానికి అవకాశం ఉంటుంది . గ్యాస్ వెల్స్ లో ప్రస్తుతం ఉన్న ప్రొడక్షన్ తగ్గిపోతున్నది , ఇప్పుడు వీళ్లు ఇస్తున్న పవర్ ప్రొడ్యూసింగ్ స్టేషన్స్‌లో కూడా గ్యాస్ తగ్గిపోయింది . ఇటువంటి పరిస్థితులలో చాలా ఇబ్బందులలో వున్నాము . We are literally and virtually sitting on a vulcano. ఇటువంటి ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది దీనికి కారణం ఏమిటంటే ఈ ఎగ్రిమెంట్ అడ్డగోలుగా చేయడం, బిగ్‌బాస్‌కు పేమెంట్ ఇచ్చినందున ఈ ఎగ్రిమెంట్స్ జరిగాయా దానికి సంబంధం లేకుండా జరిగిందా అనే విషయం ఎంక్వయిరీ చేస్తే తప్ప తెలియదు . ఎవరో ఒకరిమీద బురద చల్లాలనే ఉద్దేశ్యం మాకు లేదు గానీ, ఏ ఎలక్ట్రిసిటీ బోర్డును ఏ విధంగా సేవ్ చేయాలనే దానిమీద చాలా కష్టపడుతున్నాము . పిపిఎల్‌కు సంబంధించి రాష్ట్రాన్ని, ఎలక్ట్రిసిటీ బోర్డును, రాష్ట్ర ప్రయోజనాలను ఏ విధంగా కాపాడాలని కష్టపడుతున్నాము . పిపిఎల్‌ను రీ నెగోషియేట్ చేయాలి, ఇది రు 1 . 60 పైసలు ఉంది, న్యాయంగా అయితే కాస్ట్ 90 పైసలకు దాటి ఉండడానికి వీలులేదు . 90 పైసలు ఉండవలసింది రు 1 . 70 పైసలకు ఇస్తే దీనివలన ప్రభుత్వానికి ఇంత పెద్దఎత్తున నష్టం వస్తే రీ నెగోషియేట్ చేయడానికి రమ్మంటే సులభంగా ఎందుకు వస్తారు ? రావడంలేదు . అందుకే రోశయ్యగారి అధ్యక్షతన ఒక కమిటీ వేశాము . లీగల్ యాస్పెక్ట్స్ మరొకవిధంగా ఆ కమిటీ కష్టపడుతుంది . ఎన్ని రకాలుగా వీలుంటే అన్ని కరాలుగా వారిని ఒప్పించగలిగితే ఏదోవిధంగా వత్తిడి తెచ్చి రేటు తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నాము . ఈ విధంగా కార్యక్రమం చేస్తున్నాము . ఇది రొటీన్‌గా చేసే మ్యాటర్ . ఇంతకుముందే ఇదే హౌస్‌లో సంవత్సరం క్రితం బిగ్‌బాస్ ఎవరు అనేది డిస్కషన్‌కు వచ్చింది . ఆ డిస్కషన్ మేరకు బిగ్‌బాస్ ఎవరు అనేది తేలడానికి సిబిసి ఐడి ఎంక్వయిరీ వేశాము . తేలాలి . తేలుతుందో లేదో చెప్పలేము .

**సా.4.10**

కాని తేలినా, తేలకపోయినా కూడా ఇందులో రెండు యాస్పెక్ట్‌లు వున్నాయి. 'బిగ్ బాస్' ఎవరు, ముడుపులు ముట్టాయా అనేది ఒక యాస్పెక్ట్. ఎలక్ట్రిసిటీ బోర్డ్‌ను ఎలా రక్షించుకోవాలి అనేది మరొక యాస్పెక్ట్. ఈ రెండు యాస్పెక్ట్‌ల మీదా మేము గట్టిగా ప్రయత్నిస్తున్నాము.

నేను మళ్లీ మరొకసారి మనవి చేస్తున్నాను. ఎవరి మీదా కక్ష సాధింపు కాని, మరొకటి కాని మా ఉద్దేశ్యం కాదు, మాకు ఆ అవసరం కూడా లేదు. ఆ విధమైన ఆలోచన మాకు ఏ కొంచమూ కూడా లేదని తెలియజేస్తున్నాను. తరువాత, ఆ సభ్యుడు మా కాంగ్రెస్ పార్టీ సభ్యుడు అయినంత మాత్రాన .....he himself being a Member of the House... and being a Member of the House, he got all the liberties on the face of the earth to put a 304 question and the Speaker is kind enough to allow that question. అంతే కాని, కాంగ్రెస్ వారు వున్నారు, కాంగ్రెస్ వారే క్వశ్చన్ వేసుకుని, కాంగ్రెస్ వారే జవాబు చెప్పుకోవడం అని అంటున్నారు. కాని అది కరెక్ట్ కాదు. I only want to make clear the position.

( మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా,

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

మీరు అరచినంత మాత్రాన భయపడే పరిస్థితి లేదు. మీరు ఏదో బురద చల్లే కార్యక్రమం చేస్తే భయపడతామనుకుంటే అది తప్పు. మేము కూడా ఆ సీట్లో తొమ్మిదిన్నర సంవత్సరాలు కూర్చున్నాము, అడ్మినిస్ట్రేషన్ మాకూ తెలుసు. ఏదో మీరు అరిస్తే భయపడే పరిస్థితి లేదు, అంత పిరికితనమూ లేదు. మీరు కూడా ఆలోచించుకోవాలి. ఒక హుందాతనం వుండాలి. మీ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ వుంటే, మేమంతా కూర్చున్నాము. మీరు ఎట్లా ప్రవర్తిస్తున్నారో దీనిని బట్టే అర్థమవుతోంది. దేనికైనా ఒక పరిధి వుంటుంది.

( తిరిగి అంతరాయం )

నేను కూడా ఇక్కడ అపోజిషన్ పార్టీ లీడర్‌గా వున్నాను, గుర్తు పెట్టుకోండి. గౌరవమనేది ఇచ్చి పుచ్చుకోవాలి కాని, వన్ సైడెడ్‌గా ఎక్కడా వుండదు. అది కూడా గుర్తు పెట్టుకోవాలి.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తిరిగి అంతరాయం )

ఎక్కువ మెట్యూరిటీ అయిపోయింది మీకందరికీ. ఓవర్ మెట్యూరిటీ కూడా మంచిది కాదు.

అధ్యక్షా, ఈ రోజు పవర్ సెక్టార్‌లో చూస్తే, అసెంబ్లీ సమావేశాలప్పటి నుంచి మనం ఆలోచించుకోవాలి. ముఖ్యమంత్రిగారు మాకేమీ కక్ష సాధింపు లేదని మాట్లాడుతున్నారు. కాని మీరు చేసే పనులకూ, చెప్పే మాటలకూ రెండింటికీ పొంతన వుంటే ప్రజలు నమ్మే పరిస్థితి వస్తుంది. నేను ఎక్కువగా డిటెయిల్స్‌లోకి పోవడం లేదు కాని, పవర్ సెక్టార్ విషయంలో, గడచిన 9 సంవత్సరాలలో 5000 మె.వా. అదనంగా యాడ్ చేసాము. ఒక్క ఎన్.టి.పి.సి. కి 1100 మె.వా. విశాఖపట్నంలో యాడ్ చేసాము. ఎన్.టి.పి.సి. విషయంలో చూస్తే, వారు చేసిన విద్యుదుత్పత్తిని సదర్న్ స్టేట్స్ అయిన 4 రాష్ట్రాలూ పంచుకునే పరిస్థితి నుంచి డెడికేటెడ్ యూనిట్‌గా ఆంధ్ర ప్రదేశ్‌ను తెచ్చాము కాబట్టి కరువు వచ్చినా, శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యామ్‌లలో నీరు లేకపోయినా, ఈ రోజు కరెంట్ మనం ఇవ్వగలుగుతున్నాము. ఆ రోజు దేశం మొత్తం మీద మనకు వుండే కోల్‌ను ఆలోచించుకుని, హైడల్ పవర్‌ను గురించి ఆలోచించుకుని 90000 మె.వా. నాఫ్తాతో ముందుకు పోవాలని అనుకున్నాము.

ఎందుకంటే ఈ విషయాలన్నీ మీకు తెలియపలసిన అవసరం వుంది. ప్రైవేటు ప్రాజక్ట్‌లు మేము వచ్చాక ఇచ్చినవి కాదు. జి.వి.కె.., స్పెక్ట్రమ్ సంస్థలు పి.వి.నరసింహారావు గారు ప్రైమ్ మినిస్టర్‌గా వున్నపుడు వచ్చిన మొదటి ప్రైవేట్ ప్రాజక్ట్‌లు. ఆ రోజు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జి.వి.కె.., స్పెక్ట్రమ్ సంస్థలు వచ్చాయి. ఆ తరువాత 90000 మె.వా. నాఫ్తాతో కాని, ఫర్నేస్ ఆయిల్‌తో కాని ముందుకు పోయాము. ఆ రోజు దేవెగౌడ గారు ప్రైమ్ మినిస్టర్‌గా వున్నపుడు మన రాష్ట్రానికి ఎక్కువ కావాలని అనుకున్నాము. దానికి కారణం, ఆ రోజు నాఫ్తా రేటు తక్కువగా వుంది. వీటన్నిటికీ గ్లోబల్ టెండర్లను 1995లో పిలిచారు. అవి ఈ రోజు పిలిచింది కాదు. ఓకొపెల్ దొంగ రూట్‌లో వచ్చింది కాదు, గ్లోబల్ టెండర్లలో వచ్చింది.

అది నాఫ్తా క్రింద వస్తే, దానికి కాస్ట్ ఎక్కువ వస్తుందని ల్యాండ్‌లో పెట్టుకుని, వారు అడిగినపుడు కొన్ని మార్పులూ చేర్పులూ వచ్చాయి. ఈ రోజు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఈ రోజు దేశంలో వచ్చిన అన్ని ప్రాజక్ట్‌లనూ మనం రెండు విధాలుగా మెజర్ చేసుకుంటున్నాము. ఒకటి, ఫిక్స్డ్ కాస్ట్, రెండోది వేరియబుల్ కాస్ట్. ఫిక్స్డ్ కాస్ట్ ఏదయితే వారికి ఇవ్వాలో అది వారికి ఇస్తున్నాము. వేరియబుల్ కాస్ట్‌లో నాఫ్తా కాని, గ్యాస్ కాని వస్తోంది. ఫిక్స్డ్ కాస్ట్ చూసుకుంటే, వారు ఇందాక చెప్పారు, నేను అందుకే అడుగుతున్నాను. ఈ రోజు వారు మాట్లాడారు, 4 ప్రాజక్ట్‌లను రిఫర్ చేసారు. ఆ 4 ప్రాజక్ట్‌లను గురించి ఇప్పుడు కూడా చెబుతున్నాను. గౌతమి చూస్తే 96 పైసలు, బి.ఎస్.డి.ఎల్. 96 పైసలు, హేమగిరి 96 పైసలు, కోనసీమ 96 పైసలు. ఇప్పటికి మన దేశంలో వున్న అన్ని ప్రాజక్ట్‌ల కంటే ఫిక్స్డ్ కాస్ట్‌లో ఇవే లోయస్ట్ అని నేను తెలియజేసుకుంటున్నాను.

ఆ విధంగా మనకు వచ్చాయి. దాని కంటే ముందర ల్యాంకో వచ్చింది. ఇంకా రెండు మూడు వున్నాయి. ఈ రోజు పేపర్లో వచ్చాయి. అంతే కాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అయితే, ఇటీవలే ఒక రివైజ్డ్ గైడ్‌లైన్స్‌ను సి.ఇ.ఆర్.సి. నుంచి పంపించారు. ఎం.ఒ.యు.లో వుండేది కూడా మీరు డిస్కస్ చేయవచ్చు. కొన్ని రివైజ్డ్ నార్మ్స్‌ను పంపించారు. ఈ రోజు మీరు తగ్గిస్తామని మీరు అంటున్నారు. మేము సహకరిస్తామని చెప్పాము. నెగోషియేట్ చేయండి. అదర్ స్టేట్స్‌తో కంపేర్ చేయండి. వారి కంటే మన రేటు తక్కువగా వుండాలి. ఎక్కువ లాభాలు వుంటాయని మీరు అంటున్నారు. మీరు రేట్లను తగ్గిస్తే, మేము పూర్తిగా సహకరిస్తాము కాని ఈ రోజు జరిగింది ఏమిటని అంటున్నాను.

కోనసీమ చూస్తే, 96 పైసలకు మనం నలుగురితో సమానంగా వారికీ ఇచ్చాము. మీరు డీట్లు అన్నీ చూస్తున్నారు. తరువాత వచ్చిన పరిణామాలు తప్ప, ఆ లెటర్‌కు సమాధానం లేదు. ఇప్పుడే ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ చెప్పారు. ఈ లెటర్ ప్రూవ్ అవుతుందో లేదో కూడా తెలియదు, మా ఇంటరెస్ట్ అంతా ఈ పవర్ స్టేషన్స్ గురించేనని చెప్పారు. నేను అడుగుతున్నాను, మనకు ఫొరెన్సిక్ ల్యాబ్ వుంది. ఈ లెటర్ ఫేక్ లెటర్, ఫోర్జ్‌డ్ లెటర్ అని చెప్పాము. మీ దగ్గర ఒరిజినల్ లేదు. ఇప్పటి వరకూ ఇన్‌వెస్టిగేషన్ లేదు.

ఇందాక రోశయ్య గారు అనేక విషయాలను చెప్పి, మేము ఎంక్వైరీ చేస్తాము తప్ప మరొకటి కాదని అన్నారు. నేను అడుగుతున్నాను. ఇదే హౌజ్‌లో , ఇందాక మా కొలీగ్ మెంబర్ చెప్పినట్లుగా, ఒక సంవత్సరం కంటే ముందు జరిగిన చర్చ కంటే ఈ రోజు జరిగిన చర్చలో ఏమైనా ఎక్కువ సమాచారం, పురోగతి వుందా అని అడుగుతున్నాను. మీకు అధికారం వుంది, మీరు యాక్షన్ తీసుకోండి. ఈ రోజు గవర్నమెంట్‌ను చూస్తున్నాము. మీరు ఎంక్వైరీలు వేస్తున్నారంటే, మంచి కోసమే ఎంక్వైరీలు వేసామని అంటున్నారు. అనేక ఎంక్వైరీలు వేసారు. మీరు సమగ్రంగా ఆలోచించండి. మొత్తం ఎంక్వైరీ చేయించండి, యాక్షన్ తీసుకోండి. ఎవరు తప్పు చేస్తే, వారికి పనిష్‌మెంట్ ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు కాని, మీరు బురద చల్లే కార్యక్రమం తీసుకోవడం వల్ల, రాజకీయంగా కక్ష సాధిస్తున్నారు.

మీరు ఎంక్వైరీ కోసం కాదు, మీ సభ్యులే కావాలని అంటున్నారు అని ముఖ్యమంత్రి గారే చెబుతున్నారు. మనం పార్టీలను నడుపుతున్నాము. మీరు ఒక లీడర్‌గా వున్నారు, నేను కూడా ఒక పార్టీకి లీడర్‌గా వున్నాను. మీకు తెలియకుండా మీ పార్టీ సభ్యులు చెబుతారని కాదు, రేపు మీ పార్టీ సభ్యులు చెబితే మీరు, మా పార్టీ సభ్యులు చెబితే నేను జవాబుతారీ తనంతో వుండవలసిన అవసరం వుంది. సభ్యులు వేరు, నేను వేరు అనే పద్ధతిలో మీరు మాట్లాడుతున్నారంటే, దానిని బట్టే అర్థమవుతోంది మీ దురుద్దేశ్యం. ఆ విధంగా చేస్తే, ప్రజలు మిమ్మల్ని నమ్ముతారని కాదు. దానిని కూడా ఆలోచించుకోవలసిన అవసరం వుంది. మీరు ధైర్యంగా ముందుకు వెళ్లండి కాని ఇంకొక రకంగా చెప్పడం మంచిది కాదని చెబుతున్నాను. నీరు–మీరు కార్యక్రమం చేసాము. అది చాలా మంచి కార్యక్రమం.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

దానిపైన కూడా ఎంక్వైరీ వేసారు. ఈ రోజు చూస్తే, ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం మీద జుడిషియల్ ఎంక్వైరీ వేసారు. ఆ రోజు కూడా చెప్పాము. అదే విధంగా ఏలేరు భూములకు సంబంధించి జస్టిస్ సోమశేఖర్ గారితో జుడిషయల్ ఎంక్వైరీ వేసినపుడు, మేము వద్దన్నా కూడా మీరు ఆయనతోనే ఎంక్వైరీకి ఆర్డర్ చేసారు. అదే విధంగా నిన్న ఐమాక్స్ థియేటర్ విషయం మీద, కావాలని బురద చల్లుతూ మంత్రిగారు ఏ విధంగా సమాధానం చెప్పారు, మీరు ఆయన మీద వత్తిడి తీసుకొచ్చారో అందరికీ తెలుసు. దానికి 14 టెండర్లు వచ్చాయి. అన్నీ ట్రాన్స్‌పరెంట్‌గా చేసామని చెప్పినా మీరు హౌజ్ కమిటీని వేయమన్న పరిస్థితికి వచ్చారు. రైతుల ఆత్మహత్యల గురించి ఎంక్వైరీలు వేసారు.

( తిరిగి అంతరాయం )

మా పార్టీ గురించి చెప్పుకునే అవకాశం మాకు వుంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

SRI N. KIRAN KURMAR REDDY : Sir, I am on a Point of Order.

MR. SPEAKER : What is your Point of Order.

SRI N. KIRAN KUMAR REDDY : Sir, I am drawing your attention to Rule-304 of our Assembly Rules. It says " A member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise." Sir, we want a ruling on this. Every time they are going on talking irrelevant topics and are wasting the time of the House. ఇప్పుడు ఈ నెల రోజులలో జరిగింది అంతా సమప్ చేయడానికి ... this is not the debate. They cannot waste the time of the House like this.

సా.4.20

ఈ అసెంబ్లీలో రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన డిస్కషన్ వస్తే, వాటికి కారణాలేమిటని నిలదీసినందుకు, ప్రీవియస్ గవర్నమెంట్ ఏమి చేసిందోనని జుడీషియల్ ఎంక్వైరీ వేశారు. ఆప్కాబ్‌లో నిధుల దుర్వినియోగం జరిగిందని వారు మాట్లాడితే, 1989 నుండి ఎంక్వయిరీ చేయించమని మేము కోరాము. 1994లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండే వారు ఎంక్వయిరీకి ఆదేశించారు. వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రామ్‌లో అవకతవకలు జరగలేదని, అలాట్ చేసిన ఇళ్లను రద్దు చేయవద్దని మేము కోరితే, ఎంక్వైరీ జరిపిస్తామన్నారు. 1989 నుండి అలాట్ కాబడ్డ ఇళ్లన్నింటిపైన ఎంక్వైరీ చేపట్టమని మేమంటే, వారు 1994 నుండి మాత్రమే ఎంక్వైరీకి ఆదేశించారు. సివిల్ సప్లయిస్‌కి సంబంధించిన రేషన్ కార్డుల ఇష్యూపైన, కూపన్స్ ఇష్యూ చేసి డబ్బు మిగిలిస్తే, దానిని డైవర్ట్ చేసి ఎంక్వైరీ వేశారు. హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఉన్న భూముల విషయమ్మై క్యాబినెట్ సబ్ కమిటి ఏర్పాటుచేసి ఎంక్వైరీ చేస్తున్నారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ పై 'ఎన్‌రాన్' పూర్తిగా దెబ్బతినేట్లు కారకుడైన అబ్రహం గార్ని అడ్వయిజర్‌గా నియమించుకొన్నారు. సర్వీస్ కమీషన్ రూల్స్ పర్మిట్ చేయనటువంటి వ్యక్తిని వేశారు. కాన్‌స్టిట్యూషన్ ప్రకారం ఏమాత్రం అవకాశం లేని వ్యక్తిని మీరు అడ్వయిజర్‌గా వేసుకొన్నారని తెలియజేస్తున్నాను.

అసెంబ్లీ సమావేశాలు మొదలైనప్పటి నుండి, మా పార్టీ సభ్యులకు సెక్యూరిటీ కావాలని సభలో నాలుగైదు రోజులు గొడవ చేశాము. మీరు హౌజ్‌కి సంబంధించిన ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టారు. ముఖ్యమంత్రి గారి కక్ష సాధింపు కాకపోతే, ఆ రోజు

నుండి నేటి వరకు సెక్యూరిటి ఇవ్వలేదు. ఇంత వరకు మా ఎమ్.ఎల్.ఏ. లు వచ్చే పరిస్థితి లేదు. ఉదయం జరిగిన సంఘటనలను చూస్తే ఎంతో బాధ వేస్తోంది. మీరు రికార్డులను సురేష్‌రెడ్డి గా చూడండి. అప్పుడు మీకే అర్థమౌతుంది. రోశయ్య గారు మాట్లాడుతూ, ప్రాణ భయం ఉందని చెపితే, 'మీరు హత్యలు చేశారు' కాబట్టి, మీరు చేతులు పట్టుకొని భయపడుతున్నారని అన్నారు. మీ మాటల్నిబట్టి చూస్తే, ఎవరైతే హత్యా ప్రయత్నం చేయాలనుకొంటున్నారో వారిని ప్రోత్సహించినట్లౌతోంది. బాల కార్మికుల విషయమై మూడు రోజుల పాటు సభలో ప్రస్తావించాము. ప్రెసిడెంట్ ఆఫ ఇండియాకి, ప్రైమినిస్టర్‌కి రిప్రజంటేషన్స్ ఇచ్చాము. మీకు చెప్పాము. దీనిపైన స్పందించలేదు.

(అంతరాయం)

మీరు ఒకసారి ఆలోచించండి. ముఖ్యమంత్రి గారు గానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇది రాజకీయ కక్ష కాదని మాట్లాడుతున్నారు. కాదన్నప్పుడు మాటలకు చేతలకు పొంతన ఉండాల్సిన అవసరం ఉంది. మా ఎమ్.ఎల్.ఏ.లు ప్రాణ భయంతో సెక్యూరిటీ కావాలంటే మీరు ఇవ్వడం లేదు. ఇదే సభలో మేము మూడు, నాలుగు అంశాలపై ఎంక్వయిరీల నిమిత్తం అడిగినా మీరు వేయలేదు.

ఈ రోజు మీరు 'నాఫ్తా' ప్యూయల్ గురించి చెపుతున్నారు. ఆ రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, గెయిల్, ఓ.ఎన్.జి.సి. మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం వారు ఒప్పుకొన్న తరువాతనే వీటన్నిటిలో మేము ముందుకు పోయాము. మేము ఆ రోజు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఎ.పి.ఇ.ఆర్.సి. వారు కలిసి నిర్ణయం తీసుకొన్నాము. ఈ రోజు ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది. మీరు ఆలోచించుకొని చేయాల్సిన అవసరం ఉంది. మాపై కక్ష సాధింపు చర్యగా మీరు పనిచేస్తే రేపు ప్రజలు మెచ్చుకోరు. రోశయ్య గారు మాట్లాడుతూ, మేము ఎంక్వైరీ అడుగుతున్నామని అన్నారు. ప్రతి రోజు మీ వారితో మాట్లాడించడం, ఎంక్వయిరీ వేయించండి, మేము భయపడుతున్నామని అనడం , బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేయడం, మీరే ఎంక్వైరీ వేయండని అన్నారు, కాబట్టి మేము ఎంక్వైరీని ఆహ్వానిస్తున్నామని చెప్పడం, ఇవి మీకు తగదు. మీ పెద్దరికానికి ఇది మంచిది కాదని తెలియజేస్తున్నాను. మేము ఎటువంటి ఎంక్వైరీకైనా భయపడడం లేదు. మేము తప్పు చేయలేదు. ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం 9సంవత్సరాలు రాత్రింబవళ్లు పనిచేశాము. ఇప్పుడు కష్టపడుతున్నాము. మేము చేసిన పనికి మాపై కక్ష సాధింపుగా ఏ ఎంక్వైరీ వేసినా భయపడే పరిస్థితి లేదు. బ్లాక్‌మెయిల్ పాలిటిక్స్ తగ్గించి ప్రజలకు మంచి చేసే పనులపై కాన్‌సన్‌ట్రేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణకుమార్ రెడ్డి :- అధ్యక్షా, 'బిగ్‌బాస్' ఎవరు? మూడు కోట్ల రూపాయలు ఎవరికి చెందినవనే సబ్జక్టుపైన రూల్ 304 క్రింద చర్చ జరిగింది. గుమ్మడికాయల దొంగ ఎవరంటే, భుజాలు తడుముకొంటున్నారు. ముఖంలో ఎక్స్‌ప్రెషన్స్ మారిపోతున్నాయి. కోపం వస్తోంది. అందరికీ మేము చెప్పకుండానే ఎవరు బిగ్‌బాసో అర్థమౌతోంది. ఎవరు బిగ్‌బాసో తేలడానికి ప్రభుత్వం అడగడానికి క్వశ్చన్ అవసరం. ప్రభుత్వం తెలుసుకొంటుంటే, వారికి వారే తెలియజేస్తుంటే, మేము ఏమి చేస్తాము.

(అంతరాయం)

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ :- అధ్యక్షా, మాది ఒక నేషనల్ పార్టీ. మీరు అక్కడ (తెలుగుదేశం) వారు లేచి మీ అల్లుడు అంటే, వారు(కాంగ్రెస్) లేచి మీ కొడుకు అంటున్నారు. మీరు ఎల్లప్పుడు వారికే అవకాశం ఇస్తున్నారు. మాకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. ఇదేం పద్ధతి. నాలుగైదు గంటలు ఒకే సబ్జక్టుపై డిస్కషన్ చేస్తే ఎట్లా? మూడు కోట్ల రూపాయలు ఒక బిగ్ బాస్‌కి అందజేశారనే ప్రశ్న వచ్చింది. ఎందుకు దానిని అటు, ఇటు తిప్పి సమర్థించుకోవాలనుకొంటున్నారు. ఎంక్వయిరీ చేస్తామని వారంటుంటే ఎందుకు అడ్డుకొంటున్నారు. బిగ్ బాస్ ఎగ్జిస్టెన్స్‌లో ఉన్నాడా, లేడా ? ఉంటే,దానిపైన ఎంక్వైరీ జరుగుతుంది. లేకపోతే లేదని చెపుతారు. అప్పుడు వారి ఫాల్ట్ అని తెలుస్తుంది. నాలుగు గంటల సేపు అనవసరంగా చర్చను లాగుతున్నారు.

పేరు పెట్టి ఎవర్నైనా బిగ్‌బాస్ అంటే, ఆయన సమాధానం చెప్పుకోవచ్చు. షార్ట్ గెస్టేషన్ పవర్ ప్లాంట్స్‌కి ఇచ్చారు. ఇప్పటికి 7 సంవత్సరాలైంది. ఇంకా ప్రొడక్షన్‌కి రాలేదు. ఇది షార్ట్ గెస్టేషన్ ప్లాంట్‌కి ఇచ్చారా, ఏముందని ఇచ్చారు. ఇంటర్నేషనల్ బిడ్డింగ్ అంటున్నారు. ఇంటర్నేషనల్ బిడ్డింగ్ పెడితే ఏమయింది, కోనసీమలో తేలింది. కోనసీమలో రాజకీయ వాదులు లేరా? రకరకాల రూపుల్లో రంగులు మార్చుకొంటుంటే, స్పష్టంగా రాజకీయ వాదుల జోక్యం ఉంది. ప్రత్యామ్నాయం కనిపిస్తోంది. అది స్పష్టంగా తెలిసింది. ఎంక్వైరీ జరిగితే అడ్డుకొంటుంటే, వాస్తవాలు బయటకు రాకుండా తొక్కిపెట్టాలని అనుకొంటే, అది ప్రజా వ్యతిరేక చర్యే కాని మరొకటి కాదు. దీని విషయంలో తప్పనిసరిగా ఎంక్వైరీ జరపాలని మా పార్టీ తరపున చెపుతున్నాను. ఇంకో అనుమానం ఉంది. ఇక్కడ ఫస్ట్ అగ్రిమెంట్ 'ఓక్‌వెల్' వారితో 31.3.1997లో అప్పుడున్న ఎ.పి.ఎస్.ఇ.బి.తో అగ్రిమెంట్ జరిగింది. తరువాత తరువాత 2000 సంవత్సరం నాటికి కోనసీమ ఓక్‌వెల్ ప్రాజెక్టుగా మారింది. తొలుత ఫ్యాక్ట్స్ చెప్పారు. ఓక్‌వెల్‌తో ఒప్పందం వచ్చిన తరువాత కోనసీమకు గ్యాస్ ఇచ్చారా ? ఓక్‌వెల్ వారికి గ్యాస్ లేదు. వారికి ఇచ్చింది ఫర్నెస్ ఆయిల్. ఫర్నెస్ ఆయిల్‌కి వెళితే గ్యాస్ స్టేషన్ గా మారిందంటే, కోనసీమ వారి వత్తిడి ఉందా? లేదా? ఓక్‌వెల్‌పై ఎంక్వైరీ చేయించండి. ఆ రకంగా వాస్తవాలు బయటకు రావడానికి అవకాశం ఉంటుంది.

(అంతరాయం)

ఎవరి బంధువైనా కావచ్చు. పి.పి.ఏ.లు ఇష్టం వచ్చినట్లు చేసుకొంటుంటే, ఆ భారం ప్రజలపై పడుతుంటే, మాకు అన్యాయం జరిగిందని చెపుతుంటే, పోలీసులతో కొట్టించి, కాల్చివేసిన దుర్మార్గులు కొంత మంది ఉన్నారు. వారు బయటకు రావాలి. మీరు సి.బి. సి.ఐ.డి. తో ఎంక్వైరీ చేయిస్తామని అన్నారు. ఇంటర్నేషనల్‌గా కంపెనీలు ఉన్నాయి, వారు మొదళ్లు ఎక్కడ తేల్తాయో తెలియదు. సింగపూరు కోర్టు సంగతి ఒకటి ఉంది. ఓక్‌వెల్ రెండు కంపెనీల మధ్య తగాదా ఉంది. కోనసీమ అగ్రిమెంట్ ఉంది. సి.బి. సి.ఐ.డి. కి వీటిని ఎంక్వైరీ చేసే సామర్థ్యం ఉందా? ఇంటర్నేషనల్ వ్యవహారం ఇన్నాల్వె ఉన్నందున, గ్లోబల్ టెండర్లను పిలిచినందువల్ల, సి.బి.ఐ. ద్వారా ఎంక్వైరీ చేయిస్తే బాగుంటుంది. వారికి ఎక్కువ మెకానిజం ఉండవచ్చు అనుకొంటాను. కాబట్టి వారితో ఎంక్వైరీ చేయిస్తే బాగుంటుందని, ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ, ఒక పిరియడ్‌లో ప్రొడక్షన్‌లోకి రాకపోతే, కంపెనీపై పెనాల్టీ వేసే ప్రొవిజన్ ఉందని చెప్పారు. దానిని వినియోగించుకోకపోతే ఎట్లా. అటువంటి కం పెనీలు ఇష్టం వచ్చిన పద్ధతిలో, గవర్నమెంట్‌ని బ్లాక్‌మెయిల్ చేసే పద్ధాతికి పోయే కంపెనీలకు ఎందుకు అనుమతించారు. అసలు పెనాల్టీ ప్రొవిజన్ ఉందా, లేదా? ఉంటే, ఇచ్చినందుకు ఎందుకు యాక్షన్ తీసుకోరని అడుగుతున్నాను.
సా. 4.30

ఇందులో చాలా పెద్ద గోల్‌మాల్స్ ఉన్నాయి. మెగావాట్ పవర్ ఉత్పత్తికి సంబంధించి ఎన్.టి.పి.సికిగానీ, జెన్కోకి గానీ ఇచ్చారు. కానీ వాళ్లు ఉత్పత్తి చేసే ఫిక్స్‌డ్ కాస్ట్ కాకుండా చాలా ఎక్కువగా పిపిఎ కాస్ట్‌కు అనుమతించారు. ఆ విధంగా ఫిక్స్‌డ్ కాస్ట్ కాకుండా ప్రాఫిట్ యొక్క పర్సెంటేజ్ వాళ్లకు ఇస్తామని కూడా అన్నారు. దీని వల్ల మొత్తం ఆంధ్ర రాష్ట్ర ప్రజల మీద చాలా భారం పడింది. దయచేసి ఈ కొత్త ప్రభుత్వం పి.పి.ఎ. లను అన్నింటినీ థరోగా ఎంక్వయిరీ చేసి తప్పులు జరిగి ఉంటే వాటిని సభ దృష్టికి తెచ్చి, తప్పు చేసిన వారిని శిక్షించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్ . వెంకట రెడ్డి : అధ్యక్షా, సభా సమయం అంతా వృధా అయిపోయిందని నేను అనేక సందర్భాలలో చెబుతున్నాను. సార్, ఇటు వైపు ఒకటి అంటే అటువైపు నాలుగు అంటున్నారు. రోశయ్య గారు మీరు ఒకటి అంటే మేము నాలుగంటామని చెప్పారు. మీరు ఒకటనండి, నాలుగు అనిపించుకోండి. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందంటే ఒకటంటే నాలుగు అనిపించుకోవడం, నాలుగంటే ఇంకా..... ఈ విధంగా వాదవివాదాలు వల్ల సమస్య పరిష్కారం కాదు.

(అంతరాయం )

మీరు పది అంటే వారు 50 అంటారు. ఎందుకండీ ఈ అనడాలు. అనిపించుకోవడాలు. అక్కడ సంఖ్యా బలం కూడా ఉంది. తెలుగు దేశం పార్టీ వారు కొంచెం ఓపిక పట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చి రెండు నెలలే అయింది వాళ్లు తప్పులు చేస్తే అప్పుడు చూద్దాం. తప్పులు ఎవరు చేసినా ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు అడగవలసిన అవసరం ఉంది. అన్యాయం మీరు చేస్తే మిమ్మల్ని విమర్శిస్తాం . వాళ్లు చేస్తే వాళ్లను అడుగుతాం . తప్పకుండా ప్రజల పక్షాన మేము మాట్లాడతాం . అందువల్ల మీరు ఒకటనడం, నాలుగు అనిపించుకోవడం పద్ధతి కాదు. మంచిది కాదని కోరుతున్నాను.

నిజానికి ఈ రోజు డిమాండు మీద చర్చ జరగాలి. అది జరగడం లేదు. సభ రేపు ఒక్కరోజే ఉంది. రేపు అయిపోతుంది. మాకు నిరాశ కలుగుతున్నది. మేము సభకు కొత్తగా వచ్చాము. ఎన్నో విషయాలను గురించి అడగాలని అనుకున్నాం. ఎన్నో నేర్చుకుందామనుకున్నాం . కానీ సభ వేరే పద్ధతిలో నడుపుతున్నారు. సభ సంప్రదాయాలను, గౌరవాన్ని కాపాడాలి . ప్రజల సమస్యలను గురించి చర్చించాలని మేమనుకున్నాం . కానీ ఇక్కడ ప్రక్కదోవ పడుతున్న పద్ధతి ఉంది. మీరు కొంచెం దీనిని కంట్రోలు చేసి, సభ నడిచే విధంగా చేయాలి. లేకపోతే సమయం వృథా అవుతుంది. ఇప్పుడు సమయం నాలుగున్నర గంటలు అయింది. తమరు ఈ విషయమై ఆలోచించండి.

పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్‌కు సంబంధించి ఓక్ సంస్థ గానీ, కోనసీమ సంస్థ గానీ రెండూ కలిసినప్పుడే , దీని అసలు రంగు ఏమిటో బయటపడింది. దొంగలు దొంగలు .... ఏమిటో అన్నట్లు ఈ రెండూ ఒకటయి వారికి ఒక లైసెన్సు, వీరికి ఒక లైసెన్సు వచ్చింది. ఈ రెండు సంస్థలూ కలసి ఒక ఒప్పందానికి వచ్చాయి. దాని పైన మాట్లాడటం గురించి చెబుతున్నాను. అసలు వాళ్లు 16 నెలలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తామని చెప్పారు. కానీ , 16 నెలలు దాటినా వారు ఉత్పత్తి చేయలేదు. ఆ విధంగా 16 నెలలు దాటితే వారు పెనాల్టీ కట్టాలని ఒప్పందంలో ఉందని మీ వద్ద సమాచారం ఉంది. అందువల్ల ఇప్పుడు వారు పెనాల్టీ కట్టే అవకాశం ఉందా లేదా? పెనాల్టీ కట్టేట్లయితే రూ. 100 కోట్లు మనకు రావలసిన అవసరం ఉంది. అయితే దానిని ఎందుకు ఈ ప్రభుత్వం రాబట్టడం లేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గతంలో కూడా నేను ఈ విషయాన్నే చెప్పాను. ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. పవర్ ప్రాజెక్టులను తప్పనిసరిగా సమీక్ష చేయవలసిన అవసరం ఉంది.

గఫూర్ గారు చెప్పినట్లు ఈ విషయంలో సిబిసిఐడి ఎంక్వయిరీ కంటే సిబిఐకి అప్పగించడం ద్వారా మంచి జరుగుతుందని, ఆ విధంగా చేయడం మూలంగా పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి సమాచారం పొందవచ్చు. ఆ సమాచారం వచ్చిన తర్వాత దానిని సభ ముందు పెట్టాలి. అప్పుడే ఈ కంపెనీలకు అగ్రిమెంట్ చేసుకున్న ప్రకారం ఉన్న ఒప్పందాలన్నీ బహిర్గతం అవుతాయి. మాకు, ఈ హౌస్‌కు విషయాలు అర్థమవుతాయి. కాబట్టి దీనిని పూర్తిగా తెలియజేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

శ్రీ మండాడి సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఉదయం నుంచి దాదాపు ఈ అంశం గురించి చర్చ నడుస్తున్నది. ఇప్పుడు సాయంత్రం నాలుగున్నర గంటలు అయింది. వాస్తవంగా 304 అంటే ఒక అరగంటో లేదా ముప్పావుగంటో తీసుకుని ముగించవలసి ఉంది.

ఇందులో ప్రధానమైన అంశం రూ. 3 కోట్లు . రూ. 3 కోట్ల ముడుపుల ముచ్చట ఇది. అసలు ముల్లెకే ప్రమాదం వచ్చిందన్నదే విషయం . మొత్తం ముల్లె గురించిన సంగతి ఇది. ముడుపుల సంగతి కాదు. ఆ రూ. 3 కోట్ల బిగ్ బాస్ ఎవరు? అంటే అతడు ఉన్నాడు, అయితే మీద ఉన్నాడా, బయట ఉన్నాడా? యాడ ఉన్నాడో తెలియదు. ఇక్కడ ఈ రూ. 3 కోట్ల ముల్లె మునిగే ప్రమాదం ఉంది. అందువల్ల దీని మీద చర్చ జరగాలి. మరి వారు దాని మీదుగా పోతూ కక్ష అని మాటిమాటికి రావడం అన్నది భావ్యం కాదు. ఇప్పుడు తెలుగు దేశం పార్టీ మీద కక్ష ఎందుకు ఉంటుంది? మీ మీద కక్ష పెడితే

చచ్చిన పామును చంపినట్లే , ఏముంది ఇందులో? టిడిపి వారు మాటి మాటికి కక్ష సాధింపు అంటున్నారు. అసలు ఉత్తరం నిజమైనదేనా, కాదా అన్నది మనకు తెలియాలి.

ఇందాక కేశవులు గారు, యనమల రామకృష్ణుడు గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవదీశారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఈ ఉత్తరం నిజం అయింది అవునా కాదా? అది అసలా, నకలా, ఫోర్జరీనా ? అన్నది ఇక్కడ ప్రధానం .

గోల్కొండ ఎక్స్‌ప్రెస్ సికిందరాబాదు నుంచి బయలు దేరింది. ఎవరో రైల్వే కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి అందులో బాంబు ఉందని చెప్పారు. అప్పుడు ఆ ఫోన్ చేసిన అతనికి లైసెన్సు ఉందా, లేదా అన్నది ఎవరూ చూడరు. ట్రెయిన్‌లో బాంబులు ఎక్కడ ఉన్నాయో , అసలు ఉన్నది నిజమా కాదా అని తనిఖీ చేస్తారు. తర్వాత బాంబులు దొరుకుతాయి. అంతే గానీ సిఐడి, నిజమా కాదా దానిని ఎవరు చేశారు అని చూడరు. ఇక్కడ ఎవరు మూలం ఎవరో, ఏమిటో బయట పడుతుంది.

(అంతరాయం )

నరేంద్ర గారూ బయట పడుతుంది. మీకు ఉలుకెందుకు? అప్పుడు దానిలోని ముడుపుల సంగతి ఎంక్వయిరీ చేయాలి. ఎంక్వయిరీ అనగానే మీరు ఎందుకు ఉలికిపడాలి? కేవలం మీ మీదనే ఎంక్వయిరీ అని ఎందుకు అనుకుంటున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇది అంతా ఎలా ఉందంటే, ' మా వాడు దొంగ కాదు ' అని మనకు మనమే సర్టిఫికెట్ ఇచ్చుకోవడం అవుతోంది.

అధ్యక్షా, మీరు ఇందాక , ఈ చర్చ ప్రారంభమయినపుడు లేరు. ఇంతకు ముందు వేద వ్యాస్ గారు ఉన్నపుడు యనమల రామకృష్ణుడు గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడిగారు. దానికి చర్చలు జరిగాయి. అప్పుడు వారు పాయింట్ ఆర్డర్‌లో లేదని అన్నారు. రూలింగ్ ఇచ్చారు. మళ్లీ మీరు వచ్చిన తర్వాత చర్చ అంటే, ఇప్పుడు ఇందాక స్పీకర్ ఒక రూలింగ్ ఇస్తే మళ్లీ మీరు ఇంకో రూలింగ్ ఇస్తారా?

ఈ చర్చ జరుగుతూ ఉండగా ఎన్. జనార్దన రెడ్డి గారు మాట్లాడుతూ, రోశయ్య గారి కోడలు మీదకు చర్చ తీసుకు పోయారు. అలా ఎందుకు మాట్లాడవలసి వచ్చింది? ఆ ముచ్చటకు, దీనికి సంబంధం ఏమిటి? ఆమె కోడలు కాదా? ఆ విషయాలు మనకు తెలియవు. వాటితో మనకు సంబంధం లేదు. ఒక వేళ నిజానికి ఆమె రోశయ్య గారి కోడలు అయితే, ఆమె ముందుగా ఆయన కొడుకు దగ్గరకు పోవాలి. మామగారి దగ్గరకు రావడం ఏమిటి? ఇక్కడకు ఎందుకు వచ్చింది? ఏ స్త్రీ అయినా ఏదయినా ఉంటే మొగుడి వద్దకు పోతుంది. కానీ ఆ పెద్ద మనిషి దగ్గరకు వచ్చి అడగడం జరగదు.

జనార్దన రెడ్డి గారు ఈ విధంగా లేవదీస్తున్న విషయం ఎలా ఉందంటే మీరు చర్చలు చేసే దానిపై , చర్చ జరుగకుండా , ఎంక్వయిరీ జరుగకుండా, అడ్డుపడాలి అనేటువంటి ప్లాన్ చేస్తున్నారు. దీని వెనుక ఏముందో? చిట్ట చివరకు చంద్రబాబు నాయుడు గారు కోపానికి వచ్చి , ఎంక్వయిరీ చేస్తే చేసుకోండి, పొండి అంటే అది ఎలా ఉంది? ' లక్ష భక్ష్యాలు తిన్న నాకు ఒక భక్ష్యం భక్ష్యమా ? ' అన్నట్లు ఉంది తప్ప మరోటి కాదు. మరి తెలుగుదేశం పార్టీ వారెందుకు భుజాలు తడుముకుంటారు? ప్రజల సొమ్ము ఉంది. ఒక వేళ అవకతవకలు జరిగితే, ఈ రూ. 3 కోట్ల ముడుపుల బిగ్ బాస్ ఎవరు? లేకపోతే దీని వల్ల ముల్లె మునుగుతూ ఉంటే , దాని మీద మన అందరికీ బాధ్యత లేదా? మీకు బాధ్యత లేదా? కాబట్టి సరయిన విధంగా ఎంక్వయిరీ జరగాలి. ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. కాబట్టి దీనిని సిబిసిఐడి కి కాకుండా సిబిఐ ద్వారా ఎంక్వయిరీకి అప్పగించాలని అడుగుతున్నాను.

ఇందులో ఇంటర్నేషనల్ సంస్థలు కూడా ఇమిడి ఉన్నాయి. కాబట్టి గ్లోబల్ టెండర్స్ పిలిచారు. కాబట్టి , సిబిసిఐడికి బదులు, సిబిఐకి ఎంక్వయిరీకి వేయాలని కోరుతున్నాను. ఆ విధంగా ఎంక్వయిరీ వేస్తే నిజాలు బయటకు వస్తాయి. ముడుపులు ముట్టిందీ లేనిదీ తెలుస్తుంది. కాబట్టి సిబిఐ విచారణ చేయించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నాలుగున్నర గంటలుగా ఈ విషయమై చర్చించడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ఎంక్వయిరీ వేయాలని ముందరే డిసైడ్ చేసుకుని వచ్చారు. మరి ఎంక్వయిరీ చేయాల్సి ఉందని తెలిసిన తర్వాత కూడా ఇంకా ఈ ఆలోచన ఎందుకు?

ఈ రోజు మనకు గ్రామీణ ప్రాంతాలకు సబంధించి , ' విద్య, వైద్యం, కార్మిక రంగం, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి ' తదితర అనేక అంశాలు ప్రాముఖ్యం కలిగినవి ఉన్నాయి. ఎన్నికల ప్రణాళిక తర్వాత అధికారంలోకి వచ్చిన మీరు ఇప్పుడు ఈ బడ్జెట్ సమావేశాలు ప్రారంభించారు. మీరు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేటువంటి ప్రధానమైన బడ్జెట్ ఇప్పుడు వచ్చింది. ఆ విధంగా ప్రజలకు సందేశం ఇవ్వవలసిన పరిస్థితులలో ఈ విధంగా ఎంక్వయిరీల కోసం 4 గంటల కాలం వృధా చేయడాన్ని ప్రజలు క్షమించరు.
సా. 4.40

(అంతరాయం)

ఈ బడ్జెటు సమావేశాలు పూర్తిగా దర్యాప్తు సమావేశాలుగా చేశారు. ఈ బడ్జెటు సమావేశాల్లో ప్రజల సమస్యల మీద చర్చ జరగలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు 304లో ఉన్నాము. దాని పైన మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, మేము బడ్జెట్ మీద మాట్లాడుతూవుంటే 5 నిముషాలకు మైక్ కట్ చేస్తారు. ఈ 304 మీద బిగ్‌బాస్ గురించి 4 గంటలు చర్చించాము. మీ ప్రభుత్వం కొత్తగా అధికారంలోకి వచ్చింది, ఈ బడ్జెట్ డిమాండ్స్ మీద బాగా చర్చించవలసిన అవసరం వున్నది. దర్యాప్తుల కోసం ఎంతో సమయం వృధా చేశారు. ఎంతో సభా సమయం వృధా చేశారు. రోశయ్యగారు చిన్న చిన్న విషయాలకు ఉద్రేకపడిపోతున్నారు, శివతాండవం చేస్తున్నారు. ఈ రోజు అనేక పద్దుల మీద చర్చలు జరగాలి, ఎల్లుండి ఎట్లాగు అవకాశం రాదు. బడ్జెటు సమావేశం పెంచడానికి నాకు ఏమి అభ్యంతరం లేదు. మొత్తం బడ్జెటు సమావేశము ఎంక్వైరీలకే పరిమితం అయిపోయింది.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, నేను 304 వేశాను. నాకు ఉన్న రైట్ ప్రతిపక్షనాయకుడు పదే పదే క్వొశ్చన్ వేయడం చాలా బాధగా వున్నది. మీరు నా రెస్క్యూకి రావాలి. 304 వేసే దానికి నాకు హక్కు లేదా? I have every right to put a 304. దానికి మోటివ్ అట్రిబ్యూట్ చేసి ప్రతిపక్షనాయకుడు మాట్లాడడం చాలా తప్పు. చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ 9 సంవత్సరాల నీతివంతమైన పాలన గురించి చెప్పారు. ఒక చిన్న ఉదాహరణ చెబుతున్నాను. చంద్రబాబునాయుడుగారు 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఆ 9 సంవత్సరాలలో రైట్ ఆఫ్ ఇనఫర్మేషన్ బిల్లు అనేది ఒకటి వుంది చట్టం తేవాలనే ఆలోచన లేదా? ఈ సభలో శుక్రవారం , 16వ తేదీ జులై నాడు నాన్ అఫిషియల్ బిజినెస్ పెట్టారు. నీతివంతమైన చక్కని పాలన చేసిన మీరు మీకు అప్పుడు గుర్తుకు రాలేదా? మీ పాలనలో రైట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ బిల్లు తేవాలని ప్రజలకు మీరు చేసిన పనులు అన్ని తెలియచేయాలని మీకు అప్పుడు ఆలోచన రాలేదండీ. మీరు ఎప్పుడు మీ స్వగతం మాట్లాడుకుంటున్నారు. కాని రాష్ట్రం , రాష్ట్ర ప్రజల గురించి మాట్లాడలేదు. రోశయ్యగారు ఒక పాయింట్ క్లారిఫై చేయాలి. లెటర్ ఆఫ్ ఇంటెంట్ కాని లైసెన్సు కాని లేని కంపెనీకి గ్యాస్ యాలకేషన్ ఇచ్చింది, ఈ సామెత ఎట్లా వుంది అంటే 2 ఎకరాల ఆసామి 20 కోట్ల రూపాయలు 4

సంవత్సరాలలో సంపాధించినట్లు వుంది. లైసన్సు లేని కంపెనీకి గ్యాస్ యాలకేషన్ ఎవరైనా ఇస్తారా? ఇవి అన్ని ఎంక్వైరీ చేస్తారని ఆయన బాధ .మరి ఆయన రాజకీయాల్లో నీతివంతమైన పాలన గురించి చెబుతారు. దర్యాప్తు జరిపించి దోషులు ఎవరో తేల్చాల్సిన అవసరం వున్నది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు లేచి మాట్లాడుతూ కాలం వృధా అయిపోతుంది చాలా బాధ వేస్తుందని చెప్పారు. ఆయన కాలం వృధా చేసిన దానికి కారణాలు ఏమి చెప్పారు, ఈ యొక్క ఇష్యూ చూడండి కిషన్‌రెడ్డిగారు. మొట్టమొదట టెక్నికాలిటీస్ మీద పోయి డిస్కషన్ రాకుండా ఎవరు చేసినారో విషయాన్ని కొంచెము గమనించి కాలం ఎవరు వృధా చేశారు? మీరే నిర్ణయించుకోండి. మీ విజ్ఞతకే వదిలి వేస్తున్నాను. చంద్రబాబునాయడుగారు ప్రతిపక్షనాయకుడు మాట్లాడుతూ అంతకుముందు 9 సంవత్సరాలలో 5 వేల మెగావాట్లు కొత్తగా జనరేషన్ పెంచామని ఎన్‌టిపిసి కూడా వారి ఖాతాలోనే వేసుకున్నారు. ఎపి జనకో ఎందుకు నిర్వీర్యం చేశాము అనేదానికి జవాబు చెప్పలేదు అంటే, మీరు ఎపి జనకోను నిర్వీర్యం చేసినట్లు ఒప్పుకొనట్టే కదా? ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంలో మీరు చాలా గొప్ప వాళ్లు అంటే నాట్‌ఓన్లీ ఎపి జనకో చాలా చేశారు. గఫూర్‌గారు మాట్లాడుతూ సోకాల్డు షార్టు గెస్టేషన్ పవర్ ప్రాజెక్ట్సు అన్నారు. షార్టు గెస్టేషన్ పవర్ ప్రాజెక్ట్సు 18 మాసాల్లో ఉత్పత్తి సాధించవలసి వున్నది. ఇవి 18మాసాల్లో ఉత్పత్తి సాధించలేకపోతే ఇచ్చిన లైసన్సు క్యాన్సిల్ చేసి ఉండివుంటే ఈ సమస్యలు ఇవాళ ఉండేటటువంటివి కావు కదా అని అడుగుతున్నారు. వారు ప్రొడక్షన్‌లో ఆలస్యం వస్తే వాళ్ల దగ్గర పెనాల్టి ఎందుకు వసూలు చేయలేదు అన్నారు. దానికి వారు జవాబు చెప్పలేదు. అటువంటివి ఏమైన చెప్పండి మాలాంటి అమాయకులకు ఏమైనా విషయాలు తెల్సేది. వారం రోజుల క్రితం బిపిఎల్ వాళ్లు చేయాల్సిన పనులు చేయకపోతే వాళ్లు ఫైనాన్సు కోజెన్సీకి రాకపోతే ... we have cancelled their license and have asked AP Genco to take it up. మాకు వెస్టెడ్ ఇంటరెస్టు లేదు కాబట్టి మేము సులభంగా నిర్ణయాలు తీసుకుంటున్నాము. మాకు వెస్టెడ్ ఇంటరెస్ట్సు ఉన్నాయా? మేము ప్రభుత్వ రంగ సంస్థలను అన్యాయం చేశామా? లాభాలలో ఉన్న వాటిని అమ్ముకున్నామా? లేదే, రాష్ట్రానికి అంతా తెలుసు కదా? చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ క్లారిఫికేషన్ బిగ్‌బాస్‌కు సంబంధించిన ఈ 304 గురించి మాట్లాడినారా ? నాకు అర్ధం కావడం లేదు. నీరు, మీరు గురించి మాట్లాడినారు, ఫుడ్ ఫర్ వర్క్ గురించి మాట్లాడినారు, బాల కార్మికుల గురించి మాట్లాడినారు, సెక్యూరిటి గురించి మాట్లాడినారు, ఏలేరు స్కామ్ గురించి మాట్లాడినారు, ఐమాక్స్‌గురించి మాట్లాడినారు.కేవలం బిగ్‌బాస్ వారు అన్న విషయం మాట్లాడారా? మతలబ్ ఏమి ఉన్నది మీకు ఇప్పటికే మనవిచేస్తున్నాను. మాకు ఏ ఒక్కరిపైన కక్ష సాధింపు అనే ఆలోచన లేనే లేదు. నూటికి నూరు పాళ్లు నిజం బయటకు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. జనకో, ట్రాన్సుకో, డిస్కాం అన్ని ఉన్నాయి, రాష్ట్రాన్ని , రాష్ట్ర ప్రజల ఇంటరెస్టును ఏ విధంగా కాపాడాలి అన్నదే తప్ప మరొక ఆలోచన లేదు. పిపిఎలు రినెగోషియేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎన్‌టిపిసి 1.65 పైసలకు టోటల్ కాస్టుకు , నిన్న గాక మొన్న ఉత్పత్తిలోకి వచ్చి కరెంటు ఇస్తుంది . బిపిఎల్‌కు సంబంధించి 2.58 పైసలు అటువంటివి ఏమైనా క్యాన్సిల్ చేయడానికి అవకాశం వచ్చినప్పుడు.... బిపిఎల్ గురించి రినెగోషియేట్ చేయడానికి రోశయ్యగారి ఆధ్వర్యంలో కమిటి వేశాము జరుగుతోంది. మీరు అబ్రహ్మం గురించి మాట్లాడారు. ఎన్‌రాన్‌కు సంబంధించి ఆ ఎగ్రిమెంటులో సంతకాలు చేసినప్పుడు ఆయన పాత్ర వున్నదని . ఎన్‌రాన్‌మెంటుకు సంబంధించి అగ్రిమెంటులో ఆయన పాత్ర వుందో నాకు తెలియదు కాని మీ పార్టీకి సంబంధించిన వేణుగోపాలచారి కేంద్రంలో పవర్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన దగ్గర సెక్రటరీగా పనిచేశారు. బేసిక్‌గా.. he is.. 10, 17 సంవత్సరాల క్రితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన అధికారి . అటువంటి మనిషి ఫ్రీగా వుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబందించిన ఎలక్ట్రసిటి డిపార్టుమెంటు చాలా అన్యాయంగా వున్నది.

సా.4.50

We want to definitely strengthen AP Genco. జెన్‌కోను తప్పనిసరిగా స్ట్రెంగ్థెన్ చేయాలని, ప్రొడక్షన్ కెపాసిటీస్ పెంచాలని అనుకుంటున్నాము. రామగుండం, కొత్తగూడెంలలో కెపాసిటీస్ పెంచాలనే ప్రయత్నం చాలా చేస్తున్నాము. ఆ

కార్యక్రమానికి బాగా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో అవసరమైన ఋణాలను తెచ్చుకుని ఎ.పి.జెన్‌కోను ఇంకా స్ట్రెంగ్థెన్ చేసుకోవాలనుకుంటున్నాము. ఆయన ఎడ్వైజెస్ వాడుకోవాలనుకుంటున్నాము. ఒకవేళ ఎక్కడైనా తప్పుచేస్తే ఆ తప్పులనుండి నేర్చుకుంటారు. He is a man above many others in the country in that field. అటువంటి మనిషిని ఇక్కడకు తీసుకువస్తే, ఒక దళితున్ని ఇక్కడకు తీసుకువస్తే అతని మీద బురదచల్లే కార్యక్రమం చేస్తున్నారు. మీరు ఎవరి మీద బురదచల్లరు? ఇది తప్పు. చివరగా కేటగారికల్‌గా మనవిచేస్తున్నాను. మాకు ఏ ఒక్కరిపైనా ఆలోచన లేదు. మాకు కావలసినది నిజం. రాష్ట్రంయొక్క ఇంట్రెస్ట్ మాకు కావాలి. బిగ్‌బాస్ ఎవరనేది తేల్చాలనే సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ అడిగాము. వారి సామర్ధ్యం చాలకపోతే సి.బి.ఐ. సర్వీసెస్ తీసుకోవటానికి కూడా మాకేవిధమైన ఇబ్బంది లేదు. Let the government decide at an appropriate time.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. ఎప్పుడూ నాకు మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదు. I am not going into that issue, ఒక్క అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

MR. SPEAKER: I am sorry, we are going into the Demands. I am taking up Demands.

(INTERRUPTIONS)

The issue is closed. Please try to understand.

(INTERRUPTIONS)

The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 4.53 p.m., to meet at 8.30 a.m., on Wednesday, the 28th July, 2004)